

చెన్నపట్టణము, మార్చి ౧౯౨౭

సంపుటము ౪   ప్రభవ సంవత్సరము ఫాల్గుణమాసము   సంఖ్య 3

సేవాంజలి

శ్రీ వేంకటపార్వతీశ్వర కవులు

౧

ఈపాట లాపాటలే పాడితిని గాని నీచేతిమురళిఁ గా నేరనైతి
ఈబాస లాబాసలే పల్కితిని గాని నీగూటిచిలుకఁ గా నేరనైతి
ఈవాడ లావాడలే చేరితిని గాని నీయింటిబంటుఁ గా నేరనైతి
ఈజన్మ మాజన్మమే యెత్తితిని గాని నీయొత్తుబిడ్డఁ గా నేరనైతి
చీఁకటింటిలోన చేబారలను వైచి-నిన్నుఁ జేరఁదగిన జెన్నుఁ గనక
తల్లడిల్లుచుంటి దయచేసి యింకనైన-నాదరింపరాదె యాదిదేవ!

౨

చీఁకటి మసిఁ బూయు చేదోల్పకుండనే వెన్నెల నద్దుకేల్వన్నె నుంచి
అనలకీలల గుప్పకను మూయకుండనే యమృతంబు గురియించు నక్షిఁ దెఱచి
భువనవృత్త మెఱుంగు చెవిఁ ద్రిప్పకుండనే విజ్ఞప్తు లాలించు వీనొసంగి
ఖలుల శిక్షించునాజ్ఞల నాఁపకుండనే ఘనుల రక్షించుశాసనముఁ జేసి

అనునిమేషంబు లోకపాలనము సేయు-ప్రభుఁడ వగునీకు నావిచారముఁ దలంప
నా మొఱాలింపఁ బాలింప నను గ్రహింపఁ-దెలిసి యెప్పుడు గలదయ్య దేవదేవ!

౩

లలితంపుఁగళల సొంపులు నింపు వెన్నెలఁ, జిలికించు నిండుజాబిలినిఁ జూపి
చెలువంపుటలరుల పొలపంపువన్నెలఁ బులకించువలపుతీవలను జూపి
సరసంపుఁ బలుకులఁ బరువంపువిరి దేనె లొలికించు శుకపికంబులనుజూపి
మురిపెంపుహొయలు నెఱి మించుముగ్ధలఁ దులకించు చిత్రవస్తువులఁ జూపి
పాలకై తన్నుఁ బీడించు ప్రాఁకుబాఁకు-బిల్లకాయను మఱపించు తల్లిలాగు
ప్రేమ నినుఁ గోరు నను మఱపింతు వేల-సచ్చిదానందలీలాప్రసన్నమూర్తి!

౪

ప్రొక్కి వేఁడుకోలంది మూఱి త్రిప్పెదు గాని బల్మిఁ జైకొన నడ్డుపడఁగలేవు
నెఱచి వేఁగుకోలంది విక్రమింతువు గాని తేఱిచూచిన నిరోధింపలేవు
విన్నవించుకోలంది మిన్నకుందువు గాని పట్టుపట్టిన మాట నెట్టలేవు
కొలుచుచున్నకొలంది కొండ యెక్కెదు గాని ధాటి సూపిన గీటు దాఁటలేవు
బింక మొకవంక సోకవంక బెరుకుఁదనముఁ-బఱపియిటువంటి మాయలు నెఱపకున్న
నాటకళగట్టదే జగన్నాటకునకు?-సత్యసాధామ! దేవతాసార్వభౌమ!

౫

పేఱులాగున నిట్లు పాఱిపోయెద వేమి సుదవులనైనను వెన్కఁ జూడవేమి
మెఱపులాగున నిట్లు మెఱసిపోయెద వేమి నింగినైనను గాలు నిల్పవేమి
గాలిలాగున నిట్లు కలిసిపోయెద వేమి దవులనైనను రూపుఁ దాల్పవేమి
గాములాగున నిట్లు కదలిపోయెద వేమి కడలనైనను శాంతిఁ గాంచవేమి
అర్ఘ్యపాత్రఁ బూని యారాత్రికం బెత్తి-ధూప ముంచి పండ్లఁదోసి లొగ్గి
యెవరు పిలిచిరయ్య, యిచటి కేఁగెదవయ్య? ప్రణయగుణసనాథ! ప్రాణనాథ!

౬

ఉపవాసమే కాని యెపుడైనఁ బుడిసెఁడుజలమైనఁ ద్రాగినజాడ లేదు
ఆసనమే కాని యేమైనఁ బట్టెఁడోగిరమైనఁ జైకొన్న గుఱుతు లేదు

నివాసము చేయవలసినట్లు ఉత్తరువుచేసి, అక్కడనుతీసి నున్నారు. వీరిపుత్రులు శ్రీతిక్కాసాహేబుగారినిచేపల వివచ్చి విడిచినారు. ఇప్పుడక్కడ వీరు ప్రవాసము ప్రభుత్వమువారు మహారాజును జేసినారు.

నా భా మ హా రా జు




శుద్ధరువబ్రహ్మచారి — స్వామీ



మహారాజు

ఘటం సుందరం అయ్యరు



ఇది మద్రాసు కాంగ్రెసుదినములలో తీసిన ఒక ఛాయాచిత్రము. ఘటం సుందరం అయ్యరుగారు (ఉమాయల్ పురము) ఘటవాద్యమున నాదంములని రెల్ల రెఱిగిన విషయమే. ఒక మట్టిపాత్ర—కుండ— మీద వీరు వాయించి తమకును, తమచేతికుండకునుగూడ పూజ్యస్థానమును సంపాదించినవారు. వారి అపూజ్యచిత్రమేయిది!

...రమున దొరకిన క్రొత్త నాణెములు

...డాక్టరు కే. యస్. సీతారామగారికి ౧౫౦ ...ార్వములను కృత్తపులనాణెములు కొల్లాపురమున దొరకినవి. ఇవి రుద్రదమునుని, అతినికుమారుని, మనువుని సూచించుచున్నవి. వీరు పశ్చిమక్షాత్రపులుగా చూపట్టుచున్నారు. వీరు కతియవాడును పాలించినవారగుదురు. నాణెములు కొల్లాపురమున దొరకుటవలన వీరి రాజ్యము కొల్లాపురమువఱకు వ్యాపించినదన వచ్చును. నాణెము ముఖమున రాజొయొక్క చిత్రమో, విగ్రహమో యుండును. క్రింద గ్రీకుభాషను అతనిపే రుండును.



వెనుకవైపున స్తూపమో, లేక ఏదేని బౌద్ధచిహ్నమో ఉండును. క్రింద ఆకాలపు బ్రాహ్మీలిపిని లేఖన ముండును.

[26-2-28 టైమ్సు ఆఫు ఇండియా]

ఆంధ్రదేశ చరిత్రపరిశోధనము

రెవరెండు ఫాదరు హీరాసుగారికి తెలుగుదేశచరిత్ర పరిశోధన గావించుటకై శ్రీయుతులు విఠోబా కే. పుపాలాగారు (బొంబాయి పురవాసులు) రు. ౩౦౦ ఇచ్చి, మఱియు నొక సంవత్సరమువఱకు నెలకు రు. ౩౦ వంతున ఇచ్చుటకు వాగ్దానము చేసినట్లు తెలుగుసమా

సంచారమేకాని క్షణమైన రవ్వంత యడుగైన నిలిపిన యచ్చు లేదు
జాగారమేకాని పేగైన గాసంత కనైన్న మూసిన చిన్నె లేదు.
పానకంబు చేసి పరమాన్నమును వండి-మెఱుఁగుపీఁట వెట్టి విరులు పఱిచి
యెదురు సూచుచుంటి నిల్లు చేరఁగదోయి-ప్రణయగుణసనాథ! ప్రాణనాథ!

౪

ఏచుక్కతళుక్కులో నీచెల్వ మున్నదో చెంగల్వ నడుగనా చెప్పనేమొ
ఏపువ్వు దేనెలో నీప్రేమ యున్నదో యెలఁదేఁటి నడుగనా తెలుపునేమొ
ఏపక్షిపలుకులో నీపాట యున్నదో వినుచూలి నడుగనా వినుచునేమొ
ఏమింటితరఁగలో నీమూర్తి యున్నదో సురవేణి నడుగనా చూపునేమొ
పట్టిభ్రమలుగాక వారైన వీరైనఁ-దెలిసినంత తెలుపఁగలరె కాని
నీవు వచ్చి యెదుట నిలిచిన ట్లుండునా-ప్రణయగుణసనాథ! ప్రాణనాథ!

౫

అడుగుదమ్ములు మాయు నందువేమోయి! నాకన్నీటివరద లాకడను లేవె
అంధకారము గ్రమ్ము నందువేమోయి! నావిరహాగ్ని దీప్తు లాదరిని లేవె
అతనుతాపము గల్గు నందువేమోయి! నావలపు గ్రొంకీవ లాకెలన లేవె
అశుభవాసన లంటు నందు వేమోయి! నా నిట్టూర్పుగాడ్పు లాతట్టు లేవె
హృదయపద్మాసనంబు నీయెదుటఁ బెట్టి-యుల్ల మలరంగ సేవింపనుంటి నోయి!
వేగ విచ్చేసి కొల్వు గావింపుమోయి!-సచ్చిదానంద లీలాప్రసన్నమూర్తి!

౬

ఐశ్వర్యమును గోరు ననుకొంటివో యేమొ? ఆసల నడఁగింపు మంతె చాలు
అర్ధాసనము వేఁడు ననుకొంటివో యేమొ? అడుగులకడ నిల్పు మంతె చాలు
అపవర్గ మాసించు ననుకొంటివో యేమొ? అజ్ఞాన మెడలింపు మంతె చాలు
అమృతత్వ మర్థించు ననుకొంటివో యేమొ? అభయత్వ మిప్పింపు మంతె చాలు
అంతులేని దాత దొరకెఁగదా యంచుఁ-దలకు దగని దడుగఁగల నఁటయ్య!
ఎదుటఁ బడుము చాలు నీకోరికలకేమి-ప్రణయగుణసనాథ! ప్రాణనాథ!

సూర్యరాయాంధ్ర నిఘంటు విమర్శన ఖండనము

జయంతి రామయ్యపంతులు గారు

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువులోఁ గానవచ్చెడు కొన్ని పదములను, వాని యర్థాదులను మచ్చునకై ముద్రింపించి విద్యాధికులకుఁ బంపి వానిపై వారి యభిప్రాయములఁ గోరియున్నాము. ఈమచ్చు మాటల పుస్తకము నందినవారిలో చిలుకూరి నారాయణరావుగా రొకరు. వీరు తమ యభిప్రాయమును మాకుఁ దెలిపియుండలేదు గాని యించుమించు పదినెలలయిన పిదప సూర్యరాయాంధ్రనిఘంటువను శీర్షికతో నొక విమర్శనము గతించిన యాశ్వయుజమాసమందు వెలువడిన భారతిపత్రికలోఁ బ్రకటించినారు. ఈవిమర్శనము కేవలదోషారోపణమే కాని నిజమయిన గుణదోషవిమర్శనము గాదు. "ఈవిమర్శనమును అందరికీ తెలిసేటట్టు ప్రకటించడ మెందుకు? పరిషత్తువారికే పంపితే వారు ఉపయోగించుకొంటారు" అని కొందఱు మిత్రు లుపదేశించినను నారాయణరావుగా రాయుపదేశమును నిరాకరించి, "దేశములోని భాషాభిమానులందరూ ఈవిషయమై ఆలోచించవలసి ఉన్న" దని తలంచి వ్యాసమును పత్రికలోఁ బ్రకటించినారు. వ్యాసములో "చులుకుపాలు కొంచెము ఎక్కువగా పడిన" దని యొప్పుకొనుచు, "చులుక్కుమంటేనే కాని చులుకు పుట్టదనే ఉద్దేశముతో అట్లు వ్రాసినానుగాని మరియొకటి కా" దని సమాధానము చెప్పినారు. ఈవ్రాఁతనుబట్టి నారాయణరావుగా రేయుద్దేశములో నీవిమర్శనము చేసినారో తెలుసుకొనఁగలరు. వీరు వ్రాసిన దించుమించుగా నంతయు నసంగతముగాను, పరుషముగాను నున్నను, గ్రాహ్యమయినదానిని గ్రహించుటయుఁ, గానిదానిని విడుచుటయుఁ దగునుగాని విమర్శనమును ఖండించుట యనావశ్యకమని తలఁచితిని. కాని, యానడుమ బళ్లారిలో జరిగిన యాంధ్రసాహిత్యపరిషద్వార్షికసభయం దగ్రాసనాధిపతిగారి సెలవుప్రకార మీవిమర్శనములోని కొన్ని విషయములకు నేను సమాధానము చెప్పవలసివచ్చినది. అది చిన్నపండితులు నారాయణరావుగారి విమర్శనములోని దోషారోపణము సరియైనదియేమోయని జనులు భ్రాంతిపొందవచ్చుననియు, నట్టిభ్రాంతి గలుగకుండ విమర్శనమును ఖండించుట కర్తవ్యమనియు నొక్కి చెప్పినందున వారిమాట పాటించి విమర్శనములోని దోషములను స్థాలీపులాకన్యాయముగాఁ జూపఁదలఁచినాను. నారాయణరావుగారి వాక్యములలోఁ గొన్ని సత్యేతరములు, కొన్ని పాండిత్యాభావజనితములు. వీనిని పండితులు యథాసందర్భముగా గ్రహింతురుగాక.

నారాయణరావుగారి విమర్శనములోఁ గొంత భాగము "నిఘంటువు బహిరాకారమును" సూచించినదియును, మఱికొంతభాగము "దానిలోపలివిషయమును పరిశీలించు" నదియు నైయున్నది. ఈవిమర్శన మెట్లున్నదో చూతము.

౧. నిఘంటునిర్మాణారంభమునకుఁ బూర్వము నిఘంటునిర్మాణపద్ధతినిగూర్చి నేనొకవ్యాసము ప్రకటించితిననియు, నందు కిట్టెలుగారి కన్నడనిఘంటువును, గండర్టుగారి మళయాళనిఘంటువును ఆదర్శములుగా గ్రహించితిననియు, సూర్యరాయాంధ్రనిఘంటువులో మాత్ర మానిఘంటువులఛాయ లేమియు లేవనియు వ్రాసినారు. 1912.వ సంవత్సరములో నే నీవిషయమయి యొకవ్యాసము ప్రకటించినాను. నారాయణరావుగారు స్మరించినవ్యాస మదియేయని తలఁచెదను. ఈవ్యాసములో గండర్టుగారి నిఘంటువును నే నాదర్శముగా గ్రహించినట్లు లేదుసరిగదా, గండర్టుగారి పేరయినను లేదు. ఈవిపరీతజ్ఞానము నారాయణరావుగారి కెక్కడనుండి వచ్చినదో తెలియదు. ఇది చిన్నవిషయమయినను విమర్శననాటకమునకు నాందిగా గ్రహింపఁదగియున్నది.

నేను పదునైదు సంవత్సరముల క్రిందట రచించిన వ్యాసమును నారాయణరావుగారు ఉదాహరించిరిగదా! రెండుసంవత్సరముల క్రిందట నేను రచించి చెన్నపురిలో జరిగిన Oriental Conference కు బంపిన Dravidian Lexicography అను వ్యాసమును చదివినచో నారాయణరావుగారు నా యభిప్రాయమును చక్కఁగా గ్రహింపఁగలిగియుందురనియు, విమర్శనములోని యసంగతపు వ్రాఁతలు కొన్నియయిన వ్రాయకుందురనియు నా నమ్మకము.

౨. "ఇచ్చిన సంకేతములు విలక్షణముగా నుండుట" అని ఆక్షేపణము చేయుచు; "పట్టికలో ఇవ్వబడ్డ అధ్యాత్మరామాయణము, ఘటికాచలమాహాత్మ్యము, నరసభూపాలీయము, రుక్మాంగదచరిత్రము, శశాంకవిజయము, సీతారామాంజనేయ సంవాదము, సుమతిశతకము అను గ్రంథములనుంచి ఉదాహరణములు లేవు." అని వ్రాసినారు. ఇది యెంతసత్యమో చూతుఁడు. అధ్యాత్మ రామాయణప్రయోగము మద్రుపదముల పుస్తకమున ౭౫-వ పుటలో 'అందిక' అను పదముక్రింద నున్నది. నరసభూపాలీయప్రయోగము 12-వ పుటలో 'అను' ౨-వ యర్థముక్రింద నున్నది. (ప్రయోగబాహుళ్యము గలచోటను, పర్యాయదాహరణము నావశ్యకమని తోఁచిన చోటను గ్రంథనామము, పద్యసంఖ్యయుమాత్ర మీయఁబడినవని చదువరులు గ్రహింతురుగాక!) రుక్మాంగద చరిత్ర ప్రయోగము 21-వ పుటలో 'అంటు' అనుపదము క్రింద నున్నది. "కొన్ని పదాలకు ప్రయోగాలివ్వకుండా గ్రంథము, ఆశ్వాసము, పద్యసంఖ్యమాత్ర మిచ్చి ఊరకొన్నారు. చూ:......అంటు-రుక్మాం. ౧-౬." అని నారాయణరావుగారే చూపియున్నారు. శశాంకవిజయ ప్రయోగము 49-వ పుటలో 'కాసి' అనుపదము 8-వ యర్థముక్రింద నున్నది. సీతారామాంజనేయసంవాదప్రయోగము 84-వ పుటలో "అందు-అ.క్రి.లభ్యమగు" అను నర్థముక్రింద నున్నది. సుమతిశతక ప్రయోగము 3౦-వ పుటలో అనుధాతువు ౨-వ యర్థముక్రింద నున్నది. ఘటికాచలమాహాత్మ్య ప్రయోగము 'అనిక' అనుపదము 2-వ యర్థము క్రింద నున్నది. ఆయర్థము ప్రకృతపుఁగూర్పున సరిపడకపోవుటచేత ముద్రణసమయమునఁ దీసివేయఁబడినది. అంతకుముందే యచ్చుపడిన సంకేతముల పట్టికలో మరలఁ గొట్టివేయుట కవకాశము లేకపోవుటచే నదిమాత్రము నిల్చియున్నది. అది నారాయణరావుగారికిఁ గనఁబడకపోవుట సహజమే. కాని మిగిలిన 6 పుస్తకముల యుదాహరణము లేల కనఁబడలేదో?

3. సంస్కృతశబ్దము లతిమాత్రముగా నున్నవని యొక యాక్షేపము. అట్లని యూరకొనక "కిట్టెలు, గండర్టుగార్లు తమనిఘంటువులోనికి తమతమ భాషలలోనికి అన్యముగా చేరిన సంస్కృతపదములనే తీసుకొన్నారు." అని యొకచోట వ్రాసినారు. మఱియాశనిఘంటువుమాట యెట్లున్నను కన్నడనిఘంటువు విషయమయి యీవాక్య మబద్ధము. ఆనిఘంటువును చక్కఁగాఁ జూచినవా రట్లనరు. కిట్టెలుగారు Monier Williams బృహన్నిఘంటువులోనున్న పదముల నించుమించుగా నన్నింటిని గ్రహించినారు.

మఱియొకచోట, "ఆలాగయితే మనభాషలోనికి ఇంగ్లీషు, ఫ్రెంచి, బవతికీచు, అరబ్బీ, పారసీ, హిందూస్థానీ, మహారాష్ట్రము మొదలైనభాషలలోని పదాలు వచ్చినవని, ఆభాషలలోని శబ్దాలన్నీ మనకు ఎప్పుడో ఒకప్పుడు పనికిరాకపోతవా అన్నకారణముచేత ఆయాభాషలనిఘంటువులను తెనుఁగుచేసి, మనబృహన్నిఘంటువులోనికి ఎక్కించుకోవలసినదేనా?" అని వ్రాసినారు. ఆంధ్రభాషాస్వరూపమును, దానికిని సంస్కృతమునకును గల సంబంధమును చక్కఁగా నెఱిఁగియుండవలసిన నారాయణరావుగా రిట్లు వ్రాయుట చిత్రము. ఈవిషయమును Dravidian Lexicography లో నేను చర్చించియున్నాను. నా. రావుగా రది చూతురుగాక!

౪. "అంకనీయము, అంకిని, అంకితవ్యము, అంక్యము అనేపదములు ఆప్టేనిఘంటువులో కూడా లేవు" అని వ్రాసినారు ఆప్టేనిఘంటువులో లేనిపదములను చేర్చుట దోషము కాదు. దోషముమాట యటుంచి యీశబ్దము లాప్టేలో లేవనుమాట యెంతసత్యమో చూతము. 'అంక్యము' అనుపదము ఆప్టేనిఘంటువులో 16-వ పుట

లో "అంక్య A (అంక్ + య్బల్) Fit to be branded, marked or counted" అని యున్నది. ఇది గ్రహించినప్పుడు దీనికి రూపాంతరములగు 'అంకనీయము, అంకితవ్యము' అనునవియును గ్రాహ్యములే. అవి వలదనుట "పాక్యము" అనురూపము గ్రహించి, పకనీయము, పక్తవ్యము అనురూపములు వలదనుటవంటిది. సంస్కృతనిఘంటువులలో నీరూపములకుఁ బ్రకృతియైన 'అంక్' (అకి) ధాతువు చూపఁబడును గాన దానినుండి సంస్కృతవిద్యార్థు లీరూపముల నేర్పఱచుకొనఁగలరు. తెలుఁగు నిఘంటువులలోఁ బ్రకృతి చూపఁబడదు. కావున నాంధ్రవిద్యార్థికి రూపము లేర్పఱచుకొను త్రోవ తెలియదు. కావున నీరూపములు గ్రహించుట యావశ్యకము. మృదంగాదిపర్యాయమగు 'అంక్య' శబ్దమునకు ముందు దానికిఁగల విశేషణార్థము ఆప్టేలో నున్నది. నారాయణరావుగారు వ్రాసినట్లు లేకపోలేదు. ఇంక 'అంకిని' శబ్దమో ఆప్టే నిఘంటువున 16 వ పుటలో 'అంకిన్' అనుశబ్దముక్రింద నున్నది. కనఁబడియో, కనఁబడకయో 'అంక్య, అంకిని' అనుపదములు ఆప్టేలో లేవని వ్రాసినారు.

౫. "'అంగరు' ఈపదము దేశ్యమైనప్పు డుండే అర్థములను వ్రాసినారు కారు. కాని 'అంగు' అనేమాటకు "అంగము, విఘ్నము" అని అర్థము వ్రాసినారు" అని నారాయణరావుగారు వ్రాసినారు. మచ్చుపదముల పుస్తకము 11-వ పుటలో "అంగము-వి- (క) అంగ-విఘ్నము, కీడు." అని ఉదాహరణసహితముగా నున్నది. నారాయణరావుగారి కగపడలేదు కాఁబోలు.

౬. మఱియు నారాయణరావుగారు భారతి 11-వ పుటలో "అకి (కి-అర్థము) తిట్టుటయందు "అన్" అని ద్రుతసహితముగానుండును" అని వ్రాసినారు. మచ్చుపదముల పుస్తకమున ద్రుతాంతమని వ్రాయనట్లును, తమరు ద్రుతాంతమని తెలుపుచున్నట్లును లోకమునకువెల్లడి చేయుచున్నారు. కాని మచ్చుపదముల పుస్తకమున "అకి ప్ర. ద్రు. ౧. ఔపవిభక్తికముల...౨. క్రియలపై... ౩. తిట్టునపుడు క్రియలకుదిని చేర్పఁబడును." అని యున్నది. ద్రుతాంతమని స్పష్టముగా నుండఁగా మఱి యొకవిధముగా వ్రాయుట యెందులకో? ఇట్టి వింకను ఎన్నియో కలవు గాని గ్రంథవిస్తరభీతిచే వ్రాయక విరమించుట యైనది.

౭. "నిఘంటు నిర్మాతలు ముఖ్యముగా తమ నిఘంటువును కొనుటకు డబ్బు తక్కువగా ఉన్నవారి విషయములోనూ, దానిని ఉంచుకొనుటకు ఎక్కువగా స్థలము లేనివారి విషయములోనూ, దానిని మోయవలసిన బలము చాలనివారి విషయములోనూ ఆలోచించవలసిన సంగతి తాము చేయబోయే నిఘంటువు పుటల సంఖ్య అనవసరముగా పెంచకుండవలెనని మనవిచేస్తున్నాను." అని వ్రాసి గ్రంథమును సంకుచితముగా చేయుటకుఁ గొన్ని మార్గములు చూపినారు. ఈమార్గములు మేము యోజించనివికావు. యోజించియే మేము వలంబించిన నిఘంటు నిర్మాణపద్ధతి కనుకూలములయిన రీతుల ననుసరించినాము. నిఘంటువు ప్రథమసంపుటములోఁ గానవచ్చు రీతిగను జూచినప్పు డిది విశదమగును. పుస్తకము మోయుటకు దేహబలమును, కొనుట కర్థబలమును, చదివి యుపయోగించుకొనుటకు బుద్ధిబలమును గలవారి నిమిత్తమే యీనిఘంటువు ఉద్దేశింపఁబడినది గాని యీబలములు లేనివారికొఱకుఁ గాదని చెప్పవలసి యున్నది

౮. "అంగలార్చు" పదమునకు మేము వ్రాసిన యర్థము సరికాదనియు, "గంతులువేయు" నని యర్థమనియు నారాయణరావుగారు సెలవిచ్చినారు. "దుఃఖించు" అనునర్థము "ఆలంకారిక"మఁట! ఆలంకారికమన నేరితాత్పర్యమేమో? మే మిచ్చిన యుదాహరణములలో — అనఁగా — "గోంద్రని యంగలార్చుచున్, వన్నెఁ దిట్టుకొని నేతికి నేతికి నంగలార్పఁగన్, అలికి చే నంగలార్చుచు నన్యసతులఁ జూచి గ్రుక్కిళ్ళుమ్రింగుచు......" అను నీస్థలములందు గంతులువేయుట సరిపోవునా?

౯. 'అంగవించు' శబ్దమును గుఱించి వ్రాయుచు, "ఉదాహరణములో 'అంగవించిరేని' అనేదానికి 'కదియు, సమీపించు' అనే అర్థముకంటె 'విజృంభించు'

అనే అర్థము బాగుంటుందేమో?" అని ప్రశ్నించినారు. ఈశబ్దమునకు నిఘంటువులో నాలుగర్థము లీయఁబడినవి. మొదటియర్థము "కదియు, సమీపించు"నని. ఈయర్థమున కిచ్చిన యుదాహరణము చూడుఁడు:

ఆ. పదము గదురఁజేసి మది మోహ మెక్కించి
చూపుఁదీఁగెలందుఁ జుట్టుకొల్పి
యొట్టి మునులనైన నట్టనఁ జెడఁజూతు
రంగవించిరేని యబ్జముఖులు.

ఆ. బుద్ధిమంతులైన పురుషుల కంగనా
జనులఁ జేరియునికి చనదు గాన
నీసరోజవదన లిట్లు నన్ గదియక
యుండ నింటికరుగ టొప్పుననుచు.

—పద్మ. 3-౧౭౯.

ఇచ్చట 'విజృంభించు' అని యర్థము చెప్పవలెనఁట! 'కదియు' అనునర్థము పొసఁగదఁట నారాయణరావుగారికి! ఈ రీపద్యముల రెంటిని గలిపి సవిమర్శముగాఁ జదివినారా, లేదా యని సందేహము పొడముచున్నది.

౧౦. 'అ' (౨-అర్థము.) వ్యతిరేకార్థకప్రత్యయము పరమగునప్పుడు ధాతువుల తుదియకారమున కాదేశముగా వచ్చువర్ణము. ఉదా: చేయఁడు, చేయక, చేయమి అని వ్రాసినారు. పైయుదాహరణములలో వ్యతిరేకార్థకప్రత్యయ మేది? 'అ' అనేదే అని చెప్పవలెనుగదా? కాని పైఅర్థములో ఏదో మరిఒకప్రత్యయ మున్నట్లు ధ్వనిస్తున్నది." అని-

నారాయణరావుగారు వ్రాసిన వ్రాఁత సరికాదు. 'చేయక, చేయమి' ఇత్యాది పదములలో చివరవర్ణము ప్రత్యయము. అదిపరమయినప్పుడు ధాత్వంతోకారమున కకార మాదేశమయినది. అకారమే ప్రత్యయమయినచో కవర్ణక మివర్ణకము లేమగును? ప్రత్యయమునిాఁది ప్రత్యయ మందురా?

౧౧. 'అ' (౬ అర్థము)నుగుఱించి వ్రాయుచు, "'విధి త్వైకవచనము—'ఇచట సంధి ఎట్లు సిద్ధించినదో" అని వ్రాసినారు. ఇచట సంధి యెట్లు సిద్ధించినదో యేవిద్యార్థి నడిగినను చెప్పును. ఈమాత్రమయినను తెలియనివారు నిఘంటు విమర్శనమున కేల యత్నింపవలెనో!

౧౨. "అ" 4. (౭-అర్థము) 'నిల్వరయేని' అనుచోట అకారము అలంకారికము కాదు. నిల్వకేనిల్వరేని అని యర్థము." అని వ్రాసినారు. అలంకారికమన నేరి తాత్పర్య మేమో? ఉదాహృతమయినది "అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని" ఇత్యాది భారతపద్యము. ఇందు అకారము వాక్యాలంకారముగా నుపయోగింపఁబడినదని మేము వ్రాసినాము. వాక్యాలంకారమనఁగా కేవల పాదపూరకమని భావము. నారాయణరావుగా రిచట అవధారణార్థము చెప్పుదురఁట. అది కుదురదు. పూర్వోదాహృతపద్యపాదమునకు మూలము "న సా సభా యత్ర న సంతి సజ్జనాః" అని యున్నది. ఇం దవధారణార్థకము లేదు. తక్కిన మూఁడుపద్యపాదములలోఁగూడ నవధారణార్థకము లేదు. ఈపద్యమం దవధారణార్థ మసంగతము. ఆర్యులు లేనే లేనిది సభ కాదనుటలో విశేష మేమున్నది? ఆర్యులు లేనిది సభ కాదనిన సరిపోలేదా?

౧౩. "అంచుకయించుక- అవ్య. కొంచెము, ఇంచుక. ఉదా:-ఉ. ఆడకుగాని మాట లోకయంచుకయించుక నీనులొగ్గి నా, యాడినమాట లెల్ల వినునర్మిలితో. ...పి.తే.సం. ౭-౧౪౯. ప్రయోగాంతరము కనఁబడలేదు." అని మచ్చుపదముల పుస్తకములో నుండఁగా, "అంచుక యించుక:—అనఁగా 'అక్కడకొంచెము, ఇక్కడ కొంచెము' అని అర్థము. కాని, కేవలము 'కొంచెము' అని కాని, 'ఇంచుక' అనికాని యర్థముకాదు." అని నారాయణరావుగారు వ్రాసినారు. ఈపద్యము 'వాచం న మిశ్రయతి యద్యపి మే వచోభిః, కర్ణం దదా త్యభిముఖం మయి భాషమాణే' అను అభిజ్ఞానశాకుంతలము ౧-౨౮వ శ్లోకమునకు అనువాదము. తద్వ్యాఖ్యానమున మొదటి పాదమునకు "మయా సహ న వక్తీత్యర్థః" అనియు, రెండవపాదమునకు "మదుక్తం సాదరం శృణోతీత్యర్థః" అనియు నున్నది. 'నాతో కొంచెమైనను మాటలాడదు' అని చెప్పుటయే కవియుద్దేశమును, సందర్భోచితమును. 'అక్కడ కొంచెము

ఇక్కడ కొంచెము మాటలాడెదరు' అనుటలో నర్థ మేమున్నది?

౧౪. "అ"- ఆప్తేనుంచి అన్ని అర్థములు ఎత్తుకొన్నారు. గాని 'అనుత్తమ' మొదలగు వాటిలో 'అ' అర్థభేదమును కలిగించదు అనేముక్కను వదలివేసినారు" అని నారాయణరావుగారు వ్రాసినారు. ఆముక్క వదలి వేయఁదగినది కావున వదలివేయుట యైనది. 'అనుత్తమము' అనఁగా, "దీనికంటె ఉత్తమమైనది లేదో అది." అని సమాసార్థము. ఇందు "అ"కు "లేదు" అనునర్థమే కదా! "ఈశబ్దములోని "అ" అర్థభేదమును కలిగించదు." అని ఆప్తేగారు పూర్వదృష్టితో వ్రాసిన మాట భాషాసంప్రదాయమునకు విరుద్ధము.

౧౫. భారతి 16-వ పుటలో-iv(అ)లో "ఇతర భాషాపదములు సరిగా ఇవ్వకపోవడము. చూ॰ 'అంకపన్నియ' (త-అంకపడి.) అని వ్రాసినారు. తమిళములో 'అంగప్పడి' అనికాని, 'అంగబడి' అనికాని ఉంటుంది. 'అంగపడి' అని ఉండదు." అని నారాయణరావుగారు శాసించినారు.

ఎంత దృఢముగా చెప్పినారు! మద్రాసు విశ్వవిద్యాలయమువారు ప్రకటించిన తమిళ నిఘంటువు (Tamil Lexicon)న "అంకపడి" అని అఱవలిపిలోను, 'Ankapati' అని ఆంగ్లలిపిలోను ఉన్నది. Winslow గారిచేఁ గూర్పఁబడిన ద్రావిడాంగ్ల నిఘంటువున 'అంగపడి, అంగవడి' అని రెండు రూపములు కలవు. కారొనేషను తమిళనిఘంటువు (Coronation Tamil Dictionary) మాండవపూర్వ (ఇందు అఱవ పదములకు అఱవపదములతోనే అర్థము కలదు.) లో 'అంగపడి, అంగవడి' అను రూపములు కలవు. కాని నారాయణరావుగారు చూపిన 'అంగప్పడి' మాత్ర మెక్కడను కనఁబడలేదు. అఱవమున 'క, గ' లకు 'ప, బ' లకు వ్రాతలో భేదము కనిపట్టుటకు అవకాశము లేదు. ఆంగ్లలిపిలో "ప" అనియే స్పష్టముగా చూపఁబడినది. ద్రావిడ భాషా విషయమున మాకు సాహాయ్యము చేసినవారుకూడ 'అంగపడి' అనియే వ్రాసినారు. ద్రావిడభాషా విషయమున ఇన్ని నిఘంటువులును అప్రమాణము లనియు, నారాయణరావుగారి వాక్యములు వేదవాక్యము లనియు అనుకొనుట యెట్లు?

౧౬. నారాయణరావుగారు—"అంకము" దీనికి "తోడ" అనే అర్థములో ప్రయోగము లున్నవా?— అని వ్రాసి యున్నారు.

ఈయర్థమందు సంస్కృతవాఙ్మయమునఁగూడఁ బ్రయోగము లున్నవి. కాని తెలుఁగులోఁ బ్రయోగ మిచ్చిన నారాయణరావుగారికిఁ జాలును. ఇదిగో ఆప్రయోగము:

గీ. తండ్రితోడ నెక్క వేడుక దలఁచె చేరి.

క. నిను వాడిన యా సురుచి వ
చనములు సత్యంబు లనుచు సర్వశరణ్యం
డనఁగల హరి చరణంబుల
గను జనకుని యంక మెక్కఁగాఁ దలఁచెదన్.
—భాగ. ౪-౨౧౯, ౨౩౧.

కొందఱు కవులు "ఒడి, తోడ" అను నర్థభేదము పాటింపకయే అంకశబ్దము వాడియున్నారు. ఆభావము మాపుటకయియే ఒకసంఖ్యక్రిందనే ఈవిచ్ఛేదమును సూచించు గుఱుతు (;) తో నిఘంటువున నర్థము గ్రహింపఁబడినది. ప్రయోగము నిచ్చిన నిచ్చిరనియు, ఈయకున్నచో నీయలేదనియునా? ఇంకను ఇట్టి ప్రశ్నలెన్నియో యున్నవి. వానికి సమాధానము వ్రాయుట కాలహరణమగును. అయిన నొక్క "అంకుర" శబ్దమును గుఱించి వ్రాసి మానివేసెదము.

౧౭. నారాయణరావుగారు "అంకురము (౨. ముకుళము, మొగ్గ)—ఈయర్థము శబ్దరత్నాకరములో లేదు. ఇందుకు ప్రయోగమిస్తే బాగా ఉండును." అని వ్రాసినారు.

శబ్దరత్నాకరమునఁ లేకపోయిన నేమి? శబ్దరత్నాకరమునఁ లేదు, ఆప్తేలోను లేదు. ఇది వాచస్పత్యము నుండి గ్రహింపఁబడినది. అగ్గిమీఁద గుగ్గిలము వేసినట్లు ఆప్తేనుండి గ్రహించినదానికి "వలదు" అను నారాయణరావుగారికి వాచస్పత్యమునుండి గ్రహించినా మని

తెలిసినచో నింగుల గోపకు వచ్చునేమో! ప్రయోగము లున్నవి. సంస్కృతగ్రంథములలో "ప. సుసంసిదవీచా దంసరదిణ్ణో కామస్స గహిదధణు అస్సు; పహిల జణా వఇలత్తో పంచబ్భహి ఓషహో వోహి. ఛాయా: శ్వసన్ మయా చూతాంకురద త్తః కామాయ గృహీతధనుషే, పథిక జనయువతిలక్ష్యః పంచాభ్యధిక శ్శరో భవ" శాకుంతల- ౬-అం. ౩- శ్లో. దీని ననుసరించియే ముకుళార్థము వాచస్పత్యమున గ్రహింపఁబడి యుండును. - ఆంధ్రగ్రంథములలో-

ఉ. చలితాంభోజసరోంగుళీతమీర
　　స్ఫాలితాంబుల గోమలే
తరులసన్నాపము నబ్జమాత్రగుణముం
　　జాతాంకురాశోకకు
ట్మలజాతి ప్రసవాస్త్రపూర్ణ శరధుల్
　　మంత్రించి వశ్యాత్మతా
దుల సన్నాహము చేసి మారుఁడు జగ
　　త్క్షోభంబు సంధిల్లఁగాన్.

కవిరాజశిఖామణి నన్నెచోడకుమారసంభవము ౪-౪౭3

గో. " 'అంగజాలలు అనేదానికి ఏకవచనప్రయోగము కనఁబడలేదు' అని వ్రాసినారు. అయితే ఇది నిత్యబహువచన మంటారా; 'గ్రామ్యములో అంగజాలవాఁడు= A village drudge' అని వ్రాసి యున్నది గదా!" అని నారాయణరావుగారు మఱియొక ప్రశ్న వేసియున్నారు. "అంగజాలవాఁడు" అనినచో వృత్తి యందు విభక్తి లోపించినదని చెప్పవచ్చును. ఏకవచనప్రయోగము దొరకినచో గ్రహింపవచ్చు ననెడి భావముతోనే ఏకవచనమునకుఁ బ్రయోగము లేదని వ్రాసినాము. "బహువచన మంటారా?" అని వేసే ప్రశ్న ఎందులకు?

గో. 'అంగవట్టము' క్రిందవ్యుత్పత్తిగా నిచ్చినదానిని అర్థముగా నిచ్చినారని వ్రాసి 'యీయర్థమున ప్రయోగ మున్నదా?' అని వేసిన ప్రశ్న ఎంత గట్టిప్రశ్నయో చదువరు లూహింతురుగాక.

౨౦. భారతి 15-వ పుటలో-"అగుడెంచు=అగు' అని వ్రాసినారు. 'గతించు, కడచు' అని అర్థము వ్రాసినారు. 'ఏనేఁడు'లగుడెంచె, సరోరుహాప్తుఁ డుదయం బగుడెంచెను' అంటే 'ఏనేఁడులు గతించినవి, సరోరుహాప్తుఁ డుదయించెను' అని దేఁపాటిభాషాజ్ఞానము కలవారూ చెప్పరు. ఏనేఁడులయినవి, ఏనేఁడులు కావచ్చినవి, అనేవి ఏకార్థములు కావు. 'అగుడెంచె' అంటే 'ఇంకా కాలేదు; కాని కొంచెము కాలములో అవుతుంది' అని అర్థము" అని నారాయణరావుగారు వ్రాసియున్నారు. "అగుడెంచు=అగు" అని వ్రాసి, అనుభావ్యర్థములలో నే యర్థము ఇచ్చిన యుదాహరణమున సరిపడునో యది చూపుటకై 'కడచు, గతించు' అనుటకు "ఏనేఁడు లగుడెంచె..." అను నుదాహరణమును, 'కలదియగు' అనుటకు "అంత సరోరుహాప్తుఁ డుదయం బగుడెంచె" నను నుదాహరణమును నిచ్చినాము. రెండవయుదాహరణములో 'ఉదయం బగుడెంచు=ఉదయముకలవాఁడగు' అనఁగా, ఉదితుఁడగు, ఉదయించు, అని తాత్పర్యము. ఆయర్థమును దెలుపుటకే యాయుదాహరణ మీయఁబడినదికాని "గతించు" అనుదానికిఁ గాదు. అందు "అగుడెంచు"నకు "కడచు, గతించు" అనునర్థముతో సంబంధమే లేదు. నారాయణరావుగారి వ్రాఁతలో "అగుడెంచె అంటే ఇంకా కాలేదు కాని కొంచెముకాలములో అవుతుంది" అని యర్థనిర్ణయము చేసినారు. ఈయర్థము పై రెండుస్థలములయందుఁగూడను కుదురదు. భారతిప్రయోగములో నైదు సంవత్సరము లయినవనియే చెప్పవలెను. లేకున్నచో "అర్జునుఁ డింత కేతెంచున్= ఈపాటికి కర్జునుఁడు వచ్చియుండును." అనునది సంగతముకాదు. అర్జునుఁ డయిదుసంవత్సరములు పూర్తియయినఁగాని వచ్చుట సంభవింపదని ధర్మరాజెఱిఁగి యీ వాక్యములు పలికినట్లు కథాసందర్భమున సంస్కృతాంధ్రభారతములు చూచినఁ దెలియును.

ఇక నిర్వచనోత్తర రామాయణమున ౬-ఆ. ౮౪-ప. ఉదాహరణములో వృథగా నుదాహరణము పెద్దది యిచ్చుట యిష్టము లేక కొంచెముభాగమే యిచ్చియున్నాము.

ఉ. "అంత సరోరుహాప్తుఁ డుదయం బగుడెంచె... సత్వరుఁడై చనుదెంచె నోర్కి-నాన్" అనుచోట "ఉద

యము కావచ్చినది" అను నర్థ మెంతమాత్రము పొసఁగదు. ఆపద్యాంతముననున్న "చనుదెంచె" అనుధాతుకాలిక క్రియచే నైనను ఉదయ మయ్యెననియే గ్రహింపవలయునుగదా!

౨౧. నిఘంటువిమర్శనముతోఁ దృప్తిఁ బొందక నారాయణరావుగారు మచ్చుపదముల పుస్తకములోని పీఠికనుగూడ విమర్శింపఁదలంచి, భారతి 17-వ పుటలో నీప్రకారము వ్రాసినారు:

"నియమములు" అని ఇరవై నాలుగు వాక్యములు వ్రాసినారు. (అ) అందులో ఈవాక్యముల పొందికను, అన్వయమును చూడవచ్చును. 'అప్రయత్నము మాని... కుండలాకారచిహ్నము లుంపఁబడినవి.' 'అర్థసంఖ్యను గ్రహించినతరువాతనే ద్రావిడాది పదములు.. గ్రహింపఁబడినవి' 'ఆపదములలో ముఖ్యములని తోఁచినవి... చూ అని వ్రాయఁబడినది.' 'పదమును స్వతంత్రపదమునుగానే గ్రహించి...ప్రకృతి యనుకొనిన పద మీయఁబడినది' పీఠిక నిఘంటువునకంటె భిన్నమైనది గావున నందలి దోషములు నిఘంటువును బాధింపవు. అయినను నారాయణరావుగారి యాక్షేపమునకు సంగ్రహముగాఁ బ్రత్యుత్తర మీయఁదలఁచినాము. ఈయాక్షేపములోని భావము స్పష్టముగా లేదు కాని నారాయణరావుగారి గురువులయిన గిడుగు రామమూర్తిపంతులుగారి యభిప్రాయము కొంతకాలముక్రిందటి కృష్ణాపత్రికలో నిట్లు వ్రాయఁబడినది:

"ఈనిఘంటునియమములు వివరిస్తూ వ్రాసిన పీఠికలో నాలుగైదు వాక్యములకు అన్వయము కుదరదు. కర్తఅసమాపకక్రియను చేసి దాని సమాపకక్రియకర్మగ్రాహ్యధములో వ్రాసినారు. దీనికి ప్రయోగము కనబడదు"

ఇదియే నారాయణరావుగారి యభిప్రాయము కూడనని తలఁచెదము. రామమూర్తి పంతులుగారికిఁ గనఁబడని ప్రయోగము లివిగో-

ఆ. మొదలి పెక్కు జన్మములఁ బుణ్యకర్మముల్
పరఁగఁ జెక్కు-సేసి పడయఁబడిన
యట్టి యొఱుక జనుల కాక్షణమాత్రన
చెఱచు మద్యసేవ సేయ నగునె.

—భార. ఆది. ౩.౧౭౦.

మధ్యాక్కర. తడయక పుట్టినవాఁడు తల్లిచేఁ దండ్రిచే విడువఁబడితి. —భార. ఆది. ౪-౧౦౨.

ఇవి నన్నయభట్టు ప్రయోగములు. ఇఁక తిక్కనసోమయాజిగారి ప్రయోగమును జిత్తగింపుఁడు:

"ఒక్క కారణంబున నుద్ధతులను విరోధులచేతం బతుల సన్నిధిఁ దలవట్టి యీడ్వంబడి వనంబున కట్టిగి..."

—భార. విరా. ౧-౩౧౩.

ఆ. ధర్మమాచరింపఁదగు మృత్యుచేఁ దల
వట్టి యీడ్వఁబడినవాఁడు బోలె-

పీఠికలోని వాక్యరచనలు రామమూర్తిపంతులుగారికిని, నారాయణరావుగారికిని రుచింపకున్న నుండవచ్చును గాని, రామమూర్తిపంతులుగారికంటె బహుగ్రంథద్రష్టలు ప్రయోగములు చేసినారు వింత.

— —

ప్రాణులలోపలం సకలవర్గములందును సర్గవృద్ధికిన్
స్త్రీనిఁ బూరుషుం గన సృజించె విధాతృఁడు భిన్నచిహ్నతన్
మానవజాతియందు నియమంబు ఘటిల్లెను భార్య భర్త నా,
జ్ఞానము పేరిమిన్; బతికి జాయ సహాయ గృహక్రియాదులన్.

భామిని భర్తమేన సగపాలనుచుందురు గాని, భర్త యే
యామెశరీరమందు నొకయర్ధము నారు; మఱిన్ దదర్ధమున్
వామ మటంద్రు గాని కుడిభాగము నా; రటుగానఁ జూడఁగాఁ
గామినితోడ సు న్మధిక గాడు, సమానయుఁగాదు భర్తకున్.

తను వొక్కటైనఁ, దనదు సృ-జన వైచిత్ర్యమున సలిపె జంపతుల జగ
జ్జనకుం డిరుమూర్తులుగా-మన మొక్కఁడై మెలఁగుటకును మనుగడయందున్.

కరములుఁ గాళ్లుఁ గర్ణములుఁ గన్నులు ఘ్రాణపుటంబులుం బర
స్పర మిరువంక సఖ్యమున సాయములై మయినెట్టు లుండునో
పురుషుఁడుఁ బువ్వుఁబోఁడి యిరువుర్ విడిగాఁ గనఁబడ్డ; నట్లె సం
సరణమునన్ బ్రవర్తిలను స్రష్ట సృజించె విచిత్రచాతురిన్.

కన్నియ దాన మిచ్చెదట కాంతున, కట్టులు వాని నీరు గా
కన్నకుఁ గాభిలం గడిగి; కట్టడ యిట్టిది గాదు సార్వమం
చన్నను, గాంతువంశమునఁ గన్నియ చేరును గాని పెండ్లి చేఁ
గన్నియవంగసంబునకుఁ గాంతుఁడు చెందఁడుగాదె యెమ్మెడన్.

ఆలికిఁ బేరు క్షేత్ర మని యార్యజనంబుల దేవభాషలో;
హాలికుఁ డా గృహస్థుఁ డనునాశయ మందు స్ఫురించు; భూమి త
న్మూలమునంగదా కలితదోహద మై, ఫలపుష్ప శోభి నా
నాలతికా తరుప్రకర నందన సస్యసమృద్ధి భాసిలున్.

వనితలుఁ బండితుల్ లతలు భాసిలకుండు నిరాశ్రయంబు లై
యనియెడు సత్యసూక్తి "సతి యాశ్రిత పూరుషుఁ డాశ్రయుం" డటం

చును బ్రభుభృత్యభావమును సూచన చేయును; జాడఁ దన్మన
స్తను గతులుం దదర్థము యథార్థము సుమ్మని నిర్ధరించెదన్.

పురుషులు శౌర్యాదులకుం-దరుణులు శాంత్యాదులకును స్థానంబులుగాఁ
బరమేష్ఠి సల్పినాఁడని-స్థిరపఱుపవె కలిమి లేమిచేఁ గతి మీసల్?

మగనా లంద్రు కులాంగనన్; మగని సామ్రాజ్యంబ యిల్లా లటం
టగుఁ గా దానికి నర్థ; మాతఁడు స్వదేహంబట్లు కాపాడుకోఁ
దగుఁ దద్భాగ్యము; పాల్యపాలకుల సద్ధర్మంబు జాయాపతుల్
మిగులం బాటి యొనర్చుకొం చిరువు రామేరన్ మెలంగన్ వలెన్.

తల్లిని దండ్రి నన్నలను దమ్ముల నక్కలఁ జెల్లియండ్రఁ బు
ట్టినిల్లు సమస్తమున్ విడిచి యెల్లను దా నని నమ్మి భక్తిమై
నుల్లము పల్లవింప నెపు డూడిగము సేయునతిం గుబుద్ధియై
యొల్లనిఘాతి కే నరక మున్నదొ పాపఫలానుభూతికిన్?

మగనికి నర్ధదేహ మను మానిని సర్వవిధాల భాగ్యరా
లగుచు గృహక్రియాదుల సహాయగ నుండక బండదైనఁ బెం
డెగు లగు పత్నివాత మది తీఱనిగోడు ఘటించు వానికిన్
సుగుణము లాఱునుం గలుగు సుందరి కౌ పతి ధన్యుఁ డెంతయున్.

స్తన కలశంబు లిచ్చి, నెఱజవ్వనమై నెల దప్పినేని వా
నిని బాదలించి క్షీరముల నించువిరించను నంచితాశయం
బునకు విరుద్ధ మంచుఁ దలపోయక యా యజుఁ డిడ్డ బిడ్డలం
బెనుపను విత్తవత్త నియమింత్రయొ కొందఱు ధాత్రిసుందరుల్.

ఘనుఁడైనం బురుషుండు కాంతకె పురస్కారంబు ద్వంద్వంబునన్
వినమే ధర్మాల్మగలున్ వధూవరు లనన్? వియ్యాలవారున్ సుహృ
జ్జనులున్ బంధువులున్ సతీమణులకే సత్కార్య మత్యంతముం
బూనరిం; శ్రీ భరతావనిన్ వనితలే పూజ్యల్ కుటుంబంబులన్.

పితృభక్తి–శ్రీరామగాంగేయులు

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

రామాయణ కథానాయకుఁడైన మహావీరుఁడు శ్రీరాముఁడు. మహాభారతవీరాగ్రేసరుఁడు గాంగేయుఁడు. ఈమహాపురుషుల పుణ్యకథ లెఱుఁగనివారు హిందూదేశములో నుండఁబోరు. అయినా వీరిద్దఱి సచ్చరిత్రలలో వీరిని పోల్చి వర్ణింపఁదగిన విశేషాంశముగాఁ గనవచ్చు పితృభక్తినిగూర్చి యీచిన్నవ్యాసము వ్రాయుచున్నాను. ఈవిషయమున వాల్మీకివ్యాసమహాకవు లీపాత్రముల నెట్లు పోషించుచు వచ్చి రనుటయే యీవ్యాసము యొక్క ముఖ్యోద్దేశము.

శ్రీరాముఁడు శ్రీమన్నారాయణావతారము. గాంగేయుఁడు దేవయోని విశేషావతారము. ఇద్దఱును కారణజన్మ మెత్తినవారు. కాని యమానుషములైన వీరి మహిమలతో మన కిందు పనిలేదు. మఱియు, అంధతాపసుఁ డిచ్చిన శాపముచే దశరథుఁ డనుభవింపవలసివచ్చిన పుత్రశోకమునకు ఫలముగా రాముఁ డడవికి వెళ్లవలసివచ్చుటయు, వసిష్ఠునిశాపముచే ననుభవింపవలసి వచ్చిన యనపత్యముగా గాంగేయుఁ డవివాహితుఁడు గావలసివచ్చుటయు మన కిందావశ్యకములు కావు. ఆమహిమలను ఆవరములను, ఆశాపములను అటుంచి, వీరిరువురును మానవులు, క్షత్రియులు, ధీరోదాత్తులు అనువిషయము మాత్రమే గ్రహించి వీరిపితృభక్తి నించుక పోల్చి పరిశీలింతము.

సంతానము లేకలేక పరితపించిన దశరథునకు పెద్దతనమునఁ బుట్టిన కొడుకులలో పెద్దవాఁడు శ్రీరాముఁడు. చాలాసంతానము నష్టముకాఁగాఁ బరితపించిన శంతనునకు చిట్టచివర ప్రాణములతోఁ దక్కిన యేకపుత్రుఁడు గాంగేయుఁడు. అందుచే దశరథశంతనులకు శ్రీరామ గాంగేయు లతి ప్రేమాస్పదులగుట నిక్కము. అట్లే వీరిద్దఱును తండ్రులకు వినయవిధేయులై పరమభక్తులగుటయు నిజము. శ్రీరామదశరథుల భక్తివాత్సల్యములను వాల్మీకి పెక్కుచోట్ల వివరించియున్నాఁడు. వ్యాసుఁడు గాంగేయశంతనుల భక్తివాత్సల్యములను విశేషించి వర్ణింపకపోయినా,

'పౌరవాణ్ శంతనోః పుత్రః
 పితిరంచ మహాయశాః,
రాష్ట్రించ రంజయామాస
 వృత్తేన భరతర్షభ;
తస్మైవం సమనుజ్ఞాతః
 పుత్రమాదాయ శంతనుః,
సర్వకామసమృద్ధార్థం
 మేనే చాత్మాన మాత్మనా.'

అని రెండుమాటలతో వాటిపారము గనఁబఱచినాఁడు.

దశరథ శ్రీరాములు

దశరథుఁడు పౌరవృద్ధామాత్యాదుల యభిమతమునుబట్టి శ్రీరాముని యౌవరాజ్యాభిషిక్తునిఁ జేయ నిశ్చయించి అతనిని రావించి, తన యాశయమును మహానందముతోఁ జెప్పుచు—

'భవంతి బహువిఘ్నాని
కార్యాణ్యేవంవిధానిహి,
విప్రోషితశ్చ భరతో
యావదేవ పురాదితః;
తావదే వాభిషేకస్తే
ప్రాప్తకాలో మతో మమ,
కామం ఖలు సతాం వృత్తే
భ్రాతా తే భరత స్థితః;
జ్యేష్ఠానువర్తీ ధర్మాత్మా
సానుక్రోశో జితేంద్రియః,
కింతు చిత్తం మనుష్యాణా
మనిత్య మితి మే మతిః.'

అని యన్న మాటలు రాఁబోవు ననర్థమునకు సూచకములో యన్నట్లుగా తొల్లి కైకేయిని పెల్లాడునపుడు కేకయరాజుతోఁ జేసిన రాజ్యశుల్క ప్రతిజ్ఞను స్మరించుకొని, భరతుఁ డయోధ్యలో లేనపుడు నీయభిషేక ముచిత మను తలంపుతో నన్నవి కాని దేవాసుర యుద్ధములో కైక కిచ్చినవరము లామె యడుగునేమో యను తలంపుతో నన్నవి కావు.

తరువాత, దశరథుఁడు క్రోధాగారమున నున్న కైకేయి ననునయించుచుఁ గామవశవర్తియై, 'ప్రాణప్రియుఁడు, ప్రాణాధికుఁడు, ప్రాణమేయైన రాముని తోడు-నీమనోరథము తీర్చెదను; అదేదో చెప్పు'మనుటయు, ఇంకా మరెన్నో శపథములు చేయుటయు సత్యమే కాని, అప్పటి యతని కామిత్వము కైక కోపము తీర్చుటకుఁ బూనుకొన్నదే కాని, రామునియభిషేకమునకు భంగము కలిగించే యామెమనోరథము తీర్చుటకుఁ బూనుకొన్నది గాదని తరువాతిచర్యవల్లనే గోచరించును. ఆమాటలలోఁ గూడా రాముఁడంటే దశరథుని జీవనమే యనియు గోచరించుచున్నది.

ఏముహూర్తమునందు కైకేయి రామవనవాసము కోరినదో, అపుడే ఆమెయందు తగులుకొనియున్న దశరథుని కామపాశము తెగిపోయినది. అపుడే రామునియందు తగులుకొనియున్న ప్రేమపాశము మఱింత దృఢమైనది. అవశమైన యవస్థ తటస్థించినపుడే నిజమైన చిత్తవృత్తి తెలియవచ్చుననుటయు ధ్రువమైనది.

రామవనవాస వరము కోరవద్దని దశరథుఁ డెన్నోవిధములఁ గైకకు బోధించెను; నయమున భయమునఁ జెప్పినాఁడు; బ్రతిమాలినాఁడు. ఏమి లాభము? విషము తాగి చచ్చెద నన్నదిగాని యామె పట్టు విడువలేదు. అపుడు సత్యసంధుఁడు, పరిపాలకుఁడునైన యారాజు చేయవలసిన దేమి? కైకమీఁది కామముచేతనే యామనోరథము తోసివేయలేకపోయినాఁడా?

కైక చచ్చిపోవుననే భయముచేతనా? కాదు కాదు. తన కెట్లయినా మరణమే సిద్ధమనియు, సత్యము చెప్పినా లోకము నమ్మదనియు నతనికిఁ దెలిసినది. ఎన్ని చెప్పినా, "కైకకు లొంగి దశరథుఁడు రాము నడవికిఁ బంపె"నన్నలోకాపవాదము తప్పదని యతఁడు గ్రహించినాఁడు. కాని యేమి చేయును? ఇచ్చినవరము లేదనలేఁడు; ఆడినమాట తప్పలేఁడు; కొడుకును విడువలేఁడు; చివర కేమి చేసెను? "ధర్మబంధేన బద్ధోఽస్మి నష్టాచ మమ చేతనా" అని యూరకున్నాఁడు. అంతే. ఈమాట చెప్పినయెడల, లేక విన్నయెడల రాముఁడు తప్పక యడవికి వెళ్లునని యూరాగా జెలుఁగును. కాని యట్లు చెప్పఁగలిగెనా? లేదు. చెప్పఁదలఁచెనా? లేదు. కైక రామునితోఁ జెప్పినపుడు విని సహించెనా? లేదు. ఆమాటలు వినఁగానే—

'ధిక్కష్ట మితి నిశ్వస్య
రాజా శోకపరిప్లుతః,
మూర్ఛితో న్యపత త్తస్మి
న్పర్యంకే హేమభూషితే.'

శ్రీరాముఁడు వచ్చి దుఃఖతుఁడైన తండ్రికి నమస్కరించినపుడు, అతఁడు 'రామా' అన్నాఁడు. అంతే. కన్నెత్తి చూడఁజాలక పోయెను. నోరెత్తి మాటాడలేకపోయెను. "పూర్వము నాకు వరము లిచ్చి యిపు డీతఁడు పశ్చాత్తాపపడుచున్నాఁ"డని కైక చెప్పఁగా విని, రాముఁడు, "మాతండ్రిమాటచే నిప్పులో నుఱికెదను; విషము ద్రాగెదను; సముద్రములో మునిఁగెదను. అదేదో చెప్పు"మని కైక నడిగి నిజవృత్తాంతము తెలుసుకొని, నిర్వికారుఁడై, నిర్విచారుఁడై—

'అనుక్తోఽ ప్యత్ర భవతా
భవత్యా వచనా దహమ్,
వనే వత్స్యామి విజనే
వర్షా ణీహ చతుర్దశ;
భరతః పాలయే ద్రాజ్యం
శుశ్రూషే చ్చ పితు ర్యథా,
తథా భవత్యా కర్తవ్యం
సహి ధర్మ స్సనాతనః.'

అని యతిధైర్యముతో పితృభక్తి యుట్టిపడఁ బల్కెను. ఆమాటలు విన్న దశరథుఁడో, చెవులు చిల్లులుపడిపోయెనో యన్నట్లు—

'స రామస్య వచ శ్శ్రుత్వా
భృశం దుఃఖహతః పితా,
శోకాదశక్నువ న్బాష్పం
ప్రరురోద మహాస్వనమ్.'

పుత్రప్రేమము, పుత్రదుఃఖము, మిళితమైనట్లు పెద్దపెట్టున నేడ్చెను.

అంత రాముఁడు విసంజ్ఞుఁడైన తండ్రికిని, కైకకును నమస్కరించి వచ్చి, వెంటనే సీతాలక్ష్మణులతో నడవికి వెళ్లెను.

ఈవిధముగా, పితృభక్తి మూర్తీభావమో యన్నట్లుగా రాముఁడు పితృవాక్య పరిపాలనమునకు స్వార్థత్యాగము చేసెను. ఈ సందర్భమున వాల్మీకి రామదశరథపాత్రములను [illegible] పోషించి తనయసమానకావ్యరచనానైపుణిఁ బ్రకటించెను. ఇంక—

శంతను గాంగేయులు

శంతనుఁడు గంగను విడిచినపిదప స్త్రీముఖ మెఱుఁగడు. కాని చిరకాలమునకు దాశకన్యను చూచి మోహించి, పెళ్లాడఁ గోరెను. దానికి రాజ్యశుల్క మడ్డము వచ్చినది. ఆవర మివ్వ లేక, సత్యవతీమోహము వదలలేక, వచ్చి, బెంగ పెట్టుకొని తలకట్టుకొని పడుకొన్నాఁడు. గాంగేయుఁడు వచ్చి యతని విచారమునకుఁ గారణ మడుగఁగా శంతనుఁ డిచ్చిన యుపన్యాసము—

"ఏకపుత్రుఁ డనపత్యునకు సమానుఁడు. నాకు నీ వొకఁడవే పుత్రుఁడవు. నీ వొకఁడవు వందమందిపెట్టనుటకు సందేహములేదు గాని యుద్ధశూరుఁడవు. లోక మనిత్యము. ఎప్పటి కేమి వచ్చునో, ఏయుద్ధమున నీ వేమగుదువో, వంశము పోవునని సందేహించుచున్నాను. నేనైనా వృథాగా పెళ్లాడఁ దలఁచుకోలేదు. సంతానవిచ్ఛిత్తి యగునను భయముచేత నే పెళ్లి గోరుచున్నాను. ఇదే నావిచారమునకుఁ గారణము' అనుచు నేమేమో చెప్పెను.

అప్పుడు బుద్ధిశాలియైన గాంగేయుఁ డా మాటలు వినియు నిశ్చలచిత్తుఁడై తండ్రి మనోవేదనకుఁ గారణము తెలిసినందుకు సంతోషించి వచ్చి, యమాత్యుల వలన యావద్వృత్తాంతము నెఱిఁగి వెంటనే, దాశరాజు నద్దకు వెళ్లి రాజ్యవరమిచ్చి తన తండ్రికి సత్యవతి నిమ్మని కోరెను. అంత దాశరాజు "ఈవరము నీవు జరుపుదువుగాని నీ కొడుకులు జరుపుదురా? నీకొడుకులవలన సత్యవతీ పుత్రుని రాజ్యమునకు భంగము రాకుండఁ జూడు' మని మరలఁ గోరఁగా, మహాశూరుఁడైన యా గాంగేయుఁడు మహోదారుఁడై నిర్వికారుఁడై-

"అద్యప్రభృతి మే దాశ!
బ్రహ్మచర్యం భవిష్యతి,
అపుత్రస్యాపి మే లోకా
భవిష్యం త్యక్షయా దివి."

అనుచు నవలీలగా ఘోరప్రతిజ్ఞ చేసి, సత్యవతిని దీసుకొనివచ్చి, తండ్రికి సమర్పించెను. ఈసందర్భమున వ్యాసుఁడు కొడుకు నెదుటఁ దండ్రిచే మోమోటము, సిగ్గు లేకుండఁగా మాటాడించి, శంతనుపాత్రమున కనౌచిత్యము గలిగించెను గాని; క్రియా కేవల ముత్తర మ్మనునట్లు గాంగేయపాత్ర మతిగంభీర మతి సముచితము నగునట్లు పోషించి పాత్రౌచిత్యకలకు వన్నె దెచ్చెను. ఈవిధముగా జనకుని కోర్కె నెఱవేర్చ భీష్ముఁడు స్వార్థత్యాగము చేసెను.

తండ్రి సత్యమును పాలించుట, తండ్రి వాంఛ తీర్చుట యను వేఱుకారణములనుబట్టి క్రమముగా సవతితల్లి కొడుకునకు స్వరాజ్యము విడుచుట యను స్వార్థత్యాగము శ్రీరామ భీష్ములకు సామాన్యధర్మమైనది. ఇఁకనో, అడవికిఁ బోవుట రామునకును, బ్రహ్మచారియై యుండుట భీష్మునకును విశేషధర్మము. ఇప్పు డెవరిత్యాగ మెంతవఱకు సముచితమై పితృభక్తి పరాయణత్వమును స్థిరపఱుచుచున్న దన్న విషయము విచారణీయము.

శ్రీరాముఁడు పదునాలుగేళ్లకయినా మరల నయోధ్యకు రాఁగలఁడు; రాజు గాఁగలఁడు. కాని భీష్మునికి ఆజన్మలో రాజ్యము మరల రాదు సరిగదా; పెళ్లియే లేదు. రాముఁడడవిలో నున్నను స్వతంత్రుఁడు; భీష్ముఁడు పురములలో నున్నను అస్వతంత్రుఁడు. అతఁడడవిలో నున్నను రాజే; ఇతఁడు రాజ్యరక్షణము చేయుచున్నను సేవకుఁడే. అతఁడు మునివేషధారియైన గృహస్థుఁడు; ఇతఁడు రాజవేషధారియైన శాశ్వతబ్రహ్మచారి. అతఁడరణ్యములో నున్నను కళత్రసౌఖ్యము లేకపోలేదు; ఇతఁడు కోటలో నున్నను శరీరసుఖమే యెఱుఁగఁడు. ఇఁకనో, రాముఁడు ప్రవాసములో నున్నంత కాలము నేదో యొక నెపమునఁ గైకేయిని నిందించుచునే యుండెను. భీష్ముఁడో సత్యవతీశంతనుల నెన్నఁడు నిందింపలేదు సరిగదా, తుదకు దాశరాజునైనా పల్లెత్తుమాట యన్నవాఁడుకాఁడు. చివరకుఁ దన దురదృష్టమునైనా నిందింపలేదు; కానిండు: ఇది యిట్లుండనిండు——

దశరథుఁడు కైకకు వరములిచ్చిన మాట సత్యము. ఆవరము లీవిధముగాఁ దీర్పుమని యడుగుట కైకతప్పు గాని, తా నెన్నఁడో యిచ్చినవరము లీవిధముగాఁ బరిణమించునని యెఱుఁగకపోవుట దశరథునితప్పు గాదు. ఇంతకును, తనమాట చెల్లింపుమని దశరథుఁడు రామునితోఁ జెప్పలేదు; కైకయే చెప్పినది. ఎవరుచెప్పినా తండ్రిఋణము తీర్చుట కొడుకునకు విధి గాకపోదు. ఆడినమాట తప్పుట దశరథునకు పాడియా? అట్లయిన నతఁ డుభయలోకములకుఁ జెడినవాఁడే. అట్టిస్థితిలో అతఁడు చెప్పకపోయినా, అతఁడు విధింపకపోయినా, ఆ కోర్కి విన్నంతమాత్రముననే పితృభక్తిపరాయణుఁడు, ప్రాజ్ఞుఁడునైన శ్రీరాముఁడు జనకుని వాక్యమును పరిపాలించుట యాశ్చర్యకరము గాదు. శ్రీరాముఁడును త్రికరణశుద్ధిగా నట్లే నెఱవేర్చెను. ఇంతవఱ కత్యుత్తమముగా నున్నది.

ఇఁకనో, శంతనుఁడు గంగ నెడఁబాసిన పిదప ముప్పైయాఱేళ్ల వఱకు స్త్రీముఖ మెఱుఁగక, అపుడు సత్యవతిని మోహించుటయే తప్పు. పోనీ, మోహింపవచ్చు ననుకొందము. దానిని పెళ్లాడుటకు రాజ్యశుల్క మడ్డము రాఁగా నిజముగాఁ గామపరవశుఁడే యైనచో శుల్కమక్కఱలేని మఱియొక రాజకన్యను పెళ్లాడవలెనుగాని దానికొఱకే తలకట్టుకొని పరుండుట మఱియొక తప్పు. పోనిండు: ఆకన్నెయే యతనికి నచ్చినది. అందుచే దానిపై మోహము విడువలేకపోయినాఁ డనుకొందము. అయితేనేమి? తనకోరిక తెలిసినంతమాత్రముననే మహోదారుఁడైన గాంగేయుఁడు రాజ్యవర మిచ్చి తనకోర్కి నెఱవేర్చుననే దృఢవిశ్వాస ముండుటచేతనే కదా, అతఁ డట్లు లజ్జాదాక్షిణ్యములు విడిచి గాంగేయునివద్ద నపమార్గమునఁ దాను పెళ్లాడుటకుఁ గల యుక్కి అను వెళ్లఁగక్కెను? ఆహా! చూడండి! పుత్రునకు రాజ్యము లేకుండఁ జేయు విషయమునఁ గామపరవశుఁడై యపమార్గము తొక్కిన


వాఁడు శంతనుఁడా? దశరథుఁడా? తన పెల్లి గాంగేయుని రాజ్యమునకు హాని తెచ్చునని శంతనుఁ డెఱుఁగును. కైక నోటనుండి యీ చెడ్డమాట వచ్చువఱకును రాముని రాజ్యమునకు భంగము వచ్చు నన్నమాట దశరథుఁ డెఱుఁగఁడు.

తన రాజ్యమునకును తన పెల్లికిని భంగము గలిగించిన శంతనుదాశరాజులనుగాని, మూల కారణమైన సత్యవతినిగాని గాంగేయుఁ డపుడు గాదుగదా, ఎపుడును పల్లెత్తు మాట యన్న వాఁడు కాఁడనుట ధ్రువము. తన యౌవరాజ్యాభిషేకమునకు సవతితల్లి హాని గలిగించినది గాని, తండ్రి కలిగింపలేదని శ్రీరాముఁ డెఱుఁగును. మఱియు, దశరథుఁడు కైకేయిని పెల్లాడుటకు కేకయరాజుతోఁ జేసిన రాజ్య శుల్కప్రతిజ్ఞను శ్రీరాముఁ డెఱిఁగియు, తన్ను యువరాజును జేసెదనని తండ్రి యన్నపుడు, "ఇదేమి న్యాయము? నీ విచ్చిన రాజ్య శుల్కమునుబట్టి భరతునే యువరాజునుగాఁ జేయవలె" నని యన్నాఁడా? లేదు. ఆ రాజ్య శుల్కవరముచే తనయభిషేక మాఁగినదా? లేదు. అట్టియెడఁ దండ్రిని కామాత్ముఁ డనుట తగునా?

గంగదాఁటి వెళ్లిన మొదటిరాత్రి లక్ష్మణునితోఁ నన్న మాటలివి—(అయోధ్యా-53సర్గ.)

'ధ్రువ మద్య మహారాజో
దుఃఖం స్వపితి లక్ష్మణ,
కృతకామాహి కైకేయీ
తుష్టాభవితు మర్హతి;
సాహి దేవీ మహారాజం
కైకేయీ రాజ్యకారణాత్,
అపి నచ్యావయే త్ప్రాణా
దృష్ట్వా భరత మాగతమ్;
అనాథశ్చ హి వృద్ధశ్చ
మయాచైవ వినాకృతః,
కిం కరిష్యతి కామాత్మా
కైకేయీవశ మాగతః;
ఇదం వ్యసన మాలోక్య
రాజ్ఞశ్చ మతివిభ్రమమ్,
కామ ఏవార్థ ధర్మాభ్యాం
గరీయా నితి మే మతిః;
కో హ్యవిద్వా నపి పుమా
ప్రమదాయాః కృతే త్యజేత్,
ఛందాను వర్తినం పుత్రం
తాతో మా మివ లక్ష్మణః;
అర్థధర్మౌ పరిత్యజ్య
యః కామ మనువర్తతే
ఏవ మాపద్యతే క్షిప్రం
రాజా దశరథో యథా.'

శ్రీరాముఁడు తండ్రికి సంభవించిన కష్టమునకు దుఃఖించుచు, అతఁడు కామపరవశుఁడై కైకేయీవశుఁ డగుటచే నిట్టి యాపదకు లోనుగావలసి వచ్చినాఁడనియు, ఎంత తెలివి తక్కువవాఁడయినా, ఆఁడుదాని ప్రీతికొఱకుఁ దన కనుకూలుఁడైన పుత్రుని విడిచి పెట్టఁడనియు నేమేమో యించుక పితృనింద చేసినట్లు కనఁబడుచున్నది.



౧. హైదరాబాదుసంస్థానమునందలి గుల్బర్గాయొక్క పొడవయిన ఫిరంగి



౧. బిజపురముయొక్క మహాశతఘ్ని

అనుచు ముద మూదరిమ్ము దొల్కాడఁబల్కి—భోస్నలేకులాంభోనిధి పూర్ణవిధుఁడు
శత్రుభూపాలభయదహస్తమున నందె—భాసురం బైన బంగారు పళ్లెరంబు—

ముందుముందు చరిత్రంపుఁ బుటల నిట్లు—వాసిత మగుఁ దన యశోవికాస మనఁగఁ
గప్పురము గుల్కు తెలనాకుగముల విడెము—నెత్తెఁ దానాజి గగురు మేనెల్ల నిండ—

ప్రకట తేజుఁడౌ నినుని యేల్బడికిఁ బాయు—గగనరాజ్యంబున కరాజకత్వ మొదవె;
కడు స్వతంత్రులై చను నధికారులట్లు—వెలుఁగ సాగెను చుక్కలు విజృంభిఁగి—

సమయ మను మాంత్రికుండు బెత్తమును ద్రిప్ప—లోక మవశమై నిద్దురలో మునింగె;
వీచి పెనుగాలి యణఁగిన పిదపఁ బోలె—నెల్లయెడలఁ బ్రశాంతత యిరవుకొనియె—

ఆబహుళ నవమీ త్రియామాంధమందుఁ—గందకముభీకరాంబుల నంద దేమి?
చెట్టుకొనకొమ్మ కెగఁ బ్రాఁకు చీమలట్లు—సాలమున కెక్కు జాడలచా లదేమి?

"మావళాలు మహాప్రభూ! మావళాలు—లగ్గపట్టిరి రక్షివర్గంబుఁ జంపి"
రనెడు కేకలు కోంఢణాయందుఁ బుట్టె—నుదయభానుని కేళికాసదనవీథి—

ఉలికిపడి తల్పముననుండి యుఱికె రాజు—వర్మశీర్షకంబులు వడివడిగఁ దొడిగి
వాలుటడిదంబు నడుమున వ్రేలఁ గట్టె—కేడెము తగిల్చె బల్లెంబు కేలఁ బట్టె—

అపుడు మ్రోఁగెను రణభేరి యభ్రమదర—కడలచెవులు గింగురన శృంగములు మొరసె
ఆయుధాగారమందుఁ గ్రం దధికమయ్యె—చేతనతఁ దాల్చె దుర్గంబు చిటికలోన—

వేగముగ నాంధ్ర బిగియారఁ గౌఁగిలించి - నిద్దురను గూరుబిడ్డల ముద్దుపెట్టి
త్రోసికొని కోట నైరృతికేసి నడిచె - విభునితోఁ గూడ క్షత్రియ వీరచయము.

స్వీయబలమెల్ల బురుజుపైఁ జేరకుండ—నరులు మేల్కని పోరికి నురవడింప
దైవనియతికి సుంతయుఁ దల్లడిలక—తాఁకఁ బంచెను దానాజి తనదుసేన—

చికిలి మెఱుఁగుఁ గత్తుల చకచ్చకల నసఁగఁ—బలుచపడి కకావికలయ్యె మలినతమము;
నగముపైఁ జన రే యని చాట నసఁగ—నగము తక్కువ యై తోఁచెఁ జందమామ—

ఐదురెట్లు తమకు వైరు లధికులైనఁ—బాటి సేయ కఖండదోఃపటిమ మెఱయఁ
జెండు బెండాడఁ దొడఁగి రుద్దండలీల—నుక్కుదునక లట్టి మరాటయోధులెదిరి. [లను

కనుపుకొట్టఁగాఁబడి కొట్టుకొనుచుఁ బోయె-ముక్కులును జెక్కులును జెవుల్ మొండెము
బ్రక్కలును డొక్కలును దలల్ పాదములును-వ్రేళులును గేలులును రక్తవేణిలోఁ [illegible]లును

ఎత్తరులఁ దల మీఁటిన యెత్తువలనఁ - దఱచుగా లేచు జముదాడి దాడివలనఁ
జుట్టుఁ గుప్పగూరిన రాజఘట్టవలనఁ - గలఁగు తనదుఃమూఁకల కలకలమువలన—

అతఁడె కావలె మావళా పతి యఁటంచుఁ - బదవినుట్టిన నుర్వి గ్రక్కదలుచుండ
వృషభరాజంబుఁ గనువృషభేంద్రమల్లు-వచ్చె నుదయభానుఁడు తనవారు సెలఁగ—

"నీవ తానాజిమాలసు రేవ? జాల్మ!-ఇతరుఁ డెవ్వఁ డీదిక్కున నెక్కి వచ్చు?
సాహసము పండి బ్రద్దలౌ సమయ మయ్యె-ఎఱుఁగ వా నన్ను రిపుభయంకరునిఁగాను?"

అనెడు దుర్గాధినాథుని గని మరాటి - "అంతటి భయంకరుఁడవా యబ్బ నీవు?
ఎఱుఁగ వెపుడు మహారాష్ట్రిహేళివాఁడి-చవిని జూడవు తద్భుజాసార" మనియె—

రాజుపెదవులు చలియించె రాదు మాట;-కటము లదరెను గన్నులు లింగలము లుమిసె;
నిశితకుంతంబు పెల్లాఁచి విసరినైచెఁ - గండ గట్టిన ప్రత్యర్థికంఠ మెంచి—

ఉరగమును బట్ట వ్రాలెడు గరుడిసరణి - నీఁటె వచ్చుట చూచి మరాటజోదు
చెంగునను దూఁకెఁ బ్రక్కకుఁ జెవిని దూసి-లోతుగా నది ఊాలలోఁ బాఁతుకొనఁగ—

బల్లె మమ్మెని వమ్మైనఁ బార్థివుండు - భీషణాకృపాణము బిరాన పెకలి యుక్తిక
దిటముగా వైరి డా లొడ్డి దెబ్బ నాఁపె-నిసుపరేకు ఖణే లనుచినద మీఁద—

మొసలివాజముదాడి పేఁపునను గ్రాల - క్షత్రియుని మస్తకమునంద కంటి నుంచి
తలపడె మరాటి చంచలాత్వరిత గతిని - ఉభయపక్షంబువారుఁ బో రుడిగి చూడ—

ఆమహారాష్ట్రతీవ్రప్రహారకలన - నరిశిరస్త్రాణమందు మిణ్గురులు చెదరె
గరగరిక మీఁఱు గరువంపుఁ గలికికుచ్చు-రుధిరమున రాలి యయ్యెను దూషితంబు—

ఘూర్ణితారక్తనేత్రములు కుటిలభ్రుకుటు - లాయతోచ్ఛ్వాసు లస్రసిక్తావయవులు
నుచ్చలితవక్షులును వివృతోష్ఠు లగుచుఁ - దడవు పోరి రావీరులు దారుణముగ[illegible]

ఆత్మనాథుల చేయి మీఁదైన యెడల - హర్షసంఫుల్లవదను లై యహహా యనెడు
నుభయసేనలవారిలో నొక్కపెట్ట-నపుడు హాహానినాదంబు లతిశయిల్లె—

జర్ఝరిత మైనకాయముల్ సరగ విడిచి-యూర్ధ్వగమనోన్ముఖం బయ్యె యోధయుగము
చేయి చేయి కల్పినతోంటిచెట్ట వోలెఁ - జెట్టపట్టాలు వేసిక చిత్రలీల—

పడిన దళవాయి కనుకనిపఱచు చుండఁ - దనదుభటులకుఁ జెయి వీచి యనియె నిట్టు
లెల్ల భంగులఁ దానాజి కీడువచ్చు - నతనితమ్ముఁడు సూర్యాజి యనెడుజోదు—

"అక్కటా! యిట్లు విశనాడ నగునె మీకు-నాయకుని సర్వదా మిమ్ము నడుపువాని
నేఁడు మీకయి ప్రాణముల్ వీడువాని - ధైర్యహేమాద్రి నహితహస్తములయందు?

పాఱి పోకుఁడు నే నుండ భయము లేదు - ఎందు కిట వచ్చినా రెందు కేఁగుచుంటి?
గడుగొ శశి సల్పె మువ్వంతఁ యాత్ర యపుడె-ఎక్కుడు బురుజుపై మన టెక్కె మింక.

నాయకుప్రతిజ్ఞ యేనియు నడుప వలయు - వేవకుండఁగ మనమేని చావ వలయు
పిక్కబలమును జూపినఁ బక్కుమన రె? - అసువు లిస్సిరో! లేపియే యశముకంటె?—
పగ్గములు కోసివేసితి పందలార! - బవరమునఁ జత్తురో మగవాండ్రవలెను
ఉఱికి చత్తురో స్త్రీలట్టు, లరసికొనుఁడు - దుర్గమును డిగ్గిపోవఁగాఁ ద్రోవ లేదు"—
అనుచు రెండుచేతుల నాతఁ డసులు తాల్చి-స్వామిఁ బాసినయారాచవారిఁ దాఁకి
కుత్తుకలు కోయ సాగెను ఘోరభంగిఁ - బఱచువారి కుద్రేకంబు ప్రబ్బికొనఁగ—

పిదప రేఁగినభీకరకదనమందు - నేదెస వరింప వలయునో యెఱుకపడక
పుష్పదామంబు కెంగేలఁ బొల్చుచుండ-వెఱఁగుపడి నిల్చె గడెనేపు విజయలక్ష్మి—

దళితవైరులసింహనాదములక్రిందు-కుట్టుసుఱుబంట్లు బాధచేఁ బెట్టుమూల్గు
రాణివాసపుబోంట్లయాక్రందనములు - వాయసాదులరుతులతోఁ బర్వె దెసల—

మావళాభటభుజపీఠమండనములు - బలుకతారుల కుపహారవర్గ మయిన
క్షత్రియులమేన్నికొత్తరక్తంపుఁజాయఁ-గాంతి నెరసెను ప్రాగ్దిశాంగణమునందు—

కోట సాధించి తానాజి కూలు టెఱిఁగి - కాంక్షితము చేకుఱినకౌతుకంబు మఱచి
వేయికోటలపై నైనవీరవరునిఁ - గోలుపోయితి నని చాలఁ గుందె శివుఁడు—

అవలఁ జాటఁగాఁ బంచె నాయవనిభర్త - పట్టుకొనినసింహంబులు జ్ఞాపకముగాఁగ
సింహగడ మనుపేరను జెల్లుఁ గాక-కోండణాదుర్గ మీనాఁటినుండి యనుచు—

వినోదవిమర్శము

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

తిక్కనసోమయాజులవారు తమకృతులందు, అందును భారతమునందు, అందుకొనరానంతలోఁతున భావముండునట్లు అలఁతియలఁతి పలుకులతోనే యనేకపద్యముల రచియించిరి.

క. లలితపదహృద్యపద్యం
బులన కథార్థంబు ఘటిత పూర్వాపరమై
యలఁతి యలఁతి తునియలఁ గా
హాలసంధించినవిధమున నమరఁగవలయున్.

నిర్వచనోత్తరరామాయణము

పయిపద్యము ముద్రణములందు "అలఁతియలంతి తునియలుగ। హాల సంధించినవిధంబు నమరఁగవలయున్-" అని కానవచ్చుచున్నది. పూర్ణార్ధానుస్వారములకుఁ బ్రాచీనలిపిలో భేదము లేకుండుటచే "అలంతి యలంతి తునియ లంగాహాల" అని తాళపత్రప్రతులందున్న లిపి రీతినిజూచి ముద్రాపకులు గణములు గుదురని చోట్ల నరసున్నల నిండుసున్నలఁగాఁ జేసి చేసిన యపసంస్కారమది. 'చిన్నిచిన్ని తునియ లగునట్లు నాఁగలి గట్టినవిధము' అనఁగా నర్థసంగతి యేమి? హాలశబ్దము స్త్రీలింగము గాదు. హాలము అనికదా యుండును! ఎందు కీఁక! నేను చూపినపాఠమే సరియగు పాఠము. చిన్ని చిన్ని గొట్టపుఁ దునుకల నదికింపఁగా బాకా యగును. దాని నూఁదిన హృద్యస్వరము వెల్వడును, అట్లే లలితపదహృద్యములగు పద్యములఁ గూర్చిమనోహరముగాఁ గథార్థమును వెలయింపవలెను- అని భావము. ఇట్టిది సోమయాజులవారి డెందము మెచ్చిన కవిత్వసందర్భము. అలఁతి యలంతిపలుకులతోఁ గూర్చినవే, యర్థక్లేశములేనివే యయియున్నను భావము లోఁతందుకొనరాని పద్యములఁ గొన్నింటి నిక్కడ పరిశీలింతును. భారతోద్యోగపర్వములో నీక్రిందిపద్య మున్నది.—

చ. పగ యడఁగించు టెంతయు శు
భం బది లెస్స యడంగునే పగం
బగ వగగొన్న మాన్కొనక పల్కక
యుండఁగ వచ్చునే కడుం
దెగ మొదలెత్తిపోవఁ బగఁ
దీర్పఁగ వచ్చినఁ గ్రౌర్య మొందు నే
మిగతిఁ దలంచినన్ బగకు మేలిమి
లేమి ధ్రువంబు కేశవా!

ప్రశస్తవిద్వాంసులును, కీర్తిశేషులును నగు తం. తేవప్పెరుమాళ్ల య్యగారు ప్రకటించిన పాఠ మిది. బహుకాలమునుండి యీపద్యమునర్థమునకై యనేకు లలజడిపడుచుండుట నే నెఱుఁగుదును. పలుచోట్ల పలువురువిద్వాంసులు నన్నీపద్యమున కర్థ మడిగిరి. ఇట్టిపద్యము లింకను భారతమునఁ బెక్కులున్నవి. వాని నాయాసమయములందు వ్రాఁతప్రతులఁ బరిశోధించి సాధుపాఠనిర్ణయము చేసికొని

కొన్నింటి కెట్లో యర్థముచేసికొంటిని. మీఁద నుదాహరించినతీరున నే నాకు ప్రాఁతప్రాఁతప్రతులపాఠము గానవచ్చెను. ఇట్టిపాఠముండిన నే దీనికి సముచితమైనట్టియు, స్వారస్యభరితమైనట్టియు నర్థ మేర్పడును. ఈపద్యమునకు నాకుఁ దోఁచిన యర్థమును బలుచోట్లఁ బలువురువిద్వాంసులకుఁ దెలిపితిని. ఈవత్సరపు స్కూలు ఫైనలు టెక్స్టులో నీపద్య మీక్రిందివిధమునఁ గానవచ్చుచున్నది:—

చ. పగ యడఁగించు టెంతయు శు
భం; బది లెస్స; యడంగునే పగం
బగ? పగగొన్న మార్కొనక
పల్కక యుండఁగ వచ్చునే? కడుం
దెగ మొదలెత్తిపోవఁ బగ
దీర్పఁ దలంచినఁ గ్రౌర్య మొందు; నే
మిగతిఁ దలంచినన్ బగకు
మేలిమి లేమి ధ్రువంబు కేశవా!

వ్యాఖ్యానప్రాయమయిన మార్కులు ; (సెమికోలనులు)ను, మూఁడవచరణమున 'తీర్పఁగ వచ్చిన' అనుదానికి బదులు, 'తీర్పఁ దలంచిన'అనుపాఠమును నీముద్రణమున జరపఁబడినమార్పులు. తోట్లఁ బ్రకటించినతీరునఁ బద్యమునకు నే నిట్లర్థము చెప్పెదను.

ధర్మరాజు శాంతిఁబొందుటయ కర్జమని యిందు నిరూపించుచున్నాఁడు. పగచేఁ బగ నడఁగించుకొనరా దనుచున్నాఁడు. ఉభయపక్షములును బగ వీడి పొంది పొసఁగియుండఁ గోరుచున్నాఁడు. రాయబార మరుగు కృష్ణునితోఁ జెప్పుచున్నాఁడు: పగ - అడఁగించుట-ఎంతయు-శుభంబు=వైరమును రూపుమాపుట మిక్కిలి శ్రేయస్కరము. అది=ఆవైరము, పగన్=వైరముచేత (స్వపక్షము వైరమూనియుండఁగా), అడంగునే=అడంగదుగదా! వైరము పోవలె ననఁగా, ముందు స్వపక్షము వైరము వీడవలెను. స్వపక్షము వైరముపూనియున్నప్పుడు అనివార్యముగాఁ బరపక్షము గూడ వైరము పూనవలసినదగును. కావునఁ బరపక్షము వైరములేకున్నను స్వపక్షము వైరముపూనియుండఁగా వైరము పెరుగునేకాని నశింపదు. అట్లే-పగ=పరపక్షము-శత్రుపక్షము, పగగొన్నన్=వైర మూనియున్నప్పుడు, మార్కొనక పల్కక యుండగవచ్చునే=ఎదుర్కొనక, బదులాడక, స్వపక్షము వైరమువీడియుండఁ గుదురదు. స్వపక్షము వైరమూనినఁ బరపక్షమును వైర మూనవలసివచ్చును. కాన యీ రెండువిధములందును శాంతి చేకూరదు. ఇఁక - రెండుపక్షములును వైరముఁ బూని, కడున్-తెగ - మొదలెత్తిపోవన్-పగఁదీర్పఁగ వచ్చినన్=స్వపక్షము పరపక్షముమీఁదికి దండెత్తిపోయినను, పరపక్షము స్వపక్షముమీఁదికి దండెత్తివచ్చినను, పరస్పరము యుద్ధముసాగి ఇరుపక్షములో, ఒకపక్షమో అడఁగారి, పగపోయి శాంతికల్గినఁగల్గవచ్చును. కాని దాన క్రౌర్య మొందున్=హింసారూపమయిన క్రౌర్య మేర్పడును. కావున సర్వవిధములను పగ పనికిమాలినది- అని పద్యార్థము. దీని కిది వివరణము:-

స్వపక్షము, పరపక్షము అను రెండుస్థానము లందు పగ కలిమి, పగ లేమి అను రెండు ధర్మములను గురులఘువులను బోలెఁ బెట్టి ప్రస్తరించినచో, అత్యుక్తాఛందస్సున రెండక్షరముల గణములు నాలు గేర్పడినట్లు భేదములు నాలు గేర్పడును. ఎట్లనఁగా:

స్వపక్షము	పరపక్షము
పగ లేమి (గురువు)	పగ లేమి (గురువు)
పగకలిమి (లఘువు)	పగ లేమి (గురువు)
పగ లేమి (గురువు)	పగకలిమి (లఘువు)
పగకలిమి (లఘువు)	పగకలిమి (లఘువు)

ఇందు, పగయడఁగించు టెంతయు శుభంబు-అనునది ఉభయపక్షములందు పగ లేమికిని; అది లెస్స యడంగునే పగఁ - అనునది స్వపక్షమున పగకలిమికి, పరపక్షమునఁ బగ లేమికిని; పగ పగఁగొన్న మార్కొనక పల్కకయుండఁగ వచ్చునే-అనునది పరపక్షమున పగకలిమికి, స్వపక్షమున పగ లేమికిని; కడుంజెగ మొదలెత్తిపోవఁ బగఁదీర్పఁగవచ్చినఁ గార్యమెందు-అనునది ఉభయపక్షములందును బగకలిమికిని, వాచకములుగాఁ జూచుకొనవలెను. 'ఎత్తివచ్చుట' యనఁగా యుద్ధమునకు దండెత్తివచ్చుట. ఈ యర్థమున సోమయాజులవారి ప్రయోగాంతరము: 'కౌరవులమీఁద నెత్తిరాఁ గడఁగువాఁడు.' (ఉద్యో. 2 ఆశ్వా.) పగగలిగియున్న మూఁడు విధములను దెగడి రెండు పక్షములందును పగలేని నాల్గవపక్షము నిందు ధర్మరాజు ప్రశంసించినాఁడు. ఇట్టిచో టెక్స్టుబుక్కులోఁ బెట్టఁబడిన (;) సెమికోలనులు సరసార్థభంజకములు. పగ యడఁగించు టెంతయు శుభంబు; అది లెస్స; అని వేఱుచేసినచో ప్రథమ వాక్యార్థమునే పాడిన పాటగా మరలఁ జెప్పుట యగును. అది సోమయాజుల ఫక్కి కాదు. మఱియు మూఁడవ చరణమున 'పోవ'కు దీటుగా 'వచ్చిన' ఉండవలెను. అట్లున్ననే పద్యార్థము కుదురును. 'తలంచిన' అన్న పాఠము సరిగాదు. నేఁ జూచిన తాళపత్ర ప్రతులలో లేదు; అది టిక్కనగారి తెఱఁగును గాదు. ఏలనఁగా, 'తీర్పఁదలంచినఁ గార్యమెందు నేమిగతిఁ దలంచినన్' అని మరల నదేపదము వచ్చుచున్నది. రెండుమార్లొకే పదమును దగ్గఱ దగ్గఱఁగా నిలిపి ప్రయోగించుట సరసరచన గాదు. ఈపద్యమునకు నాకు గోచరించిన యర్థమును దెలుపుకొన్నాఁడను. ఇంతకంటె సరసమయినయర్థ మెవ్వరికేని గోచరించినచో వెల్లడింప వేఁడుచున్నాఁడను. ఈపద్యమెల్ల నలఁతియలఁతితునియలగు పలుకులతోఁ గలదు. ఒక్కసమాసమే నిందు లేదు. కాని యర్థ మెంతో లోఁతుగా నున్నది.

భారతము లక్ష్మీపతిసోమయాజిగారి భారతవ్యాఖ్యానమున నీపద్యమున కిట్లుటీకగలదు:-

"పగను అడఁచివేయుట శుభము. అది మంచిది. పగచేత పగ అడఁగునా? పగగొన్న-దుఃఖము రాఁగా - యుద్ధము సేయక వివదించక ఉండవచ్చునా? కడుఁ-మిక్కిలి-నిన్ని, మొదలు తెగ=మూలచ్ఛేదముగా, ఎత్తిపోవ=దండెత్తిపోయినా, పగ దీర్పవచ్చిన క్రౌర్యము వచ్చును. ఏలాగున వివరించినా పగకు మంచి లేదు. ధ్రువంబు=నిశ్చయము." ఈటీక యస్వరసమని నాతలఁపు.

౨

మఱియు, నుద్యోగపర్వ తృతీయాశ్వాసముననే యీ క్రిందిపద్యము గలదు:

మ. తుది రాజ్యంబు సగంబు గో; మ్మడవియం
దుం జేరు వంచించియుఁ
బనమూఁడేఁడులు నీవునుం దిరిగి రా
పాలీకపోవచ్చునే
యది గాదేఁ దెగి బంటవై యఱుము; మా
యల్ వన్నునే ద్రింకఁ జె
ల్లదుసూ నీ; కని యాసుయోధనుని యు
ల్లం బుచ్చిపో నాడుమీ!

తం. తేవప్పెరుమాళ్లయ్యగా రీవిధమున నీపద్యమును ముద్రించిరి. పలువురు ప్రాచీనవిద్వాంసు లీ పద్యము నీతీరుగానే పఠించుట నేను వింటిని. ఈ పద్యమున కర్థ మిది:—

ఇది సహదేవునిపల్కు-"మాయాద్యూతమున నోడించి యధర్మముగాఁ బాండవులఁ బదమూఁడేం డ్లరణ్యావా సాజ్ఞాతావాసము లందుంచి బాధపడునట్లుచేసి రాజ్యమెల్ల నీవే యనుభవించితివి. కావున వారివలె నీవును బదమూఁడేం డ్లరణ్యాజ్ఞాతావాసము లొనర్చి వచ్చి యవ్వల రాజ్యములో సగపాలు పంచుకొనుము. అప్పుడు వారు నీవలెఁ బాలొసంగ మనువారు కారు. అంతదాఁక రాజ్యమెల్ల వారే యనుభవింతురు. ఇందు కంగీకరింపవేని-రాజ్యము వీరభోజ్యము గాన-తెగి బంటవై వచ్చి పోరాడి చచ్చిపొమ్ము. ఇఁక మాయలు సాగవు. అని సుయోధనుని యుల్లము చిల్లులుపడునట్లు పల్కు-మా" యని సహదేవుఁడు కృష్ణునితో నన్నాఁడు. ఈపద్య మీపాఠముతో నున్నప్పు డీయర్థమే సంగతమగునని నాతలఁపు. తాళపత్త్రప్రతులలో దీనికిఁ బాఠభేదములు గానవచ్చెను.

మ. తుది రాజ్యంబు సగంబు గోం డడవియం
దుం జేరు వంచించియుఁ
బదమూఁడేఁడులు నిండ నంటి, రదిరాఁ
బాలీకపోవచ్చునే ?
యది గాదేఁ దెగి బంటవై యఱుము మా
యల్ వన్నునే ద్రింకఁ జె
ల్లదుసూ నీ కని యాసుయోధనుని యు
ల్లం బొల్లఁ బో నాడుమీ !

ఇందు ప్రథమద్వితీయపాదములందుఁ గల పాఠభేదములు సహదేవుని స్వభావమునకు, సంస్కృత మూలమునకు, తిక్కనసోమయాజుల రచనకు నంతగా సరిపడవు. 'తెగి బంటవై యఱుము' అనుచో 'తెగి బంటవై నిలుము' అని పాఠముగలదు. 'అఱుము' పాఠముకంటె 'నిలు

ము'పాఠము యుక్తతరమనుకొందును. 'ఉల్లం బుచ్చి పోనాడుమీ', 'ఉల్లంబొల్లఁ బోనాడుమీ'పాఠములు రెండును సోమయాజుల పలుకుబళ్లే. ఇట్టి యీపద్య మీయేఁటి టెక్స్టుబుక్కులో నిట్లు ముద్రితమయ్యెను:

మ. "తుది రాజ్యమ్ము సగమ్ము"గొం డడవియుం
దుం బేరు వంచించియున్-

(తక్కిన చరణములు తేవప్పెరుమాళ్లయ్యగారి పాఠముతీరుననే కలవు.)

మ. "తుది రాజ్యమ్ము సగమ్ము గొ"మ్మడవి
యుందున్—

ఇత్యాదిగా నున్నచో నెట్లేని నర్థము చెప్పనగునుగాని యీయనుకరణార్థక చిహ్నములు (" ") సగమ్ము" మీఁదనే యుండుటచే నా కర్థమేమియు గోచరింపలేదు. పయి పద్యమునకు లక్ష్మీపతి సోమయాజులు గారి టీక యిట్లున్నది:—"తుది=పదునాలుగవయేఁట రాజ్యార్థభాగమును,కొమ్ము=గ్రహించుము అని నీవు=అనగా, తిరిగి రా=వనవాసాజ్ఞాతవాసములుచేసి రాగా, పాలీకపోవచ్చునే=పాలివ్వక పోవ శక్యమా; అదిగాదేని=అలాగు సమ్మతిలేకపోతే, తెగి=తెరపుచేసి,బంటువై=శూరుఁడవై, అజిము=అజిమును, మాతోయుద్ధానకు రమ్ము; మాయలుపన్నే కౌశలము యిటుపై నీకుచెల్లదు చూడుమీ అని దుర్యోధనుని ఉల్లంబుచ్చిపో=కడుపు అవిసేలాగు, అడుమీ."

3

మఱియు మీఁది టెక్స్టుబుక్కులోనే—

ఉ. ద్రోవది బంధురంబయిన
క్రొమ్ముడి గ్రమ్మన వీడ్చి వెండ్రుకల్
దావలచేతఁ బూని యసి
తచ్ఛవిఁ బొల్చు మహాభుజంగ మో
నా విలసిల్లి వ్రేలఁగ మ
నంబునఁ బొంగు విషాదరోషముల్
గావఁగలేక బాష్పములు
గ్రమ్మఁగ దిగ్గన లేచి యార్తయై.

వ. గోవిందుముందట వేణిఁ బెట్టి యిట్లనియె.

క. ఇవి దుస్ససేను వ్రేళ్లం
దవిలి సగమ్ము ద్రెవ్విపోయిదక్కినయవి; కౌ
రవులకడ దీఱుమాటల
యవసరమునఁ దలఁపవలయును చ్యుత,వీనిన్.

అను గ్రంథభాగ మున్నది. ఇందుఁ దొలిపద్యమున 'క్రుమ్ముడి' అని యుండవలెను. పెక్కు వ్రాఁతలలో నదేపాఠము గలదు. కుఱుముడి=జాఱుముడి యని యర్థము. క్రొత్తముడి కాదు. రెండవవచనమున 'వేణి' యనుపద ముండఁగూడదు. వ్రాఁతప్రతులలో నాపదము లేదు. గోవిందు ముందటఁ బెట్టినది ముడివీడ్చిన వెండ్రుకలనుగాని వేణిని గాదు. తర్వాతి పద్యమునఁ గూడఁ జూడఁదగును. "కన్నీరు దుడువను బెన్నెఱివేణి ముడువను దగువారి నియోగించి" యను ౧౧౭ వచనమునుగూడఁ జూడఁదగును.

౪

హరవిలాస ద్వితీయాశ్వాస భాగము గూడ టెక్స్టులోఁ గలదు.

...రీసంస్కారములు జరగవలెను.—

'నేమం బొప్పఁగ రేలునుం బగలునుర్ విశ్వాస పూర్వంబుగర్' అనుచో-

'నేమం బొప్పఁగ రేలునుం బగళులుర్ విశ్వాసపూర్వంబుగర్' అనియు,

'దినములు రేవగల్ ఘృతదధిప్రచురాన్నసమర్పణంబునర్' అనుచో-

'దినములు రేల్ పయోఘృతదధిప్రచురాన్నసమర్పణంబునర్' అనియును,

'విభూతిమంగళ । తానము చేసి ధౌతపరిధానము గట్టి' అనుచో-

'విభూతిమంగళ । స్నానము చేసి ధౌతపరిధానము గట్టి.' అనియును (ఈయంశమై వినోదవిమర్శ మనుపేర, 'భారతి' లోను, 'సుభాషి' లోను నేను వ్రాసినవ్యాసములఁ జూడఁదగును.),

'గారాపుం గొడుకుపాలను మేలోగిరంబుతోడం గూడ భరితభోజనంబుగా వడ్డించి'అనుచో-

'భరితభాజనంబుగా వడ్డించి' అనియును,

'నీపడ్డపాటు గొడ్డేఱఁగా' అనుచో-

'నీపడ్డపాటు గొడ్డేఱుగా' అనియు.

శబ్దరత్నాకరకారులు 'గొడ్డేఱు' ధాతువుగా గ్రహించిరి- శ్రీనాథుని యవసానకాల పద్యపాఠమునుబట్టి ;— కాని శ్రీనాథుఁడు దానిని దనగ్రంథములందు 'వ్యర్థప్రయాసము; నిరర్థకకృషి' అనునర్థమున విశేష్యముగాఁ బ్రయోగించెను.— శ్రీనాథుని యవసానకాల పద్యపాఠము సరి గాదేమో! 'బొడ్డుపల్లెను గొడ్డేఱి మోసపోతి' అనుచో 'బొడ్డుపల్లెను గొడ్డేఱు మోసమయ్యె' నని యుండునేమో!

పాఠశాలలలోని విద్యార్థులకును, గొంద ఱవిద్వాంసులకును నుపకరించు నని యీ చెక్కుబడ్డుపాఠముల నిష్పాదించుకప నారంభించితిని.

క్రమముగా భారతాదులలోని పద్యములను, వాని పాఠములను, వానియర్థములను నిఁక మీఁదఁ బరామర్శింతును.

ఉదయభానుఁడు

ప్రతివాదిభయంకరం రంగాచార్యులు

నేను—

ఓయితుషార! యెందుఁ జనె? దుండుము, నాపలుకాలకింపు: నీ
కేయిడుమల్ ఘటించె నిపు డింత శ్రమంపడి పర్వులెత్తఁగా?

తుషారుఁడు—

"ప్రేయసి హింసపెట్టెనట రేయిని! జాలఁగ న్మ్రగుఁడయ్యె నా
తోయజినీసఖుండు; చను తోడనె" యంచు ననూరుఁ డాడెదుర్.

నేను—

కుముదిని, యేటికే యటులు గుందెదు? మోము నటు మూసినావు? లో
కము సకలంబు మేలుకొనుకాలమునన్ విపరీత మిద్దియే?
నమరులకెల్ల ప్రాణ మిడునట్టి మహాత్ముని ముగ్ధుఁ జేయు నీ
విమలసుహాస మేల నిను వీడెనొ యిప్డు దెలుపంగఁ జెప్పుమా!

కుముదిని—

అమలుని నాదుకాంతుని జనావళి చల్లనివాఁ డటన్న ధ
ర్మము దలపోయకే కసుపుమంటను డీర్చుకొనంగఁ గ్రూరుఁడై
కమలినిభర్త నాపతిని గావరమంది తొలంగఁద్రోసె భా
గ్యమె యిది! యెందు నోరు గలవారల మాటయె చెల్లఁబోలునే!

నేను—

అడిగిన ప్రశ్న కీమె బదులాడదు! మాటికి మందహాస మే
ర్పడఁ దన మోము నిట్టునటు వంచెదుఁ గారణమేమి షట్పదా?

షట్పదుఁడు—


వడిఁ దననాథుఁ డొక్కఁడఁట! వచ్చి కనుంగొనునంత ప్రీతితోఁ
దడఁబడుఁ బద్మినీరమణి తత్ప్రియదర్శనహర్షితాత్మయై.

నేను—

ప్రవిమల గానమాధురుల భావమునం దలపించుచున్న దీ
ప్తి విశతి తాండవింప ముఖవీథిని బాలక, పర్వు లేడకో?

బాలకుఁడు—

భువనములెల్లఁ బ్రోచెడు ప్రభూత్తముఁ గాంచి తదీయపాపనాం
శువులను దానమాడి యఘమోక్షముఁ జెందఁగ నబ్ధి కేఁగెదన్.



3. అలెగ్జాండరు చక్రవర్తి పోరసును బంధించుట



౪. గజనీ మహమ్మదు సుల్తాను



౫. తైమూర్



౬. అలెగ్జాండరు చక్రవర్తి



౭. అక్బరు చక్రవర్తి

రామస్వామి—ఒకకాపు
గవరమ్మ—వానికూతురు
వెంకటి—వానికొడుకు
ముసలిది—ఒకకాపుది
లక్ష్మి—దానికూతురు
సీతయ్య, జోగులు, రావి, రాజులు, గోపాలుడు మొదలైనవారు.

రామస్వామి యిల్లు

[గవరమ్మ ఆయింటి యజమానురాలు. ఆ యింటివెనక సావిట్లో పత్తి ఏక్కు తీస్తూ కూర్చొంది. వాడివున్న ముఖము, కృశించివున్న శరీరమువల్లనే కాకుండా కట్టుకొన్న తురకబాంబాయి చీరె, తొడుక్కొన్న సైనురవికెవల్ల కొంతవరకు, తల దువ్వకోకుండా వేలుముడి వేసుకొని బుర్రవంచుకొని కూర్చోవడమువల్ల కొంతవరకు ఆమెవయస్సు సరిగ్గా చెప్ప సాధ్యముకాకుంది. పనిమధ్య ఒకమారు తల ఎత్తి చూసేసరికి లక్ష్మి కనబడ్డాది. లక్ష్మి కంటె గవరమ్మ వయస్సులో అట్టే పెద్దది కాకపోయినా, చూపుకి మాత్రము చాలా పెద్దలాగు అగుపిస్తుంది. లక్ష్మికి సుమారు పద్ధెనిమిదిఏండ్లు ఉంటాయి. నల్లజీడిపిక్కలాంటి జుత్తు, తళుక్కుమని మెరిసే పెద్దకళ్లు, చూచేవాళ్లందరినీ ఒక్కమారు ఆకర్షించకమానవు. ఎర్రగన్నేరుఅద్దకం చీరె, గ్లాసుగోమల్లు పొట్టి జాకెట్టు ఆమె చామంచాయకు చక్కగా అత్తి ఉన్నాయి. ముచ్చలముడి వేసుకొని, చుట్టూ తేతఆకులు, మధ్యవిడుతూఉన్న మొగ్గలుగల మల్లిగుచ్చాలు పెట్టుకొని వచ్చింది. ఆమె సహజంగా నీటుకత్తె. అందుకుతోడు ఈమధ్య పట్టణంనాగరకతచూసి తిరిగీగ్రామం వచ్చింది.]

గవరమ్మ

(లక్ష్మిని చూస్తూ)లక్ష్మివా! ఎప్పుడువచ్చావు? బాగున్నావా! దా. కూర్చో.

లక్ష్మి

(చిరునవ్వుతో)పదిపదిహేనురోజు లైందివచ్చి. మీరంతా బాగా ఉన్నారా?

గవరమ్మ

పదిహేనురోజులాయి వచ్చి, ఇవ్వాళా మమ్మల్ని చూడడానికి వచ్చేవు. మునపటిలాగు ఎందుకు వస్తావు? నిజమే. ముసలిదే రాలేదు, నీవెందుకు వస్తావు!

లక్ష్మి

అలా గనడం న్యాయం కాదు. ముసలిదాని ఒంట్లో బాగాలేదనిగదా పట్టణంనుంచి నేను వచ్చాను.

గవరమ్మ

ముసలిది మరి పనికిరాదా ఏమిటి?

లక్ష్మి

ఎన్నాళ్లు పనిచేస్తుంది. ఎల్లకాలము ఏ బక్క-యినా దున్నుతూ ఉండగలదా!

గవరమ్మ

అయితే నీవు నౌఖరీలో ప్రవేశించకూడదూ.

లక్ష్మి

ప్రాణం పోవాలికాని నౌఖరీ చేయను.

గవరమ్మ

బుగతమ్మ అవుతావు కాబోలు.

లక్ష్మి

ఏం. కాకూడదా?

గవరమ్మ

అవును. ఎందుకు కావు?

లక్ష్మి

ఎందుకమ్మా నామీద నీకంత వెగటు!

గవరమ్మ

ఎందుకా? చెప్పమన్నావా ఏమిటి?

లక్ష్మి

ఊఁ.

గవరమ్మ

నాకనేకాదు. వాడవలసలో ఎవరికంటికి నీవు వెగటుగా కానరాకుండా ఉన్నావో చెప్పు చూదాము.

లక్ష్మి

ఎందుకనిగదా! నే నేమి చేశానని!

గవరమ్మ

నీవేమీ చేయలేదు! నీ వేషము, నీఒయ్యారము అవి చేస్తున్నాయి. నీమాత్రం అందకత్తె ఎవరూ లేరు అనుకొన్నావా! నీకున్న వయస్సు మరి ఎవ్వరికీ లేదా! ఎందుకూ అలాగు షోకుచేసుకొని వీధులవెంబడి తిరుగుతూ, కనబడ్డ పడుచువాళ్లనే కాకుండా కాలం గడిపిన వాళ్లనుకూడా—

లక్ష్మి

(నవ్వుతూ) ఊఁ—!

గవరమ్మ

సిగ్గుపడి ఇంటికి పోక నవ్వుతూడానా!

లక్ష్మి

చిత్రం!

గవరమ్మ

ఏమిటా పొగరుబోతు తనము! నీతండ్రి ఒక పెద్దకూలీగా ఉండేవాడనా; వాడు కొంత ఆస్తి సంపాదించి ఉంచి చచ్చిపోయాడనా-ఏమిటి ఆ అతిశయ్యం!

లక్ష్మి

(దండం మొక్కి-) ఓహో! బుగతమ్మవు గదూ! మరిచిపోయాను.

గవరమ్మ

వెక్కిరిస్తావేమి? నీలాగు షోకుగా సాని దాని లాగు తిరగక పోతే తక్కువదాని నవుతానా ఏమిటి? నన్నుచూచి ఎవడూ నీతి తప్పడు; పిల్లాది ఎవరూ ముసిముసి నవ్వులు నవ్వరు. ఇంతకూ తప్పు నీది కాదు......ఇక్కడ నిలుచుని వానోటివెంబడి చెడ్డమాటలు చెప్పించకు; నడు; చాలు.

[లక్ష్మి తిరుగుముఖమైంది. ఎదురుగుండా లో గుమ్మంలోకి రామస్వామి వచ్చి నిలుచున్నాడు.

రామస్వామి పట్నంలో సాహుకారి వద్దకు వెళ్లి వస్తున్నాడు. పొందూరు పాటునాలు పంచ కట్టి, శ్రీగాకుళం షోరియామజిలీను పొడుగు జుబ్బా తొడిగి, ఉప్పాడ జరీఖండువా వేసుకొని ఉన్నాడు. ఏళ్లలో కొంచెము పెద్దవాడే అయినా కాయశరీరం కలవాడు కాబట్టి నడి వయస్సులో ఉన్నవాడువలె కనిపిస్తాడు. కస రత్తు చేసినశరీరము. ఒళ్లు తళుక్కు ఏమీ తగ్గ లేదు. ఆగ్రామంలో చక్కనివాడని పేరు పడ్డ వాడు: పడుచుపిల్లలు వానివైపు ఒకమారు చూడకమానరు. వెళ్దామని తిరుగుముఖంఅయిన లక్ష్మిని చూచి చిన్ననవ్వు నవ్వి ద్వారానికి అడ్డంగా చేతులు పెట్టి నిల్చున్నాడు.]

రామస్వామి

ఓహో! నీవా!

లక్ష్మి వికసించిన ముఖముతో కళ్లు విప్పి చూస్తూ చూపులు కలిపింది.

పట్నంనుంచి రావడముచేతనా ఏమిటి ఈ కొత్తసొగసు లక్ష్మీ!

లక్ష్మి

పల్లెలో ఉండి నీవేమి తక్కువా మామా!

రామస్వామి

అవునులే. నాయిుడువాళ్లకంటె నేను ఎన్నో రెట్లు ఎక్కువే. నాతో సమానంగా పనిచేసే వాడు పడుచువాళ్లలోకూడా లేడు. నిన్న పొలంగట్టుమీంచి నిండుబండీ లాగవలసివస్తే, నేను వత్తేనేగాని బండీ నడిచింది కాదు. ఏకీ, రమ్మను చూదాము, సాములోగాని, గరిడీలలో గాని నాతోసమానంగా పనిచేసేవాళ్లు ఉన్నారేమో. నేను బలవంతపెట్టి లేపితేనేగాని ఒక్క నాడైనా వెంకటినహో పక్కమీదనుంచి లేవడు పొలంపనికి వెళ్లడానికి. గారూ నేనన్నదంతా నిజమేనా!

గవరమ్మ

అయ్యా, అంతా నిజమే అనుకో కాని; ఆగొప్ప లెందుకు?

రామస్వామి

అదికాదు. నాగురించి ఊర్లోఅందరూ అలాగు అనుకొంటూ ఉండరూ?

గవరమ్మ

ఇందులో నవ్వతాలకుఅనేవాళ్లు ఎంతమందో!

రామస్వామి

నవ్వతాలా! నాతోకలిసి చదువుకొన్న సిమ్మన్న ఇప్పుడు ఏలాగున్నాడో చూచావా? తెల్లగా పండిపోయిన మీసాలు, వంగిపోయిన నడ్డి, లొత్తలుపడ్డ దవడలు, కుంగిపోయినకళ్లు -వాడు నన్ను చూసి తుళుక్కుపడ్డాడు.

లక్ష్మి

కాదా మరి!

గవరమ్మ

నవ్వా, నీవే మెచ్చుకోవాలి.

రామస్వామి

ఏమి అబద్ధమా! మొన్న బురదలో కూరుకు పోయిన బోరాంవాళ్ల పోతుఎవరుగదాతీశారు?

గవరమ్మ

చాలును అయ్యా, ఎందుకు అదంతా?

లక్ష్మి

ఏమిటైంది మామా, చెప్పు చెప్పు.

రామస్వామి

వినాయక చెరువు బురదలో పోర్లు గట్టుమీది నుంచి దిగుతూ బోరాంవాళ్ల పెద్ద జోడాలో పోతు దిగిపోయింది. గట్టుమీద సీత లబలబామని ఏడుస్తూ ఉంది. పదిమంది కూడేరు; కాని ఏమీ చేయలేకుండా ఉన్నారు. ఆదారి వస్తూ ఉంటే నన్ను చూచి, చేతులు రెండూ పట్టుకొని ఏడ్చింది. చప్పిన జోడు, గొడుగు పారేసి నడ్డి కట్టి దిగేను. రెండు పెద్దరాళ్లు గట్టుమీంచి తెచ్చి పోతుకుదగ్గరగా వేసుకొని దాని మెడ క్రింద చేతులు రెండూ పెట్టి ఒక్క మూర్తు అమాంతంగా ఎత్తేను. ఉన్నవాళ్లు కలిశారు; మెల్లిగా గట్టు మొదలికి లాగేము.

లక్ష్మి

మామా, నీవు కలియకపోయియుంటే పాపము ఏమైయుండునో!

గవరమ్మ

నీవు గొప్పలు చెప్పుకొందికి, లక్ష్మి నిన్ను పొగడడానికి జత బాగా కుదిరింది. ఇక చాలించండి. పైవాళ్లు వింటే సిగ్గు సిగ్గు!

లక్ష్మి

మామా, తాళింవాళ్లు నిన్ను రమ్మనమన్నారట.

రామస్వామి

నీ కేలాగు తెలిసిందే లక్ష్మి!

గవరమ్మ

లక్ష్మికి తెలియందొకటా. ఊర్లో పడుచువాళ్లందరూ దానికి నేస్తాలేగదా!

రామస్వామి

(చిన్న నవ్వుతో) ఏలాగు తెలిసింది చెప్పవూ!

లక్ష్మి

ఆకథ ఏమిటో చెప్పుదూ.

రామస్వామి

ఏమీ లేదు. భీమవలస గరిడీవాళ్లు సాము యుద్ధానికి వాడవలస తాళింవాళ్లను ఢీకొట్టారట. వీళ్లకి ఇప్పుడు తగిన నాయకుడు కుదర లేదట. మొన్న మొన్న వరకు నేనేగదా వాళ్ల నాయకుణ్ణి. ఇప్పుడు మళ్లా నన్ను నడ్డికట్టి వాడవలస పరువు నిలబెట్టమని కోరారు.

లక్ష్మి

ఒప్పుకున్నావు గదా!

గవరమ్మ

అమ్మా, ముసలివానికి పడుచుచేష్టలు ఏమిటి? ముందర నిన్ను పురిగొల్పుతారు; వెనకాతల నిన్ను వెక్కిరిస్తారు. వయస్సులో ఉన్నవాళ్లందరూ కూడా ఈలాంటిపనులు చేయరు. కాలంమించిన నీకా ఇవి?

రామస్వామి

కాలం మించిందీ! లక్ష్మి, నీవుకూడా ఆలాగంటావా?

లక్ష్మి

బ్రతికిఉన్నన్నాళ్లూ కూడా పడుచుగా ఉండి, సుఖం అనుభవిస్తూఉండాలనే నామతం కూడా మామా!

గవరమ్మ

నరకానికి తీసుకపోయే యముడు నిన్నే పుర మాయించి పంపించుకోవాలి లక్ష్మీ!

రామస్వామి

వయస్సంతా కాల్చుకొన్ని, ఎల్లప్పుడూ ముసలివాళ్లలాగు ధర్మ శ్రవణాలుచేసే ముసలమ్మ కాదనా లక్ష్మిమీద నీ కోపం?

గవరమ్మ

అయ్యా, మతిపోయిందా ఏమిటి! ఏమి టామాటలు? లక్ష్మిని చూడగానే తాగినవాడిలాగు అవుతున్నావు. నేనిక ఇక్కడ ఉండను. లక్ష్మి, నీదారిని వెళ్లుఇక; చాలు. (అని మొగం ముడుచుకొని వెనకఇంటిలోనికి వెళ్లిపోయింది.)

లక్ష్మి

గవరమ్మకు కోపం వచ్చింది.

రామస్వామి

వస్తే! ఎవరి కాభయం!

లక్ష్మి

నేను వెళ్తా. (ముందరికి ఒకఅడుగు వేసింది.)

రామస్వామి

ఎందుకు ఆ తొందర. గారు లేకపోతే ఉండకూడదనా!

లక్ష్మి

మరో మారు వస్తా.

[లక్ష్మి గుమ్మందగ్గిరగా రాగానే గుమ్మానికి అడ్డంగా రెండుచేతులు పెట్టాడు. లక్ష్మిపైట సర్దుకొంది. దానిముఖంలోకొత్తరంగు, కళ్లలో కొత్తతళుక్కు వచ్చాయి. దగ్గిరగా వచ్చిన లక్ష్మి చెక్కిళ్లమీద రామస్వామి చిన్నలెంపకాయ వేశాడు. ఆవేళ్లను పట్టుకొని లక్ష్మి ఆచేయిని దించివేసింది.]

రామస్వామి

గారులంటే భయమా! (ముఖములోను, కళ్లలోను వికారము కనబడ్డాది.)

లక్ష్మి

వెళ్లాలి.

రామస్వామి

ఎవడిల్లు నిండుపాలకుండ అవుతుందో నీవల్ల!

లక్ష్మి

మళ్లా కలుద్దాము. (అని ముఖం తిప్పివేసింది.)

రామస్వామి

నిన్ను చేపట్టె భాగ్యం—

లక్ష్మి

వాడవలసలో నన్నెవళ్లూ పెళ్లాడరు. ఒళ్లు విరగా పనిచెయ్యాలి, మాటపడుతూ లొంగి ఉండాలి. నాకు రెండూ చేతగావు.

రామస్వామి

నిన్ను కళ్లారా చూసినవాడెవడూ ఆమాట అనడు. (కళ్లు విప్పి చూశాడు.)

లక్ష్మి

(తుళుక్కుపడి) మామా, చేతులు తియ్యవు? వాటిమధ్య దూరైనా పారిపోతా.

రామస్వామి

దా, రెండుచేతులతో ఎత్తుకొని నీఇంటికి దిగపెట్టుతా.

లక్ష్మి

(వెనకకు ఒక్కడుగు వేసి) ఊరుకో మామా, అదేమిమాటలు అవి. గారుమిటే—

రామస్వామి

భయము వేస్తున్నాది. కాబోలు పాపం!

లక్ష్మి

వెళ్లిపోవాలంటే—

రామస్వామి

ఆ!

లక్ష్మి

గవరమ్మను పిలుస్తా—(ముఖము తిప్పి—)

రామస్వామి

గారు అంటే—నా ఇల్లు ఇది. నాఇష్టం.

[లోపలనుండి గవరమ్మ వచ్చింది.]

గవరమ్మ

ఇక ఇల్లు విడిచిపోవాపమిటి! అయ్యో, పదుచు దానితో ఏమిటి ఆయూటలు!

లక్ష్మి

(గవరమ్మ వైపు తిరిగి చిరినవ్వు నవ్వుతూ) పట్నంలో మామ తాగిరాలేదు గదా!

గవరమ్మ

లక్ష్మివచ్చి చాలా సేపైంది. పొద్దు పోతున్నాది.

[లక్ష్మి వెళ్లి పోయింది.]

అయ్యో, ఏమిటావికారము? ఛా, బాగులేదు సుమా.

రామస్వామి

ఏమి,కూడదూ! అలాంటి పిల్లను చూస్తే ఎవరికి కాదు ఆనందము! ఆమాత్రం వయస్సు నాకు లేకపోలేదు.

గవరమ్మ

మొన్నటివరకు తినడానికి కంచంనిండా కూడు లేక, మనము ఏమైనాఇస్తామూఅని గోచిపెట్టుకొని ఇంటికివస్తూఉండే అగుంటకాలంరాగానే రిపరిపమంటే,పక్కైపదిలోపడ్డనీవుకూడా అలాగు అవుతూ ఉంటే- ఇక అనవలసింది ఏముంది. ఆహా, కాలవైపరీత్యం!

రామస్వామి

చక్కనిపిల్లా, సొగసైనపువ్వూ ఎవరిమనస్సును ఆకర్షించవు! దానిమాటలు వినాలనే ఉంటుంది. దానికళ్లు చూడాలనే ఉంటుంది. దాని—

గవరమ్మ

(కిటికీలోనుంచి చూస్తూ) చుశావా అయ్యో! ఆవంగ పెరటికంచెదగ్గిర తమ్ముడిని ఏలాగు చెడిపేస్తున్నాదో! నువ్వు అయినావు, ఇక వాడు. దీనిని ఊర్లోంచి తగిలివెయ్యాలి కాని, లేకపోతే—

రామస్వామి

ఏమిటి?

గవరమ్మ

చూడు ఆకొంగమెడ ఏలాగు ఆడిస్తున్నాదో! వాడిమీందకూడా కురిపిస్తూ ఉంటుంది తనకళ్ల తళుక్కు. వాడుకూడా దానివలలో పడతాడు. బాగా నేర్చింది ఆవిద్య.

[రామస్వామి ఆకిటికీలోనుంచి అదే చూస్తూ నిలబడ్డాడు. అంతే.]

గవరమ్మ

కేకవేసిపిలిచేస్తాను. వెంకటీ! వెంకటీ!- అయ్యో,

చూస్తే, లక్ష్మిముఖంలో వికారము. ఎందుకు ఆలాగు తెల్లబోయినట్లుంది.

[వెంకటి వస్తున్నాడు. లక్ష్మి వెళ్లుతూ ఉంది. ఎవరూ ఇక్కడ మాటలాడ లేదు. వెంకటి తండ్రికి అనురూపుడైన కొడుకే. నడి యౌవనంలో ఉన్నాడు; అదే భేదం. గవరమ్మ ముఖ విలాసాలలో వ్యక్తమయే చికాకు స్వభావము వీనిముఖంలో కనబడదు.]

వెంకటి

అక్కయ్యా, లక్ష్మి మనయింటినుండా ఏమిటి వెళ్లుతూ ఉంది?

గవరమ్మ

ఏమిటి అంటూఉంది? ఏతాం పని మానివేసి దానితో ఏమిటి ఆ మాటలు?

వెంకటి

పట్టణంకబుర్లు చెప్పుతూఉంటే వింటున్నాను. ఈసంవత్సరంలో ఎంత మారిపోయిందే.

గవరమ్మ

దానిఊసు మనకెందుకు లెద్దూ.

వెంకటి

చక్కనిచుక్క.

గవరమ్మ

దానికి గర్వము, అతిశయ్యము ఎక్కువైనాయి.

వెంకటి

లక్ష్మిమీద నీకెందుకు అంతకోపం?

గవరమ్మ

ఆకూలిగుంటకోసం మన యింటిలో ఎందుకు ఈఅగ్గి? అయ్య పట్నంనుండి ఇప్పుడే వచ్చాడు. ఆకలిత్తో ఉంటాడు. లే. వంట అయింది.

[నిశ్శబ్దం.]

రెండో అంకం

ముసలిదాని ఇల్లు

[ముందరినడవలో లక్ష్మి లంగాఒకటి కుడుతూ ఉంది. వెంకటి వచ్చి చప్పుడుచెయ్యకుండా నిలబడిఉన్నాడు. సూదికి దారం ఎక్కించాలని లక్ష్మి బుర్ర ఎత్తినప్పుడు దానికంటబడ్డాడు.]

వెంకటి

ఒక్కర్తివేనా?

లక్ష్మి

ఎందుకు?

వెంకటి

ఏమీలేదూ.

లక్ష్మి

ఊహూ.

వెంకటి

అనకాపల్లి వెళ్లిపోవాలి.

లక్ష్మి

ఆలాగా.

వెంకటి

ఒక సంవత్సరం అక్కడ ఉండి వ్యవసాయం నేర్చుకోవాలట.

లక్ష్మి

వెళ్తావా?

వెంకటి

నాకు వెళ్లాలని లేదు. నన్ను అడగకుండానే అయ్య అన్నిఏర్పాటులు చేసేశాడు. ఇవ్వాళ మధ్యాహ్నం నాతో చెప్పాడు. నేను వెళ్లనన్నాను. వెళ్లక తప్పదన్నాడు.

లక్ష్మి

ఇంతకు ముందెప్పుడూ ఈసంగతి విన్నట్టు లేదే.

వెంకటి

క్రిందటిసంవత్సరము పంటలుముందు నేను వెళ్తాను అంటే. 'ఎందుకు? అక్కడ వాళ్లు చెప్పేది ఏమిటుంది, నీవు నేర్చుకొనే దేమిటి ఉంది? అక్కడికి వెళ్లివస్తే మరి నాగలి పట్టవు. కబుర్లు చెప్పి అందరిని ధిక్కరిస్తావు'. అని కాని చ్చేడు కాడు.

లక్ష్మి

ఇప్పుడో.

వెంకటి

ఆమాటలన్నీ ముదరకించాను.

లక్ష్మి

అయితే.

వెంకటి

వెళ్లక తప్పదన్నాడు.

లక్ష్మి

సరే.

వెంకటి

(లక్ష్మికళ్లలోకి సూటిగా చూస్తూ) నేను వెళ్లి పోవాలని నీకూ ఉందా.

లక్ష్మి

వెళ్తే? ఎన్నో చూసి వస్తావు; ఎన్నో నేర్చుకొంటావు.

వెంకటి

ఆమాత్రం నాకూ తెలుసును.

లక్ష్మి

సంవత్సరం క్రిందట ఇష్టమైంది ఇప్పుడు ఎందుకు కాదు?

వెంకటి

నీకు తెలియదూ ఎందుకో?

లక్ష్మి

నాకేమి తెలుస్తుంది నీమనస్సులో ఏమనుకుంటున్నావో.

వెంకటి

తెలియదూ!

లక్ష్మి

నీలాంటి పడుచువాళ్లు గ్రామములో తక్కువైతే ఆటలుపాటలు సరదాకొంత తగ్గుతుంది. నిజమే. కాని వెళ్లడం మానడం నీవంతు; పంపడం మానడం నీఅయ్యవంతు.

వెంకటి

అంతేనా!

లక్ష్మి

అంటే?

వెంకటి

ఈలాగు మోసపుచ్చడానికి నన్నెందుకు అంత ఆశపెట్టావు?

లక్ష్మి

చాలుచాలు. అమ్మ వింటే—దీపం పెట్టాలి. (అని లేచింది.)

[గుమ్మానికి ఎదురుగా చెట్లమధ్య మనిషి కదిలి నట్లు అయింది. లక్ష్మి గుమ్మందాటి గడపలోకి వచ్చింది.]

గవరమ్మ

(ముందుగా వచ్చి) వెంకటీ, నీవు ఉంటా వను కోలేదు.

వెంకటి

నీవు ఇక్కడికి వస్తావు అనుకోలేదు. ఎందుకు వచ్చావు?

గవరమ్మ

(లక్ష్మివైపు చూస్తూ) మా అయ్య ఏడి?

లక్ష్మి

ఇంకా రాలేదు.

గవరమ్మ

నీఇంటికి రోజూ మాఅయ్య వస్తూఉంటాడట. ఎందుకు?

లక్ష్మి

వస్తూఉంటాడని నీకు ఎవరు చెప్పారో వాళ్లనే అదికూడా అడుగు.

గవరమ్మ

నిన్ను అడుగుతున్నాను.

లక్ష్మి

నీకెవరు చెప్పారు?

గవరమ్మ

వాడవలసవాళ్లు అందరూ.

లక్ష్మి

వాడవలసవాళ్లందరినే అడగలేకపోయినావా?

గవరమ్మ

ఆముసలివాడిని నీవలలో వేసుకొన్నా వనా ఈ గర్వము?

వెంకటి

ఇదంతా ఏమిటి, అక్కయ్యా?

గవరమ్మ

లక్ష్మి అంటే నీకూ మతిపోయిందీ!

వెంకటి

ఎవరూ అక్కరలేకుండానే నీకు మతి పోయిన ట్లుంది.

గవరమ్మ

(లక్ష్మివైపు తిరిగి) పడుచుదానికి నీకు ఆముసలి వానితో ఏమిపని!

లక్ష్మి

ముసలివానినే అడుగు.

వెంకటి

లక్ష్మివ్యాపారము నీకూ నాకూ ఎందుకు అక్కయ్యా?

గవరమ్మ

మొద్దులాగున్నావే. అయితే చెప్తా విను. తండ్రిగా చూసుకోవలసిన ముసలివాడిని తన మరలలో పడేసుకొంటూ ఉంటే, నాకూ నీకూ కాక మరెవరికి?

వెంకటి

కిట్టనివాళ్లు అన్నమాటలు పట్టుకొని ఎందుకు అలాగు అవుతావు?

గవరమ్మ

లక్ష్మిని కాదనమను.

వెంకటి

లక్ష్మి, గారు అక్కయ్య సంగతి నీకు తెలుసును కాబట్టి, మరోకలాగు అనుకోవు.

గవరమ్మ

లక్ష్మిహాసం సగం అంగీకారం

[ఈలాగు అంటూఉంటే లక్ష్మి దీపంపెట్టి కుట్టు సామాను జాగ్రత్తపెట్టుకొంటూఉంది. ఇంతలో ముసలిది వచ్చింది.]

ముసలిది

గారా! ఏమిఅదృష్టం ఇవ్వాళ. వెంకటయ్యా! కూర్చోరేం!

గవరమ్మ

ముసలమ్మా, నిన్నొకప్రశ్న అడుగుతా, సరిగ్గా జవాబు చెప్పు.

ముసలిది

ఆ.

గవరమ్మ

మాఅయ్య ప్రతిరోజూ మీఇంటికి వచ్చి, లక్ష్మితో ఏకాంతాలు, గుసగుసలు ఆడుతూఉంటాడట. వాళ్లిద్దరికి మతిపోతే, నీవేనా ఎందుకు బుద్ధిచెప్పవు?

ముసలిది

ఎవరికి చెప్పమంటావు? అయ్యకా? అయ్యకే బుద్ధిలేకపోతే లక్ష్మికి ఎక్కడనుంచి వస్తుంది?

గవరమ్మ

లక్ష్మి నిచ్చి అయ్యకు పెళ్లి చేస్తావట!

ముసలిది

వాళ్లు ఇష్టపడి చేసుకొంటే నేను ఆపాలా?

గవరమ్మ

ఈడనా జోడనా! కులానికా తక్కువ. తిండికా లేదు.

ముసలిది

ఇవ్వాళో రేపో పోయేదానికి నాకెందుకమ్మా అవన్నీ. ఇంతకూ అయ్యను ఎందుకు అడగవు?...అదుగో అయ్య—వస్తున్నాడు.

లక్ష్మి

[కళ్లు విప్పి చిన్ననవ్వుతో, ముందరికి ఒక అడుగు వచ్చి] ఇంతఆలస్యమా, మామా!

రామస్వామి

ఇక్కడా ఉన్నారు. గారూ, నీకోసం ఊరల్లా వెతికేను. ఎవరికీ తెలియదన్నారు. ఆకలితో పట్నంనుండి నేనువస్తే, ఇంటిలో ఏమీ ఉంచక పెత్తనాలికి బయలుదీశావా!

గవరమ్మ

లక్ష్మిని వదిలేసి పట్నం ఎందుకువెళ్లేవు?

రామస్వామి

నోరుమూసుకొని ఇంటికివెళ్లు.

గవరమ్మ

లక్ష్మి ఉండగా నే నెందుకు?

రామస్వామి

అనకాపల్లి ప్రయాణం మానేసి ఇక్కడేమి చేస్తున్నావు వెంకటీ?

గవరమ్మ

తమ్ముడూ నేనూ అడగవలసినది ఒకటిఉండి ఇక్కడికి వచ్చాము.

లక్ష్మి

నన్ను అడిగితే మామా, నిన్నే అడగమన్నాను.

వెంకటి

నాకోసము గారుకి నేను వకాల్తీ ఇవ్వలేదు.

గవరమ్మ

అందరూ అనుకొంటున్నారు...

రామస్వామి

ఎల్లప్పుడూ ఏదో ఒకసోదే. వాళ్లు అనుకొంటున్నారు, వీళ్లు అనుకొంటున్నారు అని. వాళ్లు నాముందర అంటే ఆనోరు కట్టిస్తా పద.

గవరమ్మ

నీకు కోడలుగా ఉండడానికి తగినలక్ష్మిని నీవు పెళ్లి ఆడతావా!

రామస్వామి

ఆడితే!

గవరమ్మ

(గోలుఎత్తుతుంది.)

వెంకటి

అక్కా! ఏమిటి ఇది, ఛా.

గవరమ్మ

(కళ్లు తుడుచుకొని, వెంకటిని దగ్గరగా లాగుకొని) మా గొంతుకులు కోసివేసి గోతుల్లో పాతేసి మరీ నీప్రయత్నం కానీ.

రామస్వామి

మీరిద్దరూ ఈలా రండి. లక్ష్మి, వీళ్లు నీ పిల్లలు గదూ. (అందరిని ఒక్కమారుగా చూసి) మీరందరూ ఒక్క కుటుంబంగా అనురాగంతో ఉండాలి.

గవరమ్మ

ఆ! ఆ! ఎన్నటికీ పొసగదు. హాని, అపకీర్తి; వద్దు వద్దు.

రామస్వామి

లక్ష్మిలాంటితల్లి నీకెక్కడ దొరుకుతుంది?

గవరమ్మ

లక్ష్మి నౌకరీకి వస్తానన్నా నా కక్కరలేదు.

వెంకటి

నోరెందుకు ఆలాగు చెడకొట్టుకొంటావు?

గవరమ్మ

ఇది ఇల్లు కాల్చే కొరివి. రామా! చెడిపోయేము. (అని అంటూ వెళ్లిపోయింది.)

రామస్వామి

నీవైనా ఒక్కమంచిమాట ఆడవా!
(వెంకటి జవాబు చెప్పకుండా వెళ్లిపోయేడు.)
వెంకటి మంచివాడు!

లక్ష్మి

నీకంటేనా!

రామస్వామి

(ముసలిదానివైపు చూస్తూ) పంచమినాడు కొండకు వెళ్దాము.

మూడో అంకము

వాడపలస

1. ఒకవీథిలో ఒకచోట

ఒకడు

ఇంకా తెలివిరాలేదా సీతయ్యా?

సీతయ్య

నిన్న కొంచెం కళ్లు విప్పి చూశాడు.

ఒకడు

అయినా అంత విర్రవీగ కూడదు. దైవానికైనా కళ్లు ఎర్రగా అవుతాయి. ఆ వయస్సు ఏమిటి, ఆగుర్రపుసవారీ ఏమిటి?

సీతయ్య

గవరమ్మ ఆలాగే మొర్రపెట్టేది. దానిమాట పడితేనా!

జోగులు

లక్ష్మమ్మ కూకలువేసేది కాదూ!

సీతయ్య

వరహాలు చచ్చిపోయిన దగ్గిరనుంచి పొలం వ్యాపారం, గ్రామంవ్యాపారాలుతప్ప ఈలాంటి ఆటలలో అట్టే కనబడేవాడు కాడు. ఈ లక్ష్మమ్మ వచ్చిననాటినుండి మళ్లా ప్రారంభించాడు ఈపడుచుపనులన్నీ.

ఒకడు

ఓహో, తెలిసింది. పడుచువాడే సుమండీ అని అందరూ, ముఖ్యంగా ఆపడుచుపెళ్లాం, అనాలని కాబోలు ఆవేషం వేసేవాడు.

జోగులు

వేషం అంటేమాత్రం నేను ఒప్పను. వాడికి ఎప్పుడూకూడా ఆటలన్నా పాటలన్నా చాలా సరదా.

సీతయ్య

గుర్రపుసవారీ చేసివచ్చి గుర్రం దిగుతూ ఉంటే లక్ష్మమ్మ ఇంటిగుమ్మంలోకి వచ్చి పెద్ద మొఖంతో పలకరిస్తే అయ్య సంతోషము పట్ట తరం కాకుండా ఉండేది.

ఒకడు

అందుకే కాబోలు, ఒకనాడు రాత్రి వెన్నెట్లో కుర్రకాయలతో కలిసి ఉప్పుపట్టీ ఆడేడట!

జోగులు

అప్పుడేనా గవరమ్మ కూకలు వేయడము; లక్ష్మమ్మ నవ్వడం. ఇంటిలో పెద్దగోల అయింది అని అన్నారు.

రెండోవాడు

మొగుడు పడుచువాడుగా కనబడాలనా?

ఒకటోవాడు

ఇద్దరిగర్వం తీరింది ఇక.

జోగులు

గర్వంలేని మనిషి లేడు. ఏమి చేతకానివాళ్లే విర్రవీగుతూఉంటే, కొద్దోగొప్పో బలం ఉండిన్నీ, బుద్ధిఉండిన్నీ రామస్వామి గర్వంపడ్డాడని మనము హేళనచేయడము అసందర్భంగా ఉంటుంది.

సీతయ్య

నిజం బాబూ. నిజం.

మూడోవాడు

రామస్వామి వేగిరంగా మంచంమీాంచి లేచి తిరగాలని రామపీతం తిరుపీథలీదామా?

సీతయ్య

తప్పకుండా తీయండి బాబూ, లక్ష్మమ్మ ఆఖర్చుఅంతా భరిస్తుంది.

ఒకటోవాడు

మళ్లా డూడూ ఆడాలనా!

జోగులు

రామస్వామిసంగతి నీకు తెలియకా. తెలిసినా నీస్వభావమూ అది. ఈవారం రోజులనుంచి

గ్రామం అందరమూ పడుతున్న చికాకు చూస్తూ ఆలాగు అనడం నీ నోరే చెడ్డకే. రామస్వామే దృఢంగా ఉంటే ఈపోలీసులు, ఈ రివ్వున్యూవాళ్లు ఈలాగు మనల నందరినీ పీడించుకో తినగల్గుదురా. కారంపేటి జమీందారు గారి ఓకుఅడివినుంచి చాలాకలప పోయిం దని మనగ్రామస్థులమీద అనుమానంకొద్దీ పోలీసు వారు చేస్తున్న గొడబకు రామస్వామే లేవగలిగేఉంటే ఎంతోసులభంగానో దాటిపోయి ఉందుము.

రెండోవాడు

ఆమాట నిజం. ఆవిషాయులలో వాడికున్న నేర్పు మన కెవరికీ లేదు. అందుకేగదా గ్రామ పెద్ద అని ఎంచుకొన్నాము.

ఒకటోవాడు

ఆ అప్పన్నను కొలుచుకొందాము సరే. కాని మంచివైద్యున్ని పెట్టకుండా రామభజన, అమ్మవారిపండుగ, వెంకటేశ్వరులకొలువు అంటే నిమ్మళిస్తుందా?

రెండోవాడు

ఏమో, డాక్టరు వచ్చి చూస్తూ పోతున్నాడేమో!

జోగులు

అందరూ వైద్యులే, అందరూ సజ్జనులే!

మూడోవాడు

ఎవళ్లు చూస్తున్నారు సీతయ్యా?

సీతయ్య

కర్ణంబాబు బాపనయ్య డాక్టరుని పడిపోయిన నాడే తీసుకొవచ్చాడు. అతనూ చేతనైనందంతా చేశాడు. వెంకటయ్య పట్నంవెళ్తే అక్కడ అందరూ ఈబాపనయ్యను వదిలేసి కొత్తగా ఒకసర్జనుబాబు వస్తే అతని దగ్గరికే అందరూ వెళ్తున్నారు అని తెలిసిందట. ఆమాట ఇంటికి వచ్చి చెప్పాడు. కర్ణంబాబు కాదన్నాడు. లక్ష్మమ్మ ఆకొత్తతన్ని తెమ్మన మని పట్టుపట్టింది.

జోగులు

అవును. కర్ణంగారికి, ఆబాపనయ్యకు ఇలాకా ఉంది. మనగ్రామంఅంతా గుత్త చేశాడు.

ఒకటోవాడు

ఈపెద్దలున్నారే పార్టీలుచేసి మనడబ్బు కొట్టేస్తూ తాము బాగుపడతారు.

మూడోవాడు

మెల్లిగా వింటే.

జోగులు

ఆభయాలు పోయినాయి. కుర్రవాళ్లందరమూ ఒకటైతే వీళ్లు నలుగురు పెద్దలూ చేసే దేమిటి?

రెండోవాడు

ఆగొడబంతా ఎందుకు ఇప్పుడు?

ఒకటోవాడు

నువ్వొక పెద్దబుద్ధిమంతుడవు దొరికేవు. అంత భయమయితే నువ్వా ఆజట్టులో చేరు, పో.

మూడోవాడు

ఈంద్రపడ్డా, కర్ణంబాబు సామాన్యుడు కాడు.

రెండోవాడు

సీతయ్యా! కొత్తతనా, బాపనయ్యా, ఎవరు ఇప్పుడు వైద్యం.

జోగులు

ఆ నీసర్జనే వచ్చాడు. నిమ్మళంగా అందుకే ఉంది. సరా!

రెండోవాడు

అన్నా, నీకూ కేళే.

సీతయ్య

అతను అన్నట్టే బాబూ.

రెండోవాడు

ఏలాగు మారిందో.

సీతయ్య

కర్ణంబాబుగారి మాటప్రకారం గవరమ్మగారు ఒప్పుకొన్నా, లక్ష్మమ్మ వేంకటయ్యలు ఇద్దరూ ఏకం కాగానే బాపనయ్య మరి రాలేదు.

మూడోవాడు

పదండి. అందరమూ రామస్వామిని చూసి వత్తాము.

---

2. మరొకచోట-మరికొన్నాళ్లకు

రావి

లక్ష్మమ్మ దురదృష్టం!

రాజులు

లేచి తిరుగుతున్నాడేమో.

రావి

ఏమితిరగడం? జారిపోయినమక్క- మరి కలియదని డాక్టరుబాబు స్పష్టంగా చెప్పాడు.

రాజులు

అయితే లక్ష్మమ్మ ఇప్పుడు ముసలిమొగుడు పెళ్లాం అయిందన్నమాట; పాపం!

రావి

అలాగని సంరక్షణ ఏమాత్రం తక్కు-వచేయ లేదు. మునపటికంటె ఎక్కు-వ ఆదరణతో శ్రద్ధచేస్తున్నాది. అయ్యగది విడిచి పైకి రాడు. పక్క-లో కూర్చొని ఏభక్తవిజయమో, ఏభారతవచనమో చదివి వినిపిస్తూఉంటే పెళ్లి అయిన కొత్తరోజులలో చూపించే మోహమంతా అయ్యకళ్లలోను, ముఖంలోను చూపుతూ ఉంటాడు.

రాజులు

నాలుగురోజులక్రిందట వెంకటయ్యతో కలిసి వాళ్ల గున్నమామిడితోటలో తిరుగుతూఉంటే చూశాను.

రావి

ఊ! ఏదో పనిమీద అయిఉంటుంది.

రాజులు

ఇంతకూ పడుచుది గదులో మూలుగుతూ ఎంతకాలము కూర్చోగలదు?

రావి

అదికాదు. ఇంటివ్యాపారము వాళ్లిద్దరే చూడాలిగదూ.

రాజులు

వాళ్లిద్దరికీ మంచి అన్యోన్యమేనా?

రావి

ఆహా! వీళ్లిద్దరికీ ఎంతస్నేహమో, గవరమ్మ లక్ష్మమ్మలకు అంత పడదు.

రాజులు

ఇన్నాళ్లు చల్లగా నడిచినకుటుంబానికి ఏమి రానున్నదో!

రావి

అయ్య జీవించి ఉన్నన్నాళ్లు ఏమీ భయం లేదు.

రాజులు

ఏమో! (సశేషము)

సుప్రభాతము

జనమంచి వేంకటరామయ్య గారు

౧

ఉదయమయ్యెను బాలార్కు- నుదయమయ్యె-సుదినమయ్యెను గనువిచ్చు సుకృతు
చాలమేల్కని, వేకువజామునందుఁ-గన్నుమూసినవారికిఁ గాదుగాని. [లకును;
పుష్పితోద్యానలతలపైఁ బోలె నతని-మృదుకరస్పర్శ ప్రసరించె మెల్ల మెల్ల
ముందుగా లేచి స్వాగతం బందియిచ్చు-*తనదుపేరిటి దేశపు తరుణులపయి.

ఏమంత్రము జపియించిరో-నేమము నిష్ఠయును మెఱయ నెలఁతలు దామిం
కేమేమి పూజ లిడిరో-యామిత్రు కృపాకటాక్ష మందుటకు నహో!

దేవకన్యకలట్టు లాతెఱవ లతని-దివ్యతేజంబుఁ దాల్చిరి భవ్యమతిని;
కాని కుంతీమహాదేవి పూనినట్లు-గర్భములయందు మాత్రమే కాదుసుండి.

కాదుసుఁడియింకసుతునినొక్కరునిశక్తి-ధరునిగనఁగోరియునుగాదు—తాల్చిరద్ది
నిత్యకల్యాణులగుచును నెగడుకొఱకె-స్వీయసర్వాంగ పూర్ణజీవితములందె.

ఒకయపూర్వశక్తి యొకనూతనోత్సాహ-మొక యపూర్వనాగరకత గలుగ
నూత్న భావనములు నూత్న వాంఛితములు-డెందములను బొదలి సందడింప.

వీరపత్ను లటంచునుఁ బహువీరమాత లటంచునుఁ
ధీర లంచును శాంత లంచును ధీవిశారద లంచు శృం
గార శిల్ప కళాకలాప వికాస భాసురమూర్తు లం
చార! పేరువహింతు రీయుదయార్క దేశ వధూమణుల్.

అచ్చరలువోలె నందనోద్యానములను-గుమ్మటములట్టి కేళీగృహమ్ములందుఁ
దల్లులును బిల్లలును వేడ్క లుల్లసిల్ల-మెలఁగుచుందురు తత్సీమ మెఱుఁగుఁబోండ్లు.
మెఱయుదురు వీరు నవనవోన్మేష మొసఁగ-విపులయువజనహృదయాభ్రవీథులందు;
వీర శృంగారరసములు వెల్లిగొలిపి-వారు ఘనకార్యములను బ్రవర్తిలుటకు.

కలరే దేవతలంచు నొక్కడను; స్వర్గంబంచు నెందేని? భూ
తలమే స్వర్గము, మర్త్యులే సురలు, నిత్యక్షేమ సంతోష స
త్ఫల మేదాన లభించునో యదియె తత్కల్పద్రుమం బింక, నీ
యిల స్వాతంత్ర్య మొసంగరాని శుభ మున్నే? మోక్షమే యిచ్చెదుర్.

* జపాను దేశము

ఏ తేజః ప్రసరంబుచేతఁ గనిరో యీజాతి యీపెంపు సాం
ద్రా తేజోవిసరంబు సద్గుచుఁ బరుధ్ధ డర్కో పలంబట్లు, వి
ద్యోతంబౌ నెఱగంట నిప్పుమియ నుద్యోగించి తీవ్రాగ్ని సం
పాతంబుల్ సహియింప కోడి పరకల్* భల్లూకపుంబ ట్టొగిన్.

జయభేరుల్ మొరయించి రంతట మహోత్సాహంబు సంధిల్ల దు
ర్జయులై శాంతమహాసముద్రమునకుల్ సంక్షోభముం జేసిన
ట్టి యరివ్యూహముఁ జించి చెండి యచటన్ డెక్కెంబు నెక్కొల్పి, నూ
త్నయుగస్థాపకు లై యపశ్చిములు తద్బాలార్క దేశోద్భవుల్.

ఆడం జొచ్చిరి, పాడఁ జొచ్చిరి యమందానందవారాశి నో
లాడంజొచ్చిరి యింక నీమదొర లౌరా! యద్భుతం బిద్ది! యే
నాఁడుం జూడము గుండ్లు దేల నడుగంటన్ బెండు లంచున్ మదిన్
బ్రోడల్ గావున "మాకుఁ దో డగుచు నిల్వుం"డంచుఁ గేల్వట్టిరన్.

మును బ్రహ్మర్షి పదంబు నందుటకు నై పుణ్యవ్రతంబుల్ సుని
ష్ఠను గావించి కృతార్థతం గనిన విశ్వామిత్రులుం బోలె, భా
జనులై యీజను లగ్రజాతులయు నేర్షాదృష్టికిన్ మైత్రికిన్
ఘనులై యింద్రు స్వారాజ్యమందుఁ గని మోక్షశ్రీసుఖానందముల్.


జ్యోతిర్మండల మొందు నూతనముగన్ వ్యోమంబు నీమం దగం
దోతేరన్ విని తద్విశేష మరయం దోడ్తోడ యంత్రంబులం
జేతం బట్టు పరీక్షకుల్ బలెనె, సంసేవింత్రు వై దేశికుల్
ప్రాతస్సూర్యుని ద్వీపమండలముఁ దద్వారాశిమధ్యంబునన్.

చతురంభోధిపరీత భూతల మహాసామ్రాజ్యధౌరేయుఁ డై
అతులప్రాభవవైభవోన్నత జయప్రారంభ సంరంభుఁడై
కృత రాగాతిశయ ప్రజాహృదయ నీకేజాసనాసీనుఁడై
క్షితిఁ బాలించును దద్విభుండు మహిత శ్రీభోగదేవేంద్రుఁడై.

---

* (The Russian Bear) రష్యా వారి భల్లూకధ్వజాలు. ఇప్పుట రష్యా జపాను యుద్ధము సూచితము.

సింధుదేశ ప్రాచీననగరచిత్రములు




౧. బంకమన్ను, ఇసుక కూర్చి తీర్చినబొమ్మలు ఇందు మించు ఇప్పటి ఐదువేల ఏండ్లనాటివట.



౨. స్త్రీల కంఠాభరణములు

మొహింజోదారోలో దొరికిన ఒక వెండిపాత్ర(చిత్ర.౧౧)లో మరికొన్ని బంగారపుసొమ్ములతో కూడ నిమిడియుండినవి.



3. మొహెంజోదారోలో వెలువడిన యొక గృహముయొక్క అంతర్భాగమున దొరకిన మానవాస్థిపంజరపుంజము

తమ్ముడు పెళ్లికి తరలి వెళ్లడం

భమిడిపాటి కామేశ్వరరావుగారు

అబ్బే, ఏంలేదండీ! ఓనాడు తెల్లవారీ వారణం తోటే ఉదయం రైల్లో ఊరికి ఫిరంగిగుండులా ఊడిపడ్డాడు, మా మేనమామ, కాకినాణ్ణించి. ఇల్లా యింకా గుమ్మం దాటి లోపల పడ్డేదు, అపశకంగా హాశ్త్రేరీ అని దొరక పుచ్చుకున్నాడు మమ్మల్ని! "పెళ్లి పెళ్లి పెళ్లి, వ్యవధి లేదు వ్యవధి లేదు" అంటూను. కాళ్లు కడుక్కోడు, కూర్చోడు, ఆగడు, ఆలోచన తోచనివ్వడు, "శుభస్య శీఘ్రం అన్నాడు. కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదు. పెద్దలంతా వ్యాపారం అల్లా రైటు చేశారు. ఇహ చూస్తే లాభం లేదు, వకుం కట్టాలి గాని!" అంటాడు. నిజమే ఆమాట. పుట్టడానికి పూర్వంనించీ గూడా అనుకుంటూనే ఉంటాంగా మేనరికం సంబంధం! కాని, మన్లోమాట, మాతమ్ముడూ లేనపయవల్ల ఏదో రెండు ముక్కలు చెప్పుకుంటూ ఉన్నవాడే గాని కొట్టి రికామీ మనిషి కాడు. వాడికీ కోఅంటే కోటి మంది అన్నట్టు వస్తూనే ఉన్నారు, లాంఛనాలు మినహా కట్నం, ఓపిల్లి కూనదాకా చెబుతూను. ఏంజరిగితేం, మాకు మొదణ్ణించీ దీనిమీదే ఉంది మనస్సు, కాస్తైతే. అందుకన్లేనూ! ఏదో ఆపిల్ల వాళ్లం మేం అయినట్లు అరగాని ఢోరణికి చెబుతున్నా! మేనరికం అంటే కన్యాప్రదాతకి కాస్తంత స్వరాజ్యంగావును! రెండుమూడు దఫాలు విశ్వప్రయత్నం చేశా అక్కడికీ—"చెప్పావు కొట్టయ్యా, కాస్త నిదానించు, గుణ్ణం దిగు కొంచెంపురీ; ఇల్లా కప్పుల్లో కండులు వేయించితే ఎల్లాగు? వెనకా ముందు చూసుకోనీ, కావలిసిన వాళ్ల మేంగదా, ఏదో పైసలు చేద్దాంలే!"—అంటూ పెట్టి ఒక్కరవ్వ కసురుకున్నట్టు దబాయిద్దాం అని. అయితే అతనెక్కడ? అబ్బే! ఊఁహూఁ. తను చెప్పేదేదో అదేగాని, తడ్డియినా మామాట చొరనియ్యందే! మళ్లీ మాట చెప్పడంసొంపు మాఅందరి దగ్గిరా ఉంది. ఉంటేం? ఏమీ అతడు వినిపించుకోందే! పనేం! పైగా, మేనమామ. ఓవేళమాట్లాడ్డాని కాతడు మాకు తెరపిచ్చినా మేం అతణ్ణి నెగ్గగల్లమా? అమ్మయ్య! ఏదో అఘోజవం చేసేటప్పుడు ఆ ఆసామీ ఏం తమాయించాడోగాని, ఆ స్తమానం ఒక్కసారజగా ఉన్నాడూ, మరొక్కవారం ఉంది ముహూర్తం అని కాయితంమీద రాసిచ్చాడు లగ్నం అదీని. సరిఆమధ్యాహ్న వేళ రైల్లో గావును వాళ్ల వూరు నిష్క్రమించాడు.

అవునా; ఉన్నమాట అనేస్తే తీరిపోతుందీ, నాకు మాత్రం మాచెడ్డతట్టుగా లేసుకొచ్చింది, చెప్పద్దూ! కాని ఏమిటి చెయ్యడం! పెద్దవాడూ! మరోటే, అతనన్నదీ నిజమే! శుభశోభనాదులనీ ఏదో చకాపికీగా గబగబా హైరానగా అయిపోతూంటాయిగాని, ముందెంత గుణించుకు కూర్చున్నా సరే వీటిల్లో స్థాయిగా ఉండడం బహుఅరుదు. ఒకసారి నేనుకూడా అక్క ఆలోచించాను. "ఇక పెళ్లికీ, వడుక్కీ—అంటూ ఇంతంతా ఇంతంతా లేదు మనికి చెల్లెళ్లూ తమ్ముళ్లూనూ. చెల్లెల్ని అత్తారింటికి పంపేశాం, తమ్ముళ్లు ఈపరకే సంతాన వంతులయారు; ఎటొచ్చీ ఇహ నాలుగో తమ్ముడు వీడొక్కడూనూ. వీడుకూడా ఓయింటివా డవడమే గదా మనం కోరేదీనూ. ఊహూ, మంచి చెడ్డలు చెప్పడానికి మాత్రం దగ్గిర పెద్దవాళ్లెవరున్నారు గనకా" అని తలపోసుకుని, నేను మనసు నిబ్బరంచేసుకుని, నాస్నేహితుడు ఒక మేష్టరు మా భవనంలోనే మరోభాగంలో కాపరం ఉంటే ఆయన్ని తక్షణం కలుసుకుని, హైసా అని ఆయనా నేనూ కలిసి పట్టుపట్టుమని కొన్ని కొన్ని ఖంజాయింపులు చేసుకుని, రివ్వున వెళ్లి ఉత్తరాల్తెచ్చి, మా తమ్ముళ్లకీ, పెత్తండ్రిగారికీ, కడమా బంధుకోటికీ, ఈసంగతంతా గోకీకి ఆహ్వానం రాసి, నుంచున్న పళాన్ని వాళ్లని యావన్మందినీ యకాయకీని బయల్దేరి వచ్చివాలమని, పెళ్లికి ఓ ఇదనీ, ఓ అదనీ ఆడవాళ్లు పురమాయించిన మీదట ఏదో బజార్లో కొనుక్కొచ్చి ఇంట్లో గిరవేటేస్తూ, ఆమూహూ

ర్తానికే కాకినాడ వెళ్లడానికి ఆయత్తపడడం వెంటనే ప్రారంభించాం.

పెద్దవాళ్లు కార్యాదులు ఎల్లా కొనసాగించుతో చ్చారోగాని, ఆనాలుగు రోజులూ మా కేమన్నా ఊపిరి సలిపిందా, కాళ్లు విరగదొక్కుకున్నాంగాని! ముహూర్తం అనే మాటలో ఉంది ఎంత సొగసైనా! అది మానవులే పెట్టుకుని, అదొచ్చి మీద పడిందంటారు. దాని బలిమి ఏం బలిమి? డబ్బు కుదురుతుంది, పిల్ల కుదురుతుంది, మనసు కుదురుకుంటది, చాలామందికి జలుబువో దిలి రోగం కుదురుతుంది, జరిగితీరుతుంది! సంబంధించిన పుంస్త్రీలకి నెలలు నిండడంగాని, సంబంధించిన ముసలమ్మలకి ఏళ్లు నిండడంగాని జరక్కుండా ఉండాలిగాని ముహూర్తం మానవులకోసం ఆగదు. ముహూర్తాలంటూ పెట్టకపోతే, మన్లో ఉండే విస్పష్ట కార్య నిర్వహణానికి ఒక్క పెళ్లి పడకనే పోను అసలు! ఈమాట అందరికీ తెలుసు. అంచేత దూరపుబంధువులైనా అశ్రద్ధలు చెయ్యరు. చేసినా పొలెన్న దాటనివ్వరు. కావలిసినవాళ్లు పిలుపందక పోయినా రాక మానే్న లేరు. వచ్చి తమరికి సరియైన పిలుపే లేదని చెప్పడం గుసగుసమూనూ. గుసగుసడానికి బాగా సావకాశం ఉండేనిమిత్తమే పెళ్లి అయిదు రోజులంటూ ఏర్పరిచింది అని కొందరి ఊహ. సరి, మా వాళ్లూ నా ఉత్తరాలు చూసుకుని శుభలేఖలు రాసి పారేసి, అపట్టున చక్కా వచ్చారు. క్రితంనాడు మధ్యాహ్నాని కప్పుడే మా పెత్తండ్రిగారూ, వాళ్ల వాళ్లూ, పిల్లలూ అంతానున్నూ నిమ్మ నిమ్మళంగా ఒకళ్లొక్కరే ఒకళ్లొక్కరే నాఅన్నవాళ్లంతా చేరుకున్నారు ఎల్లాగైతేం. ద్వారబంధానికి తోరణంగట్టి, పెళ్లి కొడుకుకళ్లకి కాటికా, బుగ్గని చుక్కా పెట్టేటప్పటికి వొస్తుంది కావున పెళ్లికళ. అవశ్యంగా అదివరదాకా సంసారపక్షంగా ఉంటూన్న ఇంటిల్లపాటి జనంలోనూ ప్రతీ నస్మరంతిగా దాకూడా గొడ్డలిపెట్టుగా ఒక గొప్ప మొగపెళ్లివాడుగా మారిపోయి ఊరుకుంటాడు. అక్కణ్ణించి అడుగులు లెక్కాడుతూ నడిచేవా డొకడూ, నిద్దరోతూ మాట్లాడేవా డొకడూ, అభోజనం పడుకుంటానని గడ్డంపట్టించుకునే ధీరోదాత్తు డొకడూ, తాను ధంట్రోతంటే తనకి ధంట్రోతనే కుర్రానావాజమ్మ ఒకడూ, "అబ్బ! వాన్లక్షణం, దుక్కలా ఉన్నావూ!" అని ఎగేసేవం దొకడూ ఆవిర్భవించడంవల్ల వ్యాపారం తారుమారవుతుంది. కాని, సంపడి అంటే అదే సందడి లెండి మరి! "ఈవాళ్లో తుంగచాప పరిచారేమిటీ?"—(ఎవడు చెబుతాడు సమాధానం!) "ఈట ముకు పెట్టి ఎవరి వద్రా, కాలు బద్దలవుతూనూ?" "ఏమ్రా, మాడుకోతల దంతపుదువ్వెన్న చూడలేదుకదా, మీరెవరూ?" "ఇదుగో, చూడూ! నాపట్టు తాపితాలు ఎక్కడున్నాయి? ఇయ్యి, అవీ మరచెంబూనూ!" "ఈపిసవని తియ్యవే ఇక్కణ్ణించీ! తీసి నీళ్లప్రా" అంటూ అనవరతమూ కేకలు వినబడుతూ, చంటిపిల్లల నుక్కలట్టడాలూ, కొత్తపెద్ద పిల్లల అల్లరూ— పల్లకీలో కూర్చోడానికి తగూలూ, గాయకంవచ్చినవాళ్లు మొత్తుకున్నా వినిపించుకోకుండా పేకాటలూ, ముసిలివాళ్ల మూకలెయ్యడాలూ లాంటి వాటితో నిండిఉంటే అప్పటి ఆపైభవం సంసారసౌఖ్యసారం అనచ్చునేమో! చెప్పొచ్చేదేమిటంటే, మేమంతా ఇంకా ఆడపెళ్లివారి ఊరెళ్లి వాళ్లేర్పాటు చేసే విడిదిలో దిగకుండానే, ఇక్కణ్ణించీకూడా తయారుగానే ఉన్నాం. ఇంతంత గలిభి, హడావిడీ జరిగిపోతూంటే పైవాళ్లమైతే మహా చెడ్డ సొగసుగా చూడచ్చు! కాని ఎవరో ముగ్గురో నలుగురో నడుంకట్టి వ్యాపారం అంతా చక్కబెడుతూ, అడిగినవి ఇవ్వడానికీ, ఇచ్చినవి అమర్చడానికీ, అమర్చినవి ఉపయోగించడానికీ, వెన్ను వాల్చడానికేనా తీరిక లేకుండా రొముకలు పోడుంగావలిసినవాళ్ళు ఉండితీరాలిగా! ఇక్కడ ప్రస్తుతం నేనల్లాంటి వాణ్ణి. ఇహాను ఆతెల్లారకట్ల అయిదుగంటల రైలుకే ప్రయాణం. అంతా పడుకున్నారు. నేను వీలైనప్పుడల్లా ఓకునుకులాగుతూ లేస్తూ గడిపాను. మాఆవిడమాత్రం—మరి పెద్దలు ఇంట్లో లేరుగామరి!—రాత్రెల్లా బొమ్మటల్లా ఏదో సవరిస్తూనే ఉంది; సవరింపు తెమల్నే లేదు.

ఇక ప్రయాణ సరంజాం కల్లామూలం మావాళ్లు నాలుగు బళ్లు చెప్పొచ్చారు. చెప్పొచ్చీ, ఇహా తమ

నిద్దర పంగకేగాని మరి బండీవాళ్ల అతీగతీ కనుక్కో-లేదు. వాళ్లూ చాలాసేపు అరిచారట, ఆగారట, ఎంతైనా కంటాలు పడ్డారట. కాని ఫస్తారా ఏమిటి, ఫికర్లేకపోతే! అపశకంగా విసుగేసుకొచ్చి వాళ్లు మాయమై చక్కా-పోయారు: ఈసంగతి నాకు నాలుగు గంటలకి మెలుకువ రావడం ఏమిటి, తెలియడం ఏమిటి, రెండూ ఓమాటే జరిగాయి! బండివాళ్ల పిలుపులు వినిపించుకోవందుకు నాకు చిర్రుకునిపోయింది__నేనైనా తప్పనిసరివల్ల కోప్పడతానుగాని, నేనుమాత్రం వినిపించుకో బాడనూ!__అసి, ఇప్పట్లో కడం వాళ్ళ నందర్నీ లేవగొట్టడం శక్యం అయిన పనిలా కనపడక, తీరా రైలు దాటిపోతే (అందర్నీ కదుపుకుని వెళ్లేటప్పటికి), మళ్లీ స్నాతకం అడ్డుకుందేమోగబుల అని సాహలెత్తి, "పోనీ, కొంతవుంది ముందు వెడితే!" అనిపించింది నాకు. సరి, పెళ్లికొడుకొహడనా__పెళ్లికి వెళ్ళకొడుకూనా అన్నట్టు--నేనూ, మావాళ్లూ జెల్లీ తీరాలిగా! తక్షణం, "రైలు వేళయింది లేవండర్రోయ్" అని ఇంట్లో కేకొక్కటి ఖర్చుపెట్టి, మేం ముహుర్తం ముఖ్యం అనుకున్నదీ, చేతికి అందినదీ ఊడిపుచ్చుకుని, రైలుస్టేషన్కి ఎగర్దాం. కొంతరంగం ధారాం తీసేటప్పటికి, ఓ ఒంటెద్దుబండీ కునికిపాట్లు పడుతూ మాకు ఎదురుపడితే అది బేరం లేకుండానే వెనక్కి స్టేషన్కి పట్టుకున్నాం. ఎల్గానో బొంగపెట్టగా, వాడు ముందుబరువూ, వెనకబరువూ, అపట్టుబరువు అంటూ మనల్ని కోరుక్కుతినేసి అఖిష్టా స్టేషన్కి ఈడ్చుకు పోయాడు. స్టేషన్లో ఊహాకోలాహలం బయల్దేరింది__ఇటోటి అటోటి రొంపున్నారైళ్ళున్నాయిలెండి, అప్పుడే! మా రైలు కర్తకాలంవంటి రాక్షసి సిహారి ఓటి ఎక్కిపహాసి తోకముడిచేస్తుందో అని నాకు ఓటే బెంగ! "దబ్బిచ్చేయండి, బాబుగోరు, రైల్తాను!" అరి బండీవాడు. నాదగ్గిర చిల్లరలేదు. "ఉండరా, టిక్కట్లు కొన్నతరవాత నీడబ్బు నీమొహాన్ని కొడతానూ!" అన్నాను. అంటే వాడు అల్లా ఎల్లాగండీ అని బలవంతపెట్టి, నంచున్నపాట్న కక్కుచుని కూర్చున్నాడు. "నీమొహం దగలేసిరిగదరా, నీమొహం దగలెయ్యా!" అనుకుని, గొడుగుంటేను చేతులో, అది వాడి మొహంమీద కొట్టి, "ఇదుచ్చుకు ఏడవరా, దబ్బిచ్చింధాకానూ!" అని నేను నోటుపైకి తీసి పరిగెట్టి టికెట్ దగ్గిర ఉల్టానీదా అంతపని జరిగి, ఎల్లానో మూడు టిక్కట్లు కొయించాను. మావాళ్లిద్దరూ పించిపోయినట్టు స్టేషన్లోకొచ్చి దిక్కులు చూస్తూ నిలబడ్డారు. ఇంతట్లో నేను చిల్లరట్టుగుని "ఇదుగో కోయ్" అంటూ బళ్లదగ్గిరికి వెళ్లేటప్పటికి, ఏదీ బండివాడూ! ఈభూప్రపంచంమీద లేకుండాపోయాడు. "నాలుగుంబావలా కిమ్మకు అసలు బుట్టమార్కుడి, నిక్షేపంలాంటి గొడుగు, నీపొట్ట కొట్టుకున్నావుట్రా, నీపోకుకు బోగ్గులుగానూ!" అనుకున్నాను. అనుకుని, మావాళ్లమీద కొంచెం చిర్రుబుర్రుమన్నాను, వాడికోసం ఎల్లానూ బయల్దేరిన కోపాన్ని నిరర్థకంగా అంతరించిపోనీకుండాను!

ఇంతట్లో, ఇంటిదగ్గిర నాకేకతోటి మావాళ్లంతా లేగేస్తే లేనిపట్టు లేగినట్టు ఒక్కమాటు చలించారట. ఓముగ్గురు తెగతెంగి నాలుగు వీధులూను, బ్రహ్మాండం మీద రెండుబళ్ళు సమకూర్చి యింటికి తెచ్చి, వాటిల్లోకి పెళ్లివారిసామాన్నీ పెళ్లివార్నీ చిటికెలోరవాణా చేసి పారేశారట. ఇహ బయల్దేరపోయే సమయాన్ని కరకమ్మగారు తనతల్లిని తీసుకుని, ఓట్రంకుచ్చుగుని, ఓఅరిటిగెల వేసుకుని కాకినాడ లేనా వస్తానంటూ కాళ్లకి అడ్డంపడిందట. కరకమ్మ మాకు చుట్టంకాదు పక్కింకాదుమ్మండి, మాహావేళిలోనే ఉంటూన్న గారుగావిడ. క్రితం అర్నెల్లనించీ ప్రతినిత్యమూ నేను ఆవిణ్ణి చూస్తోచ్చినా, ఎప్పుడూ సంబోధించలేదు. వినడం ఆవిడ దొడ్డమనిషే అని. మనిషి ఊరికే స్వన్నంగా కదురులా పీనులా ఉంటుంది. నిజమేనండి, ఉత్త ఆటుగ్గింజ, పాపం! కాని, కట్టె పీలగా ఉంచేం, గాత్రం మాత్రం మహాగట్టిది గావుకేక లెట్టడానికి. కాయశరీరం ఏమో, ఆవిడ అనేక పుణ్యరాలకి కోటిలింగాలరేవులో స్నానం చేసింది. ఆవిడకి ఓతల్లి. ఈవిడకి కన్నాకాలూ కొంతవరకే ఉన్నాయిగాని, మడీ ఆచారం మట్టుకు చెక్కుఫుటుగా ఉన్నాయి. వీరికి ఓట్రంకుట. అబ్బే, ఎంత ట్రంకండీ, నా మొహం! ఉత్త మన పెద్దబాలశిక్ష పుస్త

కంఠంతారాయి. పైపెచ్చు ఓచిన్న అరిటిగెల! వీళ్లు ఎక్కడికక్కడికే అని పెళ్ళివాళ్ళతో తెల్లారగట్టే తయారయ్యారు, సమూహంలో కొట్టుకు పోవచ్చుగదా అని. సరే అనుకున్నారట మావాళ్ళు. అనుకుని ఓ రెండు నిముషాల్లో వీళ్లనీ ట్రంకునీ అరిటిగెల్నీ సర్ది ఎక్కడోను బళ్ళు తోలుకుని మేకాలమీద వచ్చిపడ్డారు స్టేషన్కి. సత్తెలో మెల్ల, ఇంకా మార్గాలు కదల్లేదు. వస్తూనే, మా రెండో తమ్ముడు నాదగ్గిరి కొచ్చేసి, "మేష్టారు సాయంత్రం వస్తానన్నాడు. మనికి పన్నెండు టిక్కెట్లు కావాలన్నయ్యా!" అన్నాడు. "సరే. మీరెళ్ళి సామాన్తో రైల్లో పడండి!" అని నేను అదవరలో కిటికీదగ్గిర పోచే తితో పిడీల్తో టిక్కెట్లు కొన్నవాణ్ణి ఇప్పుడు లోపలి కెడితే ఎవో మహా పాడిచేస్తానన్నట్టూమా, మనికీ ఉన్నోగమేగదా, టిక్కెట్లు కుమాస్తా నన్ను మన్నించకపోతే దొరగడా మనమూకా అన్నట్టూమా, సిరుక్కున తిరిగి లోపలికెళ్ళి, "అయ్యా! దయచేసి కాకినాడకి పన్నెండు!" అని జాతిభాషలో అడిగి, ఆటిక్కెట్లూ చిల్లరా బహుమనమ్రకంగా—మళ్లీ పల్లెటూరి గబ్బిలాయికి మల్లే తిరిగి లెక్కపెట్టుకుంటూ చూర్చొక—జేబులో వేసేసుకుని, ఏదో గొప్ప దిగ్విజయం చేసినట్టు గరాగరిగా ఇవతలకి వస్తూంటే ఒకడు "అయ్యా! ఈటిక్కెట్టు ద్వారపూడికేనా చూసిపెట్టండి!" అని నన్ను కనుక్కోచేటప్పటికి, నేను "అయ్యో! పిచ్చిపుల్లాయిలా ఉన్నావేమిటి, ఎక్కడో! అక్కడికే!" అంటూ వాడి అతిజాగర్త అపహాస్యంచుకుంటూ చక్కాపోయి, మావాళ్ళంతా బండీలో పడగలిగినందుకు ఆనందపడి, ఇహా రైలుకూసి పొగవొదిలి ముందుకి సాగేవేళకి నేనూ ఎక్కేసి పెట్టె తలుపేసుకుని, "అమ్మయ్య" అనుకుని లోపలకూర్చొ పడ్డాను.

రైలు "ఆఁ నేను వెళ్ళను" అన్నట్టు కొంత మారామీచేసి వెనక్కి కదలడం మొదలెట్టింది. ఆపళంగా రైలువాడు "ఏడిశావు, వదుద్దూ, నీయిష్టంఏముందీ!" అన్నట్టు చెవులు గింగురెత్తేలాగు రైంయ్యిమని గావుకూత ఓపేస్కి రైల్ని వసాళం అంటేటట్టు ఒక్కటేశాడు. దాంతోటి పాపం రైలు నెమళ్ళు కక్కుకుంటూ పరిగత్తడం మొదలెట్టింది. కావలసినంత బలం ఉంది రైలుకి! ఉంటేం? అన్ని ప్రుల్లు ఇనపసామ్రగీహూదా ఒక్క నరమానవుడు ఎల్లాచెబితే అల్లా వింది, వొదిలిపోయింది. నాకేమైందీ! రైల్లో పడ్డానికికాదూ మహాకతో కుక్కుళ్లా టాజరిగిందీ, ఆమట్టున కిటికీలోంచి కొడుకూన్న ఆప్రభాతమందపవనం ధర్మమా అని కళ్లు ఇట్టేమూతడే మూరుకున్నాయి. నిద్దర కూర్చునప్పుడు మరీవొస్తుంది. ఒక్కొక్కప్పుడు కూర్చుంటేనేగాని రానేరాదు, దాంతోగలెయ్యా! అల్లాగే కాస్సేపు జోగి, ఓతిథరకా, ఆకుని! పొల్లు పికారులో నేను మరీ జోరుగా మడిపక్కకి ఒసిలేపరికి గభీమని మెలుకువ వొచ్చి, "ఎక్కడికొచ్చాం?" అన్నాను. అంటే "ద్వారపూడి దాటాం!" అన్నాడు మా పెత్తండ్రిగారివాడు. ఏమోగాని, "ద్వారపూడి" అనేది చెవిని పడ్డంతోటే నాకు మహాభయం వేసిపోయింది చెప్పద్దూ! అప్పుడే రెండోమాటు వినడం మరి ఆశేరు. అకేంకేకాహూ మావాడూ! నేను పైన తగిలించిన నాకోటుజేబులో—గొడుంకాయకోసమే అని జ్ఞాపకం—నిమ్మళంగా చెయ్యెట్టాడు. పెట్టేటప్పటికి టిక్కెట్లదొంతర తగిలింది; యూదా లాఘంగా అది పైకి తీశాడు. అప్పటికి తెల్లగా తెల్లారింది తీసిచూసి, "ఇదే మిత్రా, ద్వారపూడీ!" అని చదివాడు. అయ్యా చెబితే మీరు నమ్మరూ! నాకు ఒళ్ళుగ్గైపోయి ఉపద్రంగా భయం,దారుణంగాకోపం బయల్దేరాయి. వాడు, సరిఆటిక్కెట్టు వెనక్కిపెట్టి తరవాత దానికేసి చూసి "ద్వారపూడి" అని మళ్లీ చదివాడు. "టిక్కెట్లమ్మే ద్రోహిగా, ఎంతపనిజేశావురా, నీమొహాన్ని చీదెట్టా!" అనుకున్నాను. నాకళ్లు చింతనిప్పులులా అయిపోయాయి. మావాడూ ఒకొక్క టిక్కెట్టే తీస్తూండడం చిలక్కిమల్లే "ద్వారపూడి, ద్వారపూడి" అని చదువుతూండడం లంగించుకున్నాడూ! అల్లా పన్నెండు టిక్కెట్లు ద్వారపూడికని చదివాడు. చదివి,"ఒరేయి, ఇంకావాడు ఎక్కువతున్నాయి యెందుకురా?" అన్నాడు. అనీ, అవిమూడూ కాకినాడకని చదివాడు. అంతా కుడా ఊరికే బిత్తపోయి చూస్తున్నారు. మా రెండో తమ్ముడు నాకేసి తిరిగి "మందొచ్చిన మీమేష్టరికీ టిక్కెట్లు పుచ్చేసుకున్నావా ఏమి

ట్రా, లేదనుకుని నేను పన్నెండు చెప్పానూ!" అంటూ సద్దషం మొదలెట్టాడు. "ఏడిసినట్టే చేశావు! ఇంతేపన్లు! దమ్మిడీసాయం లేదు. మానోడవెందుకు, తరవాతొచ్చిన స్వరూపాల సంఖ్య నేనడిగి లేనూ!" అని నేను లేచాను. "ఒరేయి, సువ్వూ చదువుకున్న వాడివేగదా! నేను 'పన్నెండు' అనేటప్పుడు "నేను ఇల్లా ఇల్లా మామ్మగారికి టిక్కెట్లు పుచ్చుగున్నాను. కడంవాళ్లెందరు?" అని నాతో చెప్పి మరీ అడగద్దుట్రా? అది చెప్పదా! పోనీ, ఎవో కొన్నవాడవు ఎల్లానూకొన్నావు గనక చూసుగో వద్దా, అవి ఎక్కడికిచ్చాడో?" అంటూ మావాడు అందుకున్నాడు. "ఏముంది వొళ్లు ధడవారకం, తెలివి మద్దెపు దద్దమ్మలు వీళ్లు?" అంటూ కుర్రాళ్ల మీద నేను, "నీ పెద్దతనం సుట్టుకు? ఉన్నమాట మనస్సులో పెట్టుగు ఇవయూవు?" అంటూ వాళ్లు. ఇంతలో ఆపెవాళ్లు, "ఇంకులో తక్కువ తిన్నవారెవరు? అందరి ప్రయోజకత్వాలూ ఒక్క టాకీగానే ఉన్నాయి, అడగాలీవేలేమ?" అని ఈసడింపులు మొదలెట్టారు. నాకు రావణా కేదిక్కవేసింది. అంతా స్వజనం అయిపోడం వల్ల ఊరుకునా నుగాని, లేకపోతే ఒక్కొక్కర్ని ఇల్లా చీకకుందు.

కండోకంటికి నా కెరక్కుండా, గుడ్ల నీళ్లు కుక్కుగుని, ఈసంగతి కప్పెట్టేసి పైకి మామూలుగానే కనపడగలిగితే వ్యాపారం దివ్యచకోరంగా ఉండేది, సరిపోయేది. కాని అబ్బే, మేమా! వాదప్రతివాదనలతో నోరు జోరైపోయింది. వాటిముందు రైలుదప్పుడు దప్పపడిపోయింది. రైలుఆగిందో, నడుస్తోందో, బోల్తా వేసిందో కూడా మాకు నిమిత్తం లేకుండా పోయింది. గోడుగా పోయె. టిక్కెట్లా మూడు వండగాయె. కడంవా ద్వారపూడికి తనుల్డాడాయె, నాడి ద్వారపూడి గొంగల్దారా! ఓ కైతే ఏడుద్దుం! అక్కణ్ణించి 'చాత్లె తెలివి' అంటే 'చాత్లె తెలివి' అనుకుంటూ, 'నీమూలాన్నే' అంటే 'నీమూలాన్నే' అనుకుంటూ, ఒకరి మీదఒకరు నేరం మోపుతూ, అడ్డమైన హడావిడిలోనూ పడిపోయాం. రైలెప్పుడో సామర్లకోట స్టేషన్లో ఆగి ఊరుకుంది. ఈ త్తరక్షణంలో శుద్ధ ఖంగారుతో, లోపల గొణుగుడు, పైకి ఊటుములు, రుసరుస, తీవ్రంగా చూపులు, చేతులో వస్తువు నేలకేసికొట్టడం,-వీట్లతో అతికోలాహలంగా కొందరం దిగి ఆడవాళ్లనీ పెట్టెల్నీ దింపడం-ఇల్లా మొదలెట్టామో లేదో ఇంకా, ఆపళంగా యమకింకరుడులాగ బాగా ఓ తాడిచెట్టంత మనిషైతే చక్కావచ్చి,-మాసంగతి వాడెల్లా విన్నాడో, వినకుండా పసిపట్టాడో ముందావాడు-ఊచి పుచ్చుగ తెంపకాయ లాగినట్టు, "టిక్కెట్, సార్" అన్నాడు నన్ను. ఇంకా మేం దిగీ దిగకుండా ఉన్న అవస్థలో ఆఫీసరైన నన్ను ఒక అల్పుడు ఇల్లావొచ్చి దుయ్యబట్టగోనా అని నాకు పట్టరాని కోపం వచ్చింది. అయితే మాత్రం, కోపాలు పనికొస్తాయా, ఆవేశాలు పనికొస్తాయా చేతులారా చేసుగున్న తరవాత, చెప్పండీ! అప్పుడు, నేను టిక్కెట్లు ఉన్నవాడి బాబులా నటిస్తూ ధిమాకీగా చిరునవ్వుతో, "ఉండవయ్యా! దయచే ,దిగనీ ముందూ!" అన్నానువాడు తొందరగా ఇంకోర్ని అడగడానికి విరగడైపోతాడేమో అని. అంటే, అబ్బే! వాడెక్కడోడుల్తాడూ! మమ్మన్నే పట్టుగున్నాడండీ తిన్నగా వచ్చి! ఎల్లా పోల్చాడో, వాడి తస్సాగొయ్యా, వాడిదామరి ప్రజ్ఞ, తక్కినవాళ్లదా?

పెట్టెలు దింపారు. చివరికి కరకమ్మగారి తల్లిని గూడా కిందికి సాయం పట్టారు, అనగా రైల్లోంచి. దాంతోటి, అరిటిగెల దింపడం పనికూడా అయిపోయింది-అంటే ఆవిడ ఒళ్లోపెట్టుగు కూర్చుంది కాదూమరిగెలా! ఇంతలో రైలు కాలకృత్యాలు తీర్చుగుని, కూగీసలాడి, కూసి విరమించింది. మేం, ఇహా, మమ్మల్ని పట్టుగున్న మనిషి, దెయ్యాన్ని వొదిలించుగుని, కాకినాడ టిక్కెట్లగొడవ చూసుగుని ఆక్రైల్లో చేరం వెళ్లిపడాలి అనుకుంటూంటే, ఎంకేసిందీ కరకమ్మగారూ! మాంచి దెయ్యపల్లా చూపూ ఊవిడానూ, "అయ్యో, హయ్యో, అయ్యో, హయ్యో" అంటూ మొదట చిన్నచిన్న కేకలెట్టి, ఒక్కణ్ణించి, ఏపని చెప్పను, ఓ తరవాయి లేకుండా, ఓకూను స్వరాలుగావు, ఓదీర్ఘాలుగావు, ఓరాగాలు గావు, మాదుంపతెంపి, పెద్దపెట్టున శోకన్నాలు లంగెందుగుంది, కొండచిరిగి మీద పడ్డట్టూ! మామూలుగా

నేను కోపిష్టి నీకాను, ఏతత్పూర్వం ఆవిడతో ప్రసంగించా లేదు. కాని, రంగం మారిందిగా! అక్కడతోటి నేను పళ్లు పటపటా పిండెల్లా కొరుకుతూ, "నువ్వెకడ దాపరించావమ్మోయ్, మంచి శనిలాగోయ్! నీకేమి నీ ఇష్టం వచ్చిందమ్మోయ్, నీకేమి ఉప్పెనవచ్చిందమ్మోయ్, అంత ఏడుపుకోయ్?" అంటూ సుక్కతిరక్కుండా గర్జించడం మొదలెట్టాను. "టికేట్, టికేట్" అంటూ టిక్కెట్లపైనే తాను సంపాదించడం మొదలెట్టాడు. "నాభవిష్యం అంతా మట్టికొట్టుకు పోయిందండోయ్! నా వెండిబంగారాలకీ నాకూ ఎడబాపులు వచ్చాయండోయ్! ఇంతమంది వున్నారు మళ్లీ, ఆ స్త్రీ పిట్టలాగ లేచిపోతూంటే పట్టుకోలేక పోయారండోయ్!" అంటూ కరకమ్మ మరీ గోల చెయ్యడం మొదలెట్టింది. పిట్ట కొద్ది, కూత ఘనం అన్నట్టు ఇంతంత పాలికేకలూ నాటు మేకలా ఉన్న కరకమ్మ చెయ్యగలదని నేను లోగడ ఎరుగున్న వాణ్ణే కానైతే. అప్పట్లో పోనీ అది పట్లీకు స్టేషను గందాకా కాస్తపని తగ్గించుకుంటుందేమో అని భ్రమించాను. భ్రమిస్తే! పొచ్చింపించింది తప్పనిసరియ్యి. నాకు వొళ్లు ధగ్ధమని రవిలిపోయి ఆ పైవడ్డంలో నేనూ అందుకున్నాను. అందుకుని, "నీది పోయిందేమిటమ్మోయ్, అసలోయ్! మాతో ఆమాట చెప్పతగుబడమ్మోయ్! శుభానికి వెడుతూంటే నీ ఏడుపు బాజాలేమిటమ్మోయ్! ఓఘాయిత్యం కూడానూ! నువ్వేమిటమ్మ మాకోయ్! పెళ్లికెడుతూ పిల్లిని చంక పెట్టుకువెళ్లినట్టు నిన్ను పట్టుకొచ్చామేమిటమ్మోయ్, మావాళ్లోయ్! పెళ్లిలో దెబ్బలాటలు పెళ్లికొడుక్కీ పెళ్లికూతురికీ తప్ప కడంవాళ్లెవరికీ నమ్మోయ్!" అంటూ జ్వాలాతోరణం లా చెలరేగి పోయాను. "నా టముకు పెట్టె రైల్లో కొట్టుకుపోయిందండోయి. అందులో ఉన్న రొండునందలకీ తిలోదకాలైనా యండోయి" అని కరకమ్మ బాహాటంగా ఏడుపు సాగించి, నెత్తి బాదుకుంటూ చెప్పడం మొదలెట్టింది. సరి, యీ రేడుపులో తల్లి కూడా మూలుగుతూ మద్దతైంది. మద్దతై, వణుకుతూ "ఎందో వాళ్లదో చూసి మరే ఏడవ్వే అమ్మామోయ్, అవసరంగా ఏడిస్తే తరవాత మళ్లీ ఏడవాలి" అంటూ కూతురుతో సలహా.

అక్కణ్ణించి నేను "అప్పుర్చుపుమాటలెందుకమ్మా! ఇరవై పెట్టెలు దిగాయికందా మావి, నీకు ఒక్కగాని ఒక్క పెట్టాయిరి (రెలగడా అంత)? మనుల్ని చంపుకు తినడానికి కాకపోతే, నీకొచ్చిన రోజ్లకి, అదొక్కటీ నువ్వు దాట పెట్టుకోవాలీ, చెప్పూ! గల ఆమసిలిడే పట్టుగుందికదా, నువ్వు చేస్తూన్న ఉద్యోగం ఏమిటి, వెధవ ఉద్యోగం నువ్వూను! "అల్లాగ- ఇల్లాగ అంటూ నేను మండిపడ్డాను. ఏమనుకుంటారుకథా! నే నేమో కొరాలూమిరియాలూనూ, ఆవిడా తల్లీ కూతుళ్లుకమ్మలా అని ఏడుపులూ పెడబొబ్బలూనూ; పక్క టిక్కెట్లకలెక్టరు సతాయింపూ! మావాళ్లు "ఊరుకోరా, అబ్బా! ఊరుకోవమ్మా!" అంటూ. ఊహూ ఉబ్బాయిలూ రబ్బాయిలూనూ! ప్లాట్ఫారం మీద ఆ జనం ఆశ్చర్యం వేసిపోయి నవ్వులకి పడ్డారు. అప్పుడు, మహారసకందాయపట్టులో ఉంది వ్యాపారం, అని చెబుతోచ్చారు, పైవాళ్లు!

ఇల్లా నడుస్తూంటే, ఆకాకినాడక్లెర్కొస్తా ఉడాయించేస్తుందేమో అని చెప్పేసి, మావాడు నారి రవాతివాడు వాడిదగ్గర(ఏమాటకామాటే చెప్పుకోవాలి) బాగా కార్యనిర్వాహకత్వం ఉంది! టిక్కెట్లపంతుల్ని కాస్త అటింటాలాక్కెళ్ళి లోపాయికారీగా వాణ్ణి సంతోష పెడతానని వాడికి ఆశపెట్టి వాడిచేత ఇంతమందికీ (సరే, మతిమండి నట్టే ఉంది! ముగ్గురికి ఆహారించాయిగా! కడంవాళ్లకీ) టిక్కెట్లు తెప్పించి, వాడి కేదో ముట్ట చెప్పి, ఓకొంచెం కరుకురూపాయిలు స్టేషను మేష్టరు పాదాలదగ్గర పారేసి, కరకమ్మని తీసికెళ్లి ఆయనకి అప్ప చెప్పి-రాజమండ్రీనించి తమతో కలిసి కాకినాడ ప్రయాణం చెయ్యడలచి కూడా వస్తాన్న ఆమనిషి తాలూకు కిమ్మతయిన ఓట్రంకుపెట్టి కొత్త అజాగ్రత్తవల్ల చెయి దాటి వాస్తేరుకేసి కొట్టుకుపోయిందనీ, అది వెనక్కి తెప్పించి పెట్టి ఆవిడకి అందజేసే పుణ్యం కట్టుకోమనీనీ ఆయనతో అనేసి, బతుకు జీవుడా అని అక్కడ ఆవిణ్ణి వొదిలించేసుకుని, మేం అంతా ఈలోపుగానే ఎక్కి నిరీక్షిస్తూన్న పెట్టెలోకి ఇహ రైలు కదుల్తోందీ అనేవేళకి వచ్చిపడ్డాడు. కరకమ్మతల్లి, వాళ్ల బంధువు లెవరో కాకినాడవాళ్ళు కనబడి లేనూ, అరిటిగెల ప్రాణపసంగా

పుచ్చుకుని చూసుకుంటూ వాళ్ల పెట్టెలోనే కూర్చుంది. సరే, మేం కాకినాడ చేరుకున్నాం మెట్టుకి.

ఆసాయంత్రం రైల్లో వస్తానన్న మా స్నేహితుడు రాత్రి లగ్నం గనక కాస్తకద్దనగానే వచ్చి తరవాత వృత్తాంతం తను చెప్పాడు. అయిదింటికి ఆయన సామర్లకోటస్టేషను ప్లాట్‌ఫారంమీద విహితులతో కలిసి మాటాపలుకూ ఆడుకుంటూంటే, గాసుపు కొట్టినట్టు మొహం ఎండిపోయి, కళ్లు బాగా ఇంతలోతుకి దిగుకు పోయి కరకమ్మగారు చక్కావచ్చి, ఆయనతో (పొద్దున్న జరిగిన సంగతి సాయంత్రం వచ్చే ఆయనకి కొట్టినట్టు సింపైనట్టు) "పోగొట్టుకుందండి పెట్టి, పట్టుకున్నారు, పాపం! ఏమీ పోలేదు. అరిటాకుల ఎక్కడుందో మీకు తెలుసా" అందిట. "పెట్టేమిటి, అరిటాకులేమిటి" అన్నాట్ట ఆయన. అంటే, "మా అబ్బాయి వచ్చాడుగా, మా తమ్ముడమ్మా! మా తమ్ముడికి శీతం! బాడొచ్చి నా పెట్టి పెల్లిగ్రాపులో తెప్పించాడు." అని మళ్లీ అందిటావిడ. అప్పుడు "అయితే ఏమంటారు? పెట్టేమిటి? అరిటాకులేమిటి? అబ్బాయేమిటి? ఇదంతా యేమిటి?" అని ఆయన తరిచి తరిచి అడిగిన మీదటగాని, ఆవిడ తన పెట్టి తప్పిపోయిందని!—సంగతీ, సందర్భం, దొరకడం, అరిటాకుల తమ్ముడే అనీ, అది వాళ్లమ్మ ఎక్కడైనా పోది చేస్తే, పెళ్లివారు జాగ్రత్తచేసుకుని రైలో అత్తెం మనిషి ట్టుకుని నోట్లో వేసుకుంటారేమో అని తనకి భయమనీ, మాలివాడికి డబ్బులిచ్చేసి మేమే అది తమలపాకుల పడేయ్యావలిసి ఉంటుందనీ, ఏమిటేమిటో చదివిందిట. కాని, ఆ చదువుగల ఎవడికర్కావాలీ? పైగా, ముసిద్ది ప్రాణమేనా పోతుల్తుందిగాని, గలవొదిలిపెట్టి ఒక్కక్షణమేనా ఉండండే అసలు! సరి, గల ముసిద్దే పట్టుకు పోయిందని మా స్నేహితుడితో చెప్పేశాం, అక్కక్షించి, "ఓరి నువ్వు కంగారు బంగారంగానూ" అనుకోడం మొదలెట్టాం.

పెళ్లికేక దీంతో వొదిలింది మాకూ అన్నట్టు పెళ్లి లక్షణంగానే జరిగింది. అంతా చివరంటా సవ్యంగానే ఉంది. ఆఖరికి, మరోమాట! మేం కాలక్రమాన్ని రాజమండ్రీ వచ్చేసినతరవాత, ఇక్కడ తప్పు టిక్కెట్లు ఇచ్చినాయన, పాపం, జ్ఞాపకం చేసుకుని మాకు డబ్బు మదరా ఇచ్చేశాడు. బండీవాడు—పోనీ, బండీఆయన—గొడుగు మాకు వాపసు చేసి తన కేదా పట్టుగల్లాడు. కాని, "పెల్లిగ్రాం తాలూకు ఇచ్చిన రెండు రూపాయలూ మట్టుకు కరకమ్మగారిదగ్గర వసూలు చెయ్యలేక పోయామున్నదా, తప్పాచెక్కా!" అని కొంతకాలం నేను అనుకోవలిసిన అవసరం వచ్చినా, పాపం, ఆవిడా ఇచ్చేసింది. అవాంతరాలూ, ఒడుదుడుకులూ మధ్యమధ్యేగాని, చివరకి, అన్నీ, ఏంలేదండీ!

ప్రియాస్మృతి

గుఱ్ఱం వేంకట సుబ్బరామయ్య గారు, యమ్. ఏ.

(‘ప్రకృతి కృపణుఁడు’)

“కామార్తా హి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు”

౧

కఠినకాలాకవాటముల్ గడెలు వడియెఁ;-దోడ మినుకను దీపమ్ము తొలఁగిపోవఁ
గ్రమ్ము నిరులకు సయిదోడు గాఁగఁ, బర్వెఁ-గనుల మొగుడుచు నిదుర చీఁకటుల గములు.
అనుదినమ్మును గృశియించు నాత్మసార-మశ్రుధారల సోనయై యవనిఁ జెంద,
మృత్యుదేవికిఁ గరము సమీపమయిన కయిదులను బట్టె నామె కింకరి సుషుప్తి.

౨

కాని నామది నేవేళఁ గాచియుండు-అలఁతపడఁతియె నిదురకు నాఁకవెట్టి
హృదయ మొత్తుచుఁ దేనియ లొదవఁ బిదుకుఁ-జెఱకుఁ బిండెడు గానుగ చేడెవోలె.
అలఁత చెలియరో, నీ తత్త్వ మంత కనమి-నే నొనర్చిన దూఱు మన్నింపు మమ్మ;
కొలఁది కొలఁదిగ, సన్మైత్రి బలెఁ ద్వదీయ-పూర్ణభావమ్ము నెమ్మదిఁ బొదలెఁ, దల్లి.
చచ్చు నాయాత్మ కెయ్యది స్వర్గభూమి;-కాఱు కన్నీటి జడి కెద్ది కడలిసీమ;
ఆఱు జీవాగ్ని రగిలించు ననిల మెద్ది; - తలఁపు కెక్కుట నీమహత్త్వమునఁ గాదె.
స్థలము కాలమ్మునను గింకరులను గొనుచు-జీవి బంధించు ప్రకృతికిఁ జేవ యణఁచి,
క్షణములోననె, యాత్మలఁ గౌఁగిటులను-గూడ, మార్గమ్ముఁ గల్పించు ప్రోడ వీవె.
అట్టి నీదుసహాయత నంది, యేను-భువన విశదంపు మన్మనోభూమియందు,
తలఁపు దీపిక తేటకాంతులను నెఱపఁ,-గలయు దిప్పుడె నాముద్దు వలపుచెలిని.

3

మించు మందారపర్ణనిర్మిత గృహమునఁ - గరఁగు నెలతాలవలిపంపు టరఁగుమీఁద,
వఱదగట్టెడు కరుణంపు వానఁ గురియు-మోము చిఱుకొంగునను గప్పె ముద్దుచెలియ.

మిసిమిమాయించునీమోముముసుఁగుఁద్రోచి-ప్రాణకాంతరో, నామీఁదఁబఱపుచూడ్కి-
తల్లిఁ గోల్పోయి, యాఁకట నల్లలాడు-నిసువు నాహృది నీచేతి కొసఁగువాఁడ.

స్థితులు గతులను కటికటంపు చీఁకటి తెఱ-యెసఁగ, మన భౌతికపు దృష్టి ముసుఁగు గప్పెఁ
గఠినప్రకృతియె తొలుత; నింకను ముసుంగుఁ-గప్పి, దానికిఁ దోడ్పాటు గాఁగ నేల.

వీఁక జేనలి, ముంగురుల్ ఝాడిమి విసఁ-గుసుమ సుకుమారతనువున నసి చనంగఁ,
భాసిఁ జెక్కిట నూఁది, యాసీన నగుచుఁ,-గరుణ రూపన, నెమ్మదిఁ గ్రాఁతె, సఖియ.

నీరు వెలివడ్డ నెఱిచేప నిసువువోలె,-తొడిమగిల్లిన చివురులేమకువు లీల,
నిశిత శరహతి మవులేడిశిశువు కరణిఁ,-గొన యుసురు వ్రాని, నాకయి మనువె, చెలియ!

తెఱను వెసఁద్రోచి, యిటు చూడ్కిఁ బఱపి, కనవె-కరఁగి సొంపఱు నీమనోహరుని మూపు;
గరుణ, దైవమ్ము మనకిరువురకు, సఖియ,-వలపు బండాలతోఁ గార్శ్యబంధము నిడె.

విరసస్పృష్టిని మోమెత్త విసివి, చెలియ,-శిరము డాఁచితె యాత్మ గహ్వరపుటిరుల;
విశ్వ స్పృష్టి కతీతమౌ ప్రేమసృష్టి-భవ్య కిరణాళి నయ్యెడఁ బరగనిమ్ము.

౪

కలిత నిర్మల తరుణిమ గగనసీమ,-సరస నూతన రమణత చదలికటిని,
జలద బాలుర మెఱుఁగు బాలలనుగూడు-కమ్మతావున, నొండొరుల్ కనమె మొదల.

దెసల నయ్యెడ నునుదియ్య రసము నింపి,-కమ్మవలపుల బుగబుగల్ గ్రమ్ముకొనఁగ,
మలయు కలకంఠ బాలికా మధురరుతులఁ -జొక్కఁజేయదె నీగానసుధ, పడంతి!

ఉదయరక్తిమఁ దోఁపింప వదనసీమ, - స్వర్గకిరణాళిఁ గనుదోయి సరసమాడఁ,
గనక నవకాంతులల్లిన కందుకమనఁ - గనులఁ గట్టదె నీమేనికాంతి, యపుడు. [వుచు,

కనులఁ దొలుదొల్త నొండొరుల్ గలసినపుడె,-కరఁగి హృదయాలు ప్రేమ పుష్కరముల
భూతమయ తుంగతట తలంబులను మీఱి,-మిళితమయిపోవె యొండొంటఁ గలసి, చెలియ!

పిన్ననవ్వులు దొలఁకు వాల్కన్నుఁ గొనల-చూచి చూడని చూడ్కుల చొక్కులాడవ,
విద్యుదాలోకనామృత వృష్టి నెఱపి, - నన్నుఁ బరవశుఁ గావించినావు గావె.

౫

మంజువనసీమ, సుకుమార మారుతముల-వలపుఁ జిలికెడు పూసెజ్జ మెలఁగునపుడు,
మృదుల సుమమన్న స్పృష్టి నెంచెదముగాని,-కఱకు ముండ్లను తార్కొంచు కెఱుఁగ లేమ!

పువుఁబోఁదల పజ్జ, మావి లేఁజివురు సంజ,-నెఱిసోనల ప్రాంతఁ, బండువెన్నెల బయళ్లఁ,
గలసి మెలఁగమె, దైవమ్ము వలపుసూత్ర-ముల నటింపఁగఁ జేయుబొమ్మల విధానః!
కలయు కనుగొన చూపులే వలపుపలుకు,-లలరు చిఱునవ్వు పువ్వులే వలపు కళలు,
వెలయు లలితంపు చెయ్వులే వలపుసొలపు-లవుచుఁ, బరిపూర్ణమోదసంభవముఁగనమె.
మరులు చక్కెరపలుకులై కరఁగినపుడు,-చూపు లమృతంపు ముద్దులై సురిగినపుడు,
లీల లార్ద్రింపు కౌఁగిళ్లఁ దేలినపుడు,-నవధి యెఱుఁగని పారవశ్యమ్ముఁ గనమె:
స్వచ్ఛకమనీయ హృదయ కాసారసీమ-లుదితరాగాంబుతతి కెట్టి యూటపట్లొ,
వెలువడుకొలంది మన ప్రేమ వృద్ధి గనుట-విశదమేకాదె నెమ్మది, వెలఁదిమిన్న.
మలయపవన కిశోరముల్ మలయుచుండఁ, బండువెన్నెల నిండిన బయలఁ గూడి
మెలఁగు నప్పటి యింపు చెయ్వులను-మదిని-దలఁపఁ దన్మయత్వమ్ముఁ గనమె.

౬

నిమిషనిమిషమ్ము నవవికాసములు వొలయు-వలపు నిండిన యయ్యాఱు నెలలలోన.
ప్రతినిమేషము గనినట్టి భవ్యవిద్య-జన్మశతములఁ బఠనమ్ము సలుప వశమె.
అమల నవరాగ సందీపితాత్మగృహము-లొండొరుల కున్కిపట్టులై యొప్ప మిగులఁ,
వికసితాన్యోన్యహృదయజాలక పథములఁ-గనమె విశ్వంపు టెల్లెడఁ బ్రణయదీప్తి.
వలయితాన్యోన్య వనతరువల్లి కాళి, చుంబితాన్యోన్య దిఙ్మండలాంబరయుగి,
భాషితాన్యోన్యతారకా బంధుసమితి,-రమణిరో, స్వీయహృదయ బింబములఁగనమె.
ఒండొరుల సోఁకు తృణమునం దుండుదిలువ,-కవల విలసిల్లు చిన్ని జక్కవలవొక్క,
అలరు నైనను జిదుముటం గల దొసంగుఁ,-గంటి మప్పుడె, వానిపై నంటుకలిమి.

౭

ప్రణయరమణీయ భవదాత్మ భానుకిరణ-పూర్ణవికసితహృదయపద్ముండ నగుచు,
మగువ, క్రోలుట యెఱుఁగవే మాతృభువన-మహితచరణాబ్జ నిర్గళన్మధురసమ్ము.
విశ్వమున కెల్ల రాణి యై వెలసినట్టి-భవ్యభారతమాత, హా! బానిసయయి
వగపుఁ గుడుచుట కెంతయు వనటవొంగ,-భావరుజ కొంత గీతాళి బయలువడదె.
ఊఁగులేఁగొమ్మ నుయ్యాల లూఁగి యాడి,-చివురు తీపుల గానమ్ము సేయుపికము
లీల, నునుదివ్యపాటలఁ దేలుచుంటిఁ;-గఱకువేటర్లు పొంచుండు టెఱుఁగనైతి.

కొమరు వనసీమలో, నాటకొలఁకుపజ్జ, - దేవకన్యలు చవు లాను తియ్యగీతి,
కాయ చైతన్య మణఁగించు గరళ మయ్యె;-విషమువేళల నమృతమున్ విషము గాదె.
కూర్చునే కూనఁ గన, వనీకుసుమతన్వి - అంగ మెల్లను పుప్పొకన్ను లవుచు వెదకు;
నట్టి కోయిల నఱ్ఱత్రాటఁ గట్టివైచి,-కౌర! మృగయులు కఠినమూఢాత్ము లగుట.

౮

బంధనపువేళ, గుండియల్ భగ్గు రనఁగఁ,-గరఁగి చైతన్య మశ్రుల కాల్వ గాఁగఁ,
ఛాసి పోఁ జాల, కెంతయో పనవి పనవి,-మోటులు వీడితిమో యేరి కెఱుక, చెలియ!
గాన లాలిత్యమునఁ జొక్కి, మేను మఱచి,-పాలకౌఁగిళ్లఁ బయ్యెదఁ బవ్వళించు
నిసువులను మమ్ము గొంతులు విసికి వైచి;-తౌర! ప్రకృతిరో, యిట్టి క్రూరాత్మ వీవు.

౯

నాఁటినుండియు మన మది నాటికొనియె-విమల పరిపూర్ణసాత్త్వికప్రేమ, చెలియ;
మోహకలుషిత కామమ్ము పుటమువడిన-హృదయవిరహాగ్ని, మోహమ్ము వదలి పోవ.
భాతికాస్థిరమలినమ్మె వాసిపోయె;-స్థిరతరానంద భరితాత్మ చేతఁ జిక్కె;
ఆర్తి నింకను విశకుండు టరయ, సకియ,-అనుఁగు మనముల వెలతెల్వి చనుటకతన.

౧౦

జగము తెనఁగించి భాసిల్లు గగనమణిని,-చల్లకాంతుల విలుచు జాబిల్లి చెలిని, [లియ!
చూడ్కి మిఱ్ఱులఁ జొక్కించుచుక్కగములఁ,-గూర్మి ధ్వంసించునాఁడె వీడ్కొంటిఁ, జె
వలపుఁ గనుచూడ్కి నిగురించు వలపుమిత్రు,-వలపుఁ జల్లుచు వీతెంచు వలిమలచెలి,
లలితపల్లవరహి బించు పలుకుఁజెలిని,-వీను టయ్యెను, జెలియ, నీ వీడునాఁడె.
రాజు హృదయాగ్ని రగిలింప రావు, సకియ,-కూర్మి యిసుమంతయును లేని క్రూరఘ్న
కమరుకన్నుల నెల్లపు కరుణఁ గప్పు-నంధకారమ్మె హృదయ సౌమ్యమ్ముఁ గూర్చు [ణులు;
హృదయ మొగఁ గొట్టి నొప్పింప వెపుడు, చెలియ,-దివ్యగోక్షీరఫలముల తియ్య చవులు;
ఉప్పునీళుల తడి యుండి యుండనట్టి-యంబళులు నంకటులె గుండె నణఁచి వెట్టు. [పు;
గ్రుచ్చి చెవులను, హృదయమ్ము వ్రచ్చవు, చెలి,-తలఁపుఁ జొక్కించులలితంపు వలపుపిలు
లఱుతె రాల్పదు నేమ్నుల కఱకుటజమె-రసపుమందును గ్రోలన ద్రొనఁగు మాన్పు.

దివ్యసంపద లెల్ల నదృశ్య మగుటఁ-బాడువడినట్టి నాయాత్మభవనమందుఁ,
గటికి చీఁకట్లు కప్పి యుండుట నిజమ్ము,-లలితకళ దేఱు నీరూపు వెలుఁగ కున్న.

౧౧

భూతమయములు రెండురూపులను దాల్చి-నిలువు గంటిమి స్థలకాలనియతసృష్టిఁ;
బథము ప్రేమమ్ముగా సృష్టి నధిగమించి, - కొంటి మైక్యత; నింకేమి కొదువ మనకు.
కాయమాలిన్య మెల్లను బాయ మనకు, - సౌఖ్యసంపద నిండారు సత్యభూమిఁ,
బొన్ననీడలఁ, దియ్య పూఁబొదరుటిండ్లఁ, - గమ్మకౌఁగిళ్ల తన్మయత్వమ్ము నిజము.

౧౨ [లు;

చమురు వ్యయ మాటఁ, దలఁపు దీపమునఁ గాంతి-తఱుఁగ, మానసభవి నెల్లఁ బెరిఁగె నిరు
అలఁత పడఁతియు మార్గమ్ము తెలియఁ జూప;-డింక గతియేమి, సెలవి దే యిమ్ము, చెలియ!

౧౩

అకట! మునుఁ గిదె మొదఁ ద్రోయు చనుఁగునకియు-కనుల శోకంపుఁ గట్టల్లకాంతి మొసఁ
అశ్రు లదరెడు పెదవిపై నల్లలాడ,-దీనవదనాబ్జ మిదియె, యెత్తెడెఁ గడంక. [గ,
కాయమా, కాంత కన్నీళ్లఁ గరఁగిపొమ్ము!-తేజమా, కాంత కనుదోయిఁ దేలిపొమ్ము!
చిత్తమా, కాంతముఖరక్తి హత్తిచనుము!-ఆత్మరో, కాంత నెమ్మేన నైక్య మగుము!

౧౪

అయ్యయో! సర్వమును మాయమయ్యె నిపుడు;-చేరువను కోళ్ల కొక్కొరొకో రవమ్ము
ప్రకృతి శాంఖకు ఘనజయధ్వాన మనఁగఁ-జాలు దినలక్ష్మి మేల్కాంచు సమయ మగుట.

౧

శంప తెలివితేటలుగల చేటి. అది సంకర జాతులలో వివాహములు కుదుర్చును. దానిబంధము ముందు, సూత్రబంధము పిఱుంద.

కులీనులయిన బీదవారి యిండ్ల తనకు వధువును విచారించిపెట్టుమని అకులీనుఁడు శంపకు లోఁగడ చెప్పియుంచెను.

సూర్యుఁడు అస్తమించిన పిదప లక్కి-ఇంటితోఁట-కట్టవకడ తనతో కలిసికొని మాటలాడ రమ్మని శంప అకులీనునకు వార్త పుచ్చెను.

అకులీనుఁడు రాజగృహమునకు పంప వలసిన పదార్థముల నన్నింటిని బంటులకు ఇచ్చి వడిగా పంపివైచెను.

కనకలత పూలచే చక్కగా అలంకరించుకొనెను. నడువఁగల చంద్రకాంత చిత్రము వలె గృహోద్యానములోనికి పరిక్రమించెను. కనకలతను గృహోద్యానలత లన్నియు నిశ్చలములై చూచుచుండెను. కనకలత కానిపించువన దేవత కాఁబోలు.

లతలకు కనకలత ఇచ్చినరాగము కంటె సంధ్య ఎక్కువరాగ మీయలేక పోయెను. చంద్రకాంత పుష్పములు చంద్రుని వెనకంటె కనకలతాముఖము దెసనే ఎక్కువ క్రుంగెను.

అకులీనుఁడు కట్టవబయట నిలువఁబడి యుండెను. శంపకొఱకు చూచెను. అతనికి ఉద్యానమున నడయాడుచుండిన కనకలత కానిపించెను.

కనకలత ఒకతూరి మోమెత్తి చంద్రుని చూచెను. అకులీనుఁడును చూచెను. అతఁడు చంద్రుని చూడక కనకలత ముఖమునే చూచెను.

కనకలత ఎత్తినమోము వాల్చి అకులీనుని మోము కాంచి మరి చంద్రుని చూడలేదు.

తాను చూచుచున్నటులు కనకలత ఎఱుఁగదు; తాను చూచుచున్నటులు అకులీనుఁడెఱుఁగఁడు.

సౌందర్యము స్త్రీయందే పరినిష్ఠిత మని అకులీనుఁడును, పురుషునియందే పరినిష్ఠితమని కనకలతయు అనుకొనిరి.

కనకలత కొంచెము పరిక్రమించెను. అకులీనుఁడును పరిక్రమించెను. రెండుఛాయలును కలిసికొనెను.

ఇంటిలోపలి నుండి లకుమ కంచుకుత్తుకతో-కనకలతా! ఎంతసే పక్కడ? రా లోనికి రా!-అని అఱచెను.

కనకలత మెడ మలఁచి చూచుచు లోనికి మెల్ల మెల్లగా వెళ్లెను.

అకులీనుఁడు కను లొక్కకన్నుగా కన్నొక్కచూపుగా చూచెను. ఆచూపుల ఆకర్షణమునఁ గాఁబోలు, కనకలత వడిగా లోనికి వెళ్ల లేక పోయెను.

అకులీనుఁడు తన వెనువెనుక శంపను చూచి ఉలికి పడెను.

శంప—ఉలికి పాటేల?

అకులీనుని మోము కొంచెము మూసెను. చెమరింపలేదు కాని వేఁడి యెక్కెను. అతనికి ప్రత్యుత్తరము తోఁపలేదు. అది యటుండె, సంభాషణమునకు ఆరంభము కానిపింపలేదు.

శంప—నేను కొంచె మాలస్యముగా వచ్చితిని, క్షమింపవలయును.

అకులీనుఁడు కోలుకొనెను. 'మంచిది; తొందర యేమియు లేదు లే.'

శంప—నేను నేఁడే తిరిగి తిరిగి వచ్చితిని.

అకు—మంచిది.

శంప—విశేషములు తెలుప నక్కఱ లేదా?

అకు—అక్కఱ లే కేమి?

శంప—సావధాను లేనా?

అకు—ఔను.

శంప—నెల్లూర సిద్ధశ్రేష్ఠి కూఁతురు ఉన్నది. పిల్ల కొంచెము చామనచాయ. కన్నులు కాటుక పిట్టలు.

అకు—పిట్టలు మనుష్యుల కేల?

శంప—ప్రొద్దుటూరున పెనగల రామమ్మపిల్ల. పిల్ల మోమున ప్రతిబింబము చూచికొనవచ్చును.

అకు—అద్దములు లేవా?

శంప—గూడూర బద్దెమ్మ కూఁతు: వెల నాలుగువేలు. ఇంకొక వేయికూడ పెట్టనగును.

అకు—బేసి సరిపడదు.

శంప—చందవోలులో—

అకు—ఈయూర నెవరును లేరా?

శంప—నా యెఱుకలో. పెండ్లికి తగువారు లేరు.

అకులీనుఁడు ఉద్యానమునిండుగా లకుమ-యిల్లు చూపించెను.

శంప తనపన్నాగము పాఱినదని సంతసించెను. ఆలోచించినటులు ఆలోచించి 'లకుమయా?' అనెను. అకులీనుఁడు వికారముగా నవ్వెను. శంప 'కనకలతయా?' అనెను. అకులీనుఁడు చూచుచు ఊరకుండెను. శంప 'మంచిది' అనెను.

౨

లకుమాదేవి అద్దంకి మహారాజుగారి ఉంపుడుకత్తె. మహారాజ్ఞికి విసము పెట్టినదని తేలుటచే నగరినుండియే కాక మహారాజు మనస్సునుండియు వెళ్లఁగొట్టఁబడెను. లకుమాదేవి వెంటనే లకుమ యాయెను. పిదప లక్క-

మ్మ ఆయెను. తరువాత లక్ష్మి యాయెను. ఇపుడు-లక్ష్మి.

లక్ష్మికి పదునెనిమిదేండ్ల యీడుగల కూఁతురు ఒకతె కలదు. అది కన్నకూఁతురు కాదు, కొన్నకూఁతురు.

దానిపేరు కనకలత.

కనకలత చిన్నపుడు గ్రుడ్డిది. లకుమ అనేక వైద్యులచే పలుపాట్లుపడి బాగుచేయించెను. ఆవిశ్వాసముచే కనకలత లకుమలో తల్లిని చూచెను.

కనకలత యిపుడు పద్మాక్షి.

కనకలత పాడుచో కోయిలలు ఆలకించును. అభినయమున అందె వైచినది. అది అర్థము చెప్పఁబూనుచో పదములు కరఁగిపోవును. నగరమునందలి సుందరపురుషుల నందఱను ఒకసారి కనఁగోరితివా, కనకలత పాట పెట్టింపుము.

సుందరులైన ఎల్లప్రాయమువారు దాని రూపము చూడఁగోరి వచ్చి, పాపము, సంగీత మాధుర్యముచే తన్మయులై వంచితులగుచుందురు; గానము వినఁగోరువారు రూపముచే మోసపోవుదురు.

కనకలతాసౌందర్యగీతములు మాయా మోహములు; సంగీత సౌందర్యములు మోహ మాయలు.

కనకలతను యువరాజునకు ఉపపత్నిని చేయవలయునని లక్ష్మి కోర్కి. కాని యువరాజు వార్త పంపెను—కనకలత చెల్లెలివావి అని.

లక్ష్మి అనెను— వారాంగనకు వావి యేమి? అసలు వావి యేమి? శ్రీకృష్ణుఁడు భగవంతుఁడు - స్రష్ట - రక్షకుఁడు - నాశకుఁడుకదా! ఆయన పెండ్లాడిన వారందఱు ఆయనచే సృజింపఁబడిన వారేనా? బ్రహ్మకు సరస్వతి యేమివావి? తురుష్కులకు క్రైస్తవులకు ఎట్టివావులు? యువరాజు వెఱ్ఱివాఁడు.

కనకలత కొంచెమాలోచించి, లోలో నవ్వుకొని—వావిలేదా? అతఁడు అన్నవావి కాదా?-అనుకొనెను.

రాజభయము తీఱినది. లక్ష్మి కనకలతకు ఆదేశించెను—"ఎవరినైనను సరే 'బావా'అని పిలువుము" అని.

ధనికులొకరొక్కరే తమకుఁ దాము మేము మే మని కన్నెఱికమునకు వార్త లంపసాగిరి. లక్ష్మి- సేనాపతి లకుమయ్య కుమారుఁడు రాజన్నను ఏఱెను.

కనకలత—'సేనాపతిగుండె రాయి. వానికి దినదినగండము. రేయుంబవళ్లు కొలువు'అనెను.

'అన్నివిధముల అటువంటివాఁడే మనకు అపేక్షితుఁడు. విశేషించి అతఁడు బ్రాహ్మణుఁడు. బ్రాహ్మణపూజ మనకు ప్రథమ కర్తవ్యము. పిదప ఇతఁడెల్లకాల ముండునా? ఇతఁడు కన్నెఱికపు మగఁడే.'

కన—సర్వకాలము ఉండఁడా?

'జగత్తంతయు మాయ'అన్నటులు నవ్వి, లక్కి- 'నీవు సానివా, సంసారివా?'

కనకలత ఆలోచించెను.

లక్కి——పోనీ! జయపాల-

కన——సరే.

లక్కి——విత్తగుప్త?

కన——సరే.

లక్కి——రామదాసు?

కన——సరే.

లక్కి మరి యేఁబది పేరులు చెప్పెను. కనకలత ఏఁబదిసరేలు చెప్పెను.

లక్కి—'భేషు! నీవిపుడు సానివి'అని 'అకులీన?' కనకలత ప్రత్యుత్తరము చెప్పలేదు.

అందఱిలో అకులీనుఁడు ధనికుఁడు. కుల గోత్రహీనుఁడు కావున అవివాహితుఁడు. మహారాజుగారి మోసీ.

3

శంప లకుమకు అకులీనుని అభిప్రాయము చెప్పెను.

లకుమ ఆలోచించి ఆలోచించి అంగీకరించెను. కన్నెఱికపు ఖరీదు రెండువేల నూట పద్దార్లు. చిల్లర మల్లరలు అయిదు నూర్లు.

కన్నెఱికమునకు లగ్నము తొందరలో పెట్టవలసినదని లకుమ జ్యోతిష్కుని కోరెను. ఒకనెలలో సుముహూర్తము కుదిరెను.

లకుమ సర్వసన్నాహములు చేసెను.

అకులీనుఁడు అయిదువందలు సంచకరము పంపెను.

కనకలతకు దైనందినము స్వప్నములే.

శంప రాత్రి పనిపాటలు చేయుచు లకుమను కంపస్వరముతో పిలిచెను. లకుమ శంప కడకు పరుగిడెను. శంప తల ఒకప్రక్కకు ఓరగా ఎత్తి, తర్జనిని వెనుకకు చూపి—'ఆలకింపుము! ఆధ్వని! బందిపోటు!'

లకుమ గుండెలలో రాయి పడెను. కనకలతను పిలిచెను.

కనకలత ఆలకించి—'అది సేనాపటహ ధ్వని. నెలక్రింద మనరాజుగారి సేనలు సరిగా ఈదారినే వెళ్లినవి.'

శంపయు, లకుమయు ఔనౌ ననిరి; వారివారి పనులలోనికి వెళ్లి పోయిరి.

అద్దంకిసేనలు తురుష్కసేనల జయించి వచ్చుచున్నవి. విజయోన్మాదముచే సేన తాండవించుచుండెను. సేనామార్గమునందలి తోఁటలను చూచినచో అలనాఁటి మధువనము గుఱుతు వచ్చుచున్నది. బంటు లెలుఁగుబంటులవలె తొక్కి కల్లు త్రావిరి. గ్రామములు కొల్లగొట్టిరి. ఆసేన వర్షాకాలపు సెలయేఱువలె అన్నింటిని ముంచి పాఱఁజొచ్చెను.

కనకలత శంపాలకుమలవలె ఇంటిలో కూరుచుండలేదు. దాని యౌవనరక్తము ముత్కంఠచే ఉచ్ఛ్వసించెను. తలుపు తెఱచి అత్తత్తి చూచెను.

మూలబలము గంభీరముగా నడచిపోయెను. కూటువమూఁక వచ్చెను.

ఒక సైనికుఁడు మరొకనినిగిల్లి-'ఓసీ, అదిగో-గృహచంద్రిక!'

మరొకఁడు—గ్రామచంద్రిక.

వేఱొకఁడు—దేశచంద్రిక.

ఇఁకొకఁడు—ఇంతపెద్ద పేరేమిటిరా? ఊరబసివి అనరాదూ?

ఒకఁడు కనకలతకు సైగచేసెను. ఇంకొకఁడు రమ్మని పిలిచెను. కొంటెకఁడు కనకలతకేసి రెండడుగులు పెట్టెను. ఒకఁడనెను—'సేన నంతయు పోనిమ్ము-మనము పదుగురము దళపతితో మిగులుదము' అనెను. సేన యంతయు నడచిపోయెను. కనకలత వాహిని ముందరికి ప్రవహించుట చూచి లోపలికి వెళ్లి తలుపు మూసెను. కనకలత చేతిని ఒకబలిష్ఠమగు చేయి పట్టుకొనెను.

రాజుగారిచే బహిపెట్టఁబడినది కావున సైనికులకు లకువ యనిన 'నల్లేరుపై బండి.'

దళపతి ఆజ్ఞచే శంఫను ఒకమూల, లకుమను ఒకమూల కట్టివైచి నోట గుడ్డలు గ్రుక్కిరి. కనకలతను దళపతి పట్టుకొనెను.

నగ నట్ర దోచుకొనిరి. అకులీనుని బజానా అయిదునూఱులు అపహరించిరి. గంతలు కట్టి కనకలతను కాఁజేసిరి.

కనకలతయు, సగము ద్రవ్యమును దళపతివంతు; శేషము సైనికులవంతు.

మఱునాఁడు శంఫ చావు తప్పి కన్నులొట్టపోయి దళపతి దండనాయక సేనాపతులతో మనవి చేసికొనెను.

దళపతి అనెను—'ఎవరికి చెప్పకుము. నేను కనకలతను ద్రవ్యమును పట్టికొందును.'

దండనాయకుఁడనెను—'నాదిభారము. ఇంకొకరికి తెలిపినచో సొమ్ము నీది కాదు.'

సేనాపతి అనెను—'పొక్క నీయకుము. పట్టి యిత్తును. వెల్లడించితివా, ఏదియు నీకు దక్కదు.'

౪

మఱునాఁటి నడికిరేయి దళపతి అలంకరించుకొని ఒకచీఁకటికొట్టు తలుపు తెఱచెను. ఆచీఁకటిలో కనకలతయేదీపము. దళపతి లోనికేఁగి తలుపు మూసెను. ఆజీవద్దీపము నిగళబద్ధమయి యుండెను.

కనకలత అనెను— 'నిన్నటి నుండియు నాకు ఉపవాసము; వాసము చీఁకటి కొట్టు. నన్ను నేఁటి కింటికిఁ బంపుము. రేపటిరేయి నీకు ఎదురుచూతును. అక్కడ పట్టుపానుపు; చంద్రదీపిక; పూలతావి; దేశ కాలములు సాక్షులు. ఇచట అధర్మము, ఎవరు చూచినను. మాయింట సర్వము ధర్మము.'

దళపతి ఆలోచించెను. 'మంచిది' అనెను. మరల ఆలోచించెను. 'నిన్నొకతూరి కౌఁగిలింతును' అనెను.

కనకలత ఒడలు జల్లుమనెను—'నీకు నేను చెల్లెల నగుచో?'

దళపతి అనెను—'భోగముదానికి వావి యేమి?'

కనకలత మనస్సు కలుక్కు మనెను.

దళపతి కౌఁగిలిఁ గొనఁబోయెను.

కనకలత—'ప్రేమ నిర్బంధముచే క్రుళ్లును' అనెను. దండనాయకుఁడు బయట విసురుగా తలుపు తట్టెను.

దళపతి తలుపు తెఱచి—'తమ కొఱకే ఎదురుచూచుచున్నా' ననెను.

దండనాయకుఁడు లోపల ప్రవేశించెను. దళపతి నిష్క్రమించెను. దుర్గముయొక్క ఒక కవాటము కూలెను.

కనకలత అనెను—'నన్ను నేఁ డింటికిఁ బంపుము. రేపు రేయి నీ కొఱకు నిరీక్షించుచుందును.'

దండనాయకుఁడు వల్లె యని అనెను—'ఒక ముద్దు బజానా.'

కనకలత అనెను—'నీవు నాకు అన్న వగువో?' దండనాయకుఁ డనెను: 'ఓహో, భోగముదానికి వావి?'

కనకలత మనస్సు ఉస్సు రనెను.

దండనాయకుఁడు ముద్దాడఁ బోయెను. కనకలత అనెను—'బలాత్కారమున ప్రేమ జుగుప్స.'

సేనాపతి తలుపు గొట్టి దండనాయకుని పిలిచెను. దండనాయకుఁడు తలుపు తెఱచి, 'తమరినే స్మరించుకొనుచున్నాను?' అనెను. సేనాపతి ప్రవేశించెను. దండనాయకుఁడు నిష్క్రమించెను. దుర్గపు రెండవ కవాటము కూలెను.

కనకలత అనెను—'తమకొఱకు రేపటి రేయి వేచి యుందును.'

సేనాపతి అనెను—'నిన్ను నేఁ డింటికిఁ బంపి వైతునా?'

కనకలత 'చిత్తము' అనెను.

సేనాపతి శృంఖల విప్పెను. ఒక్కసారి కౌఁగిలించుకొనెను. కనకలత విదిలించుకొని—'శాసనముచే ప్రేమ క్రోధ మగును' అనెను.

అకులీనుఁడు తలుపు పగులునటుల కొట్టి—'రాజాజ్ఞ అయినది; తలుపు తెఱువుము' అని గద్దించెను.

సేనాపతి కుక్కినపేను - తలుపు తెఱచెను. దుర్గపు కవాటము లన్నియు కూలెను.

కనకలత అనెను—'ప్రేమయొక్క కృష్ణపక్షము చూచితిని.'

అకులీనుఁడు కనకలతను చూచెను; కనకలత అకులీనుని. కనకలతకు కన్నీరు ఉరిలెను. అకులీనుఁడు కను లొత్తుకొని ఇరువురు రాజభటుల నిచ్చి కనకలతను ఇంటికి పంపెను. సేనాపతి నడుఁకుచు నడుఁకుచు ఇంటికిఁ జనెను. అకులీనుఁడు కనకలతను చూచుచు వెళ్లెను.

కనకలతతో పాటు పోయిన ద్రవ్య మంతయు లక్కి యింటికి చేరెను.

లకుమ అకులీనునకు జయపెట్టెను. శంపను. 'కీర్తింప సమర్థురాలను కాను' అని కనకలత తలఁచెను.

'తొలుత పెట్టిన ముహూర్తము బలవత్తర'మని పురోహితుఁడు ప్రస్తావించెను.

ముంజూరులకు చిలుకల పంజరములు వ్రేలఁడీయఁబడెను. కపోతముల గూండ్లు క్రొత్తలాయెను. అమరుకము బల్లపై అమర్పఁబడెను. శృంగార చిత్రములు గోడల నిలిచెను. పానుపు పటగృహ మాయెను. ఉద్యానమంతయు లతావృతములచే నవీనప్రియులను ధరించెను. కనకలతను శంప అలంకరించెను. పిదప లకుమ దిద్దెను. పిదప కనకలత నిలువుటద్దమున అలంకారము చూచుకొనెను. అంతయు తీసివైచెను. తానే అలంకరించుకొనెను. అలంకారము పరతంత్రము కాదు.

సంధ్య కనకలతకు లత్తుక పూసెను. నక్షత్రములు అక్షింతలు చల్లెను. చంద్రుఁడు తిలకము దిద్దెను.

పురోహితుఁడు వచ్చి ముకురదర్శనము చేయించెను.

అకులీనుని గుమాస్తా లకుమకు రూపాయల నంచులు అప్పగించెను. లకుమ లెక్కించుకొనుచు కూరుచుండెను. శంప కంట వత్తిడుకొని మూఱనివానిని ఏఱుచుండెను.

పేడి బాపిగాఁడు రతీవేషము తాల్చెను. నూచకమ్మ మంగి మన్మథవేషము వేసెను. చేటులు,విటులు, కుట్టనులు, నటులు కామవీర జయంతిక కట్టిరి.

కన్నెఱికములచే కాలము తీఱిన విటులు తాంబూలములు పుచ్చికొనిరి. కనకలత త్రావిన పాయసము అకులీనుఁడు త్రావెను. అకులీనుఁడు త్రావిన పాయసము కనకలత త్రావెను.

ప్రాయపువారు పాటలు పాడిరి.

కుందిగాఁడు హాస్యము చెప్పెను.

పురోహితుఁడు కట్నము కైకొని నడిచెను.

ముత్తైదువలు రైకలు గొనిపోయిరి.

శంప కనకలత చెవులు కొఱికి వెళ్లెను.

లకుమ స్వయముగా తలుపులు వైచి బయట గొళ్లెము పెట్టెను.

కనకలత చేతులు జోడించి అకులీనునితో అనెను— 'నన్ను రక్షించినందులకు నీ కీఁదగినది నాకడ ఏదియు లేదు.'

అకులీనుఁ డనెను—'నావస్తువును నేను రక్షించుకొంటిని.'

'అటు లగుచో నన్ను వివాహమగు'మని కనకలత అనెను.

అకు—వారాంగనకు వివాహమా?

కనకలత మృదువుగా అనెను—'నేను అసలు వారాంగనను కాను.'

అకు— నీ వెవతెవు?

కనక—మాఅమ్మ నన్ను అమ్మట మాత్ర మెఱుఁగుదును.

అకు—అదియు భోగముది కాదని నీ కెట్లు తెలియును?

కన—ఆసంగతి నా కేల? నేను మాత్ర ము కాను.

అకు—నీవక్షమున ఒకమచ్చ ఉన్నదా?

కనక—'ఉన్నది' అనుచు అకులీనుని మోము చూచెను.

అకు—(తల వంచి) ఏల ఆమచ్చ?

కనక—మా అన్న కాల్చెను.

అకు—అతఁ డేచట?

కనక—లకుమ అనుమానముగా చెప్పెను—చచ్చెనని.

అకు—'ఈదౌర్భాగ్యుఁడే నీయన్న. నీకు బాల్యమున కనులు లేవు. నాకు కను లుండియు లేవు.' అనెను.

కామన కాలిపోయెను. వాసరశయ్య మాతృగర్భశయ్య యాయెను. వాత్సల్యము ప్రవహించెను.

కనక—'ఎంత పశువులము? ఇంద్రియ ప్రేమ ఎంత అమావాస్య? ఎంతటి మాయా ముకురము?

'వావి యేమి? ప్రేమ యేమి? విధి యేమి? నిషేధ మేమి? సృష్టిలో దారి డొంక లున్నవా? మానవవాసన ఈయరణ్యమును నఱికి ఇంద్రియోపభోగమునకు ఎన్ని వావులు, ఎన్ని విధులు, ఎన్ని నిషేధములు, ఎంతెంత కూర్చి ఎన్ని కోటలు కట్టినను, ఒక్క-చింతాయంత్రముచే చిందఱ వందఱ యయి పోవును.

'అంతయు గుంటచిక్కు—. అన్నా! ఏది దారి?'

అకులీనుఁడు ఉద్యానముదెస నున్నదారి తెలిచి—'ప్రేమ దేని యణువో, వావివరుసలు దేని పయిపూఁతలో, సృష్టి యెవరి యేకగర్భమో విచారించుటకు కావలసినంత దారి దొరకినది. ఆవలికి వెళ్లి విచారించుటకు ముందు ఇది దారి; తరువాత ఆలోచించు కొనుటకు అనంత మైనబుద్ధి.' అని ముందు నడిచెను. కనకలత వెనుక నడిచెను.

గాంధిమహాత్ముఁడు

న్యాయపతి వెంకట విజయలక్ష్మమ్మ గారు

[బ్రహ్మపుర మహిళాసభ]

ఏపుణ్యభూమిలో నేప్రొద్దు దేవతాతతి సమర్చనలచేఁ దనియుచుండు
ఏదివ్యదేశమం దెలమి నారాయణుం డవతరించు నధర్మహరణలీల
నేమహాసీమలో నేవేళ ఘనవేదశాస్త్ర పురాణనిస్వనము వెలయు
నేపావనస్థలం బేపారుభారతీదేవి విహారంపుఁ బూవుఁదోఁట

ఏవసుధ రత్నపేటి భూదేవి కెపుడు-వీరరాణ్మణులకు నేది వెలయుచోటు
అఖిల ధర్మంబులకు పీఠ మయ్యె నెద్ది-అట్టి భరతమాతకు జయం బగునుగాక.

శరణాగతులఁ గావ జగదేకవీరుఁడై యజభవప్రీతిగా నవతరించె
పితృవాక్యపాలనప్రీతి స్వార్థము వాసి యతిమోదమునఁ గానలందు నిలిచె
వనమున కనిపిన పినతల్లిపై నెద కినుక జెందని మేటికీర్తిఁ గాంచె
రామచంద్రునివంటి రాజు గావలె నంచు జను లెన్న రాజ్యపాలన మొనర్చె.

నట్టి శ్రీరామునంశమం దవతరించి-ప్రబలకష్టము లొందుచుఁ బ్రజల సౌఖ్య
వంతులుగఁ జేయఁ దలఁచిన శాంతమూర్తి-గాంధిమాహాత్మునకు నమస్కారశతము.

ఏమహాత్ముని శాంత మిల దుర్జనమదాపహారణలాలన మగునస్త్ర మయ్యె
ఏజగన్నుతునామ మెల్ల దేశంబుల శ్రీరామనామమై చెల్వు మీరె
ఏగుణోన్నతువాక్య మిద్ధహైందవ దుఃఖ తిమిరాపహారి యౌ దీప మయ్యె
ఏపుణ్యపూరుషుం డేఁగుదెంచిన సర్వజన శుభోదయలీల లినుమడించె
నట్టి జగదేకపూజితు నమలచరితు-నఖిలసౌఖ్య కారణుఁడౌ మహాత్మ గాంధి
నాయురారోగ్య సౌఖ్యసంధాయి యగుచుఁ-బ్రోచుఁగావుత శ్రీరామభూవిభుండు.

అనదలౌ నార్తికా హైందవావళిఁ బ్రోవ కడు నిడుములఁ గొన్న ఘనుఁ డితండు
కానిబాటలఁ ద్రొక్కి కలఁత నొందకయుండ దారిఁ జూపినయట్టి ధన్యుఁ డితఁడు
అభిమానశూన్యులౌ నాంధ్రభూప్రజకుఁ బ్రేమామృతం బొసఁగిన యనఘుఁ డితఁడు
దేశసేవా మహావేశి యై స్వార్థసన్న్యాసి యై తనరు దివ్యాత్ముఁ డితఁడు
సందియము లేదు వైష్ణవాంశమునఁ బుట్టె-ప్రజలబాధలఁ దీర్పంగఁ బట్టు వట్టె
సకలలోక పూజితుఁడు సాక్షాత్కరించె-రమ్యతరకీర్తి యితఁడె శ్రీరామమూర్తి.

కోఁతిమూఁకలు పెద్ద కొండ లెత్తఁగ చిన్నయుడుత వేసిన దెంత యుదధిలోన
సుగ్రీవముఖ మహాశూరనాయకు లుండ పక్షి చేసిన దెంత ప్రభువరునకు
భక్తు లెల్లరు పంచభక్ష్యాన్నము లొసంగ శబరి యిచ్చినది దాశరథి కెంత
సర్వాంతరాత్ముఁడై జగ మేలువేల్పున కలవిభీషణుసాయ మనఁగ నెంత
ప్రబలవిద్యా వివేకసంపదలఁ బొదలు-దేశసంస్కారకర్తలౌ ధీరు లుండ
నబల లొసరించు సాహాయ్య మనఁగ నెంత-భరతమాతకు నీబ్రహ్మపురములోన.

బంగాళాలో కాపురం

కాళూరి వెంకటరామారావు గారు

నాకు చిన్నతనంనుంచీ మా అంటుమామిడితోటలో వున్న బంగాళాలో కాపురం ఉండాలని మహాకోరికగా ఉండేది. నే నీకోరిక చెప్పినప్పుడల్లా "ఏడిసినట్టే వుంది. బంగాళాలో కాపురం యేమిటే? మహారాజులాగ ఊళ్లో ఉండకుండాను" అని మానాన్న కసురుతూవుండేవాడు. కాని ఆకోరికమాత్రం నాలో అల్లా నిల్చిపోయింది.

ఇంతలో నేను ఇంటరుమీడియేటు చదువుతూ వుండగా మానాన్న చచ్చిపోయేడు. అందుచేత చదువు చాలించి యింటికి రావలసివచ్చింది.

మానాన్న చచ్చిపోయిన రెండునెల్లకి, ఆ విచారం కొంత తగ్గినతర్వాత, నాపాతకోరిక మళ్లా తలయెత్తింది. తక్షణం తోటలో బంగాళాకి వెల్ల వేయించి అందులో ప్రవేశించేను.

మా గ్రామానికీ, తోటకీ ఒకమైలుదూరం. ఆ గ్రామం ప్రొప్రయిటరీ మాదే అవడంచేత మాకు నాఖర్లకీ వాకర్లకీ యేమీ లోటు లేకుండా జరిగేది.

ప్రతిశుక్రవారమూ మా మైసూరు యెడ్లబండీ కట్టుకొని పంతకి వెళ్లి వారానికీ కావలసిన సామానులూ కూరనారలూ తెచ్చి యింట్లో పడేసేవాణ్ణి. బంగాళా చుట్టూ పువ్వులు మొక్కలు వేయించి ఎంతో మనోహరంగా చేయించేసేను.

నాకు వచ్చే రాబడి సరిగా వసూలు చెయ్యడానికి నాకే ఒకగుమాస్తా కావలసివస్తే, నేను వేరే ఉద్యోగంకోసం ప్రయత్నం చెయ్యలేదని వేరే చెప్పాలా?

౨

బాలభానుని లేతకిరణాల్లో మా పూలచెట్లమీద పడ్డ మంచుబిందువులు మిలమిల మెరిసిపోతూ ఉండేవి. అనేకరంగులరెక్కలతో సీతాకోక చిలకలు మాతోట్లో ఉన్న పువ్వులతో ఆడుకునేవి. అనేకజాతుల పూలమీదనుంచి వచ్చేచల్లనిగాలి సువాసనలుజల్లుతూ హాయిగా ఉండేది.

అల్లాంటి సమయాన్ని ఉదయాన్నే లేచి, కాఫీ తాగి, మా బంగాళా దక్షిణపు వసారాలో పడకకుర్చీలో కూర్చుని 'రైనాల్డ్సునోవల్సు' చదువుకుంటూ ఉంటే, నా కదే స్వర్గంలాగ ఉండేది.

పదకొండు గంటలకి మాఅమ్మ పిలవడమే తడవుగా భోజనం చేసేవాణ్ణి. మధ్యాహ్నం మూడుగంటలకి నిద్రలేచి, ఫలారంచేసి, గుమాస్తా చూపించిన కాగితాలు చూసుకుని మాతోటలో చీకటి పడేవరకూ తిరుగుతూ ఉండేవాణ్ణి.

"ఒక్కమారూ పొలంలో కెళ్లవేమిరా నాయనా? వ్యవసాయం యెల్లా తగులడుతూందో బొత్తిగా అక్కర్లేదట్రా?" అని మాఅమ్మ యెన్నిమార్లు చెప్పినా నాకు పొలమీాదకి వెళ్లేబుద్ధి పుట్టేదికాదు.

కాని అసలే పూరుసంటే బొత్తిగా అనువు చేసేస్తారని సాయంత్రంవేళ ఒక్కొక్కమారు తిరిగి అది బాగు లేదనీ యిది బాగులేదనీ వాళ్లమీద 'హాత్, హూత్' అని కేకలేసేవాణ్ణి.

3

నేను యఫ్. ఏ. చదువుతూ వుండగానే నాకు వివాహమైంది. పండుక్కి మా మామగారు వచ్చి నన్ను రమ్మని పిలిచేరు. నేనూ ఒక బంట్రోతుని తీసుకుని రైలు దేరేను.

నేను మా అత్తవారింట్లో ఆసారి ఆరురోజులున్నాను. అప్పటికి నాభార్యకి పదమూడు సంవత్సరాలుంటాయి.

మావివాహం అయినతర్వాత నేను అదే మా అత్తవారింటికి మొదటిసారి రావడం. చాలాకాలం అయి

నందుచేత నాభార్యను ఒక్కసారి చూడ్డానికి నాకు కుతూహలంగా ఉండేది.

అందుచేత ఏపనీ లేకపోయినా యేదోవొక వంక పెట్టుకుని పెరట్లోకీ, యింట్లోకీ నేను తిరుగుతూ ఉండేవాణ్ణి కాని నేనువస్తూన్నట్టు యేమాత్రం సడి గట్టి నాగానీ తుర్రున మెరుపు మెరిసినట్లు ఆఅమ్మాయి పారి పోతూవుండేది. అంతేకాని రెండు నిముషాలైనా ఆమె ను సరీగా తనివిదీరా చూద్దామంటే నాకువీలుకలగలేదు.

“ఎప్పుడూ మొహం యిట్టేచూపెట్టడం, అట్టే తుర్రున పారిపోవడం. ఎక్కడసిగ్గో గాని, నాపాలింటి కొచ్చింది” అనుకునేవాణ్ణి నేను.

మామత్తవారింట్లో నాదినచర్య ఏమంటే : ఉదయాన్నే కాఫీతాగి మేడ యెక్కడం, మళ్లీ పదకొండు గంటలకి అన్నం తిని మేడ యెక్కడం, నిద్రపోవడం, మూడుగంటలకి ఫలహారం చెయ్యడం, సాయంత్రం షికారు—ఇది క్రమం తప్పకుండా జరిగించేవాణ్ణి.

౪

నాకు మేడమీద గది బసకి యిచ్చేరు. మా మామ గారు కచేరీకి వెళ్లిపోతే ఆమేడమీద నేను ఒక్కడినే ఉండేవాణ్ణి. యేదో నోవలు పట్టుకుని కాలం గడపడం నాపని.

ఆగదిలో నాభార్య తయారుచేసినవి అనేక రకాల కుట్టుపనులు అద్దాలలో కట్టి గోడలకి తగిలించి ఉండేవి. అవన్నీ చూసి ఆమెకు కుట్టుపనిలో ఉన్న తెలివితేటలకి మనస్సులో మెచ్చుకునేవాణ్ణి.

ఇంతలో నాప్రయాణంరోజు వచ్చింది. ఉదయం పదకొండు గంటలకి మామామగారు కోర్టుకి వెళ్ళిపోయేరు. నేనుకూడా మామూలుగా భోంచేసి మేడ మీది కెళ్లేను.

అక్కడ నేను పడుకునే తలదిండుకింద తాంబూలపాకుల చిలకలు యథాప్రకారంగా పెట్టి ఉన్నాయి. అవి నవులుతూ పరుపుమీద కూర్చుని నాపెట్టెవైపు చూసేసరికి తలుపు తెరచివుంది.

నేను దిగువకు వెళ్లినప్పుడు పెట్టె మూసి వెళ్లేనందుచేత ‘యీమధ్యకాలంలో యెవరు తెరిచి ఉందురా?’ అని అనుకుంటూ పెట్టెదగ్గిర కెళ్లి ఒకొక్క వస్తువూ పైకితీసి చూసుకున్నాను. అన్నివస్తువులూ సరిగా ఎక్కడివక్కడ వున్నాయి.

అన్నీ తీసేసరికి పెట్టె అడుగున ఒకజేబురుమాలు మాత్రం మిగిలింది. అది నాకంటికి కొత్తగా కనపడడం చేత పైకితీసి పరీక్షించేను.

ఆ జేబురుమాలుచుట్టూ అతిసొగసైన లతలు కుట్టబడి ఉన్నాయి. ఆ అందానికి నేను మెచ్చుకుంటూ చూసేసరికి ఆ రుమాలుమధ్యనున్న పెద్దలతలో చక్కని అక్షరాలు కుట్టబడిఉన్నాయి. మో॥ రా॥ అనిన్నీ, దానికిందనే రా॥ ల॥ అనిన్నీ పొడిఅక్షరాలు నాకు అక్కడ కనపడ్డాయి.

‘యీపొడి అక్షరాలు ఎవరి పేర్లు? యీ రుమాలు యిక్కడి కెలా గొచ్చింది?’ అని నే నాశ్చర్యపోతూ ఆలోచించేను.

మో॥ రా॥ అంటే ‘మోహనరావు’ అనే నాపేరేకదా అనుకున్నాను. వెంటనే రా॥ ల॥ అంటే నాభార్యపేరైన ‘రామలక్ష్మి’ అయివుండాలి అని తోచింది. ఇంక యీపని చేసిన దెవరో మీరుఊహించుకోవలసిందే.

వ్యక్తురాలు కాక పూర్వం అత్తవారింట్లో భార్యతో అనుభవాలు యీకథ చదివేవాళ్లలో చాలామంది తెలుసుకునే ఉంటారు కనుక ఆవిషయమై నేను అధికం చెప్పలేదు. నాభార్య తెలివితేటలు గ్రహించడానికని పై సంగతి ఒక్కటిమాత్రం చెప్పక తప్పిందికాదు.

౫

ఇల్లా ఉంటూఉండగా ఒకనాడు సాయంత్రం నేను మామూలుగా తోటలో షికారుచేస్తున్నాను. తూర్పువేపున ఉన్న సపోటాఅంట్లు కొత్తగా వేయించడంచేత పరీక్షచేసుకుంటూ నేను విలాసంగా షచారు చేస్తున్నాను. అప్పుడు అప్రయత్నంగా నాచూపులు మాపక్కతోటలో ఉన్న మామిడిచెట్టుకిందికి పోయేయి.

ఆ లేతమావికి సన్నకింద యిద్దరు అమ్మాయిలు కూర్చున్నారు. అందులో పెద్దపిల్లకి పద్ధాలుగు సంవత్సరాలు వయస్సుంటుంది. చిన్నదానికి పదేళ్లుంటవచ్చును.

వాళ్లిద్దరూ సంతోషంగా మాట్లాడుకుంటూ



నవ్వుకుంటూ వున్నారు. నేనుకూడా వాళ్లని ఆనందంతో చూస్తూ అలాగ కొయ్యబొమ్మలాగ నిలబడిపోయేను.

మరికొంతసేపటికి వాళ్లిద్దరూ నావేపు చూశారు. అందులో పెద్దపిల్ల దృష్టులతో నాదృష్టు లేకమైపోయేయి. క్షణం ఆ అమ్మాయి తనచూపులు మళ్లించుకుంది.

వాళ్లు బాగా సాయంకాలమైనతర్వాత యింటికి పోయేరు. అంతవరకూ నేను వాళ్లని అలా చూస్తూనే వున్నాను.

వాళ్లు వెళ్లిపోవడం చూసి, అక్కడే సపోటా చెట్లకి గొప్పు తవ్వుతూవున్న మాతోటమాలీ లచ్చన్నని పిల్చి, 'ఆ అమ్మాయి లెవర్రా?' అని అడిగేను.

'అగ్రహారంలో నారాయణశర్మగారి మనుమళ్లు బాబూ! ఆతోట ఆరిదేగామో!' అని వాడు చెప్పగానే సరేకదా అనుకుని యింట్లోకి పోయేను.

౬

రోజూ సాయంకాలం నేను ఆకేపలానికి వెళ్లుతూవుండేవాణ్ణి. ఆఅమ్మాయిలుకూడా తరుచు వాళ్ల తోటలోకి వస్తూవుండేవారు. ఒక్కొక్కనాడు ఆ పెద్దఅమ్మాయి ఒక్కర్తే వస్తూవుండేది.

ఒకనాడు నేను నా మాలతీపందిరలో కూర్చుని ఏదో ప్రబంధం చదువుకుంటున్నాను. లచ్చన్న ఆపక్కనే సపోటాచెట్లకి నీళ్లు పోస్తున్నాడు.

అప్పుడు పక్కతోటలో నుంచి 'లచ్చన్నా!' అని శ్రావ్యమైన కంఠస్వరముతో ఒక పిలుపు వినపడ్డది. లచ్చన్న తలెత్తి చూసేడు. ఆఅమ్మాయిలలో పెద్దయామె వాళ్ల తోటలో నిలబడి, 'లచ్చన్నా! మీతోటలో మల్లెపువ్వులున్నాయేమో కొంచెం తెచ్చిపెడుదూ!' అన్నది.

లచ్చన్న లేచి బంగాళాదగ్గిర కెళ్ళి యున్న మల్లెపువ్వులు అరిటాకులో పొట్లంకట్టి ఆమెచేతి కిచ్చేడు. ఆమె సరీగా అవి అందుకునే సమయంలో నేను మాలతీనికుంజంలోనుండి హఠాత్తుగా బైట కొచ్చి, 'లచ్చన్నా! తోటలో పువ్వులన్నీ రొవరికీ పనుగకుండాఅందరికీ పంచిపెట్టేస్తున్నావ్రా' అని ఆమె వినేటట్టుగా అధార్టీ చేసేను.

నిజానికి మల్లెపువ్వు లామెకి యివ్వడం నా కిష్టమే కాని ఊరికే దర్జాకోసం అలాగన్నాను.

రాత్రి యింటికి పోయినతర్వాత లచ్చన్నని వేరే పిల్చి, 'ఒరేయి, లచ్చన్నా! నేను యిందాకా కేకలేసేనని నువ్వు మరోలాగ అనుకోకుమా! నువ్వు ఆఅమ్మాయికి మల్లెపువ్వు లివ్వడం నా కిష్టమే. మనతోటలో రాలి నేలని పడిపోయి వృథాగా పోయేకంటె రొవరో ఒకరు వాటిని ఉపయోగించడం మంచిదే' అని మంచిమాట్లాడి ఒక అర్ధరూపాయి చేతులో పెట్టేను.

"బాబూ! విత్తం, నే నెరగనేమింది? తోటయ్యగారి నాపనిచేలో లోగిళ్లలో కనిపెట్టుకున్నాను. వీధ్రేసాలలో ప్రేవరాల కోసినా త్రమ రక్తమేను బాబయ్యా! అమ్మగారి రెక్క నుంచే ఒక్కపువ్వు పైకి పోనిస్తానా అంటే, పీక కొరికి పారేస్తాలిగాక!" అని లచ్చన్న జవాబు చెప్పేడు.

2

అది మొదలుకొని రోజూ ఆఅమ్మాయి వాళ్ల తోటలోకి వస్తూవుండడం, లచ్చన్న పువ్వు లిస్తూవుండడం జరుగుతూ వుండేది. నేను ఆపక్కనీ యీపక్కనీ తిరుగుతూ సాయంకాలానికి ఒక్కసారి అక్కడికి చేరుకుని, ఆ అమ్మాయి మాటల్లో నామాటలు కలుపుతేగాని ఉండలేక పోయేవాణ్ణి.

ఒకనాడు ఆమెకి లచ్చన్న పువ్వు లిస్తున్నాడు. ఆసమయంలో నే నక్కడే వుండి ఊరుకోకుండా, 'లచ్చన్నా! పువ్వులేమైనా బాగున్నాయా?' అని అన్యాపదేశంగా అడిగేను. ఆ అమ్మాయి కూడా అది గ్రహించి, 'మా అమ్మ, వదినా, చెల్లెమ్మ యీపువ్వులు చాలా బాగున్నాయని మెచ్చుకున్నారు' అని మృదుమధురంగా అన్యాపదేశంగానే మందహాసంతో జవాబు చెప్పేసింది. ఆజవాబు తెలివితేటలకి నేను మెచ్చుకుంటూ ఆమె వెళ్ళిపోయేదాకా అక్కడే వుండి యింటికి పోయేను.

అది మొదలుకొని హరిహరబ్రహ్మాదులు తల్లక్రిందులుపడినా, భూనభోంతరాళాలు ఏకమైనా సరేగాని, నేను నారాయణశర్మ తోటవైపు రోజూ వెళ్లడం మానేవాణ్ణికాను. ఆఅమ్మాయికూడా విధిగా ప్రతిరోజూ నాకు దర్శన మిస్తూనే వుండేది.

ఇంక వెయ్యి చెప్పడం యెందుకూ? క్రమంగా యిద్దరికీ పరిచయం అధికమైపోయింది. అన్యాపదేశాలు పోయి ముఖస్తంగా మాటలు ప్రారంభమయేయి.

ఆఅమ్మాయి వాళ్లతోట దాటి మాతోటలోకి అప్పుడప్పుడు వస్తూ వుండేది. మేమిద్దరమూ అనేకవిషయాన్నిగురించి సంభాషిస్తూవుండేవాళ్లం. ప్రశాంతచంద్రికాకలితనిశాముఖము లనేకములు మా మాలతీనికుంజంలో సౌఖ్యప్రదంగా గడిచిపోయేయి.

ఉదయం లేచినదిమొదలు 'ఎప్పుడు సాయంత్రం అవుతుందా? ఎప్పుడు ఆమెతో హాయిగా మాట్లాడుతామా?' అనే ఆలోచనలు దొంతరదొంతరలుగా వచ్చి మరొక ఆలోచనకి చోటిచ్చేవికావు. రాత్రి మంచం మీద పడుకుంటే అన్నీ ఆమెనుగురించినకలలే.

రత్తమ్మ మనోహరాకారం నాకళ్లకి కట్టినట్టుగా వుండేది. ఆమెనుగురించిన తలపులు నాకు అమృతప్రాయంగా వుండేవి. ఇలాగ్గా మా స్నేహాలత క్రమంగా అల్లుకుపోయి విడదియ్యడానికి వీలులేనిదై పోయింది.

3

నేనొకనాడు మామూలువేళకే ఎప్పటిచోటికే వెళ్లేను. కాని రత్తమ్మమాత్రం యేకారణంచేతనో రాలేదు. నాకేమీ తోచక తలవంచుకుని అటూయిటూ తిరుగుతున్నాను. అనేక ఆలోచనలు నామనస్సులో కలిగేయి.

క్రమంగా సాయంత్రమైంది. దక్షిణగాలి చల్లగా, మందంగా వీస్తూ హాయి కలిగిస్తూంది. అనేకరకాల చెట్లు ఆగాలికి సంతోషంగా తలలూపుతూ ఒకవిధమైన మర్మరధ్వని చేస్తున్నాయి. నిర్మలమైన ఆకాశంమీద కొద్ది చుక్కలతో చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. చంద్రకాంతి పడి మాతోటలోని కొబ్బరిచెట్ల ఆకులు మిలమిల మెరుస్తున్నాయి. నిశ్శబ్దమై ప్రశాంతమై ఆసమయం గంభీరంగా ఉంది.

అప్పటికీ రత్తమ్మ రాలేదు. ఇంక రాదు కాబోలని నేను పోదల్చుకుంటూ నారాయణశర్మ తోటలోకి కడసారి చూసేను. ధవళవస్త్రాచ్ఛాదితయై మేలిముసుగున ఒకవ్యక్తి నావంకకి వస్తూంది. సుపరిచితములైన ఆనవాళ్లను బట్టి ఆవ్యక్తి రత్తమ్మయని నిముషంలో తెలుసుకున్నాను.

ఆవ్యక్తి తిన్నగా మాలతీ కుంజంలోనికి వెళ్ళింది. నేనున్నూ ఆవెనకనే పోయి రత్తమ్మని కౌగిట్లో



చేర్చుకున్నాను. మర్నాడు తన అత్తవారింటికి ప్రయాణమనిన్నీ, ఆప్రయాణపు తొందరలో ఉండడంవల్ల రావడం ఆలస్యమైందనిన్నీ రత్తమ్మ నాతో చెప్పింది.

నా విచారానికి మేరలేదని నేను చెప్పాలా? అయితే ఏంచెయ్యగలను? నేను అట్టే విచారిస్తే నాకంటే అధికంగా విచారిస్తూవున్న రత్తమ్మ బెంగపెట్టుకుంటుందని ఆమెని ఓదార్చేను.

క్రమంగా రాత్రి అధికమైపోతూ వున్నందున రత్తమ్మ వెళ్ళిపోడానికి తొందరపడుతూంది. అప్పుడా ప్రశాంత సమయంలో చంద్రుడూ, నక్షత్రాలూ, దైవమూ సాక్షిగా ఇకముందెన్నడూ ఒకరినొకరము ప్రేమించుకొనుట మానకూడదని మేము ప్రమాణాలు చేసుకున్నాము. రత్తమ్మ నన్ను వదలలేక వదలలేక వెళ్ళిపోయింది.

అతిభారమైన హృదయంతో కన్నీటితో నేను యింటివేపు నడిచేను. మొదట మేము ప్రేమించుకున్నప్పుడు యీ వియోగముమాట తల్చుకోనేలేదు.

* * * * *

౬

రత్తమ్మ అత్తవారింటికి వెళ్ళినది మొదలు నాకు ప్రపంచకం అంధకారమైపోయింది. ఆమె సుందరవదనము నాదృష్టిపథంలో నిల్చి ఎడబాయకుండా ఉండేది. వ్యవసాయంమీద దృష్టిలేదు; వ్యవహారంమీద మనసులేదు. ఏదో వెర్రివాడిలాగ తిరిగేవాడిని.

రోజూ సాయంత్రంవేళ నేనూ రత్తమ్మా హాయిగా గడిపినచోటికి పోయి, ఆసుఖానుభవాలు తల్చుకుంటూ విచారంతో సాయంత్రాలు గడిపేవాణ్ణి. శూన్యమైపోయిన ఆమాలతీకుంజాన్ని చూసేసరికి నాహృదయం కరిగి నీరైపోయేది. నేటికికూడా ఆప్రదేశాలన్నీ నాకు బహుపవిత్రంగా కనబడతాయి.

చదువుకోడానికని చేతులో పుస్తకం పట్టుకునేవాడినేకాని దృష్టిమాత్రం రత్తమ్మమీదనే ఉండేది. నాకు పరధ్యానం హెచ్చైపోయింది.

ఇంతలో నాకు కార్యం చేసెయ్యాలని మామగారు తొందరపడుతూ ఉత్తరం రాసేరు. మాఅమ్మ సమ్మతి చూసుకొని ప్రస్తుత విచారం కొంత తగ్గుతుందేమో అనే ఆశతో నేనూ అందుకు అంగీకరించేను.

మరికొన్ని రోజులకి రామలక్ష్మి నాగృహలక్ష్మిలాగ మాయింట్లో తిరుగుతూంది. ప్రాణేశ్వరస్నేహలాలనమునే నాబాధ కొంత ఉపశమించింది. కాని పూర్తిగా తగ్గలేదు.

రామలక్ష్మి నామీద మిక్కిలి ప్రేమగలపిల్ల. నాసౌఖ్యమే తన సౌఖ్యంలాగ చూసుకునేది.

ఇల్లా ఉండగా ఒకనాడు నేను మాతోటలో ఒకగున్నమామిడిచెట్టుక్రింద కుర్చీ వేయించుకొని కూర్చున్నాను. చేతులో పుస్తకం ఉంది గాని మనస్సు రత్తమ్మమీదనే వుంది.

ఇంతలో నాదగ్గిరకి పోస్టుమనిషి వచ్చి ఒకకవరు అందిచ్చేడు. అతను నాచేతికి ఉత్తరం యిచ్చేవరకూ, అతను వస్తూన్న సంగతి నాకు తెలియనే తెలియదు.

ఉత్తరం పైవిలాసంలో ఉన్న దస్తూరీ నాకు కొత్తగా కనపడ్డది. నేను మెల్లిగా కవరు చింపి లోపల నున్న కాగితం పైకి తీసి చదివేను. అందులో యిలాగ్గా ఉంది.

"శ్రీ..................................

"ప్రాణేశ్వరా! 19-5-19

"నమస్కారములు. మిమ్మల్ని వదలివచ్చి రమారమి సంవత్సరం కావచ్చింది. మళ్లీ యింతవరకూ మిమ్మల్ని చూడ్డానికి నాపాపిష్టి కళ్లు నోచుకోలేదు. ఎన్నడు మీదరహాస చంద్రికలలో తేలుతూ మీతో సుఖించే యోగ్యత ఉందో తెలియదు.

"ఇక్కడ నేను పడే బాధలు మీకు చెప్పి మీమనస్సుకి కష్టం కలిగించడానికి నాకు సమ్మతి లేదు. ప్రథమమున అనుకూలించని దాంపత్యమే అతిదుఃఖకరము. ఈయింట్లో నరకబాధ అనుభవిస్తూన్నానంటే నాబాధ మీకు తేటగా తెలియచెయ్య నక్కర లేదు. క్రమంగా నాకీ జీవనంమీదనే విరక్తి కలుగుతూంది. ఎలాగో మీరు నన్ను రక్షించకపోతే మీపాదాలు తలుచుకుంటూ ప్రాణాలు వదిలేయ నిశ్చయించుకున్నాను. వీలులేక యిన్నాళ్లు మీకు జాబు వ్రాయజాలన్నైతిని. క్షమించవలెను. సెలవు.

ఇట్లు,
"మీ ప్రియురాలు, రత్తమ్మ."

౧౦

ఆఉత్తరం పూర్తిగా చదివేసరికి నాగుండెలు కొట్టుకోవడం ప్రారంభించేయి. రత్తమ్మ యెట్టిబాధలు పడుతుందో అని నాకడుపు చెరువైపోయింది. ఆమె కష్టాలు తగ్గించే మార్గం నాకేమీ తోచక అలాగ ఉత్తరంవేపు చూస్తూ కూర్చున్నాను.

ఇంతలో యెవరో వచ్చి వెనకనించి నాకళ్ళు మూసేరు. అతిమృదులములైన ఆహస్తములు రామలక్ష్మివని నేను గ్రహించి ఉత్తరం మూసేసేను. రామలక్ష్మి కళ్లమూత వదలివేసి నాచేతిలో ఉన్న ఉత్తరంవేపు చూ



స్తూ, మందహాసంతో, 'నేను చూసేసేనులెండి' అన్నది.

'ఏమిటి చూసేసేవు?'

'ఉత్తరం.'

'ఏఉత్తరం?'

'ఆఉత్తరమే.'

'నిజంగానే?'

'నిజంగానే!'

నాకు ధైర్యం తగ్గిపోయింది. అయినా ధిటవు తెచ్చుకొని, 'ఏంచూసేవో చెప్పూ చూద్దాం' అన్నాను.

'నేను చెప్పను. మీరే చెప్పండి.'

'నేనూ చెప్పను.'

'ఎప్పటికైనా నాతో చెప్పకుండా మీకు వీలు లేదు.'

'ఊ—పోనూ.'

'ఊ—సరే—చూద్దాం.'

రామలక్ష్మి చిరునవ్వుతో యింటికి వెళ్ళింది. నే నలాగే చాలాసేపు కూర్చొని ఆలోచించాను. కాని రత్తమ్మకి సహాయంచేసే మార్గం నాకు దొరకలేదు. ఆరోజున నాకు బెంగచేత భోజనం రుచించలేదు.

౧౧

రెండు నెలలు గడిచినవి. రత్తమ్మదగ్గరనుంచి మరి ఉత్తరంలేదు. కాని యింతలోనే రత్తమ్మభర్త మరణించేననిన్నీ, నారాయణశర్మ కూతుర్ని యింటికి తీసుకొచ్చేసేడనిన్నీ ఒకవార్త తెలిసింది.

'ఇదేమిట్రా! యింతలోనే యీఆవాంతరం!' అని ఆలోచిస్తూ ఆనాటి సాయంకాలమే నారాయణశర్మ తోటవైపున్న మాలతీనికుంజములో చాలాసేపు కూర్చున్నాను. రత్తమ్మ వస్తుందేమో అనుకున్నానుగాని ఎంతకీ రాలేదు.

అప్పటినుంచీ నేను ఒక్కడినే ఆతోట ప్రతిరోజూ బాగా చీకటిపడేవరకూ రత్తమ్మకోసం యెదురు చూస్తూ కూర్చునేవాణ్ణి. సరిసగా రెండు నెలలు నేను అదేప్రకారం చేసేను, కాని రత్తమ్మదర్శనం కాలేదు.

ఇంక రత్తమ్మ యెన్నటికీ రాదని అనుకున్నాను. ఆమె జాబుకి నేను జవాబు రాయకపోవడంచేత ఆమెకి కోపం వచ్చిందేమో అనుకున్నాను.

ఒకనాడు చాలాసేపు కూర్చొని, నిరాశచేసుకుని, యింటికి పోదామని బైలుదేరేను. అప్పటికప్పుడే యేడుగంటలు కావస్తూంది. దశమిచంద్రుడు నిర్మలాకాశాన ప్రకాశిస్తున్నాడు. విశాలగగనతలమున ఒక్క చిన్న తెల్లనిమేఘము మాత్రము మందగతిని ప్రయాణం చేస్తూంది. అంతవరకూ విహంగరావాలచేత కలకలలాడుతూవున్న తోటలో యిప్పుడు గంభీర నిశ్శబ్దం నిల్చింది.

జరిగిన సంఘటనలనీ తల్చుకుంటూ నేను లేచి బైటికి వచ్చి నారాయణశర్మ తోటవైపు చూసేను. ధవళ వస్త్రాచ్ఛాదితయైన ఒకవ్యక్తి ఆవెన్నెలలో మెల్లగ నడచి పోతూంది. ఒక్కనిముషంలో ఆమెరత్తమ్మ అని గ్రహించి పరుగున ఆమెదగ్గిర కెళ్ళి చెయ్యి పట్టుకున్నాను. రత్తమ్మ నిలబడిపోయింది.

నే నామెను మాతోటలోని మాలతీకుంజంలోకి తీసుకుపోయేను. ఆమె నిశ్చలంగా అందులో నిలబడ్డాది. ఒక్క చంద్రకిరణం దట్టంగా ఉన్న మాలతీఆకులలోనుంచి దూరి రత్తమ్మ సుందరవదనంమీద పడుతూంది. ఆకాంతిలో ఆమె ముఖాన్ని చూడ్డానికి నాకు వీలు కలిగింది.

విషాదపూరితమై, మ్లానమై, దుఃఖోద్రేకపూరితమై యున్న ఆమె ముఖాన్ని చూసేసరికి నాకు విచారమాగలేదు. నాకండ్లవెంట వస్తూవున్న నీళ్లని ఒత్తుకుని



రత్తమ్మని నాకౌగిట్లో చేర్చుకున్నాను. ఆమెనిరసు నావక్షస్థలంమీద ఆనుకుని కూర్చున్నది.

శీతలములై, మృణాలసదృశములైయున్న ఆమె హస్తములను నాచేతులతో పట్టుకున్నాను. ఆ మనోహర స్పర్శసుఖానుభవంచేత నాశరీరం పులకాంచితమైంది.

ఉన్నకొద్దీ రత్తమ్మకి దుఃఖభారం అధికమై పోతూంది. ఆమె కళ్లనుంచి అవిరళంగా నీళ్లు వస్తూన్నాయి. నాజేబురుమాలు తీసి ఆమె కన్నీళ్లు ఒత్తుతూ నే నిలాగన్నాను. 'రత్తమ్మా! నువ్వు ఇలాగ విచారిస్తే యేంలాభం చెప్పూ? నీ వుత్తరం చూసి నువ్వు పడుతూ వున్న కష్టాలు తెల్సుకొనేసరికి నాగుండెలు బద్దలై పోయేవి. ఏంచెయ్యను? నీదగ్గరకొద్దామని యెన్నిదినాల ప్రయత్నించినా భగవంతుడు నాకు సహాయం చెయ్యలేదు. నన్ను నీవు క్షమించవలసి ఉంటుంది. నువ్వు యిక్కడికి వొచ్చేవని విన్నదగ్గరనించీ రోజూ యిక్కడికి వస్తూనే వున్నాను. కాని నీదర్శనమాత్రం యీనిర్భాగ్యుడికి కాదు. నామీద నీకు కోపం వచ్చిందనుకున్నాను. రత్తమ్మా! మాన్యూ, యీప్రపంచంలో యెవ్వరికి కోపం వచ్చినాసరే కాని, నీకు నామీద కోపం వచ్చిందంటే నేను సహించలేను. ఇదివరకు నేను చేసినవన్నీ అపరాధాలే. దయ వుంచి నన్ను క్షమించవూ?'

ఆమె జవాబుకోసం యెదురుచూస్తూ నేను క్షణం వూరుకున్నాను.

౧౨

రత్తమ్మ మారుపలుకలేదు. ఆమె ఒక్కదీర్ఘ నిశ్వాసంమాత్రం విడిచింది. ఆమె నింకనూ నేను దగ్గరగా తీసుకుని మళ్లా చెప్పేను. 'ఇన్నిరోజులమంచీ నువ్వు నాకు కనపడకపోవడం నాఅదృష్టమే అనుకుంటాను. ఇకముందైనా నాతప్పులన్నీ క్షమించి యథాప్రకారం నువ్వు ప్రవర్తించవలసివుంటుంది. నువ్వు యిప్పుడు స్వేచ్ఛగా యింట్లోకి వచ్చి నాభార్యని ఒకసోదరిలాగు చూసుకుంటూ వుండవచ్చును. నాయిల్లు నీది. నాసర్వస్వం నీదే. ఏం? నీకిష్టమేనా?—జవాబు చెప్పవూ?'

ఆమె యింకకూడా నిముషాలవరకూ మాట్లాడలేదు. చిర్వాలి పొంగిపోతూవున్న దుఃఖాన్ని ఆపుకుని మెల్లిగా డగ్గుత్తికతో జవాబు చెప్పింది:

'మీమీద నా కేవిధమైన కోపమూ లేదు. ఇక్కడ వున్న రోజుల్లో నామీద ఎంతో ప్రేమ వుంచి మీ హృదయంలో నాకింత తావిచ్చిన దయాహృదయులగు మీమీద నాకు కోపం యెలా గొస్తుంది? మీరు మాఅత్తవారింటికి రాకపోవడానికి అనేకకారణా లుంటాయి. నే నీపూరు వచ్చినదగ్గరనించీ, ప్రతిరోజూ యీచెట్టు చాటున వుండి మీదివ్యముఖారవిందాన్ని చూస్తూనేవున్నాను. నేను రానందుకు మీరు విచారించడంకూడా కళ్లారా చూస్తూనేవున్నాను. కాని యీనిర్భాగ్యురాలో, యీపాపపుముఖాన్ని మీకు చూపించడానికి నాకు ధైర్యం లేకపోయింది.'

దుఃఖోద్రేకంచేత రత్తమ్మ మాటలాడలేక పోయింది. నే నామెని కౌగిలించుకుని బుజ్జగించేను. ఆమె మరికొంతసేపటికి సేదదేరింది.

'నే నెంకెన్నడూ మీదగ్గరకి రాకుండానేవుండా మనుకున్నాను. ఇన్నాళ్లూ ఆపుకున్నప్పటికీ నామనసు యీరోజున నావశం గాలేదు. అందుచేత మీకళ్ల బడ్డాను.'

'ఏమిటి రత్తమ్మా! నాదగ్గరే నువ్విలాగ కొత్త చెయ్యడం? సర్వం నువ్వే అని నమ్ముకున్న నాదగ్గర నువ్విలాగ ప్రవర్తించడం ధర్మంగా వుందా?'

'ఇన్నాళ్లూ నేను మీకు కనపడకుండా ఉండడానికి యింకో ప్రబలమైన కారణం ఉంది. నేను యెన్నిజన్మాలకైనా తీర్చలేని ఒకపాపపుపని చేసేను. నమ్మిన స్నేహితురాలిని మోసంచేసేను. ఏనిర్మలహృదయం నాప్రాణస్నేహితురాలో, ఏ అమృతురాలిస్నేహభావాలు నా కత్తవారింట్లో ఓదార్పుగా వుండి ధైర్యం కలిగించేవో, ఆమెను నేను మోసగించేను. నానేరము క్షమార్హమైనది కాదు.'

భావోద్రేకంచేత ఆమెకంఠం రుద్ధమైపోయింది. నే నామెకన్నీటిని ఒత్తుతూ కూర్చున్నాను. 'రత్తమ్మా నీమాటలు నా కర్థం కాలేదుసుమా. ఎవరితో మాట్లాడుతున్నానో తెలుసుదువా?' అన్నాను.

'నామాటలలోని అర్థం మీరు వింటూన్నకొద్దీ తెలుస్తుంది. ఏహృదయానికి నాస్నేహితురాలు సర్వాధికారిణియో, ఏహృదయం నాకు అందరానిదో, అట్టి మీ హృదయంలో నేను స్వతంత్రించి అడుగు పెట్టేను. మిత్రద్రోహంకంటె వేరే పాపంలేదు.

'హృదయేశ్వరా! యింకా మీకు తెలియలేదా? మీభార్య రామలక్ష్మి నాకు మాఅత్తవారింట్లో ప్రాణదానంచేసిన స్నేహితురాలు. సర్వప్రపంచకం శూన్యమై కష్టాలతో నిండిపోయినప్పుడు నాకు ఆశావేశము చూపించినది రామలక్ష్మి. ఆమెముఖం చూస్తే సర్వపాపాలు నాశనం అయిపోతాయి.'

'మీరు నన్ను ఆమె పవిత్ర సన్నిధిలోనికి రమ్మని చెప్పుతున్నారు. ఆమహోత్కృష్టురాలిదివ్యసందర్శనం చెయ్యడానికి యీనిర్భాగ్యురాలికి అర్హత లేదు. ఆవిడపాదాలు పట్టడానికైనా నాకు యోగ్యత లేదు. పాపభూయిష్ఠమైన నాముఖం చూపెట్టి, ఆమె పవిత్రసాన్నిధ్యాన్ని పాపపంకిలం చెయ్యడానికి నాకు యిష్టం లేదు.

'నేను మొదట యిది మిత్రద్రోహమని తెలియక చేసేను. మీయందు నాకుగల గాఢానురాగము నన్ను ముందువెనకలు చూడనియ్యలేదు. ఇంకనుంచి యెన్నటికైనా యిట్టి పాపకృత్యం చెయ్యలేను. ప్రజ్వలిస్తూవున్న అగ్నిహోత్రాన్ని చేరే శలభములాగు, పవిత్రహవిర్భాగమును సమీపించే శునకంలాగు, మహాసాధ్వినీ, నిర్మలహృదయయున్నూ అయిన రామలక్ష్మి నిరాఘాటంగా రాజ్యం చెయ్యవలసిన మీహృదయంలో నేను అడుగు పెట్టేను.

'ఆమె హృదయం శిరీషకుసుమకోమల మైనది. అట్టి పతివ్రతకు నే నిట్టిద్రోహము చేసినట్టు తెలిసిందంటె నాప్రాణాలు పైకెగిరిపోతాయి. ఆమె మనస్సుకి కష్టం కలిగించడం నా కిష్టం లేదు.

'కనుక ఆమెయున్నూ, మీరున్నూ సుఖిస్తూవుంటే, మిమ్మల్ని దూరంనుంచి చూస్తూ నాకాలం అంతా గడిపేస్తాను. మీరు యింక యీనిర్భాగ్యురాలిని మరిచిపోవాలి అని ప్రార్థిస్తాను. రత్తమ్మ అనే సేవకురాలు ఇంక మీకు ఎన్నడూ కనపడదు.'

ఆమెకు భావోద్రేకం హెచ్చైపోయింది. ఆమెవక్షఃస్థలం తరంగసంక్షోభితమైన సముద్రంలాగు కొట్టుకుంటూంది. 'రత్తమ్మా! నీమాటలు నేను వినలేను. మనం నాటిరోజుల్లో చేసుకున్న ప్రమాణాలు జ్ఞాపకం చేసుకో. నావల్లనున్న లోపాలు మరిచిపోయి నన్నేలుకోవాలి—'

రత్తమ్మ—'మీప్రేమ నే నెరుగకపోలేదు. నిరాశానిదాఘవశాన్ని ఎండిపోయి బీటలువారిన నాహృదయంలో ప్రేమవృష్టిని కురియించినది మీరేకదా! అబ్బా! ఆసౌఖ్యపురోజులు యింక నాజ్ఞాపకానికి తీసుకురాకండి. అవి నాకు కలలో వార్తలు. నాఆశలన్నీ మీమీదనే ఉండేవి. నాప్రేమ అంతా మీమీదనే ఉండేది. అయితే అదంతా నేను తెలియక చేసేను. అమృతమే నాపాలిటికి హాలాహలమైపోయింది. అందరాని ఫలంకోసం నేను ప్రయత్నిస్తూవున్నానని ఒక్కనాడైనా అనుకోలేదు. ఇంక నాకు యీజన్మానికి సుఖం లేదు. మళ్లీ జన్మానికా?—ఏమిటో!—'

'రత్తమ్మా! యెంత అమాయకురాలివి! నీభావాలు ఎంత పవిత్రమైనవి! సరే! రామలక్ష్మి సుగుణాలు నువ్వెరిగినవేకదా! ఆమె నిన్ను క్షమించి సోదరిలాగు చూసుకుంటానంటే నువ్వు యింట్లోకి వస్తావా? ఆమె స్వయంగా నిన్ను రమ్మని కోరితే నువ్వు వస్తావా?' అని నే నన్నాను.

ఆమె ఒక్కసారి నాముఖంవంక చూసింది. అంతవరకూ నిరాశాపూరితములైన ఆమె నేత్రాల్లో ఆశాజ్యోతి కనబడ్డాది. తెంపరాని ప్రేమలతను ఆమె ఛేదించడానికి ప్రయత్నిస్తూంది కాని సాధ్యం కాలేదు. అదే సమయంగా నేను 'నువ్వు సందేహించ నక్కర్లేదు. రామలక్ష్మి తప్పకుండా నిన్ను గౌరవిస్తుంది. మీ రిద్దరూ కలిసి హాయిగా ఉండవచ్చును.

'రత్తమ్మా! నాకు నువ్వు లేకపోతే ప్రపంచకమే లేదు. నువ్వు నాకు కనపడకపోతే నా కీప్రాణం

రామలక్ష్మి మాటలు నాకు అమృతపు సోనలైనవి. నాదుఃఖం ఉపశమించింది. ఆరాత్రి అంతా మర్నాటి కార్యక్రమాన్ని గురించి ఆలోచిస్తూ మేము గడిపేసేము.

ం
..పురం
..లుబడి
..రాలా.



౧౪

మధ్యాన్నం సాయంత్రమైంది. సంధ్యారాగం తోటలోని చెట్లన్నీ బంగారు నీరు పోసుకున్న ..న్నాయి. మామిడిచిగుళ్లు కెంపుల్లాగ సంధ్యా.. మెరుస్తున్నాయి. కోయిలలూ, రామచిలుక ..ాంతగీతాలు పాడుకుంటూ ఆహ్లాదిడిగా ..యి.

.. నేనూ, రామలక్ష్మి మామాలతీనివాసంలో .. మరికొంతసేపటికి రత్తమ్మగారింట్లో ..కి వ.. చ్చింది. ఆమె

రామలక్ష్మి పిక్క- మ్మని కౌగిలించుకుంది. మీద వాలి కన్నీటితో క.. లేవనెత్తి, ధైర్యం చెప్పి.. రత్తమ్మ దీన.. ప్రత్యక్ష మయే.. చాలా సేపు మా..

చాలవరకు బ.. మ్మ యింట్లోకి.. నేము ముగ్గురం..

ఇంట్లో దేవుడి.. వానికెదురుగా రామ.. దైవసాక్షిగా తో.. ణికాలు తిరుగా.. కున్నాము.

రామలక్ష్మి రత్త.. కుతుంటూంది. రత్తమ్మ.. అతిథి క్తితాత్పర్యాలతో..

అన్నట్టు, చెప్పడ.. నారాయణశర్మ మాయి.. పొద్దుటేవచ్చి, కాతుర్ని.. లేపి, 'హాక్ హూాక్', .. కాని రత్తమ్మ లేవ ను.. చెప్పినతర్వాత అతడు యింటికి పోయేడు.

నాటి మొదలు నేటివరకూ తె.. రుగాని, మాకేదురుముఖం ఉండేగాని మాకూ వాళ్లకీ రాకపోకలే లేవు.

నేను అతిభాగ్యంగా నాహృన.. 'నా బంగారు కాపురం' నేటికీ చేస్తూ చే..

అప్పుడప్పుడు మేము ముగ్గురం.. ..త్రి నేను నాటకానికి రంగస్థలమై.. లో కూర్చొని, పూర్వపురోజులు జ్ఞాప.. టూకుంటాము.

ఇది చదివేవాళ్లలో యిటువం.. ..లేనటుకుండా చె..

వ్వ జవాబుచెప్పాలి.రామ
క్షమించిపిలుస్తే వస్తావా?
జీవితం ఆధారపడి ఉం
చుకో. ఆలోచించి మరీ

గించి ఆమె ముఖంవేపు చూ

3

వమైన ప్రేమరాజ్యం ఒకవేపూ,
న్యమైన ఒంటికీవనం వేరొకవేపూ
లాగడం ప్రారంభించేయి. భావసం
సుండెలు కొట్టుకుంటున్నాయి. ఆమె
రకి తీసుకొని కౌగిలించుకున్నాను.
నాపరిష్వంగమునం దుంకిపోయినది.
ల్లలో వనమును నూదిస్తున్నాయి.

మ్మ! రేం? జవాబు చెప్పవూ? రామలక్ష్మి
నువ్వు వస్తావా?' అని నేను నొక్కి

చాలాసే పాలోచించి కృతనిశ్చయురాలై
శ్వాసము విడిచి ఎట్టకేలకు 'సరే' అన్నది.
ను ఆనందపరవశుడనై పోయేను. 'అయితే
నాకేళకి నువ్వు యిక్కడికి రావాలినుమా'
ను.

ఇంతలో మాలతీనికుంజము వెనుకనుంచి ఏదో
శబ్దము అయింది. తక్షణం రత్తమ్మ వాకాగిట్లో
లేచి వాళ్ళతోటలోకి పరుగెత్తి చెట్లచాటున
మైపోయింది.

"అదప్పా డేమిటి చెపుమా" అని నేను పైకి వచ్చేస
న్నెలలో రామలక్ష్మి దరహాసవదనంతో నిలబడి
ఆమె నవ్వుతూ 'నేను వినేసేనులెండి' అన్నది.

'ఏం జరిగిందో యిప్పుడైనా చెప్పరూ?'
'ఏమీ లేదు. ఊరుకుంమూ.'
'పోనియ్యండి, నా కేమిటి?'

రామలక్ష్మి యింటికి పోయింది. నేనక్కడే
ర్యాని ముందు వెనుకలు బాగా ఆలోచించుకుని, రా
లక్ష్మితో యీవ్యవహారం చెప్పక తీరదని నిశ్చయిం
కుని భోజనానికి లేచేను.

తర్వాత గదిలో రామలక్ష్మికి జరిగింది
త్తూ మొదటినుంచీ చెప్పేసేను. అది అంతా సాంతం
వినేసరికి ఆమెకికూడా కళ్ళలో నీళ్లు ప్రత్యక్షమయేం

'మీరు యింతవరకూ నాతో చెప్పకపోయి
యీసంగతు లన్నీ నాకు తెలుసును. తోటమా
చ్చిన్న, ఆవేళ మీాఉత్తరం, ఈవేళ మీాసంభా
మనదాసీ అచ్చి – అందరూ నాకు యీవిషయం
సహాయం చేసేరు.

'రత్తమ్మఅత్తవారిల్లూ, మాయిల్లూ దగ్గరగా
వి. పాపం! ఆవిడని తొంభైయేళ్ళ ముసిలాడికి కట్టి
వాణ్ణి మాస్తేనే అసహ్యం వేస్తుంది. ఆఅమ్మాయి కా
రయిలాగ చేసేదో కాని, దానికి తోడు రాకుసిలా
ఉండేది ఆయింట్లో. రత్తమ్మ బహు అమాయ
ఆమెను చూస్తేనే నాకు జాలి వేస్తుంది. ఆవిడమన
నామనమ్మూ ప్రతివిషయంలోనూ ఒకటే.

'సాయంకాలం ఆవిడచెప్పిన మాటలవల్ల
నాయందుండే ప్రేమ అపారమైనదని తెలుస్తూ
డపశ్చాత్తాపము నిరుపమానమైనది. ఇన్నిటి
డకి మీాయందుండే ప్రేమకూడా నాకు తె
టిప్రేమను భేదించడం నాకు కష్టంగా

'రత్తమ్మ నాకు ఒకసోదరిలా
ఆవిడమనస్సు వెన్నలాంటిది. ఆమ్మాద
నికి తావు లేదు. పవిత్రగ

౬౬

తెలివక డాసితో మ్మొఱగుదిండున మే నరమోపి పుష్పజ
ప్పరములఁ గూరుచుండి మధుపాన వినోద విపంచికారవ
స్ఫురిత ముదాత్ము లైనను రుచుల్ వచియింపఁగ వచ్చుఁ గాని నే
ర్చిరె యల రెంటికిం జెడిన రేవడ లందు మజా నెఱుంగఁగన్.

౬౭

కనుఁగొను: శబ్దరూపరసగంధములన్ సుఖ మైనస్పర్శ మో
హానమగు నీప్రపంచము ననంతముగా సృజియించి ధాత చే
సెనె శిలతోడ మానవుని చిత్తము ? ప్రేమమె జీవితోత్స; మీ
వును జనప్రయోజనముఁ బొందవు మూసినఁ బ్రేమవాకిలిన్.

౬౮

కలపయు మట్టి ఱాలనిడి కట్టిన దేవళమందు నీకు నే
ఫలము లభించు ? ప్రేమరసభావయుతుండవ యేని కామినిన్
వలచుము; ప్రాణహీనమగు బండలు వేయిటికన్న శ్రేష్ఠమై
యలరుఁ గదా మనుష్యహృదయంబు ప్రతిప్రణయానురక్తులన్.

౬౯

మునుపు మసీదు వాకిటను ముచ్చెలు దొంగిలి పోతిఁ; భ్రాంతనై
చినఁగెను; నేఁడునున్ మరలఁ జెప్పులకోసము వచ్చినాఁడ! నె
మ్మనము పెడంగ నిమ్మొడ నమాజొనరింపఁగ రాను; నీవు చ
చ్చిన యెడ వీడిపోయెదవు చెప్పులుపోలె నమాజు సైతమున్ !

౭౦

పాపముఁ జేసి తంచుఁ దలఁపం బనియేమి ఖయూము, దుఃఖసం
తాపము నిష్ఫలం బగు; వృథా పగపిల్లుట మాను; మెవ్వరుం
బాపము సేయకున్నఁ దన మన్నన యెందుకు ? కల్మషాత్ములన్
శేపు క్షమించుఁ; బాపము హరించును దైవము; సంతసించుమా.

---

౬౭ వ పద్యము:— జీవితోత్సము=జీవితపు క్రియూట (Fountain of life.)

౭౧

మును నే నస్థిర నిద్ర నుండ నిలకుం బోఁ దోలి, దుఃఖంబు లం
దను సౌఖ్యంబుల నందఁ జేసి, మరలం దర్శింతు వారార! పా
పిని శిక్షింతు నటంచు; నీచతురతన్ వేనోళ్లఁ గీర్తింతు రీ
వినయార్తుల్; మఱి శిక్ష కర్తుఁడవు నీవే కావె లోకేశ్వరా!

౭౨

కరుణావార్ధివి నీవు; నే నిఁకను దుష్కర్మంబు వర్జించి ని
ర్భర వైరాగ్యముఁ బూన, నీవు కృపఁ జూపం బాత్రు లెవ్వారు? నీ
బిరుదుల్ నిల్పుట కే నొనర్చితిని నిర్భీతిన్ సమస్తాఘముల్;
నరకం బంటకయున్న ఏలగునె పశ్చాత్తాపముం బొందఁగన్.

౭౩

నీవు కృపాంబురాశి వఁట! నిక్కమ యేని ఇరాముతోఁటకుం
బోవఁగ నీక పాపి జనముల్ మరలించుట యేల? భక్తులం
గావఁగ వత్తువేనిఁ గృప గా దది; జేహర; మింద నున్న మా
యావులకన్నఁ బాల్వలయునా పసిపాప కటన్న సామెతో.

౭౪

అంబరు ముంగురుల్ నొసలి యంచుల వ్రేలఁగఁ, జూచినంత మో
హాం బెసఁ గొల్పు కోమల లతాంగిని గల్పనఁ జేసి నీకు న్యా
యంబె మఱెవ్వరున్ మొగము నారయ రా దని యాజ్ఞ వెట్టఁ; బూ
పంబును జేతి కిచ్చి తినవద్దని చెప్పుట యేల దైవమా!

౭౫

మనుజుని వారుణిం బ్రణయమాధురి సుందరిఁ జేసి భూమి నం
దనమున కంపినాఁడవు; మనంబగుఁ బ్రేరక మెల్లకర్మకున్;
వెనుక నదేల మాతలను వేసెద వీయపదూఱు? నీవె శా
సన, మపరాధియున్, మఱి విచారణకర్తయుఁ; జిత్ర మీశ్వరా!

---

౭౩ వ పద్యము:—ఇరాముతోఁట=నందనవనము.

౨౬

అలరే విమర్శనంబు! కనవయ్యె వివేకము! సర్వశాస్త్రముం
దెలిసిన పండితోత్తములనే నిజుపేదఁ జేసినాఁడ; వం
జలిని బ్రసాదమై పిడుగు జాలును భక్తుల; కింత యేల, దు
ష్టులకు సుఖంబు సంపదలు చొప్పడు; నింపగు నీకుఁ బాపముల్.

౨౭

కోరిక లన్నియుం గుడుపు గూరవు; సౌఖ్యము దుఃఖ మెప్పు డం
గూరు రసంబుఁ జేఁ దటులఁ గూడియె యుండు; గులాబి కంటకాం
కూరము లంటియుంట మనకుం బరివర్జ్యమె? అంపకోఁతలం
జీరిక లొట దుష్వాసయుఁ జేకొను జవ్వని తావిముంగురుల్.

౨౮

కనుల హిమాంబు బాష్పములు గాఱ వచించె గులాబి, ముద్దుమో
మును నగు సోయగంబుఁ దలపోయక, నన్ను సుగంధకారి క్రా
చు నకట యన్న, బుల్బులియు; సుందరి, సామెత వింటె "నేఁడు విం
దును నొకయేఁడు కుందు;" విధి దుష్ట, మవార్య మటంచుఁ బల్కెడిన్.

౨౯

విధి నిబద్ధములై వచ్చు వెడలిపోవు-నఖిల సుఖదుఃఖములు నీ కయాచితముగ;
జడియఁబోకు రుస్తుముజాలు శత్రుఁడైన-తాయి సఖుఁడైన విందులఁ దలఁపఁబోకు.

౩౦

రెండుదినముల కొకతూరి యెండురొట్టె-బోసి ముంతెడు చలినీళ్లు పుట్టెనేని
ఏల నినుబోలువానికిఁ గేలు మోడ్ప?-నొకనికి గులామవై యెందు కూడిగింప?

౩౧

విసము నమృతంపు మసిబుడ్ల విధి కలంచి-ముంచి లోకులనుదుట లిఖించు మొదట
గరఁగ దఱుఁ బేద కన్నీటికాల్వ నదియుఁ-బరమభక్తుని యనుతాపవహ్నిఁ జెడదు.

౨౯ వ పద్యము:—రుస్తుముజాలుఁ=జాలు కుమారుఁడైన రుస్తుము. ఈతఁడు భీమునివంటి బలశాలి. తాయి=ఈతఁడు కర్ణునివంటి దాత; విందుపెట్టుటలో ప్రసిద్ధి చెందినవాఁడు.

౭౨

కాన మోది ప్రాప్తమైనను గారవించు-వలయు వల దని యేర్పరుపంగ లేవు;
అంబరంబును నీకు సహాయపడదు,-తాను తల్క్రిందుగా వ్రేలుఁ; దశవు నీను.

౭౩

ఇల చదరంగ; మందు జను లెల్లరు పావులు, మంచిచెబ్బరల్
దెలుపును నల్పుగళ్లు; కదలించును రాజును బంటుఁ దక్క- పా
వుల విధి యాటకాఁడు; పలుపోకలఁ ద్రిప్పును, గళ్లు మార్చు, న
వ్వల నొకటొక్కటిం జదిపివైచు నగాధసమాధిపేటికన్.

౭౪

మనమున కెక్కినట్టి యభిమానులు మిత్రులుఁ జెల్లినారు; యౌ
వన మధుమాసముం గుసుమభారము రాలిచిపోయె; జీవితం
బను సరకంబునందు నడుగంటె మధూళియు; నేదినంబు వ
చ్చెనో మఱి యెప్డు డేఁగెనో దిసింపదు హార్ష విహంగ మిప్పుడున్.

౭౫

పూవులకాఱురాకలకుఁ బోయెడి సీతులకున్ రసోజ్జ్వల
జీవితకావ్య పత్రములఁ జెచ్చెఱఁ ద్రిప్పితి; శోకసర్ప ద
ష్టావిలమౌ హృదంతరము నాసవమున్ బ్రతియోగ మొక్కటే
కావ నమర్థ; మింక ముదికాయము లేఁతగిలంగఁ ద్రావెదన్.

౭౬

విమలమనంబుతోడ మధువిక్రయశాలకుఁ బోతి నిన్న రే
యి; మధురవాణి, సాకి, హృదయేశ్వరి పాత్రిక నింపి తెచ్చి త్రా
వు మనిన పద్దటంచు సరిపుచ్చితిఁ; గ్రమ్మఱ "నాదు ప్రేమపై
రమణుఁడ, యాన వెట్టితిని ర"మ్మనఁ దెమ్మని యానితిన్ బలే!

౭౩ వ పద్యము:—పావులు=ఆటకాయలు.

౮౭

ఆసవ కుండికం బెదవు లానఁగఁ బట్టిన యప్డు దీర్ఘ ని
శ్వాసముతో వచించెఁ దనసంగతి: నాకును నీకుఁ బోలె రో
జాసుమనోధరంబు వికసన్న వహాసము లుండె; జీవముం
బాసిన మానవుల్ మగుడి వత్తురె? పీఁకకు నాదుసఖ్యమున్.

౮౮

ఆకూజాయును నన్నుఁబోలె ప్రణయవ్యామోహముం జెంది కాం
తాక్రమాలక శృంఖలావలయు బద్ధం బయ్యెఁ గాఁబోలు మున్;
నాకుం దోఁచుఁ దదీయ కంధరను లగ్నం బైన చేకొండె యో
షాకంఠ ప్రమదోపగూహనమునన్ సంసక్త మంచున్ సఖీ!

౮౯

నిన్నటిరోజు కుమ్మరిని నేఁ గనుఁగొంటి బజారువీథిలో
మ న్నొకముద్దఁ జేసి మడమం జెసఁ ద్రొక్కుచు నుండ; వానితోఁ
దిన్నగ మందలించె నది దీనత "మెల్లగ నల్లఁ ద్రొక్కు మో
యన్న, యెఱుంగవే నను నొకప్పుడు నీవలె నందగాఁడనే!

౯౦

మానఁగదోయి, యెందనుక మానవమృత్తికఁ దెచ్చి ముంతలున్
బానలుఁ జేసె దీవు; మఱవం దగ దందఱు నట్లె యౌట; య
జ్ఞానముచే నిజం బెఱుఁగఁజాలవు; నేను గ్రహించితిన్: బరీ
దూను శిరంబుఁ గాంచుమ యదో దరిజేరి కరంబుదగ్గఱన్."

౯౧

పొలుపుగ మాట నేర్చినవి మూఁగవి కుండలు రెండువేలు లో
పల నొకమూలనుండి యిటు వల్కె నను గని "కుంభకారులున్,
విలిచినవారు, మమ్ముఁ బురవీథుల నమ్మినవార లేరి? యే
తలమున కేఁగినారలు? వదంతి యెదేనియు విన్నఁ దెల్పుమా."

౯౨

ఎందుకుఁ జూచెదర్ గోనక యేఁగదు? చక్కని గిండిగానో, న
న్నందఱు ద్రేలు చూపి పరిహాసము సేయుదు; రైపు నాది గా
దిందుఁ, గులాలశిల్పి నను నిర్మానరించె; రచించునప్పుడుం
దందరలాడెనేమొ చెయి త్రావుడు మత్తున నొక్క సొట్టగన్.

౯౩

ఓరీ కుమ్మరి, పిల్పు వచ్చె, వినుమా యొక్కింత నా కోర్కె; నా
గోరీ మృత్తికఁ బానపాత్ర లిటుకల్ కూజాలు జాడీలు సాం
పారం దీరిచి యమ్మవోయి మదిరా పణ్యాంబులన్; గోస్తనీ
సారస్పర్శఁ బునః ప్రబోధితుఁడ నై సత్యంబుఁ జాటించెదన్.

౯౪

కడుగుఁడు నాశవంబుఁ దడిగా మధుధారల; ద్రాక్షపుల్లలుం
బుడకలు పెట్టె యల్లి ననుఁ బూడిచిపెట్టుఁడు; శీధుబిందులన్
వడిసెడి నాదు మృత్తికలవాసన గుర్తగు మీకు; రేపు నన్
బడయుదు రాసవాలయము వాకిటనో, చెలికాలిఘాలినో.

౯౫

ఉత్తమోత్తమ గురుల శిష్యుండ నైతి-గురువు నైతిని సచ్ఛిష్య కోటులకును;
మరణశయ్య సంతాప్యార్థము మందలింతు;-ధూళి జనియించితిని గాలిఁ దేలిపోదు.

సంపూర్ణము

మంగళేశ్వరుడు

యన్. వెంకటరమణయ్యగారు, యం. ఏ.

[వెనుకటిసంచిక తరువాయి]

భండార్కరుగారు త్రొక్కినమార్గము బాగుగ నున్నదని యొప్పుకొనుచు, ఫ్లీటుగారు వారివాదము నిట్లు విమర్శించుచున్నారు. వీరివాదము నంగీకరించిన,—

"సింహాసనారోహణమును గావించినప్పుడు అతని (పులకేశియొక్క) వయస్సు పదునైదుసంవత్సరము లగును. ఇది హిందూదేశమునందుగూడ రాజు రాజ్యమేలుటకు దగినయీడని సామాన్యముగ నొప్పుకొనదగినది కాదు. అయితే కీర్తివర్మ మరణానంతరము, రెండవపులకేశి రాజ్యభారమును వహించదగని తరుణవయస్కు డగుటచే మంగళేశుడు రాజ్యభారమును వహించెననియు, మరల నాతనికి రాజ్యము సేయువయస్సు రాగనే రాజ్యము నాతని కిచ్చివేసెననియు మిరాజ్ శాసనము దెల్పుచున్నది. అయినను, ఈవిషయము, తరువాతికాలమున నాడుకలోనున్న, వంశపరంపరగవచ్చు, గాథల నాధారపరుచుకొని చెప్పినవిషయము. అయ్యవోలెశిలాశాసనమున నుండు సమకాలపువర్ణనము పైదానికంటె విశ్వాసార్హమైనది. దానిమూలమున మంగళేశ్వరుని రాజ్యాంత్యకాలమున నాతనికిని, రెండవపులకేశికిని నభిప్రాయభేదము లున్నట్లు మనకు దెలియుచున్నది; రాజ్యమును దన పుత్రుని కిచ్చుటకు మంగళేశుడు ప్రయత్నించెను; మంత్రశక్తిసంపన్నుడగు పులకేశిచే గూర్పబడిన బలముచే అతనియత్నము యుద్ధమున భగ్నమవుటయేకాక యతడు ప్రాణములనుగూడ గోల్పోయెను. ఇందువల్ల, తనరాజ్యాభిషేకకాలమునందు ప్రబలమైన సహాయసంపత్తిని సేకరింపదగిన సంపూర్ణయౌవనమును (అనగా యిరువదినూడేండ్లవయస్సును) రెండవపులకేశి పొందియుండెనని మన మూహింపవచ్చును. దీని నంగీకరించిన నాతనిజన్మవర్షము శ. ౫౧౦ యగును; శ. ౫౨౦-౨౧ లో నతనితండ్రి గతించినప్పుడు ఇంచుమించు పదివర్షముల ప్రాయము వాడగును."[1]

పైచర్చలను బట్టి చూడ రాజ్యాభిషేకమునాటి పులకేశివయస్సును గూర్చియే భండార్కరుఫ్లీట్లకు అభిప్రాయభేదమున్నట్లగపడుచున్నది. ఆతని జన్మవర్షమును గూర్చికాని, మంగళేశ్వరుని సింహాసనారోహణమును గురించికాని వారి కభిప్రాయభేద మున్నట్లు తోచదు. అయినను, మంగళేశ్వరుడు బాదామిగుహాశాసనమున జెప్పబడినట్లు శ.౪౮౮న సింహాసనారోహణము నేలగావించియుండగూడదో ఎవ్వరును జెప్ప లేదు శాసనము లిందుకు విరోధింపవు. నాకుజూడ భండార్కరు మొదలగు పండితు లొకభయముచే పీడింపబడుచుండినట్లు తోచుచున్నది. అది యెద్దియన: మంగళేశ్వరుడు శ. ౪౮౮లో సింహాసనము నెక్కెనని యొప్పుకొన్న నతడు శ.౫౩౨ వఱకుననగా ౪౪ వర్షములు, రాజ్యము జేసిన ట్లొప్పుకొనవలసి వచ్చును. ౪౪సంవత్సరము లొక్కనిరాజ్యకాలమనుటకు గడునీర్ఘమగుటచే మంగళేశ్వరుని రాజ్యకాలమును సంగ్రహపఱచినట్లు తోచుచున్నది. హిందూస్థానములోనిరాజులు సగటున ౨౦ వర్షములకు మించి రాజ్యము సేయలేదనుట యొప్ప

1. I. A. XIX, p. 13.

కొసవలసిన విషయమే. అట్లనుటచే నెవ్వరును ౫౦ యేండ్లకంటె నధికముగ రాజ్యము సేయ లేదని చెప్పుట సాహసము. ౫౦ ఏండ్లు రాజ్యముచేసినవా రనేకులు గలరు. ౭౫ సంవత్సరములు రాజ్యముచేసినవారు కొందరున్నారు. ఇక ౪౪ సంవత్సరములు రాజ్యము సల్పిన వారి విషయ మొకవిశేషముగ జెప్పవలయునా! కావున మంగళేశ్వరుడు ౪౪ వర్షములు ప్రభుత్వము చేసెననుటయం దసంగత మేమియు గాన్పింపదు. కాబట్టి బాదామిశాసనమున జెప్పినట్లు అతడు శ. ౪౮౮ వనే వాస్తవముగ సింహాసనారోహణము గావించెనని నాభావము. యస్. కే. దీక్షితులుగారియభిప్రాయము గూడ నిట్టిదే. మహాకూటశాసనము లోని "ఉత్తరోత్తర ప్రవర్ధమాన రాజ్యపఞ్చమ(శ్రీ)వర్షే" అను వాక్యములోని 'పఞ్చమ(శ్రీ)వర్షే' యనునది తప్పనియు, అది 'పఞ్చత్రింశే' యని యుండవలయుననియు జెప్పుచు మహాకూట శాసనము మంగళేశ్వరుని ౩౫ వ రాజ్యవర్షమున వ్రాయింపబడె ననుచున్నారు.[1] అతని రాజ్యారంభము శ. ౪౮౮-౯ అని యొప్పుకొన్న మహాకూట శాసనకాలము శ. ౪౮౮-౯ + ౩౫=శ. ౫౨౩-౪ అగుచున్నది. ఫ్లీటు గారిచే నిర్ణయింపబడిన కాలము గూడ కొంచె మించుమించుగ దీనికి సరిపోవుచున్నది.

౨

మంగళేశ్వరుడు సింహాసనము నధిష్ఠించి నప్పుడు చళుక్యులరాజ్యము విశేషము విస్తారమైనది కాదు. చళుక్యవంశమున మొదట స్వతంత్రముగ రాజ్యము సేయదొడగినవాడు మంగళేశ్వరుని తండ్రి యగు మొదటి పులకేశి. ఇతడు వాతాపీ పురమును జయించినట్లును, హయమేధాదియాగములను జేసినట్లును దెలియవచ్చుచున్నది.

"తస్యాభవ త్తనూజః పొలకేశీ
యః శ్రితేన్దుకాన్తి రపి;
శ్రీవల్లభో ప్యయాసీత్
వాతాపిపురీ వధూవరతామ్."

అని అయ్యహోళె శాసనము.[2] ఏప్రురుశాసనమునందుగూడ నీవిషయమే వచింపబడియున్నది.

"తత్తనయః పులకేశీ కేశినిష్కాసనపటహోఽభవద్రాజః,
వాతాపిపురీ వరపతి రకలితఖలకలికలంకకలః."[3]

మంగళేశ్వరుని శాసనములయందు ఇతడు యజ్ఞముల ననేకములను జేసి ప్రఖ్యాతి వడసినట్లున్నది గాని జయములచే కీర్తిని గడించినట్లు వచింపబడలేదు. కావున ఇతడు చేసిన ముఖ్యకార్యము వాతాపిని స్వాధీనము చేసుకొనుటయే. ప్రథమమున నీతడు కదంబరాజుల నాశ్రయించిన సామంతుడుగ నుండి తదనంతరము వాతాపిని సాధించి స్వతంత్రుడైనట్లు తోచెడిని. మొదటిపులకేశికాలమున చళుక్యరాజ్య మొకచిన్నసంస్థానముగ నుండవలయును. ఇతని పుత్రుడగు మొదటికీర్తివర్మకాలమున చళుక్యరాజ్యము విస్తరింప నారంభించెను. ఇతడు మూడువంశముల రాజులను

1. A., XIX. p.12 2. E. I., VI. 3. I. A., VIII 10.

జయించినట్లు అయ్యవొళె శాసనమునందు జెప్పబడియున్నది. వీ రెవ్వరన్న :

౧. నళులు

చిరకాలమువఱకు నళవంశము చళుక్య శాసనముల మూలముననే మన కెఱుకపడుచు వచ్చినది. ఇటీవల ౧౧,౧౨ శతాబ్దములనాటి నళరాజుల శిలాశాసనములు కొన్ని కళింగ దేశమునందు దొరికినవి.[1] వానివల్ల నళరాజులు పూర్వసముద్రతీరమునందు ప్రభుత్వము జేసి నట్లు తెలియవచ్చుచున్నది. అయితే, కీర్తి వర్మ దిగ్విజయము సేయుచు తూర్పుసము ద్రతీరమును జేరి యచ్చట రాజ్యము సేయు చున్న నళరాజులను జయించెనని తలంప రాదు. బళ్లారిమండల ప్రాంతమునందు కర్ణాటక దేశమున నళవాడియను విషయ మొక్కటి యుండెను. ఈ నళవాడి కాపేరు నళవంశస్థు లగు రాజులవల్ల వచ్చెననియు, అచ్చటి నళ రాజులనే కీర్తివర్మ జయించియుండవలయు ననియు పండితుల యభిప్రాయము.[2]

౨. మౌర్యులు

వీరు సర్వభారత చక్రవర్తులగు చంద్ర గుప్తాశోకాదులవంశీయులు. మౌర్యసామ్రాజ్య ముచ్ఛిన్నమై యుండినపుడు దక్షిణమునకు వచ్చి యచ్చటనే నిలిచిపోయిరి. తరువాతి కాలము పశ్చిమతీర దేశములయందు చిన్న చిన్న రాజ్యము లేర్పఱచుకొని రాజ్యము సేయుచుండిరి. మొదటి కీర్తివర్మచే జయింప బడిన మౌర్యులు కొంకణదేశస్థులు.

3. కదంబులు

వైజయంతీపురమును ముఖ్యరాజధానిగ జేసుకొని కుంతలము నేలిన రాజవంశమిది. పల్లవరాజగు మొదటి (శివ)స్కందవర్మ కాలముననో, దానికి గొంచెము పిమ్మటనో, పల్లవులపై దిరుగబడి వారిని పలుమారు పరాజితులను గావించి, తుదకు వారితో సంధి గావించుకొని, వారికి సేనానియై, మెప్పించి, వారి వల్ల కుంతలమును బడసిన మయూరశర్మయను బ్రాహ్మణు డీవంశమునకు మూల పురుషుడు. కదంబరాజ్యమును చళుక్యరాజులు క్రమక్రమ ముగ గబళించి నాశనము చేసిరి.

ఈమూడు దేశములను మాత్రమే కీర్తి వర్మ జయించినట్లు అయ్యవొళె శాసనము నందలి "నళమౌర్యకదంబ కాళరాత్రి, స్తన యస్తస్య బభూవ కీర్తివర్మా" యనుశ్లోకము వలన తెలియుచున్నది.[3] ఏర్పూరు శాసనము నందు సైతము పైమూడు దేశములనే జయించి నట్లు చెప్పబడియున్నది.

"నళనిలయవిలోపీ, మౌర్యనిర్యాణ హేతుః,
ప్రథిత పృథుకదంబ, స్తంభ భేదీ కుఠారః."[4]

అయితే ఈతడు పెక్కు దేశములను జయించి నట్లు మహాకూటశిలా స్తంభశాసనము పల్కు చున్నది. చూడుడు:

---

1. Re. Epi. 2. Ibid. 3. Ep. Ind., VI. 4. I. A., VIII, p. 10.

"వంగాఙ్గకళిఙ్గ వట్టూర మగధమద్రక కేరళ గఙ్గ మూషక పాణ్డ్య ద్రమిళ చోళీయాలుక వైజయన్త్య ప్రభృత్యనేక పరనృపతిసమూహాన్ యుద్ధే లబ్ధ విజయే."[1]

పై పట్టికయందలి 'వంగాఙ్గకళిఙ్గ' దేశములు సుప్రసిద్ధములు. వట్టూర రాజ్యముదక్షిణదేశములోని దైనను అది యెచ్చట నుండెనో చెప్పుటకు వీలుకాదు. పాటలీ పుత్రము రాజధానిగా గల్గిన మగధ దేశమును సుప్రసిద్ధమే. అయితే దక్షిణదేశమున నార్కాటు మండలమునకు పూర్వము మగధమని పేరుండెను. అచ్చట పాటలీపుత్రిరమను పట్టణ మొక్కటి యుండెను. ఈ రెంటిలో కీర్తివర్మయేమగధమును జయించెనో చెప్పుటకు వీలుగాదు. మద్రక మెచ్చటిదో యింకను గుర్తింపబడలేదు. పాణ్డ్య కేరళములు సుప్రసిద్ధములు. పాలయవేర్కాడు మొదలు దక్షిణపెన్న పర్యంతము వ్యాప్తమైన దేశమునకు ద్రమిళ మని పేరు. దీని రాజధాని కాంచీపురము. పల్లవవంశస్థులగు రాజు లిచ్చట రాజ్యము చేయుచుండిరి. చోళీయ మను దేశము కావేరీ తీరమున నురయూరు రాజధానిగాగలరాజ్యము గాదు. ఇప్పటి దత్తమండలమునకు యువను ఛ్వాంగను చీనాయాత్రికుని కాలమున "చోళీయ"మను నామ ముండిన ట్లంద గొప్పకొన్న విషయమే. మంగళేశ్వరుడు యువనఛ్వాంగుని కంటె నొక్కతరము పూర్వికుడనుట నిర్వివాదాంశము. కావున కీర్తివర్మ మంగళేశ్వరుల నాటి "చోళీయము" యువన్ఛ్వాంగు నాటి "చోళీయ"దేశమనుటకు సందియము లేదు. 'కొల్లమునకును (Quilon), కన్యాకుమార్యగ్రమునకును మధ్యనున్న దేశమునకు మూషకదేశమను పేరున్నట్లు తోచుచున్నది'అని ఫ్లీటుగారనుచున్నారు.[2] ఆళుకులుచళుక్యులకు సామంతులైన ఆళుపులే. వైజయన్తీపురము కుంతల దేశముయొక్క ప్రధాన నగరము. దీనికి బనవాసి యను నామాంతరము గలదు. ఇది కదంబరాజులకు రాజధాని.

ఈపైపట్టికవల్ల కీర్తివర్మ భరతఖండమునం దర్ధభాగమును జయించినట్లు తెలియుచున్నది. ఇత డిన్ని దేశములను వాస్తవముగ జయించెనా? లేక తనయన్నయొక్క శౌర్యాతిశయమును బ్రకటించుటకై చెప్పుకొన్న ప్రగల్భవాక్యములా? నాకు జూడ నీపట్టికయంత విశ్వాసార్హముగ దోచలేదు. వంగాఙ్గమగధ దేశములను కీర్తివర్మ జయించె నన్నమాట యతిశయోక్తి.నళవంశనృపాలుర శాసనములు కళింగమున నుండుటచేత "నళమౌర్య కదంబ కాళరాత్రి" యగు కీర్తివర్మ కళింగమును జయించియున్నను ఉండవచ్చును. మద్రక కేరళ పాండ్యమూషక దేశములపై విజయమును సందేహాస్పదమే. ద్రమిళచోళీయాళుకవైజయన్త్యాది నరపతులను జయించి యుండవచ్చును. ఏలన, ఈ దేశములు బాదామిరాజ్యమునకు చుట్టుప్రక్కల నుండినవి. తత్కారణమున నారాజ్యములతో చళుక్యులకు యుద్ధము పొసగి యుండవచ్చును. కావున కీర్తివర్మ

1. I. A., XIX, p. 17.

2. I. A., XIX, p. 14

నాటి చళుక్యరాజ్యవిస్తీర్ణమింతయని నిర్ధారణ చేసి చెప్పుటకు వీలులేదు.

అయినను మంగళేశ్వరునిచే జయింపబడిన దేశములనుగూర్చి యెట్టిసందేహమును లేదు. ఈతనిరాజ్యకాలములోని మొదటి పదివర్షములలో నితనికి ప్రసిద్ధులైన శత్రువులతో యుద్ధము పొసగలేదు. ఏలన, బాదామిగుహాశాసనమునం దనేకశత్రువులను నిర్జించితి నని చెప్పకొననే కాని ఆశత్రువులనుగాని, వారిరాజ్యములనుగాని పేర్కొని యుండలేదు. అయితే బాదామిశాసనము వేయించిన పిమ్మట చళుక్యులకు కలత్సురి వంశపు రాజులతో కయ్యమారంభమాయెను.

కలత్సురు లెవ్వరు? వీరు దక్కను పశ్చిమోత్తరభాగమున విస్తార మగు రాజ్యము నేలిన రాజవంశజులు.

"కలచ్చురిశకము వాడబడిన దేశములనుబట్టి చూడ వీరు సామ్రాట్పదమునంది లాటదేశమునకు ఉత్తరపు సరిహద్దుగనున్న కొంకణదేశములోని కిం నదినుండి లేక మాహీ నదినుండి వ్యాపించియున్న విస్తారమగు భూముల నేలిన నృపాలురు"

అని భండార్కరుగారనుచున్నారు.[1] కలత్సురి రాజులు శక్తిసంపన్నులగుటచేత తమ రాజ్యమును విస్తరింప ప్రయత్నములు చేయుచుండిరి. అట్టిప్రయత్నమునందే తమసర్వశక్తిని వినియోగ పెట్టుచున్న చళుక్య రాజులతో వారికి కలహము సంప్రాప్తమగుట సహజము. రెండురాజ్యములవారికిని కొంకణమున కలహమారంభమయ్యెను. ఈ కలహమునకు గారణము సరిహద్దులను గూర్చిన యభిప్రాయభేదముగ నుండవచ్చును. కలహమునకు గాలుద్రవ్వినవారు కలత్సురు లనుటకు సంశయము లేదు. కలత్సురిరాజు శంకరగణుని పుత్రుడు బుద్ధరాజనువాడు చళుక్యరాష్ట్రముపై దండువెడలి యందలి కొన్నిభాగముల నాక్రమించుకొన్నట్లగపడుచున్నది. బుద్ధరాజు మహాబలవంతుడగు శత్రువు. అతడు 'గజతురగపదాతు'లను గలవాడు. "కోశబలసంపన్నుడు"[2] ఇంతేకాక, బుద్ధుడు చళిక్యసంభూతుడగు స్వామిరాజుతో సఖ్యము జేసి యతనిచేయూతగొని బాదామిచాళుక్యులతో సమరము సేయ సంసిద్ధుడాయెను. ఆ కాలమున స్వామిరాజు మహాశూరుడని పేరు వడసినట్లున్నది. ఇతడు "అష్టాదశసమరవిజయి" యట![3] ఈ చళిక్యస్వామిరా జెవ్వరో, అతడు చళిక్యవంశజు డయ్యు బాదామిచాళుక్యులతో నేల పోరొనర్చెనో తెలియదు. ఇతనికిని, 'కియూరా' శాసనమునందు[4] వర్ణింపబడిన చళుక్యవంశమునకును ఏదో సంబంధమున్నట్లు తోచుచున్నది. అందు విజయసింహామహారాజును అతనికుమారుడు "...వల్లభరణవిక్రాన్త (శ్రీ) బుద్ధవర్మ్మరాజు"ను పేర్కొనబడియున్నారు. "...వల్లభరణవిక్రాన్త" యను వాక్యము "పృథివీవల్లభరణవిక్రాన్త" యని యుండవలయును. "పృథివీవల్లభరణవిక్రాన్త" యనునది మంగళేశ్వరునిబిరుదు. సామంతప్రభు

1. I. A., XL, p. 20. 2. I. A., VII, 161. 3. Ibid. 4. I. A., VII, 248-9.

వులు దమ యేలికలనామములను ధరించుట ప్రసిద్ధమైన విషయము. కావున, కియూరదాన పత్రములోని చళుక్యబుద్ధరాజు మంగళేశ్వరుని భృత్యుడు. స్వామిరాజునకును, కియూరచాళుక్యులకును గల సంబంధ మెట్టిదైనను ఒక్క విషయము నిశ్చయముగ దెలియుచున్నది. చళుక్యవంశమునకు మంగళేశ్వరుని కాలమున ననేకశాఖ లుండెను. కొంతవఱకు శాఖాన్తర వైరము లుండెను. ఇవి నిర్వివాదాంశములు.

ఇట్లు రాష్ట్రముపై నెత్తివచ్చిన శత్రువుల నెదుర్కొని మంగళేశ్వరుడు వారితో యుద్ధము చేసెను. ఈయుద్ధమున స్వామిరాజు హతుడై వీరస్వర్గమునకు బోయెను. బుద్ధుడు పరాజితుడై చేయునది లేక వెన్నిచ్చి పారిపోయెను.[1]

అట్లు పారిపోయిన బుద్ధభూపాలుని విడువక, వెన్నంటి తరుముచు, గొప్ప అశ్వసేనతో[2] మంగళేశ్వరుడు కళత్సురులరాష్ట్రమును ప్రవేశించెను. బుద్ధు డాతని నెదుర్కొని మరల జితుడు కాగా, అతని ధనమంతయు మంగళేశ్వరునికి హస్తగత మాయెను.

ఈవిషయమును గూర్చి మహాకూటశాసనమున నిట్లు చెప్పుకొనియున్నాడు:

“పను త్తరాదిగ్విజయకృత బుద్ధి బుద్ధనృప మవి జిత్య తస్య వసు మశేష ముపగృహ్య”[3]

ఇత్యాది.

ఈవిషయమునే రవికీర్తి మిక్కిలి సొంపుగ వర్ణించియున్నాడు.—

“స్ఫురన్మయూఖై రసిదీపికాశతై
ర్వ్యుదస్య మాతఙ్గతమిస్రసఞ్చయమ్,
అవాప్తవా న్యో రణరంగమందిరే
కటచ్చురి శ్రీలలనా పరిగ్రహమ్.”[4]

మఱియు,

“రాజస్త్రీణాం హతపతి రభూ ద్యశ్చ కాళచ్చు రీణాం”[5]

అనుపవ్వూరశాసనవాక్యమువల్ల పైవిషయము స్థిరపడుచున్నది.

కాళచ్చురి రాజులకు కొంకణదేశములోని యుత్తరభాగమును, పశ్చిమసముద్రాంతర్గతములగు ద్వీపములును కైవస మయియుండెను. ఈ ద్వీపములను జయింపక కొంకణముపై నధికారము నిలుపుకొనుట దుస్తరమగుటచేత, మంగళేశ్వరుడు తన నావికాదళముతో వానిని ముట్టడించెను. ఈద్వీపములలో ముఖ్యమైనది రేవతి. ఆతడు నావలచే నిర్మింపబడిన సేతువుపై సముద్రమును దాటి రేవతిం జేరెను. పట్టణము సులభసాధ్యముగ స్వాధీనము గాదాయెను. చాళుక్య నావికాదళము ముట్టడించి కొంతకాలమునకుదానిని లోబరచుకొనెను.[6]

రేవతీద్వీపము కొంకణతీరమం దీకాలమున ముఖ్యస్థానముగ నున్నట్లు గన్పించు చున్నది. ఇది చళుక్యరాజులకు లోబడిన రాష్ట్రపాల

1 I. A., VII, p. 161. 2. E. I., VI, p. 1. 3. I. A., XIX, p. 18.
4. E. I., VI, p. 1. 5. I. A., VIII, p. 10. 6. E. I., VI, p. 1. & I. A., VIII, p. 10.

కుని కొకనికి రాజధాని యాయెను. గోవా శాసనదాతయగు ధ్రువరాజ ఇంద్రవర్మ తనదానశాసనమున దన్నుగూర్చి యిట్లు చెప్పకొనియున్నాడు.—

"శ్రీరాజ్యశక్తి స్వాపక్షితేన శ్రీపృథివీవల్లభ మహారాజానుజ్ఞాతేన విషయచతుష్టయాధిపతినా"

ఇత్యాది.

ఇందువల్ల మంగళేశ్వరుడు కొంకణ దేశమును, తత్సమీపసముద్రాంతర ద్వీపములను జయించుటయే కాక, వానిని చళుక్యరాజ్యమునందు గల్పుకొనె నని తెలియుచున్నది.

తదనంతరము ఉత్తర దేశముపై దాడి వెడలి భాగీరథీకూలమున కీర్తిజయ స్తంభమును స్థాపించుట కుద్యమించి మొదట ధర్మజయ స్తంభమును నెలకొల్పుట మేలని చింతించితి నని మహాకూట శాసనమున మంగళేశుడు వచించియున్నాడు.[1] ఈదిగ్విజయము నడిచెనో లేదో తెలియదు.

మంగళేశునిచే నోడింపబడిన బుద్ధరాజు రెండవపులకేశి రాజ్యారంభకాలమున జీవితుడైయున్నట్లు సరస్వతీశాసనమువల్ల[2] దెలియుచున్నది. కళత్సురిరాజ్యమంతరించలేదు. అందలి రాష్ట్రములను కొన్నింటిని చళుక్యులు స్వాధీనపఱుచుకొన్నను రాజ్యము సంపూర్ణముగ నశించలేదు. క్రీ. శ. ౬౧౦ లో నిచ్చిన సరస్వతీశాసనమున నతడు తన్నిట్లు పొగడుకొనియున్నాడు.—

"ప్రబలరిపు బలోన్మాథనదర్ప విధన ప్రధ్వంస హేతుః"

మఱియు,

"రాజసామంత భోగికవిషయపతి రాష్ట్రగ్రామ మహత్తరాధికారికాదీన్ సమాజ్ఞాపయతి."

ఇందుమూలమున కళత్సురిరాజ్యవైభవము కొంతమట్టుకు దెలియుచున్నది.

మంగళేశ్వరుడు శత్రువులను నిర్జించి సుఖముగ చిరకాలము రాజ్యము చేసెను. అయితే, రాజ్యాంత్యకాలమున నాతని కొకప్రబలమైన శత్రువుతో పోరాటము సంభవించెను. రాజకుటుంబమునం దంతఃకలహము లుత్పన్నములాయెను. మొదటి కీర్తివర్మకు ముగ్గురో నలుగురో పుత్రు లుండిరనియు, అం దగ్రజుని పేరు పులకేశియనియు ఇంతకుపూర్వమే వచించియున్నాను. పులకేశి పెద్దవాడై నిర్వాహకుడై యుండెను. తనపినతండ్రి మరణానంతరము రాజ్యము తన దేయని యాతడు దలపోయుచుండెను. కావుననే తన్ను యౌవరాజ్యమునకు పట్టాభిషిక్తుని జేయవలయునని కోరెను. అసూయచే మంగళేశ్వరు డందు [illegible] దనపుత్రునికే రాజ్యము నొసగ దలంచి, పులకేశిని రాజ్యమును వెడలనడిచెను. అట్లు దేశభ్రష్టుడై, పులకేశి యన్యదేశముల సంచరించుచు, స్వబుద్ధిబలముచేత నన్యరాజుల సహాయము నార్జించి తనపినతండ్రిపై దండువెడలెను. మంగళేశునకు పులకేశితో యుద్ధము కొంతకాలమువఱకు నడిచెను. ఒకఘోరసమ

1. I. A., X1X, p. 18.

2. E. I., VI, 294.

రమున మంగళేశ్వరుడు వధింపబడెను.[1] మంగళేశుని మరణము శ. ౬౧౦ నందు జరిగియుండ వలయునని చరిత్రకారు లూహించుచున్నారు. అంతటితో యుద్ధము సమాప్తమాయెను. రెండవపులకేశి బాదామిపట్టణమున రాజ్యాభిషిక్తు డాయెను.

మంగళేశ్వరుని మతము

ఇతడు వైదికమతాభిమాని యగు వైష్ణవుడు.

"అగ్నిష్టో మాగ్నిచయన వాజపేయ పౌండరీక బహుసువర్ణాశ్వమేధావభృథస్నానపవిత్రీకృత శరీరస్య చళుక్యానాం వంశే"

అను బాదామి గుహాశాసనము[2] లోని వాక్యమాతని వైదికమతాభిమానమును దెల్పుచున్నది. ఇతనితండ్రి యగు మొదటి పులకేశియు నీపై జెప్పినయజ్ఞముల నన్నిటిని జేసినట్లు శాసనములు పల్కుచున్నవి![3] నేరూరుశాసనములో మొదటిపులకేశి పైయజ్ఞముల నన్నిం…ంచి, మహాకూటశాసనములో కీర్తివర్మ "బహుసువర్ణాగ్నిష్టోమ"ములను జేసినట్లువర్ణింపబడియున్నది. దీనినిబట్టి చూడగా మంగళేశ్వరుడు యజ్ఞములను చేయనట్లు తోచుచున్నది. చేయకున్నను తా నట్టిగొప్పవారి వంశమున బుట్టితినని విశేషముగ జెప్పుకొనుటచే నతనికి వైదికక్రియలయందు గొప్పగౌరవము గలదనూహ పొడముచున్నది.

మఱియు నేరూరుశాసనములో దాను "పరమభాగవతుడ" నని చెప్పుకొనుటయేకాక "కార్తికద్వాదశ్యాం కృతోపవాసే నార్చితవిష్ణునా" యని వచించియుండుటవల్ల నాతడు వైష్ణవు డనియును, ఏకాదశీవ్రతము ననుష్ఠించువా డనియును దెలియుచున్నది. "పరమభాగవతో లయనే మహావిష్ణుగృహం కృత్వా" యనుబాదామిగుహాశాసనములోని వాక్యము గూడ నాతని వైష్ణవమతాభిమానమును జాటుచున్నది. ఇతనికి బాలకృష్ణునియందభిమానము మెండు. పైజెప్పిన బాదామివిష్ణ్వాలయమునందు శ్రీకృష్ణభగవానుని బాలక్రీడలన్నియు ప్రతిమారూపమున జెక్కబడి యున్నవి. ఇంతేకాక మహాకూటశాసనమున దనతండ్రిని వసుదేవునితోడను, తల్లులను రోహిణీదేవకులతోడను, అన్నను బలరామునితోడను, తన్ను కృష్ణునితోడను బోల్చుకొనుటయు నతడు శ్రీకృష్ణునిభక్తు డనియు, వైష్ణవు డనియును దెలియజేయుచున్నది. అయితే, 'శివ' శబ్దోచ్చారణమాత్రమున చెవులను మూసికొను వీరవైష్ణవుడు గాడు. ఏలన, మకుటేశ్వరనాథునికి గొన్నిగ్రామముల నిచ్చినట్లతని మహాకూటశాసనమువల్ల దెలియుచున్నది. కావున, విష్ణువే ఆదిదేవుడని నమ్మకము గలవాడయ్యు, పరమశివునియం దనాదరణబుద్ధి లేక, ఆదేవుని గూడ నీత డర్చించుచుండె నని గ్రహింపవలసి యున్నది.

1. E. I., VI, p. 1.
2. I- A., III, 305.
3. I. A., VII. 161.

౧


లతాంతమును ముద్దిడినాఁడవేమొ - రేకులఁ గెమ్మోవి రేఖ దోఁచెడిని!
తనివార నీలీవఁ దట్టితివేమొ, - చివురులోఁ గెంగేలు చెల్వు దోఁచెడిని!
రేవెల్గు నిటఁ బల్కరించితివేమొ - వెన్నెల నీనవ్వు వెల్గు దోఁచెడిని!
తెరలు నీగాలిసందిటఁ జేర్చితేమొ - తరఁగలఁ బద్మగంధమ్ము దోఁచెడిని!
మదకోకిలమ్ముతో మాటాడితేమొ - పలుకులో లలిత భావాలు దోఁచెడిని!
గానాన నీగుట్టుఁ గరఁగించితేమొ, - సెలయేట నీపాట చెల్వు దోఁచెడిని!
జగమెల్ల నీదువాత్సల్యంపుజాడ - లెడనెడఁ దోతెంచి యింపు గూర్చెడిని!
యెం దున్నావో యీశ, నే నెఱుఁగ! - కన్ను లుండియు నిన్నుఁ గాంచ లేనేమొ!
నీ వేణు మంజుల నినదమ్ముఁ దాటి - నీకర్ణయుగళమ్ము నెటఁ జేరుదాఁక
గొం తెత్తి నేఁ బాడికొను బత్తిపాట - విన కెందుఁబోదు వేణుగోపాల!

౨

తరుణార్క రాగానఁ దడి యూరలేదు - చిత్రించు నీదు కుంచియు గానరాదు!
కుసుమమ్ములోన రంగుల నిండు లేదు - నీకూర్చికొన్న వన్నెలు గానరావు!
కడఁ బ్రాఁకుతీవ వక్రత దీరలేదు - సరిచేయు నీ వ్రేలిజాడ కన్పడదు!
మలసెడు నీసందెమసక పోలేదు - లీల నీతుడుచుపీలిక గానరాదు!
ఇంతలో మఱపించి యెందుఁ బోయితివి? - ఈవిశ్వమందు ని న్నెందు శోధింతు?
నీవిశ్వమందు ని న్నెటు పట్టుకొందు? - కొనకొని నీవు దాఁగుడుమూఁత లాడ
నినుఁ గానకే నిట్లు నిలువఁగాఁ జాల!


* * * * * *

నీవేణుమంజుల నినదమ్ము దాఁటి - నీకర్ణయుగళమ్ము నెటఁ జేరుదాఁక
గొం తెత్తి నేఁబాడకొను బత్తిపాట - విన కెందుఁ బోదువో వేణుగోపాల!




౧. మోహెంజోదారోలోని ప్రధాన దేవాలయముయొక్క కొలనిప్రక్కనున్న వీథి

కొలనిలోనికి పోవుమార్గము నిందు ఎడమప్రక్క గాంచనగును.



౬. హారప్పలో దొరకిన రాగిపాత్రమున నుండిన వివిధములగు నాయుధములు



౫. ఒమ్మగ సొమ్ములు దాల్చిన ఒకకొమ్మ మంటిబొమ్మ

ఈ బొమ్మ దిగంబరముగ నున్నది. ఇట్లు సొమ్ములు నిండుగ పెట్టుకొనియున్నట్లు చిత్రింపబడుట ఆకాలమునగూడ నాడువారికి నగలపైగల యత్యాసక్తికి నిదర్శనము.

3

మందపవనోర్మికా మాలికావితతి-స్పందించెడు పిల్లనవ్వనిలోన
నీవేణురవము విన్పించిన ట్లయ్యె! - కలకలాన్విత విహంగమ కూజితాల
గలగల వోవు సంగతులలోఁ దేలి - సిగజ్జెల సడి విన్పించిన ట్లయ్యె!
సాంద్రవల్లీ నికుంజంపు నీడలను - మసలు గాటంపు శ్యామల కాంతిలోన
నీమేని తళ్కు- గన్పించిన ట్లయ్యె! - దళిత కుందగుళుచ్ఛ ధావళ్యముల
పెనఁగొన్న యానూత్న విభవకాంతులను-నీనవ్వు వెలుఁగు గన్పించిన ట్లయ్యె!
ఏ తెరలోననో యింతలో డాఁగి-మురిపింతువే నన్ను మోహనాకార?
నా కంద రాక యెన్నాళ్లు డాఁ గెదవు? - నీవేణుమంజుల నినదమ్ము దాఁటి
నీకర్ణయుగళమ్ము నెటఁ జేరుదాఁక -గొంతెత్తి నేఁ బాడికొనుబత్తిపాట
విన కెందుఁబోదువో వేణుగోపాల!

౪

వలపుకోరికల క్రోవలు దీర్చినట్లు-రాధికా తారహారములలోఁ జిక్కి-
మురియు నీ చల్లని మురళీరవమ్ము!-వెల లేని రత్నదీపిక లిడ్డమాడ్కి-
పద్మాక్షవీక్షణాంచలముల న్నిల్పి-వెలుఁగు నీ భాసుర వేణుగానమ్ము;
నవవసంతాగమానందంబువోలెఁ-బ్రకృతి సౌందర్యసంపదలోనఁ గలసి
లలిఁ బారు నీదు పిల్లనగ్రోవిపాట!-నీపాట విన రాని నెలవులే లేవు!
తన్మయతఁగని చైతన్యంబు వాసి-జగ మెల్ల నిద్రించుసమయమ్ములోన
మేల్కొని నే లేచి మేలుసంగతుల-నీవేణుమంజులనినదమ్ము దాఁటి
నీకర్ణయుగళమ్ము నెటఁ జేరుదాఁక-గొంతెత్తి తగఁ బాడికొనుబత్తిపాట
విన కెందుఁ బోదువో వేణుగోపాల!

—— ——

నాటకకళ-స్త్రీపాత్రములు స్త్రీలే ధరింపవలయునా?

[రసపాయి]

ఆధునికనాటక ప్రదర్శనములలో నిక స్త్రీలే స్త్రీపాత్రముల ధరింపవలయునట. పురుషుడు స్త్రీపాత్ర మభినయింపరాదా? అభినయింపవచ్చును. (అభినయింపకుండుట మేలు.) స్త్రీకంఠసామాన్యమును మాధుర్యాదిగుణములు పురుషుని కుత్తుక కోసినను కావరావు. వేషమునకు తగు కంఠమాధుర్యము, కంఠమునకు తగు వేషమును కుదిరినచో పురుషపుంగవులచే నభినయింప చేయవచ్చును. "పురుషుడు స్త్రీవేషమును ధరించిన జూడరాదు," అను పెద్దల నియమమునందు విశేషతత్త్వము కలదు. స్వబుద్ధి నాలోచించినను స్త్రీలే స్త్రీపాత్రముల నభినయింపవలసి యుండును. స్త్రీ పురుషపాత్ర మభినయించుచో నెంతగా ప్రయత్నించినను రూపగాంభీర్యమునందును, వాక్సంపత్తియందును, నడవైఖరిలోను, హావభావములయందును ఎంత మెత్తవడునో, పురుషుడును స్త్రీపాత్ర మభినయించుపట్ల పైవిషయములలో నంతలోటుగా నుండును. ప్రకృతి సిద్ధముగా నుండును. కావున భగవంతుని సృష్టిలోనే స్త్రీవ్యక్తి వేరుగను, పురుషవ్యక్తి వేరుగను కల్పింపబడినది. శరీర మాద్యంతము దాచబడినను ఒకపాదముగాని, తుదకొక చేతివ్రేలుగాని చూచి, యది స్త్రీవిగ్రహమో, పురుషవిగ్రహమో చెప్పవచ్చును. విగ్రహము కనబడకున్నను పలుకునుబట్టి స్త్రీయో, పురుషుడో చెప్పవచ్చును. అట్టియెడ నింకవిగ్రహమును మాఱ్చుటగా దలకొక 'విగ్గను', మొలకొక 'చీరను' దవిల్చి రంగమధ్యమున నిల్పి మాటలాడించునపు డన్యథా భావింప నెట్లగును? జ్ఞానస్థానమున భ్రాంతి కలుగదుకదా? ఇందులకయ్యే నాట్యవేదమును భూలోకమున కవతరింపజేసిన భరతాచార్యులును "నాయకం రక్షేంద్రస్తు నాయికాంతః సరస్వతీ" అని యొకచో ప్రశంసించిరి. ఇట 'నాయికాం' అనుదానికి నాయికావేషధారి యగువానిని అని యర్థము చెప్పినను మఱొకవిధమున వ్యాఖ్యానము చేయ వీలౌసంగని పెన్నిదోషా యున్నవి. మఱొకచోట "పురుషై ర్బహుభి ర్వ్యక్తమల్పస్త్రీకం తథైవచ" అని వ్రాసియున్నారు. నాటకముల విభాగించునప్పుడే పురుషులచే నాడబడు నాటకములనియు, స్త్రీలచే నాడబడు నాటకములనియు, స్త్రీలచేతను, పురుషులచేతను నాడబడు నాటకములనియు నియమించియున్నారు. వాటిని భాణము లందురు. అందు శృంగారమును స్త్రీలచేతనే యభినయింప జేసియున్నారు. యుద్ధములు, ఆర్భాటములు, హాస్యలు గల నాటకములను పురుషులే ఆడవలయునని శాసించినారు. ఇంకొకనిదర్శనము స్త్రీలే స్త్రీపాత్రములు ధరించుచుండిరనుటకు: నాటకములనే మూడువిధములుగ విభజించియున్నారుకదా? అనురూప, విరూప, రూపానురూపములని. అందు అనురూపనాటకములలో పురుషులు పురుషపాత్రములను, స్త్రీలు స్త్రీపాత్రములను ధరింతురు. విరూపనాటకములలో చిఱుతప్రాయమువారు వృద్ధులవేషములను, వృద్ధులు యువకుల వేషములను వేయుదురు. రూపానురూప నాటకములలో స్త్రీభూమికలను పురుషులే ధరించునట్లు తీర్మానించియున్నారు. నీతిగల నటుడెవ్వడును తానుగా స్త్రీకి స్త్రీవేషధారణమందు సహాయపడరాదని శాసించియున్నారు. దీనిచే మనము నిర్ధారణముచేయవలసిన దేమనగా, స్త్రీలే స్త్రీపాత్రములను పూర్వకాలమందు ధరించుచుండిరని స్థిరపఱుపవచ్చును. ఇట్టి సంఘములకు అనేక కట్టుదిట్టములను నియమించిరి. అట్టి సమాజమున బహుసంఖ్యాకులు పురుషులును, అల్పసంఖ్యాకులు స్త్రీలును నుండవలయునని వారినియమము. నాయికాపాత్రము తప్పక స్త్రీచేతనే యభినయింపబడవలయునట! ఇందులకు తార్కాణముగ "రూపగుణశీలయౌవనసువర్ణమాధుర్యశక్తిసంపన్నా, విశదా స్నిగ్ధా మధురా పేశలవచనాభిరక్తకం

శీలః రూపోగార్యయుతా మకృత్తి తాలయతాలజ్ఞా రక్తిస్తు సంయుక్తా,ఏవం విధగుణయుక్తా కర్తవ్యా నాయికాతజ్ఞైః."

ఇన్ని గుణములుగల స్త్రీయే నాయికగా చేయబడవలయును. ఈసిద్ధాంతమునే బలపఱచుచు నందికేశ్వరుఁడును తన యభినయశాస్త్రమున నాయికాగుణవర్ణన సందర్భమున:— "నాతిస్థూలా నాతికృశా నాత్యుచ్చా నాతివామనా" అని తెల్పెను. పైజెప్పినవన్నియు కేవలము శాసింపబడి యుపేక్షింపబడినవి కావు. భరతఖండమున నేనాఁడు నాటకములు పుట్టినవో నాటినుండియే యివి వాడుకలో నున్నవి. మహాకవి కాళిదాసు తనవిక్రమోర్వశీయనాటకమున దేవలోకమున జరిగిన లక్ష్మీస్వయంవరనాటకములో నూర్వశి లక్ష్మీపాత్రము నభినయించినట్లు చెప్పియున్నాడు. ఉత్తరరామచరిత్రమున నంతర్నాటకమునుగూర్చి అది అప్సరసలచే ప్రయోగింపబడినట్లు భవభూతియు వ్రాసియున్నాడు. వీనినిబట్టి చూడ తెలుపుగా స్త్రీపాత్రములు స్త్రీలచేతనే యభినయింపబడుచుండినట్లు తేలుచున్నది. వీటినెల్ల యోచించి, "నాట్యకళావిశారద" బిరుదాంచితులగు బళ్లారివాస్తవ్యులు శ్రీ తాడిపత్రి రాఘవాచారిగారు ఒకసందర్భమున నుపన్యసించుచు, "స్త్రీలే స్త్రీవేషములను ధరించుట ఉచితము. ఆయుద్దేశ్యముతో మేము మా [illegible] అమెచ్చూరు సమాజమున కొంతమంది స్త్రీలను చేర్చుకొనియున్నాము. పలువురు ఈవిషయమై మమ్ముల నాక్షేపించుచున్నారు. అవతారపురుషులే సామాన్యప్రజల యాక్షేపణలకు గుఱియై యుండిరి. కావున మేము మాఆదర్శమునే ప్రధానముగ గ్రైకొనియున్నాము. ఇతరులనిందాప్రశంసలతో మాకు పనిలేదు" అని దృఢముగా వక్కాణించి, ఆనరబులు శ్రీ వి.వి. శ్రీనివాసయ్యంగారిచే నాంగ్లమున రచింపబడిన "సర్ జన్ జెనరల్" అను ప్రహసనమున నిరువురు స్త్రీపాత్రలను స్త్రీలచేతనే యభినయింపజేసిరి. ఆప్రహసనమును వీక్షించిన ప్రేక్షకులకు 'స్త్రీలే స్త్రీపాత్రములు వహించిన నెంత రమ్యముగా నుండును!' అని తోచినది. శ్రీ ఆచార్యులవారు నాటకకళయందు సంస్కరణాభిలాష గలవారై పురుషులతోపాటు స్త్రీలును నాటకకళయందు పాల్గొని కళను సముద్ధరింపవలెనని తెల్పుటయే కాక, నిదర్శనమునుగూడ ప్రదర్శింపజేసిరి. పాశ్చాత్యదేశములందు పురుషులతోపాటు స్త్రీలు సహితము నాటకఖేలనమున పాల్గొనవచ్చును. అది వారి దేశాచారమునకు విరుద్ధముగాదు. కాని మనదేశమున రంగస్థలసంస్కరణము ప్రారంభదశలో నున్న యిత్తరుణమున స్త్రీలు సహితము పురుషులతో గలసి నాటకమాడుటకు ఒప్పుకొనవలయుననుట కొందఱికి రుచింపకపోవచ్చును. క్షణక్షణము కాలచక్రము మారుచుండునుగదా! అని కులాంగనలను పురుషులతోపాటు నాటకములయందు స్త్రీపాత్రములను ధరించునట్లు చేయుట శుభసూచకమా? పాఠక మహాశయులే నిర్ణయింతురుగాక.

చెవిటిమల్లయ్య పెళ్లి

బసవరాజు అప్పారావు గారు

హృదయమా! సంద్రమునకన్న పదిపదింత-లతివిశాలవు గమ్మ! దేవాధిదేవు
డగు మహాదేవు కరుణామృతంపు వాహి-నులను నీలోన కలుపుకోవలెను గాదె!

ఇది మహాదేవు సామ్రాజ్య, మిచట నీకు-నీతిబాధల భయ మించుకేని లేదు;
సకల శుభములు నొదవు నిస్సంశయమ్ము-శివుని పే రశుభాలకు చెంపపెట్టు.

పవను డనుకూలుడో; దప్పి వాపికొనగ-కొండవాగులలో నీరు గ్రోలి తనివిని,
నిటు నటులు చూడకే కాలు దిటముగాను-మెట్లపై నూని పైకెక్కు-, మృదులగాత్రి.

హరహరా, శంకరా, మల్లికార్జునుడ! చేదుకో, చెవిటిమల్లయ్య, చేదుకొమ్మ
టంచు నుత్సాహమున పైకి నరుగుచుండ్రి-తోడి యాత్రికు లరుగోన, తోయజాక్షి.

మూట నెత్తిని బెట్టు కామూడు కాళ్ల-ముసలిదే కఱ్ఱ బుచ్చుకు మోహరించి
యెక్కు-చుండగ చెప్పెడి దేటికలదు-పడుచుదంపతులము భయంపడగ దగునె?

పూలపాన్పులు పరచిన నేలనైన-కాలు పెట్టిన తోడనే కందిపోవు
నవ్య నవనీతగాత్రి, నీ దివ్యమైన-భక్తియే యూతగా గొని పైకి జనుము!

పెళ్లి వేడుక జూచిపో బిలిచె నన్ను-చెవిటిమల్లయ్య మాదె పైచేయి సుమ్ము!
పెళ్లి కూతురు భ్రమరాంబ పిలిచె నంచు-పెంకెతన మేలనే ఆడపెళ్లి దాన!

ఈమహాగహనాంతర సీమలోన-నీవు శ్రీగిరి భ్రమరాంబ వేను, మల్లి
కార్జునుడ, యాత్రికుల్ ప్రమథాదు లంచు-సరస మాడుకొనుచు పైకి జంద, మబల.

నా దాహమునకు మీ పానీయము

దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు

ఈ క్రింది వ్యాసమును మేస్టరువిలియము, ఇ. జాన్సను 'ఇండియన్ సోషలు రిఫార్మరు'పత్రికలో ప్రచురించెను:

"నేను దప్పిక గొనియుండ నీవు దాహము నిచ్చితివి." డబ్లిను నగరమునందలి యొక దేవాలయపు గాజుకిటికీలో నీవాక్యము చిత్రముగ నల్లికగా చెక్కబడియున్నది. ప్రపంచమందలి సారాయి వర్తక కుటుంబములలో గొప్పదియగు గైలసుకుటుంబమువారొక డాకిటికీని సమర్పించెను. మధుపాననిషేధబోధనసంపర్కదోషములేని సామాన్యడబ్లిను నగరనివాసికది చక్కని ప్రకటనము. అట్టివాని కది హాస్యాస్పదముకాదు. ప్రపంచమున సారాయి తయారుచేయువారిలో ప్రతివాడును సామాన్యముగా క్రైస్తవుడై యుండుటవలన నావాక్యము నెట్లు నవ్వు పుట్టింపగల్గును?

అచిరకాలముక్రిందట నేను ఢిల్లీలో నాస్నేహితుడైన యొక మహమ్మదీయ న్యాయవాదితో సంభాషించుచుంటిని. ఆతడు మధుపానమునకు ప్రబలవిరోధి మహమ్మదుబోధనలయందు విశ్వాసముగలవాడు. "ఇస్లాముచలెనే క్రైస్తవమతముకూడ పరిపూర్ణనిషేధవాదికమతమయ్యేనేని ప్రపంచమునం దెట్టి ఘనకార్యములు నిర్వహింపసాధ్యమగునోకదా?" ప్రపంచమందలి క్రైస్తవజాతులలో మిన్నయగు నమెరికా సారావర్తకమును శాస్త్రసామ్యము గావించెనని నే నంటిని. "అవును. మానిషేధశాసనము క్రీస్తుని సంసర్గక్రియాసందర్భమున మద్యద్రవ్యముల త్రాగుట కేర్పాటు చేసియున్నది" అని పల్కెను. దీనితో నాగొంతుకలో రాయి పడెను. సమాధాన మూహింపజాలనైతిని.

ఈజిప్టు మధుపాననిషేధసంఘాధ్యక్షుడగు అహమ్మదుగాఘోషు అను నామహమ్మదీయ స్నేహితుని కొన్ని వారములక్రిందట అలెగ్జాండ్రియా నగరమున నాతని యింటికడ కలిసికొనుట సంభవించెను. ఒకనాటి సూర్యాస్తమయ సమయమున నాతనితోటలో సగము తయారుకనీళ్ల నుత్రాగి గిన్నెను క్రింద నుంచెను. 'ఒక్కనిముష. మాగుము నమాజునకిది సమయము' అని చెప్పుచు బట్టను పరచి సాయంకాలపు నమాజు జరిగించెను. నేను నిరీక్షించుచుంటిని. పిమ్మట సంభాషణాసందర్భమున అమెరికా క్రైస్తవదేశమంటిని. "అమెరికా యిపుడు క్రైస్తవదేశము కాదు. అది మహమ్మదీయమాయె"నని యాతడు మెఱుపువేగమున ప్రత్యాక్షేపము చెప్పెను. "అదెట్లు"ని నేనంతట ప్రశ్నించితిని దాని నాతడీక్రింది రీతిని సమర్థించెను. "క్రైస్తవమహమ్మదీయ మతములకు ముఖ్యమగు భేదము మధుపానాభిరతిపట్లనే యున్నది. మన మొక్కదేవునే యారాధించుచున్నాము. మనమిరువురము క్రీస్తును ప్రవక్తలను ఘనముగ గౌరవింతుము. మన నైతిక సిద్ధాంతములు ప్రధానాంశములందు సామాన్యములు. మన రెండుమతములకును ముఖ్యభేదాంశమగు సారాయమునుగూర్చి అమెరికావారు మహమ్మదీయసిద్ధాంతము నవలంబించి భేదమును తొలగించిరి. కావున అమెరికా మహమ్మదీయదేశ మాయె" నుమ్మ. వాదము చేయుటకన్న దీనికి తగు సమాధానము నాకు స్ఫురింపనందున మిన్నకుంటిని. మహమ్మదుకన్న మానవజాతికి మధుపాన విముఖత బోధించి కృతకృత్యుడైనవాడు ప్రపంచచరిత్రమునం దక్కనవాడు వేరొకడు లేడు. మనము ప్రగల్భములు కొట్టవచ్చును; ఉత్సాహముతో నుపన్యసింపవచ్చును; గంభీరముగా వాదింపవచ్చును కాని పైవిషయము నిర్వివాదాంశము. ఇంతవరకును, మరియు నిప్పటికిని ప్రపంచమందు క్రైస్తవజాతులే అవమానకరమగు సారావ్యాపారమునకు దుర్గములైయున్నవను నసహ్యవిషయమును క్రైస్తవులమగు మనము దాటివేయ యత్నించుట నిష్ప్రయోజనము.

ప్రపంచమునందు సారావ్యాపారము ప్రబలముగనున్న ప్రతిజాతియందును క్రైస్తవజాతి తప్పక కానబడుచుండును. అట్టి క్రైస్తవము ప్రభుత్వాదరణమతమై

యున్నది. మద్యపానవిముఖులైన ప్రజలపైన మద్యపానమును ప్రవేశపెట్టుచున్న జాతి క్రైస్తవజాతియే. నాగరకత విషయమున "బాల్యావస్థ"యందున్న జాతుల పరిపాలనము నప్పగించిన (League of Nations)లీగుఆఫ్ నేషన్సు వారాయధికారములను క్రైస్తవాధికారమునకే అప్పగించిరి. అట్లు తమపాలనమునకు లోబడిన ప్రజలయాక్షేపణమును నిరాకరించి మధుపాన వ్యాపారమును వారిలాభము లక్ష్యముగా నుంచుకొని వ్యవహరించుచున్నారు. సంపూర్ణమధుపానవిముఖులైన మతముల ప్రజలు ప్రపంచమున 70,00,00,000 డెబ్బదికోట్లు. వీరిలో 80,00,00,000 ముసల్మానులు, 21,50,00,000 హిందువులు. 1,50,00,000 బౌద్ధులు. మిగతవారు సిక్కులు మొదలగువారు. ఇట్టివారినడుమ నౌకలతోను ఫిరంగులతోను క్రైస్తవజాతులు చొరబడి మధుపానమును నేర్పి ఆయభ్యాసమును ప్రోత్సాహపఱచుటకు సర్వవిధప్రయత్నములను చేయుచున్నారు. అట్టి జాతులవారినిజయించి ప్రపంచమన్ని మూలలను సారావ్యాపారమును నెలకొల్పి అది క్రైస్తవనాగరకతయొక్క విజయమనియూహింపుదురు.

తురుష్కవిధ్వంసనభంజనములకొరకును, వారిపై విజయములకును ఆశీర్తిపుట్టగలిగినంత వందనములు దేవునకర్పించువారు టర్కీవిషయము తలపెట్టి రేమి చూడగల్గుచున్నారు? నాల్గుసంవత్సరముల క్రిందట టర్కీస్వాతంత్ర్యమును బడయగానే మధుపాన నిషేధశాసనము గావించిరి. తమపాలనము క్రిందనున్న టర్కీభాగములో దానిని వెంటనే అమలులోనికిచ్చిరి. ఫ్రెంచివారు వెడలుటతోడనే సైలిషియాలోను, గ్రీకులు వెడలిపోవుటతోడనే స్మర్నాలోను, మిత్రమండలి సైన్యములు, బాస్ఫరసు జలసంధి వదలుటతోడనే, కాన్‌స్టాంటినోపిలునగరమందు నాశాసనము వ్యాప్తమయ్యెను. అంతట టర్కీకి ప్రమాదమాపాదిల్లెను. టర్కీవారి బహిరంగఋణమును కొంతవరకు నితర క్రైస్తవప్రభుత్వములు ట్రస్టీలుగా వ్యవహరించుచున్నారు. టర్కీదేశపుసారాయపురాబడి యీట్రస్టీలకు హామీగా నుంచబడెను. దానిమూలమున నీదేశాధికారులు ఒత్తిడిగలిగించుటవలన మధుపానవ్యాపారమును పునఃప్రతిష్ఠ చేయవలసివచ్చెను. ఐనను అప్పటినుండియు తమబహిరంగఋణవిమోచనమునకు నితరమార్గముల నాలోచించి మధుపాననిషేధశాసనమును మరల నమలులో పెట్టుటకు టర్కీవారు ప్రయత్నించుచున్నారు.

ఇక నీజిప్టుసంగతి దలపోయుదము. విదేశప్రభుత్వము క్రిందనున్న ప్రజలకు సాధ్యమైనంతవరకు నీజిప్టు సారాశాలలు లేని దేశమని చెప్పవచ్చును. క్రైస్తవబ్రిటనుదేశమే అచట త్రాగుడును ప్రతిష్ఠాపన చేసి వృద్ధిపొందించెను. దానివలననే కీర్తిశేషుడైన జగ్లులు పాచా కూడ మొదట త్రాగుబోతులవాటుపడి కడపట నీటిబండితో సంతుష్టుడై తనయంత్యదశవరకు నిషేధముకొరకు పాటుబడెను. అలెగ్జాండ్రియా, కైరో, పోర్టుసయ్యాదు, సూయజు పట్టణములందు క్రైస్తవనివాసప్రదేశములలోని దుకాణములకు పాతలైసెన్సులను నిలవబెట్టుటకు తప్ప యీజిప్టులో నెచ్చటను క్రొత్తసారాలైసెన్సులను జారీచేయుటకు ప్రాతిపదిని నిలుపుటకుగాని యీజిప్షియను ప్రభుత్వము వారు నాలుగేండ్లనుండి జరిగించుట మానివేసిరి. దీనిమూలమున సగము లైసెన్సు లిదివరకే రద్దుపడెను. పైనాలుగు మ్యునిసిపలు పట్టణములలో ప్రసిద్ధములైన క్రైస్తవనివాసప్రదేశములందు తప్ప యీజిప్టులో సారాలైసెన్సులుండవు. విదేశప్రభుత్వము వారితో గావింపబడిన యొడంబడికల షరతుల ననుసరించి తమవ్యాపారములకు భంగముండదని సారావర్తకులు తలపోయుచున్నను పైన చెప్పిన క్రైస్తవస్వాతంత్ర్యములను జీకొనుటకుముసల్మానులు సంసిద్ధులగుచున్నారు. పాలస్తీనానగరమున టర్కీషుప్రభుత్వమున్న కాలమునందు "క్రైస్తవయాత్రికుల ఉపయోగముకొరకు" 25 సారాలైసెన్సు లుండెడివి. ఆదేశము బ్రిటిషువారి పరిపాలనము క్రిందకు వచ్చినవెనుక 800 లైసెన్సులమలులో నున్నవి. దీనిలో 29 క్రైస్తవులకు, యూదులకును, ఒక్కటిమాత్రము ముసల్మానులకు నీయబడినవి. అరబుసమ్మేళనము వారా ముసల్మానునొక్కనిగూడ మాన్పించుటకు యత్నించుచున్నారు.

ట్రాన్సుజోర్డానియా దేశము క్రైస్తవబ్రిటిషు పరిపాలనము క్రిందకు వచ్చువరకు నచట సారావర్తకము లేదు. ఇప్పటివరకు క్రైస్తవనామధారులచేరి సారా

దుకాణములను ప్రతిష్ఠాపించిరి. అందువలననే యిచటి బాధామస్తి దాని నివారణోపాయమునూహింపుమని నన్ను కోరెను. బ్రిటిషుఅధికారుల కార్పణ్యమునకు గురికాకుండ నిషేధము నెలకొల్పుమార్గములను నాతో సంప్రతించి నెలకొల్పుటకు ఆదేశప్రభుత్వపు ప్రధానకార్యదర్శియగు ఆరక్ బి. యల్ అరక్ ప్రభు సంఘమును, కార్యనిర్వాహకసంఘసభ్యులను సమావేశము గావించెను. మధుపానమునిన సేవగించుకొనుమెరాకో అల్జీరియా దేశములలో క్రైస్తవప్రవేశించి ప్రభుత్వమువారు త్రాగుడును బలాత్కారముగా ప్రవేశపెట్టి ఆప్రజల మెప్పులను లక్ష్యమునేయక సముద్రతీరప్రాంతములను ద్రాక్షతోటలతో నింపిరి.

బల్గేరియాలో ప్రజలు నిషేధవిధానముపట్ల సుముఖులై యుండగా ఏసుక్రీస్తు సారాయములను తయారుచేసి త్రాగెనప్పుడు మధుపాననిషేధమును ప్రజలుకోరుట ఏసుక్రీస్తు నవమానపఱచుటయని ప్రభుత్వమువారు బల్గేరియా దేశమునప్రజాశయముల నెదుర్కొనుచున్నారు. క్రైస్తవమతాధికారులను నిషేధవాదులుగా మరలించుటయే బల్గేరియాలో నిప్పుడు గొప్పసమస్యగా నున్నది. ఇది స్వల్పముగా కొనసాగుచున్నది. బల్గేరియా పార్లమెంటులోని మహమ్మదీయ సభ్యులు మధుపాననిషేధముకొఱకు బద్ధకంకణులై ఏకముఖముగ నెదుర్కొనుచున్నారు. జూగోస్లావియాలోగూడ నిట్టిక్లిష్టసమస్యయే బాధించుచున్నది. అచ్చట దేశీయమహాజనసభలో మహమ్మదీయసభ్యులు త్రాగుడున కలవాటులేనివారగుటచే సారావ్యాపారమును ఎదుర్కొనుచు కోలాహలముగా నించుచున్నారు. వీరిలో పలువురు గతయూరపుమహాసంగ్రామకారణోత్పత్తిస్థానమైన బోస్నియానుండి వచ్చినవారు. నేనీనడుమ సేరజీవోపట్టణము వెళ్ళినప్పుడు ఆచటి ముసల్మాను లాపురమందిరమున నాకొరకు గొప్పసభ గావించిరి. శ్రోతలసంఖ్య హెచ్చినందున 600 మంది లోనకు వచ్చుటకు తావు లేకపోయెను. ఆస్ట్రియాయువరాజగు ఫార్డినండును తుపాకీతో కాల్చిచంపి యూరోపామహాసంగ్రామమునకు శంకుస్థాపనచేసిన స్థలమును నాకు జూపి మరియొక సంగ్రామము నారంభించుటకిది సమయమని తీవ్రముగా నొక మహమ్మదీయ స్నేహితుడు నాతో నవుడుపల్కెను.

మెసొపొటేమియాను బ్రిటిషువారు పరిపాలించునటుల నానాజాతిసమితివారు తీర్మానించియున్నారు. బ్రిటిషువారచటగావించిన మొదటి ఘనకార్యము బాస్రాలో పరిశోధనకు సారాబట్టీల నిర్మించి ఆదేశమున దొరకెడు ఖర్జూరమునుండి రమ్ము, విస్కీ, సారా, జైను మొదలగు మధుపానములను తయారుచేయు మార్గము నాలోచించిరి.

బ్రిటిషువారు హిందూదేశమునుజయించి మొత్తముమీద త్రాగుబోతుతనము నెఱుగని యీదురదృష్టవంతులగు ప్రజలపైన సారావర్తకమును మోపినారు. ఆదేశమున నిషేధములేక స్థానికస్వాతంత్ర్యముకొరకు జరుగుచున్న ప్రతిప్రయత్నమునకు కుత్తుక నొక్కుచున్నది బ్రిటిషు రాజ్యమే. బ్రిటిషుపాలనము తొలగిపోయెనేని హిందూదేశమున నొకయేడాదిలో త్రాగుబోతుతనము రూపుమాయును. అమెరికాలో నిషేధము సాధ్యమగుటవలన హిందూదేశమందుగూడ సాధ్యమగునని నాయుపన్యాసములు వినుటకువచ్చిన వేలకొలది జనులు ప్రతిసభయందును చెప్పుచుండిరి. సారాయముల వ్యాపారమువలన వచ్చెడు నాదాయముకొరకు నీతిన్యాయపరిత్యాగమున కొడిగట్టి త్రాగుడును నెలకొల్పు యూరోపియను పరిపాలనము ఆఫ్రికా, ఏషియాఖండములలో ప్రబలుచున్న అశాంతికి మూడలిరాయిగా నున్నది.


పశ్చిమయూరపుఖండమునందు—ముఖ్యముగ ఫ్రాన్సుబ్రిటను దేశములలో—నిరుద్యోగసమస్య, యుద్ధఋణముల తొందర మొదలగు కారణములచేత నిషేధవాదప్రయత్నమునకు తాత్కాలిక విశ్రాంతి కల్గినది. పెట్టుబడి యెక్కువగ నున్నను ఇతరవ్యాపారములలోకన్న సారావ్యాపారమునం దెక్కువమందికి పని దొరకదు. ఈజాతులలో త్రాగుడుకొరకు దుర్వినియోగమగు ధనముతో ముప్పది నలుబదియేండ్లలో వీరియుద్ధఋణముల నన్నిటిని పూర్తిగా తీర్చవచ్చును. వీరు యథేష్టముగా త్రాగుట కవకాశ మొసగక అమెరికనులు తమకు రావలసినఋణములను తీర్చుమనుటవలన వీరు కొరకొర లాడుచున్నారు.

మతనాయకత్వముక్రింద స్వీడను దేశము మంచి దారికే వచ్చుచున్నది. మతనాయకత్వము లేకయే డెన్మార్కులో నిది వృద్ధియగుచున్నది. నార్వేలో నిషేధము భగ్నమయ్యెనని తడివారు పొడివారిని వెక్కిరించుచున్నారు. కాని నార్వేలో నిషేధప్రయత్నమే లేదు. అచటి శాసనములు నివృత్తియోజనములయ్యెను. అచట నిషేధము లేకపోవుటచే దానికి పరాభవమే లేదు. కలిగిన పరాభవమచట వాడుకలో నున్న వైను, బీరుపద్ధతులకు కల్గినది. వైను, బీరుసారాయములను పిరాయించి ఓడ్కా (ఒక సారాయము) యొక్క తీవ్రమును తగ్గించుటకు ప్రష్యాదేశమునందు చేసిన ప్రయత్నము వ్యర్థమైనందున నచట పరల ఓడ్కానే వాడుచున్నారు. ప్రజలలో సామర్థ్యము హెచ్చించుటకు నిటలీలో మస్సోలినీమంత్రి రెండువేల సారా దుకాణములను మూయించెను. ప్రజాభిప్రాయానుసరణముగ స్థానికస్వపరిపాలన శాసనము కావలెనని కోరుచు వాడుకలోనున్న బీరుసారాయ విధానముపట్ల తమ యసంతృప్తిని వెల్లడించుచు 20 లక్షల జర్మనులొక మహాజరును పంపినను కార్యకారి కాదయ్యెను. తమ రాజ్యమున పదియవవంతు ప్రదేశమున కేథలిక్కు లిధూవానియావారు సారాదుకాణముల నామమాత్రావశిష్టము గావించిరి.


కెనడాదేశమున కొంతప్రదేశమున స్టాకుహోము నగరమునవలెనే సారావిక్రయపద్ధతి నవలంబింప నిశ్చయించిరి. కాని మా పాపనగరమగు న్యూయార్కునందు వలెనే త్రాగుబోతులెనమునకు దానా పాయిరి మాకన్న పదిరెట్లు త్రాగుబోతులను స్టాకుహోము నగరమునపట్టి చెరసాలయం దుంచిరనువిషయమును కెనడావారు మరచిపోయిరి. యూరపుఖండమున క్రైస్తవమతము ప్రభుత్వమతముగా నున్న యనేక చిన్నదేశములలో త్రాగుడును ప్రభుత్వపాలనమం దుంచుట కేర్పఱచిరి. వీరి సంకల్పములకు విరుద్ధముగా సారాయములే ప్రభుత్వములను పరిపాలింప గల్గుచున్నవి. ప్రభుత్వపరిశీలనముక్రింద సారా విక్రయము జరిపినయెడల మితపానము సాధ్యమగునను దుర్బుద్ధి యీజాతులవారి నావహించియున్నది.

మా (అమెరికా) దేశపు నిషేధశాసనములు నివృత్తియోజనము లయ్యెనని పరదేశమునుండి తరుచుగా వచ్చెడు దయ్యముల కథలను విని యూరపుఖండమువారు గత్తరపడుదురు. ఒక అమెరికా దేశస్థుడు త్రాగి భార్యను కొట్టినయెడల నిషేధము వ్యాప్తమైనందున్న అమెరికా దేశములోని భర్తలందర్కు సామాన్యముగ కట్టిదేయని ప్రపంచమంతకు తంత్రీవార్తల నంపుదురు. అమెరికాను గురించి విశ్వసనీయము కాని యెట్టి విషయమునైన నుదాహరించిన యెడల దానిని యూరపువారు తప్పక నమ్మితీరుదురు.


అయిదుసంవత్సరముల క్రిందట నూతన్నదర్శము ప్రపంచమంతట వ్యాపించుచున్నప్పుడు పదేండ్లలో ప్రపంచమున త్రాగుడు రూపుమాయునని నేను జ్యోతిషము చెప్పితిని. జ్యోతిషము ప్రమాదకరమగుకదా. నామదింపు నవరించుకొనవలసివచ్చెను. క్రైస్తవప్రపంచమునకు కలుగవలసినంత బాధ యింకను కలుగలేదు. దానికింకను ఎక్కువశిక్ష కావలసియున్నది. ఒక సుబ్బపుదొంగ సారాబుడ్డి నొకదానిని విక్రయించినప్పుడుకన్న ప్రభుత్వోద్యోగులు విక్రయించినయెడల ఫలితము వేరుగ నుండునన్న విశ్వాసముతో ననేకజాతులవారు పరిశోధన నింకను కావించుచున్నారు. కానిప్రవృత్తిని నివారించుటకు నేకపురుషాంతరముల యాందోళన ఆవశ్యకమైన రీతినే మధుపాననివారణము ప్రపంచమున సాధ్యమగుట కింక నొకటి రెండు పురుషాంతరములు పట్టవచ్చును.




౭. మొహెంజోదారోలో దొరకిన పాత్రములు
నడుమ నున్నది యీకాలపు రోమకరాజ్యమునకు చెందినది కావచ్చును.
రెండుప్రక్కల నున్నవి తెలుపు, ఎరుపు నలుపు రంగులతో చిత్రింపబడి యున్నవి.



౮. మొహెంజోదారోలో దొరకిన ఉల్లిని బోలిన రాగిపనిముట్లు, చిన్న ఆహారపాత్రములు



౯. మొహెంజోదారోలో వెండిపాత్ర (చిత్రము ౧౧) మున దొరకిన ఆభరణసంచయము
ఆభరణముల అందమైననేర్పు ఆకాలపుపనివాని గొప్పపనితనమునకు, మంచి నాగరకతకు, కళాప్రాశస్త్యమునకు గట్టి నిదర్శనము. కొన్ని ౧౯౨౦ వ సంవత్సరపు నమూనాలవలె నుండుట వింతనుగొలుపును.



౧౦. ప్రాచీనకాలపు వాస్తుకళా ప్రాశస్త్యము.

మొహెంజొదారోలో నొకగృహము. ఇందు స్నానపుగది, మురుగుపెరడు గలవు. పాకీవారు ఇంటివెలుపలనుండి ఈ మురుగుపెరటిని శుభ్రముచేయుచుండవచ్చును.



౧౧. ఆభరణము (చిత్రములు ౭, ౯) లుండిన వెండిపాత్ర ఇది

స్వర్భంగము

మొసలికంటి హనుమంతరావు గారు

(Paradise Lost, Book I)

బలితంపు వెకిల నిలుపుం-బలుకుచు, విషమాహవాగ్ర వైరులఁ గవియుం
దెలుపుమ, సభయంకర మై-సిలుగుల, నీనోటిపలుకు చెవులం బడినన్.

కలితనవోత్సాహంబున-విలసిల్లమతు లగుచు రగ్ని విపధి మనగతిం
దొలఁగి స్మృతి, జారగిలఁబడి-చెలఁగిన—సభ్రాంతె యంత చెడుపా టొదవన్.

అని యాడఁగఁ జనఁదొడఁగెను-జెనురక్కసి తీరమునకుఁ బృథులమున వినా
శనమతి సాంద్రము వర్తుల-మును భారమునైన చర్మ మూపున వ్రేలన్.

అద్దాని విపులపరిధికి-నుద్ది తలంపంగ రాత్రి యొద వెడివేళన్
నిద్దపు దర్శన కాచము-నుద్దవిడిం బెసొలిమీఁదనో వలదెరువనో.

ఒం డమరిచి, యేమచ్ఛల-మండలమునఁ గ్రొత్తనదులు, మహీధరములు, భూ
ఖండములు, టస్క-నీచతు-రుండు గనునో యట్టి శీతరుజ్మండల మా.

పెనునావకుఁ దగుకొయ్యగఁ-జను నార్వే కుధర దీర్ఘ సాలం బన నో
తనకుంత మూఁతకఱ్ఱగ-నొనరిచె దుఃఖంపుటడుగు లొాగి వేయునెడన్.

అడుగడుగున కది యానుచుఁ-గడుఁ గాలినయచోటు నడుమ, కటకట! దివిలో
బెడఁగైన చిత్రతలమున-నడచిన యానడక తెఱఁగునను దోఁపదు గా.

అడుగు లిటు గాలుచుండఁగ-వడగాలియుఁ గొట్ట మిగుల బాధాకర మై;
సుడిసడక దొూర్చి, కీలా-జలనిధితీరమున నిలిచె, సైన్యముఁ బిలిచెన్.

అప్పుడు నివ్వెఱపాటునఁ-గుప్పలుతిప్పలుగఁ బడిన గోపుర మూర్తుల్
చొప్పరయ నొప్పి రాకుల-రొప్పెడు కాలమున నెట్టు రూరియలోనన్.

వృక్షచ్ఛాయాశీతల-పక్ష మగు వలంబరోజను భాసిలునదులన్
లక్షలు కోటులుగాఁ బడి-నిక్షిప్తము చేయుపర్ణనివహము లనఁగన్.

గోషనునకుఁ జనుజనములఁ-బ్రోషమ్మునఁ దఱిమి తుదకు బసిరిసు, మంఫీ
హైహిపికులు చచ్చి తేలిన-కాషాయోదధిని వాయుకాండము త్రోఁదఁగ.

ఒరయను గలఁగించెడు తఱిఁ-దెరగతి నయ్యబ్ధిఁ గ్రమ్మి తేలెడు తెక్కుల్
తెలఁగుసను గూడఁ దోఁచిరి-విఱిగి, తఱిఁగి, మఱి దొఱలింగి విశ్రుతి వెలఁగునఁగ.

దళముగ నటు గూలిన తన-బలముల, గంభీరబహుళ భాషణ నినదం
బుల కెల్ల నిరయకుహరము-కలఁగి ప్రతిధ్వనులు చేయఁగా నిటు లాడెన్.

"వల్లభగణ భవులారా!-బల్లిదులారా! రణోగ్రపండితులారా!
నల్లోకాసువులారా!-పెల్లుగ నమరులకు వెఱఁగు పీడయె కలదే.

పోయె నయొ నేఁటికోక తఱి-మీఁదియది యగు నమరజగము, మేలగు తత్సా
ఖ్యాయత నవీర శాంతిని-జేయు నని రణశ్రమంబు చెడ నిలిచెదరో?

భగ్నాయుధ కేతనులై-యగ్నిజలధిఁ జిరబు శిరఫులారా! మీ రు
ద్విగ్నగతి నుండఁగను జయి-మగ్నత సేవింప నిందు మనల శపథమో!

స్వర్గద్వారమునుండి ని-రర్గళజవనానుయాయు లగు లబ్ధుటు లీ
స్వర్గావకాశముం గని-దుర్గతులను గ్రుంగు మనలఁ ద్రొక్కెద రొకఁడున్.

అటుఁ గాక సూత్రి తాశని-పటలముచే జలధిగర్భ భాగంబునకుం
దిటవుగఁ గట్టుదురో ప్ర-స్ఫుటమతి లే లెండు లేక పొందు పతితులై.

అనుపలుకు లాలకించిరి-మునిఁగిరి సిగ్గునను బతుకుల నార్చి చివా
లునఁ గుప్పించిరి దొర కనుఁ-గొనఁ ద్రుళ్లుచు నిదుర లేచు కొలువరులవలెన్.

పడి యుండిన దురవస్థయు-పడుచుండిన వ్యథయు ననుభవం బగుచున్నన్
విడిచి చన రాజ్ఞ లే దని-తడయరు ప్రభునాజ్ఞ చెవులఁ దాఁకినయంతన్.

నన్నయకుపూర్వపు తెలుగు—శిలాశాసనములు

మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

మన కిప్పటివరకున్న ఆంధ్రకావ్యములలో నన్నయభట్టారకుని ఆంధ్ర మహాభారతమే మొట్టమొదటిది. దీనిని క్రీస్తుశకము పదునోకండవ శతాబ్ది నడిమిభాగమున వేంగీచాళుక్య వంశజుఁడైన రాజరాజ నరేంద్రునికి ఆశ్రయుఁడగు నన్నయభట్టారకుఁడు రచియించెను. ఆంధ్రమహాభారతమునకు పూర్వపు గ్రంథము లేవియు ఇంతవరకు కనిపించకపోవుట చేత నన్నయభట్టారకునికి పూర్వపు ఆంధ్రభాషా స్వరూపమును దెలిసికొనవలెనన్న ప్రాచీనాంధ్ర శాసనములే మనకు శరణ్యములు.

శాసనములలో గూడ శిలాశాసనములే కాని తామ్రశాసనములు మనకు వినియోగించవు. ఏలయన సర్వసామాన్యముగ తామ్రశాసనభాష పూర్వకాలమున సంస్కృతమే.[1] గ్రామములయొక్కయు, క్షేత్రములయొక్కయు సరిహద్దులను దెలుపవలసివచ్చినపుడుమాత్రమే వాటిలో తెలుగుమాట లుండును. ఇక ప్రాచీన శిలాశాసనముల భాష సర్వసాధారణముగ దేశ్యమే. అందువలన నన్నయ భట్టారకునికి పూర్వము వెలసిన శిలాశాసనములను బట్టియే మనము ప్రాచీనాంధ్రభాషా స్వరూపమును, రచనలను దెలిసికొనవలసియుండును. అయితే యాశిలాశాసనములు నన్నయ భట్టారకునికి పూర్వపువి: ఇవికావు అని తెలిసికొనుట యెట్లు అని యొకప్రశ్న కలుగవచ్చును. ఇందుకు సమాధాన మిట్లు చెప్పవలసి యుండును. తెలుగుభాషలో వ్రాయబడిన ప్రాచీన శాసనములలో శకవర్షములు కాని, తిథి, మాస, సంవత్సరాదికములు కాని కాన రాని మాట నిజము. అందువలన అవి యేశతాబ్దినాటివో నిశ్చయముగ జెప్పుటకు సాధ్యముకాదు. అయి

1. ఇచట రెండు తామ్రశాసనములను గుఱించి చెప్పవలసియున్నది: (౧) ఏడువాడలపాలెపు శాసనము (౨) 'అనాపనకరము' శాసనము. బ్రహ్మశ్రీ పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఏడువాడలపాలెపు శాసనమును రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచికలో ప్రకటించిరి. ఇదియంతయు తెలుగుశాసనమే. నాకు తెలిసినంతవఱకు సంపూర్ణముగ తెలుగుభాషలో నున్న తామ్రశాసన మిది యొక్కటియే. ఇది శకాబ్దములు ౯౪౧ నాటిది అనగా క్రీ. శ. ౧౦౧౯ నాటిది: రాజరాజనరేంద్రుని తండ్రియైన విమలాదిత్యుడు రాజ్యముచేయుచుండినప్పటిది. రెండవదియైన 'అనాపనకరము' తామ్రశాసనము కొంతసంస్కృతమునను, కొంత తెలుగునను గలదు. దీనిని డాక్టరు ఫ్లీటుదొరగారు 'ఇండియన్ ఆంటిక్వెరి' పత్రికయొక్క ౧౩-వ సంపుటములో ప్రకటించిరి. ఈ తెలుగుంభాగ మిప్పటికి నర్థమగుటలేదు. ఈశాసనము వేంగీచాళుక్యభూపతియగు మూడవ విష్ణువర్ధనునిదిగ దోచును. ఇవియే తెలుగున్న తామ్రశాసనములు.

నను ఆ శాసనములలిపినిబట్టియు, వాటిలోనుదా హృతులైన రాజులయొక్క వంశములనుబట్టియు అవి నన్నయభట్టారకునికి పూర్వపు వగునో కాదో తెలిసికొనవచ్చును. ఎట్లన: కొన్ని ప్రాచీనాంధ్ర శాసనములలో వైదుంబరాజుల పేర్లు వచ్చును; మరికొన్నిట బాణరాజుల పేర్లు వచ్చును; ఇంక కొన్నిట వేంగీచాళుక్యుల యొక్కయు, బాదామిచాళుక్యుల యొక్కయు పేర్లు వచ్చును. చరిత్రకు తెలిసినంతవరకు ఈ వైదుంబులు, బాణులు, వేంగీచాళుక్యులు, బాదామిచాళుక్యులు — ఈవంశములవారందరు నన్నయభట్టారకునికి పూర్వము పరిపాలనము నెఱపినవారే. ఈవంశములకు జెందిన రాజులెవ్వరును శాసనములందు పేర్కొనబడని యెడల అప్పుడిక మనకు లిపియే యాధారము. లిపి ప్రమాణముకూడ ఒకవిధముగ బలవత్తరమైనదే. కావున వీటి నన్నిటినిబట్టియే ప్రాచీనాంధ్ర శాసనములను గనిపెట్టవలయును.

ప్రాచీనాంధ్ర భాషా స్వరూపమును దెలిసికొన వలయునను కుతూహలముతో సాధ్యమయినంతవఱకట్టి ప్రాచీనాంధ్ర శాసనములను సేకరించి ప్రకటింపవలయునని కొంతకాలమునుండి నేను ప్రయత్నించుచున్నాను. ఈప్రయత్నములో నుండీ గౌనర్మెంటు మ్యూజియము (వస్తుప్రదర్శనశాల)లో వేఱువేఱుచోట్లనుండి తెప్పింపబడిన కొన్ని శాసనశిలలుండగా వాటిని బరిశీలింప ప్రాచీనాంధ్ర శాసనము లున్నశిలలు కొన్ని కనిపించినవి. వెంటనే మ్యూజియము అధికారుల యనుమతి పొంది అట్టి ప్రాత తెలుగు శాసనములకు ప్రతిబింబములను దీసితిని.[2] వాటి నిందు క్రమముగా ప్రకటింపబోవుచున్నాను. నేను మ్యూజియములో ప్రతిబింబములను తీసిన శాసనములలో అద్దంకిశాసనముగూడ గలదు. ఇది వేంగీచాళుక్య వంశజుడైన గుణగవిజయాదిత్య భూపతి నాటిది. ఇదివరకీశాసనశిల ఒంగోలుతాలూకా అద్దంకిలో నుండగా ఆంధ్రభాషకీశాసనము చాల ముఖ్యమైనదని మ్యూజియము వారు కొంతకాలము క్రితము దానిని అద్దంకినుండి తెప్పించి మ్యూజియములో భద్రపఱిచిరి. ఈశాసనమును గుఱించి పూర్తిగ దెలిసికొనుటకై ఇంతకుమునుపు ప్రకటితములైన ప్రాత తెలుగు శాసనములనుగుఱించి కొంత తెలిసికోవలసిన యవసరము కలదు. గాన ముందు వాటినిగుఱించి తెలిపెదను.

నన్నయభట్టారకునికి తరువాత మనకు ప్రబంధములే కలవు కనుక అతనినాడును, అతనికి పూర్వమును ఉన్న శాసనములను గుఱించియే మనము తెలిసికొనవలెను. నన్నయభట్టారకునికి సమకాలికులైన కవుల గ్రంథము లేవియు దొరకకపోయినను కొంచెమించుమించుగ ఆనాటివే యనదగు. రెండు శిలాశాస

2. ఈ సందర్భమున మ్యూజియం అధికారులు, అందు ముఖ్యముగ శ్రీయుతులు టి. యన్. రామచంద్ర శాస్త్రిగారు చేసిన సహాయమునకు వారికి నానందనముల నర్పించుచున్నాను.

సనములును, ఒక తామ్రశాసనము[3]ను (సంపూర్ణముగ తెలుగుభాష నున్నది) మాత్రము దొరకినవి. వీటిలో తామ్రశాసనము క్రీ. శ. ౧౦౧౮ నాటిది. మిగిలిన రెండు శిలాశాసనములలో ఒకటి సోమలదేవి శాసనము[4] క్రీ. శ. ౧౦౬౫ నాటిది: రెండవది దీర్ఘాసిశాసనము క్రీ. శ. ౧౦౭౫ నాటిది. ఈ రెంటిలో గూడ మాత్రాగణబద్ధములైన దేశ్యజాతులలో చేరిన సీసపద్యమును, ఆటవెలదియు గలవు; వానిపూర్వలోకూడ తెలుగుపదము లెక్కువగానున్నవి. నన్నయభట్టారకుని నాటి తెలుగుపుస్తకములు ఏవియు ఇంతవరకు దొరకకపోవుటచేతను, ఈ రెండుశాసనములలోను పద్యము లుండుటచేతను ఇవి ఆంధ్రభాషకు అమితోపకారకములు.

నన్నయభట్టారకునికి పూర్వపు తెలుగు శాసనములు ఇంతవరకు అంతగ ప్రకటింపబడ లేదు. బట్లర్ వర్త్, వేణుగోపాల శెట్టిగార్లు విశేషకృషి చేసి, అప్పటికి వారికి సాధ్యమైనరీతిని నెల్లూరు మండలమునందలి శాసనముల నన్నింటిని మూడుసంపుటములుగ బ్రకటించి మనకు వందనీయులైరి. ఈసంపుటములలో పూర్వపు తెలుగు శాసనములు కొన్ని కలవు. కాని ప్రతిబింబములుసరిగ లేనికారణముననో, శిలలు అప్పటికే పాడయియున్న కారణముననో యథామాత్రకముగ ప్రకటించిన వారి శాసనమూలములలో అందందు కొన్ని అపపాఠములు దొర్లినట్లు తోచును; అంతేకాక కొన్నికొన్నిచోట్ల అక్షరములు తెలియరాకపోవుటచేత శాసనమున పాఠమే యేర్పడుట లేదు.

అటుతరువాత ప్రాచీనాంధ్ర శాసనములను సవ్యాఖ్యానముగ విశేషాంశములతో సరియైన పద్ధతిని ప్రకటించుట కారంభించిన గౌరవప్రతిష్ఠలు శ్రీయుతులు జయంతి రామయ్యపంతులు గారివి. నన్నయభట్టారకునికి పూర్వపు తెలుగు శాసనములను బ్రకటించుట పంతులవారు ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో ప్రకటించిన వేంగీచాళుక్య వంశజుడైన యుద్ధమల్లుని బెజవాడ శాసనము[5]తోనే ఆరంభము. అటుపిదప వారే బెజవాడ ఇంద్రకీల పర్వతము మీది సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజుల శాసనమును గూడ పరిషత్పత్రికలోనే ప్రకటించిరి; కాని యీ శాసనమున మొదటి నాలుగుపంక్తులు మాత్రమే తెలుగున గలవు.

పంతులవారు ప్రకటించిన యుద్ధమల్లుని బెజవాడ శాసనము పద్యమయ మగుటవలన దానివిలువ మరింత హెచ్చినది. ఆ శాసనము

3. ఏడువాడలపాలెము శాసనము (ఒకటవ ఫుట్టునోటు చూచునది.)

4. రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచికలో ఈశాసనమును కీర్తిశేషులయిన శ్రీకొమర్రాజు వేంకటలక్ష్మణరావు పంతులుగారు ప్రకటించిరి.

5. ఈశాసనమును ఎపిగ్రాఫియా ఇండికాలో శ్రీయుతులు రావుసాహెబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు ప్రకటించిరి.

6. ఈశాసనమును శ్రీపంతులవారు ఎపిగ్రాఫియా ఇండికాలో గూడ ప్రకటించిరి.

తయు దేశ్యజాతులలోనివగు మధ్యాక్కఱలను పద్యములలో చెప్పబడుటవలన అది నన్నయ భట్టారకుని కిపూర్వపు దేశిరచనల తీరుతెన్నులనే కాక అప్పటికి వాడుకలో నుండిన ఛందః ప్రకృతినిగూడ గొంతవరకు తెలుపుచున్నది.

యుద్ధమల్లుని బెజవాడ శాసనమునకు పిదప ఇంతవఱకు ప్రకటితమైన తెలుగుశాసనములు మూడే కలవు: అందు (౧) కడప మండలపు చోళరాజు శాసనము. దీనిని కీ. శే. శ్రీ హెచ్. కృష్ణశాస్త్రి గారు ఇంగ్లీషున ప్రకటించిరి.[7] (౨) పాండరంగని అద్దంకి శాసనము (3) పాండరంగని కందుకూరి శాసనము. ఈ కడపటి రెండుశాసనములను కీ. శే. శ్రీ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు పంతులుగారు చిత్రాడ ఆంధ్రపరిశోధక మహామండలి పంచమ వార్షికోత్సవమున తమ యధ్యక్షోపన్యాసమున ప్రకటించిరి. ఈకడపటివి రెండును నెల్లూరుమండల శాసనములలోనివే. బట్టర్ వర్తు, వేణుగోపాల శెట్టిగార్లు శాసనములనుసంపాదించునాటికి ఒంగోలుతాలూకా నెల్లూరు మండలముననే యుండుటచేత పై రెండు శాసనములును వారిసంపుటములలో చేరినవి. ఈ రెంటిలో అద్దంకిశాసనము పద్యమయమై యుండునని శ్రీయుత మానవల్లి రామకృష్ణ కవిగారును, శ్రీయుత చిలుకూరి వీరభద్రరావు గారును, కీ. శే. శ్రీ వంగూరి సుబ్బారావుగారును అనుమానించినను యతిప్రాసగణములను బరీక్షించి కందుకూరి శాసనమున సీసపద్యమును, అద్దంకిశాసనమున తరువోజయు గలవని నిశ్చయించి తెలిపిన గౌరవము శ్రీ లక్ష్మణరావు పంతులు గారిది. వారీ రెండు శాసనములను సక్రమపద్ధతిని ప్రకటింపదలచి వాటికి క్రొత్తగ ప్రతిబింబములను దీయించుటకు ప్రయత్నించిరి కాని అప్పటికే కందుకూరి శాసనశిల కానరాకుండపోవుటవలన ఆశాసనమును మఱల ప్రకటించు తలంపువారు మానుకోవలసివచ్చెను. పంతులవారి కోరికమీద గౌరన్మెంటు శాసనశాఖవారు అద్దంకిశాసనమునకు మాత్రము క్రొత్త ప్రతిబింబములనెత్తి వారి కొసగిరి. కాని వార్షికోత్సవము కొద్ది రోజు లున్నదనగా ఈప్రతిబింబము వచ్చుటవలన వార్షికోత్సవము నాటికి సరియైన పాఠమును తయారుచేసికొనుటకు వారికవకాశము చాలకపోవుటచేత వా రిచ్చిన శాసనపాఠమున కొన్ని తప్పులు దొర్లినవి.[8]

7. Epi. Ind. Vol. XI

8. కీ. శే. లక్ష్మణరావు పంతులుగారు తరువాత ఈతప్పుల నన్నిటిని సవరించుకొని సరియైన పాఠమును తయారుచేసి ఇంగ్లీషున 'A note on the Addanki Inscription of Panduranga' అని ఒకవ్యాసము వ్రాసి ప్రకటనార్థము దానిని ఎపిగ్రాఫియా ఇండికాకు పంపినట్లు వినుదును. కాని అది యేకారణముననో ఇప్పటి(?)డయినను ఇంతవరకు ఆపత్రికలో ప్రకటింపబడలేదు. అదియే కాదు; వారు సజీవులై యుండగనే ప్రకటనార్థము ఎపిగ్రాఫియా ఇండికాకు తయారుచేసి పంపిన బాదప, తాలప శాసనవ్యాసములును ఇంతవఱకు ప్రకటింపబడలేదు! కారణమేమో.

తరువాత శ్రీజయంతి రామయ్య పంతులవారు ఈ యద్దంకిశాసనమునకు తమకు స్పష్టమైన ప్రతిబింబము లభించుటచేత సరియైన పాఠమును నిర్ణయింప వీలుకలిగెనని చెప్పి, యీ శాసనమును ప్రతిబింబముతోను, సంపూర్ణ వ్యాఖ్యానముతోను ముందు మరల ప్రకటింతునని అప్పటికి శాసనమును మాత్రము ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికయొక్క-క్షయసంవత్సర చైత్ర-వైశాఖ మాససంచికలో ప్రకటించిరి; కాని,ప్రతిబింబవ్యాఖ్యానములతో నిప్పటికిని ప్రకటింపలేదు.

నేను మ్యూజియములో నెత్తిన శాసన ప్రతిబింబములలో ఈయద్దంకి శాసనముకూడ నుండుటవలన ఇది ఆంధ్రభాషకు చాల ముఖ్యమైనదగుటచేతను, ప్రతిబింబసహితముగ నింతవఱకు ఇది ప్రకటింపబడకపోవుటచేతను మొట్టమొదట ప్రతిబింబసహితముగ దీనినే ప్రకటించుచున్నాను.

౧

అద్దంకి శిలాశాసనము

ఈశాసనశిల ఒంగోలుతాలూకా లోని అద్దంకిగ్రామమున ఒకపెరటిలో నున్నది. దీని మీఁది శాసనము బట్టర్ వర్తు, వేణుగోపాల శెట్టి గార్లచే ప్రకటింపబడిన నెల్లూరుమండల శాసనము లను గ్రంథము రెండవసంపుటమున ౮౯౩వ పుటలో గలదు. అందున్న యీశాసన ప్రతిబింబమునుబట్టి అనాటికే యీశిల ఎగువభాగము విరిగిపోయినదని నిశ్చయింపవచ్చును. అందువలన శాసనప్రారంభభాగము మనకు దొరకదు. శాసనశిల ఎగువభాగమున నగము నుండి కుడివైపు అయిమూలగ పగులుటవలన కుడివైపున ఎగువ రెండుపంక్తులలో రెండవ పంక్తి చివరి అక్షరములు కొన్ని కనిపించుచున్నవి. మొదటి పంక్తిలోని చివరి రెండక్షరములలో దిగువభాగములు మాత్రమే కనబడుచున్నవి. ఇట్లే శిల దిగువభాగముకూడ పగిలినది. ఇందువల్ల శాసనము చివరి పంక్తికేమియు నష్టము కలుగలేదు కాని 'బ' వర్ణముల ఊర్ధ్వములకును, 'అ','ల'ల దిగువభాగములకును గొంతవిచ్ఛేదము కలిగినది. కుడి, యెడమ వైపులమాత్రము శిల నిలువుగ ఏమియు బగులలేదు.

శాసనమంతయు చాళుక్యలిపిని వ్రాయబడియున్నది. ఇందలిలిపి భారతి మొదటి సంపుటము, మొదటి సంచికలో ప్రకటింపబడిన గుణగవిజయాదిత్యుని సాతలూరు శాసనలిపిని బోలి చూచుటకు ముచ్చటగ నున్నది. ఇంద లిపి పొంకమైన గుండ్రనికట్టు అక్షరములు; చాల పెద్దవి. శాసనశిల చాలచోట్ల గంట్లు పడుటచేత కొన్నికొన్ని యక్షరముల స్వరూపము స్ఫుటముగ లేక 'గజిబిజి'గ నున్నది. ఈశాసనమున అచ్చులలో అ,ఇ,ఎలు మాత్రము వచ్చినవి; హల్లులలో ఖ,ఘలును, ఛ,ఝలును, ఠ,ఢలును, ధ,ఫలును, ష,శలును రాలేదు. మిగిలినవన్నియు వచ్చినవి. అను నాసికములలో న, ణ, మలు మాత్రమే వచ్చినవి. ఞ సంయుక్తాక్షరములలో వచ్చినది; ఙ అసలే

గాలేదు. శాసనమున పలపలగిలకతో నున్న హల్వర్ణముద్విత్వముం బొందినది (చూ. పం ౩,౭,౮లు). ప్రాచీనవర్ణక్రమపద్ధతిని చ,ట,డలు మాత్రమే వర్గాను నాసికములతో గలసియున్నవి; ఒక్కచోట మాత్రము (పం. ౯) 'బఞ్చిన' అనుటకు 'బంచ్చిన' అనికలదు. మిగిలినవి అనుస్వారములతోనే ఉన్నవి. ఈశాసనమున అనుస్వారము నాగరలిపిలోవలె అక్షరముమీద గలదు. ఒక్క రెండుచోట్ల తక్క (పం. ౪: ప్రభుం; పం. ౬: పణ్డరంగు) శాసనమునందెల్ల ఏయక్షరముమీద నుండవలసిన యనుస్వారము ఆతరువాతి యక్షరముమీద నున్నది. ప్రాచీనచాళుక్య శాసనములలో గొన్నిట నీపద్ధతి కనబడును. ప్రాచీనవర్ణక్రమము మారినపుడు వర్గాక్షరములతో గూడిన వర్గానునాసికములన్నియు క్రమముగా అనుస్వారములైనవి; ఇట్లగుటకు మకారమే మొట్టమొదటిదిగ కాన్పించును. మొట్ట మొదట మకారపుపాల్లే ఈ యనుస్వారమని నా నమ్మకము. శాసనమున ౭-వ పంక్తిలో 'వణ్ణొణ్డు' అనుమాటలో క్రారకుబదులు శకటరేఫము వాడబడినది. కొన్నిచోట్ల 'శ'వర్ణమునకు 'స'వర్ణము ప్రయోగింపబడినది (పం. ౬,౧౧). గుణింతమున ఉ,ఊ,ఎ,ఏ,ఒ,ఓలకు వ్యత్యాసమున్నట్లు కాన్పింపదు. ఱ(ష్ట) అనువర్ణము ౭-వ పంక్తిలో 'గొఱల్చియ' అనుమాటలో వచ్చినది.

శాసన భాషయంతయు తెనుగు. శాసనమున మొదటి యెనిమిది పంక్తులు పద్యము; మిగిలిన నాలుగుపంక్తులు గద్యము. ఇందలిపద్యము తరువోజ: ప్రాసలేని రెండుద్విపద చరణములుకలిసిన ఒకతరువోజ చరణమగును. ఇట్లు దీనికి నాలుగుచరణము లుండును; ఉత్పలమాల చంపకమాలలలో వలెనే నాలుగు చరణములందును చరణ ద్వితీయాక్షరము ప్రాసనియతి నుండును. ప్రతిచరణమునందును మూడుచోట్ల విశ్రమస్థానము లుండును అనగా ప్రతిపాదమున నాలుగుచోట్ల యతిమైత్రిగల యక్షరములు రావలయును. ఇది తరువోజలక్షణము. మనశాసనమునందలి పద్య మిందుకు లక్ష్యము.

౪,౭ పంక్తులలో 'ప్రభుం' అన్నచోటను, 'పణ్డరంగోణి' అన్నచోటను అనుస్వారము తేల్చి పలికిననే కాని లేనిచో 'భు', 'ణ్డ' అక్షరములు గురువులై గణభంగమగును. అందువలన ఆయనుస్వారముల నిపుడు అర్ధానుస్వారములుగ గ్రహింపవలసియుండును. అనుస్వారార్ధానుస్వారములకు గలభేదము వాటి ఉచ్చారణలో మాత్రమే ఉండెడిదనియు, ఊదిపలికిన అనుస్వారమనియు, తేల్చిపలికిన అర్ధానుస్వారమనియు నూహింపవలసియుండును.

ఇట్లే 'గవ్వఁ౦బొప్పగ' అనుచోటను, 'కోట్టంబు'లనుచోటను గూడ అనుస్వారమును తేల్చిపలికి లఘువును జేసిననేకాని లేనిచో అచ్చట గణభంగమగును. గవ్వఁ౦బు, కోట్టంబులలోని బిందుపూర్వక బుకారమును తేల్చి చదివినచో మధ్య అనునాసికస్వరము గలిసిన 'గవ్వఁబు', 'కోట్టఁబు' అగును. బ్రహ్మశ్రీ

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'నన్నయకుం బూర్వకాలమున 'ంబు' అను రూపముకూడ నుండెడి' దనియు, ఈ రూపముండుటను బట్టియే ముబిభక్తియందే యేర్పడుట సంభవించెననియు దెలుపుచున్నారు. ఈప్రకారమయినచో 'గర్వంబు', 'కోట్టంబు' పదములు గణభంగము చేయనేరవు. 'ంబు' రూపమే తుదకు 'ము' గా మారెనని భావింపవచ్చును. గర్వమ్బు లేక గర్వంబు_గర్వమ్ము— ఈ రెండు రూపములును మన శాసనకాలమునాటికే వాడుకలోనుండినట్లు కాన్పించును. 'ంబు' రూపాంతరమైన 'ము' యించుక తరువాత వాడుకలోనికి వచ్చినదనుకొందును. ఏలయన 'ము' రూపము అప్పటికే వాడుకలో నుండినచో 'ంబు'కు మారుగా ఆరూపమునే లేఖకుడు వ్రాసియుండును: ఇది వ్రాయుట యెంత తేలికో అది వ్రాయుటయు నంతే తేలిక.

అందువలన నేటి వర్ణక్రమము ప్రకారము 'గర్వంబు', 'కోట్టంబు' రూపములను 'గర్వము', 'కోట్టము'లనుగా వ్రాయదగును. ఇందువలన గణములకును భంగమురాదు.

ఇక మఱియొక చిక్కు కలదు. శాసనమున ౭-వ పంక్తిలో 'గొఱల్చియ' అనుపదము నలముకాని, నగముకాని కాకున్న గణభంగమగును. ఇప్పుడున్న రీతిని అది 'జగ'ము (జగణము + గురువు) అగుచున్నది ఎట్లన: 'ల్చి' సంయుక్తాక్షరమగుటచేత 'ఱ' (ఱ) వర్ణము గురువగుచున్నది. శాసనమున స్పష్టముగ గనబడుచుండ నది సంయుక్తాక్షరము కాదనుటకు వీలులేదు. అందువలన దీనిని తప్పించుకొనుట కొకటేమార్గము కలదు. అందువలన ఈపదమునందలి 'ల్చి' ని తేల్చిపలికి 'శిథిలద్విత్వము' చేసినచో అచట గణభంగము లేదు. ఇట్లు సంయుక్తాక్షరములను గణభంగము కాకుండ తేల్చిపలుకవలసిన పట్లు కొన్ని బసవపురాణమున గలవు. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు తమ చక్కని బసవపురాణ పీఠికలో ఈ శిథిలద్విత్వమును గుఱించి ఒకపేరా వ్రాసియున్నారు. అందుండి కొంత భాగము తీసి యిచ్చట పొందుపఱుచుచున్నాను:

"శిథిలద్విత్వము:—పు. ౧౭౮ 'అట్టయు నీడ్చించి యగ ద్దైపించె.' కర్ణాట వ్యాకరణమున 'శిథిలద్విత్వము'ను గూర్చి యొక ప్రకరణమే కలదు. తెలుఁగున శిథిలద్విత్వప్రశంస గానరాదు. శిథిలద్విత్వమనఁగా సంయుక్తాక్షరము తేలఁబలుకఁబడుట. దానిచేఁ దత్పూర్వాక్షరము లఘువగును. తెలుగున 'అద్రుచు, విద్రుచు, చిద్రుపలు' అనుపదములు మాత్రమే యిప్పుడు శిథిలద్విత్వము లనఁదగినవి గానవచ్చుచున్నవి. కర్ణాట శిథిలద్విత్వములలోఁ గొన్నియైనను దెలుఁగునఁగూడఁ బ్రాచీనకాలమున శిథిలద్విత్వములుగా నుండియుండవచ్చును. 'యగ ద్దైపించె'నను నీప్రయోగమందుకు స్మారకము........."

ఈ 'శిథిలద్విత్వములు' మన శాసనకాలమునుండి పాల్కురికి సోమనాథుని నాటివఱకు నుండెనని యిప్పటికి స్పష్టమగుచున్నది.

భాషావిషయమున జూచినచో నీశాసనమునందలి రెండుమూడుమాటలు క్రొత్తగనున్నవి: (౧) కొఱల్చియ (౨) పదువ, (3) బాణ.

(౧) కొటల్చియు:—ఈరూపము అవధారణార్థకమని నాతలంపు. దీనినిబట్టి అసలు రూపము "కొటల్చి" అగును. ఈపదమునకు అర్థమేమియో తెలియుటలేదు. కాని యిందలి "ట"ను "బండిఱ"గ మార్చినయెడల ఈపద మర్థమగునను కొందును. అప్పుడు దీనిరూపము "కొఱల్చి" యగును. "కొఱల్చు", "కొఱల్చి" యనువాటిని "కొఱలు" ధాతువుయొక్క ప్రేరణరూపములుగ గ్రహింపదగును. "కొఱలుట" అనగా ప్రకాశించుట, శోభించుట యని యర్థము. ఈయర్థమున నిది అకర్మకక్రియ. "కొఱల్చి" యనునది ప్రేరణరూపమగుటంజేసి ప్రకాశింపజేసి, శోభిల్లజేసి, విజృంభింపజేసి అని దానికర్థము చెప్పుకోవలసియుండును. "వేంగినాటిఀ గొఱల్చి" అనగా వేంగినాటిని శోభిల్లజేసి, విజృంభింపజేసి అని యర్థమేర్పడును.[9]

'కొటల్చి' అనుపదము, 'కొఱల్చి' యగునా? 'ట' వర్ణము 'ఱ'గ మారిన యుదాహరణము లేవైన గలవాయని సంశయము తోపక మానదు. కాని 'ఱ'గ మారునని చెప్పుటకు కొంత యవకాశము కలదు. 'ట' వర్ణము తాటుటూరు, పటకి, ప్టోల్నాణ్డు-ఇట్టి పదములలో గూడ ప్రాచీన శాసనములందు గాన్పించుచున్నది. వీటిలో మొదటిపదమం దావర్ణము 'బండిఱగ' మారినట్లు నిశ్చయముగ జెప్పలేమేమోకాని కడపటి రెండుమాటలందును మారినట్లు నిస్సంశయముగ జెప్పవచ్చును. ఎట్లన, ప్రాచీనకాలమున 'పటకి' యనబరగిన విషయమే ఇటీవల 'ప్రక్కి'నాడని వ్యవహరింపబడుచున్నది. 'పటకి' 'పఱ్కి' అయిననే కాని(మఱుగు-మఱ్గు-మ్రగ్గువలె) వ్యతిపాతరేఫ సంయోగమున ప్రక్కి-కాదు. అందువలన 'పటకి'లోని 'ట' బండి ఱగ మారినదనియే చెప్పవలసి యుండును. ప్టోల్నాణ్డను ప్రాచీనశాసనములందలి రూపము నేడు ప్రోల్నాడని మారుటనుబట్టియే ఈపదములోని టకూడ 'బండిఱగ' మారియుండవలెనని తోచును. (ప్టోల్నాణ్డు-ప్టోల్నాండు-ప్రోల్నాడు). అందువలన నీ యుదాహరణముల ననుసరించి 'ట'వర్ణము బండి'ఱ'గ మారుట కూడగలదని యంగీకరించుచో 'కొటల్చి'యనునది 'కొఱల్చి' యగుట కభ్యంతరము లేదు. అట్లుకాదనిన దానికర్థ మూహింపవలసి యుండును.

---

9. శబ్దరత్నాకరకారుడు "కొఱలు" ధాతువును అకర్మకముగను, సకర్మకముగను గూడ జెప్పి సకర్మకమయినప్పుడు "పొందు" అను నర్థమిచ్చి దానికి "భారతము, అనుశాసనికపర్వము"లోని "ఎ. గీ. శాంతిఀ గొఱలి విప్ర, కులము నైనప్పరూపంబగుట మనంబు, నందు దృఢముగ నిల్పి" అను నుదాహరణ మొసంగియున్నాడు. అప్పుడు "చోయకోట్టముల్వణ్డెణ్డుగొణి వేంగినాణ్డిఀ గొఱల్చి" అనుదానికి "చోళరాజులకోటలు పండ్రెండు జయించి వేంగీరాజ్యమున పొందించి" అని యర్థమేర్పడును. కాని ప్రభాకరశాస్త్రిగారు ఈక్రియ సకర్మకము కాదనియు దానికి పొందు, చేరు అనునర్థములు లేవనియు 'శాంతిఀ గొఱలి' అనగా శాంతిచేత కొఱలి అని అన్వయమనియు చెప్పుచుండుటచేత దానిని అకర్మకక్రియగనే భావింపవలసియుండును.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'నన్నయకుం బూర్వకాలమున 'ంబు' అను రూపముకూడ నుండెడి' దనియు, ఈ రూపముండుటను బట్టియే మువిభక్తియందలి భేదేర్పడుట సంభవించెననియు తెలుపుచున్నారు. ఈప్రకార మయినచో 'గర్వంబు', 'కోట్టంబు' పదములు గణభంగము చేయనేరవు. 'ంబు' రూపమే తుదకు 'ము' గా మారెనని భావింపవచ్చును. గర్వమ్ము లేక గర్వంబు_గర్వమ్ము_ ఈ రెండు రూపములును మన శాసనకాలమునాటికే వాడుకలోనుండినట్లు కాన్పించును. 'ంబు' రూపాంతరమైన 'ము' యించుక తరువాత వాడుకలోనికి వచ్చినదనుకొందును. ఏలయన 'ము' రూపము అప్పటికే వాడుకలో నుండినచో 'ంబు'కు మారుగా ఆరూపమునే లేఖకుడు వ్రాసియుండును: ఇది వ్రాయుట యెంత తేలికో అది వ్రాయుటయు నంతే తేలిక.

అందువలన నేటి వర్ణక్రమము ప్రకారము 'గర్వంబు', 'కోట్టంబు' రూపములను 'గర్వము', 'కోట్టము'లనుగా వ్రాయదగును. ఇందువలన గణములకును భంగమురాదు.

ఇక మఱియొక చిక్కు కలదు. శాసనమున ౬-వ పంక్తిలో 'గొటల్చియ' అనుపదము నలముకాని, నగముకాని కాకున్న గణభంగమగును. ఇప్పుడున్న రీతిని అది 'జగ'ము (జగణము + గురువు) అగుచున్నది ఎట్లన: 'ల్చి' సంయుక్తాక్షర మగుటచేత 'ట' (ట) వర్ణము గురువగుచున్నది. శాసనమున స్పష్టముగ గనబడుచుండ నది సంయుక్తాక్షరము కాదనుటకు వీలులేదు. అందువలన దీనిని తప్పించుకొనుట కొకటేమార్గముకలదు. అందువలన ఈపదమునందలి 'ల్చి' ని తేల్చిపలికి 'శిథిలద్విత్వము' చేసినచో అచట గణభంగము లేదు. ఇట్లు సంయుక్తాక్షరములను గణభంగము కాకుండ తేల్చిపలుకవలసిన పట్లు కొన్ని బసవపురాణమున గలవు. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు తమ చక్కని బసవపురాణ పీఠికలో ఈ శిథిలద్విత్వమును గుఱించి ఒకపేరా వ్రాసియున్నారు. అందుండి కొంత భాగము తీసి యిచ్చుట పొందుపఱచుచున్నాను:

"శిథిలద్విత్వము:—పు. ౧౭౮ 'అట్టయ నీడ్వించి యగ ట్లైపెంచె.' కర్ణాట వ్యాకరణమున 'శిథిలద్విత్వము'ను గూర్చి యొక ప్రకరణమే కలదు. తెలుఁగున శిథిలద్విత్వప్రశంస గానరాదు. శిథిలద్విత్వమనఁగా సంయుక్తాక్షరము తేలఁబలుకఁబడుట. దానిచేఁ దత్పూర్వాక్షరము లఘువగును. తెలుగున 'అద్రుచు, విద్రుచు, చిద్రుపలు' అనుపదములు మాత్రమే యిప్పుడు శిథిలద్విత్వము లనఁదగినవి గానవచ్చుచున్నవి. కర్ణాట శిథిలద్విత్వములలోఁ గొన్నియైనను తెలుఁగునఁగూడఁ బ్రాచీనకాలమున శిథిలద్విత్వములుగా నుండియుండవచ్చును. 'యగ ట్లైపెంచె'నను నీప్రయోగమందుకు స్ఫోరకము.........."

ఈ 'శిథిలద్విత్వములు' మన శాసనకాలమునుండి పాల్కురికి సోమనాథుని నాటివఱకు నుండెనని యిప్పటికి స్పష్టమగుచున్నది.

భాషావిషయమున జూచినచో నీశాసనమునందలి రెండుమూడుమాటలు క్రొత్తగనున్నవి: (౧) కొటల్చియ (౨) పదువ, (3) బాణ.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'నన్నయకుఁ బూర్వకాలమున 'ఁబు' అను రూపముకూడ నుండెడి' దనియు, ఈ రూపముండుటను బట్టియే మువిభక్తియతి యేర్పడుట సంభవించెననియు దెలుపుచున్నారు. ఈప్రకార మయినచో 'గర్వఁబు', 'కోట్టఁబు' పదములు గణభంగము చేయనేరవు. 'ఁబు' రూపమే తుదకు 'ము' గా మారెనని భావింపవచ్చును. గర్వమ్బు లేక గర్వంబు—గర్వమ్ము— ఈ రెండు రూపములును మన శాసనకాలమునాటికే వాడుకలోనుండినట్లు కాన్పించును. 'ఁబు' రూపాంతరమైన 'ము' యించుక తరువాత వాడుకలోనికి వచ్చినదనుకొందును. ఏలయన 'ము' రూపము అప్పటికే వాడుకలో నుండినచో 'ంబు'కు మారుగా ఆరూపమునే లేఖకుడు వ్రాసియుండును: ఇది వ్రాయుట యెంత తేలికో అది వ్రాయుటయు నంతే తేలిక.

అందువలన నేటి వర్ణక్రమము ప్రకారము 'గర్వఁబు', 'కోట్టఁబు' రూపములను 'గర్వము', 'కోట్టము'లనుగా వ్రాయదగును. ఇందువలన గణములకును భంగమురాదు.

ఇక మఱియొక చిక్కు కలదు. శాసనమున ౨-వ పంక్తిలో 'గొఱల్చియ' అనుపదము నలముకాని, నగముకాని కాకున్న గణభంగమగును. ఇప్పుడున్న రీతిని అది 'జగ'ము (జగణము + గురువు) అగుచున్నది ఎట్లన: 'ల్చి' సంయుక్తాక్షర మగుటచేత 'ఱ' (ఱ) వర్ణము గురువగుచున్నది. శాసనమున స్పష్టముగ గనబడుచుండ నది సంయుక్తాక్షరము కాదనుటకు వీలులేదు. అందువలన దీనిని తప్పించుకొనుట కొకటేమార్గము కలదు. అందువలన ఈపదమునందలి 'ల్చి' ని తేల్చిపలికి 'శిథిల ద్విత్వము' చేసినచో అచట గణభంగము లేదు. ఇట్లు సంయుక్తాక్షరములను గణభంగము కాకుండ తేల్చిపలుకవలసిన పట్లు కొన్ని బసవపురాణమున గలవు. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు తమ చక్కని బసవపురాణ పీఠికలో ఈ శిథిలద్విత్వమును గుఱించి ఒకపేరా వ్రాసియున్నారు. అందుండి కొంత భాగము తీసి యిచ్చట పొందుపఱుచుచున్నాను:

"శిథిలద్విత్వము:— పు. ౧౬౯ 'అట్టయు నీడ్చించి యగ ద్దపించె.' కర్ణాట వ్యాకరణమున 'శిథిలద్విత్వ'ము'ను గూర్చి యొక ప్రకరణమే కలదు. తెలుఁగున శిథిలద్విత్వప్రశంస గానరాదు. శిథిలద్విత్వమనఁగా సంయుక్తాక్షరము తేలఁబలుకఁబడుట. దానిచే దత్పూర్వాక్షరము లఘువగును. తెలుగున 'అద్రుచు, విద్రుచు, చిద్రుపలు' అనుపదములు మాత్రమే యిప్పుడు శిథిలద్విత్వము లనఁదగినవి గానవచ్చుచున్నవి. కర్ణాట శిథిలద్విత్వములలోఁ గొన్నియైనను తెలుఁగునఁగూడఁ బ్రాచీనకాలమున శిథిలద్విత్వములుగా నుండియుండవచ్చును. 'యగ ద్దపించె'నను నీప్రయోగమందుకు స్ఫోరకము........."

ఈ 'శిథిలద్విత్వములు' మన శాసనకాలమునుండి పాల్కురికి సోమనాథుని నాటివఱకు నుండెనని యిప్పటికి స్పష్టమగుచున్నది.

భాషావిషయమున జూచినచో నీశాసనమునందలి రెండుమూడుమాటలు క్రొత్తగ నున్నవి: (౧) కొఱల్చియ (౨) పదువ, (౩) బాణ.

వేంగీచాళుక్య భూపతియైన గుణగ విజయాది త్యుఁడేయనియు, ఈపండరంగడు ఆతని సైన్యా ధిపతియైన పండరంగడే యనియు మనము నిశ్చ యింపవచ్చును. గుణగవిజయాదిత్యుఁడు వేంగి మండలమును ౪౪ సంవత్సరములు పరిపాలిం చినట్లు చాళుక్యశాసనములు తెలుపుచున్నవి. ఆతనిపిదప యువరాజవిక్రమాదిత్య తనూభ వుఁడైన చాళుక్యభీమనామాంతరమునం బరగు విష్ణువర్ధనుఁడు శకవర్షము ౮౧౪ లో సింహాసన మెక్కినట్లు మన కాధారము కలదు; కావున గుణగవిజయాదిత్యుఁడు శ. ౭౭౦ నుండి ౮౧౪ వఱకు అనగా క్రీ. శ. ౮౪౮ మొదలు ౮౯౨ వరకు పాలించెనని తేలుచున్నది. పాండరంగడు అతని సైన్యాధిపతియే కావున మన శాసనము క్రీస్తుశకము తొమ్మిదవ శతాబ్ది కడపటిభాగము నందలిది అని నిర్ణయింపవచ్చును. ఈశాసన మువలన రాజరాజ నరేంద్రుని (క్రీ. శ. ౧౦౪౨-౧౦౬౩) నాటివాఁడగు నన్నయభ ట్టారకునికి రమారమి రెండువందల సంవత్సర ములకు పూర్వమే తెలుగులో కవిత్వముండె ననియు, అది మాత్రా గణబద్ధమైన దేశ్యజా తిది యనియు నిశ్చయింపవచ్చును.

స్థలనిర్దేశము

ఇందు వేంగినాఁడు, కట్టెపుదుర్గము, బోయ కొట్టములు, కందుకూరు, ధర్మవరము అను నవి పేర్కొనబడినవి. గోదావరి నదికిని కృష్ణా నదికిని నడుమనుండు దేశమునకు వేంగినాఁడను పేరుప్రసిద్ధమే. పూర్వ చాళుక్యులు వేంగినాటి వారవుటచేత వారి రాజ్యవిస్తీర్ణము హెచ్చుచు, తగ్గుచువచ్చినపుడెల్ల వేంగినాటి ఎల్లలుకూడ మారుచువచ్చెను. గౌనరుమెంటు శాసనశాఖా ధికారులు గుంటూరుమండలమునందలి తెనాలి తాలూకాలోనికతేవరమే కట్టెపుదుర్గముకావ చ్చునని. కాని, యది ఒప్పనుటకుగాని, తప్పను టకుగాని మన కాధారములులేవు. పండరంగు జయించిన బోయకొట్టములు నెల్లూరు మండల ములోనివి కాని, కడప మండలములోనివి కాని కావచ్చును. ఆప్రాంతముల బోయ లను వారు కలరనియు, వారు పూర్వముప్రసిద్ధులైన యోధులనియు, పూర్వము పాళెగాండ్రసైన్య ములందును, హైదరాలీ సైన్యములందును వీరే యెక్కువగానుండిరనియు, వన్య మృగముల వేటలోవారు కడుసమర్థులనియు 'గెజటీర్లు'లో తెలుపబడియున్నది. కందుకూరు నెల్లూరుమం డలములోని ఇప్పటి కందుకూరే. దీనిని బెజ వాడయంతటిదిగ జేసెననుటలో, బోయరాజుల కోటలు కిది సమీపమున నుండుటచేత వేంగీ చాళుక్యరాజ్యమునకు వారివల్ల ఒత్తిడి, ఉప ద్రవము కలుగకుండ కాపాడుటకై చాళుక్య రాజ్యమం దానాఁడు ప్రముఖములైన పట్టణ ములలో నొకటి యగు బెజవాడవలెనే దానిని గూడ మొదటి దుర్గముగను, రాజప్రతినిధి స్థానముగను జేసి ప్రాముఖ్యమునకు దెచ్చినట్లు భావింపవలసి యుండును. ధర్మవరము ఒంగోలు తాలూకాలోని యిప్పటి ధర్మవరమే.

మూలము*

౧. ....[పుర?]

౨. ....భూపాలకుణ్డు[౧] [॥*]

౩. పట్టంబుగట్టిన ప్రథమంబునేణ్డు బలగర్వ్వంబొ

౪. ప్పగ బై లేచి సేన[।*] పట్టంబు గట్టిచ్చె ప్రభుం

౫. బణ్డరంగు[ం*] బ[ంచి]న సామ[ం*]త పదువతో బోయ[।*]

౬. కోట్టంబు ల్పన్ద్రెణ్డుం గొణి వేంగినాణ్టిం గొఱల్చియు

౭. త్రిభువనాంకుశబాణ నిల్పి [।*] కట్టెపుదుర్గ్గంబు గడు

౮. బయల్సేసి కణ్డుకు బ్బెజవాడ గావిఞ్చె మెచ్చి [॥*]

౯. పణ్డరంగు పరమమహేస్వరుణ్డు[౩] అదిత్యబటరని[౪]

౧౦. కి ఇచ్చిన భూమి ఎనుబొదివుట్ల అడ్లు[౫] పట్టునేల[।*] ద

౧౧. మ్మపురంబున[౬] దమ్మువులు[౭] [।*] వినీ[౮] రక్షిఞ్చినవారికి అస్వ

౧౨. మేదం[బు][౯] న పలం[బు][౧౦] [అ]గు [॥*]

---

* నేను తీసిన ప్రతిబింబము ననుసరించి.

౧. ఈపదమునకు పూర్వము 'న'వంటి అక్షరముయొక్క దిగువభాగమును, దాని వెనుకటి అక్షరముయొక్క ఉత్వమును కనిపించుచున్నవి. ఈపగిలిపోయినభాగమునందు నిలిచియున్న రెండవ పంక్తిలోని చివరిపదమునుబట్టి ఇది కూడ తరువోజగ కాన్పించును. క్రింది తరువోజపంక్తుల సంఖ్యనుబట్టి దీనికిగూడ ౬ పంక్తు లుండవలసియుండును. అట్లయిన ఇంకను నాలుగుపంక్తులు కల శాసనశిలాభాగము విరిగిపోయియుండును. పోయిన తరువోజకును, ఉన్న తరువోజకును ఏకాన్వయముగ కాన్పించును.

౨. ఈ సంయుక్తాక్షరములోని దిగువ వర్ణమును 'చ' ప్రతిబింబమున స్పష్టముగ గానరాకున్నను దానిని జాతిమీద బాగుగ గుర్తింపవచ్చును.

౩. 'మహేశ్వరుణ్డు' అని చదువవలెను.

౪. 'ఆదిత్యభట్టారని' అని.

౫. అడ్డు, అని.

౬. ధర్మ్మాపురంబున, అని.

౭. ధర్మ్మువులు, అని.

౮. కీని, అని.

౯. అశ్వమేధంబున, అని.

౧౦. ఫలంబు, అని.

వాంఛలు

శ్రీ శివశంకరశాస్త్రి

ఆహాహా అనంతవిపులాశల జిక్కి-పోయి బహుకాల మీమొసఁద బాధలు చెందె నాథా,
సహియింపలేక కడు సాధనచేసి ఆశా-గహనాంతరంబు విడఁగల్గితి నేటి కెట్లో.
ఇపు డీమనస్సునకు నెంతయు శాంతియుష్మ-త్కృపచేత సంఘటిలె; దీనునిచిత్తవృత్తుల్
విపరీతమార్గముల వెంట బరిభ్రమంప-కెపుడున్ భవచ్చరితమే స్పృశియించు దేవా.
సకలంబు నీచరణసన్నిధియందు నాథా-ప్రకటంబుగా విడిచి బాధ్యత ద్రోసిపుచ్చన్
అకలంక మయ్యె మన, సాశలు వీడె, కాని-ఇక వాంఛితత్రితయమే నెలవొందియుండున్.
కానైతి గాయకుఁడ కర్మవశంబుచే వాక్-స్థానంబు మందునకు తావలమయ్యె, నైనన్
నే నెల్ల వేళలను నిండుమనంబుతోడన్-నీనామకీర్తనము నే యొనరింతు దేవా.
పాలించు దేవత నుపాసనచేయనీక వా-ఙ్మాలిన్యమయ్యె అణుమాత్రమువీడ, నైనన్
గాలించి శబ్దములు కావ్యము లల్లుదు న్నీ-లీలాకథామృత విలీనమనంబుతోడన్.
నా కెన్నగా దగిన నైపుణి శిల్పవిద్యన్-స్తోకంబు; కాని మృదుతూలికతో లిఖింతున్
లోకైకనాయక, విలోచనపర్వమైన-నీకమ్ర మంగళ వినిర్మల విగ్రహంబున్.

సుప్తోత్థితుఁడు

నాదెళ్ల వెంకట్రావుగారు, బి. ఏ.

కొక్కొ- రోకో యటంచును కోడి గూసెఁ-దఱపి వెన్నెలపలుచనై కరఁగఁ జొచ్చెఁ,
దెల్ల వాఱెడిఁ గాఁ బోలు; నెల్లకడలఁ-గాన నయ్యెఁ దదీయ సంజ్ఞాచయంబె!
దివ్యతేజానఁ దూరుపు దిక్కు-పడఁతి-ముక్కు-పుడకను వెలిఁగెడి ముత్య మటులు
చుక్క- యల్లదె! వింటఁ దళుక్కు-మనుచు-నిక్క-డకు లేవకయె కానుపించె నకట!
విహగ సంతతి మేఁతకై వెడలఁబోలు-వినఁబడియె ఱెక్క- టపటపల్ వింటినుండి,
మేలుకోవలెఁ గాదె! మామూలుదొర్లు-లాటకొఱ కేను నిఁక దేవుఁడా! యటంచు.
గౌతమీ పూతజల సమాయాత మంద-శీతలోపన్నవిహారముల్ ప్రీతి నొసఁగఁ
జాలకున్న, వపార సంసార కష్ట-నిచయవిచలితసమ్మోదనియతి నాకు.
ఖేదమోద విభేద నిర్బాధితంబు-నిర్వికల్పసమాహిత నిష్ఠఁ బోలు
నిదురఁ జెందించి మమ్ము సాఁకెదవు! దేవ!-ఇఁక మఱి లేఁబోక రక్షింపలేవ?






శ్రీమతి ఆర్. కృష్ణాబాయి గారు, బి. ఏ., యల్. టి.

ఈమె రాజమహేంద్రవరపు నివాసిని; మద్రాసు యూనివర్సిటీ యల్. టి. పట్టమునుబొందినవారియందు తెగ పట్టభద్రురాండ్రలో నీమెయే మొదటిది. ఈమె గొప్ప చిత్రకారిణియునై యున్నది. ఈమె చిత్రములు మద్రాసు ప్రదర్శనమునందుయోగ్యతాపత్రమునుబొందుటయేకాక, పూనా, బొంబాయి ప్రదర్శనములందును పేరు బొంది యున్నవి. ఈమె గానవిద్యావిశారద కూడను. వీణా గానమునందు ఈమె కడు నిపుణురాలు. ఈ నారీమణి ప్రజాహిత జీవితమునందు పాల్గొనుచుండును. ఈ మధ్య మద్రాసునందు సమావేశమయిన బ్రాహ్మణేతర యువక మహాసభ ప్రారంభోత్సవమును ఈమెయే జరపియున్నది. ఈమె వివిధవిషయ పరిజ్ఞానమునకు సూచకముగ మద్రాసు బ్రాహ్మణేతర కేంద్రసంఘపత్రికయందు 'కళ-కాంత' అను భాగమునకు సంపాదకత్వమును వహించి యున్నది.

శ్రీమతి శకుంతలా కన్య

ఈమె కలకత్తా సాధారణ బ్రహ్మసమాజ మత ప్రచారకులగు శ్రీయుత బాబూ హేమచంద్ర సర్కారు (యం. ఏ.) గారి పెంపుడు కూతురు. ఈమె ఇంగ్లీషు సంస్కృతములలో యం. ఏ. పరీక్షయందు కృతార్థురాలయినది. ఈమె బెంగాలు ప్రధాన విద్యాశాఖాధికారులొసగెడు నూరురూపాయల విద్యార్థివేతనమును గైకొని కలకత్తా విశ్వవిద్యాలయ పండితులు డాక్టరు భండార్కరు (యం. ఏ., పి. హెచ్. డి.) గారివద్ద 'ప్రాచీన నారీమణులు' అను విషయమును గూర్చి పరిశోధనలు సలుపుచున్నది. ఈమె గృహకృత్యనిర్వహణమునను గడు సమర్థురాలు. ఈ నారీమణి మన ఆంధ్రవనిత యగుటెంతయు మోదావహము.

అద్దంకి శిలాశాసనము



పునర్విమర్శనములు

‘నేపాళ చోళగ శబ్దములు’

ప్రభవ భాద్రపద భారతిలో శ్రీ తాపి ధర్మారావు నాయఁడుగారు "నేపాళ-చోళగ శబ్దములు" అని వ్యాసము వ్రాసిరి. చేమకూర వెంకటకవి విజయవిలాసమునఁ గృతిపతివర్ణనలోఁ గల పైపద్యములకు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రులవారు (విజయవిలాస వ్యాఖ్యాత) సరిగాఁ టీక వ్రాయలేదని యందు వారు వారి నిట్లు గేలిచేసిరి: "కావున వ్యాఖ్యాత చారిత్రకవిషయముల నారయఁజాలనేనుట స్పష్టము. అట్లుగానిచోఁ గవీశ్వరుని ససత్యపదసక్తుం డనుటయేకాక కవిశ్రేష్ఠుని పద్యముల నుగూడఁ జక్కఁగఁ దెలిసికొనక వ్యాఖ్యాత కుండు కర్తవ్యమును నిర్వహింపఁజాలక యుండును."— "'చోళగమానభంజనా' యనుటకు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రిగారు 'చోళదేశమును బొందిన రాజుయొక్క యభిమానమును బోఁగొట్టినవాఁడా' అని వ్యాఖ్య వ్రాసిరి. చరిత్ర నెఱిఁగినవారి కీయర్థము హాస్యాస్పదముగఁ గానవచ్చును. ఏలయనిన, నాయకులే చోళదేశమును బొందినరాజులయి మూఁడుతరములనుండియుఁ బాలనము చేయుచుండినవారుగా నుండ నింక నీమానభంగ మందిన చోళుఁ డెవ్వఁడు!'—'నేపాలనృపాలస్థాపనచణునకు' అను పదమునకు 'నేపాలరాజును నెలకొల్పుట యందు నేర్పరి' అనియే శాస్త్రులవారు టీక వ్రాసియున్నారు. ఇఁక సందేహమున కవకాశ ముండదుగదా." అనునవి ధర్మారావుగారి వెక్కిరింపుముక్కలు.

ధర్మారావుగా రిక్కడ మిక్కిలి యధర్మారావమును జేసి యనుచితపువ్రాఁత వ్రాసిరి. విమర్శకమర్యాదను దప్పి శాస్త్రులవారిని దూఱిరి. ఎట్లనఁగా:— శ్రీ శాస్త్రులవారు 1911వ సంవత్సరమున విజయవిలాసమునకు వ్యాఖ్యానము రచించి ప్రకటించిరి. ఆకాలమునకుఁ గొమ్ములుదిరిగిన హిస్టోరియన్సు గూడ తంజావూరి యాంధ్రనాయకచరిత్రము నెఱుఁగరు. 1912-వ సంవత్సరమున నేను తంజావూరు వెళ్లి, వారముదినములు మాత్ర మక్కడ నుండి, ఉదయమునుండి సాయంకాలముదాఁక విరామము లేకుండఁ బుస్తకముల శోధించి, యాంధ్రనాయకరాజచరిత్ర విషయమున నెన్నో యపూర్వవిషయములను గుఱించి నోట్సు వ్రాసికొనివచ్చి, మద్రాసు లైబ్రరిలోనున్న యాంధ్రనాయకరాజచరిత్రప్రసక్తము ప్రాఁతవ్రాఁతలను బరిశోధించి సంస్కరించి, దానిని బ్రకటించి, దానికిఁ టీకగాఁ దంజావూరినుండి కొనివచ్చిన విషయములనెల్లఁ జేర్చి, "తంజావూరి యాంధ్రరాజులచరిత్ర" యను పేర నొకగ్రంథమును బ్రకటించితిని. ఈ గ్రంథప్రకటనము శాస్త్రులవారి విజయవిలాసవ్యాఖ్యారచనమునకు కొన్నియేండ్లతర్వాత జరగినది. నాపుస్తకమున 'చోళగ' 'నేపాళ' విషయములు ప్రసక్తించెను. అనేకుల నడిగితిని. ఎవ్వరును నెఱుఁగకుండిరి. ప్రాచీను లెవ్వరును వానినిఁ గూర్చి చర్చింపరైరి. వానిని గనుఁగొనుటకు నాకాధారము లప్పటికి దొరకవయ్యెను. అందుచే నేను నాగ్రంథమున "కదనంబులోఁ జోళగని (?) గెల్చినట్టి" అని గ్రంథభాగము నుదాహరించుటలో సంశయార్థక చిహ్నము నుంచితిని. అప్పటికిఁ జరిత్రకారు లెవ్వరు తంజావూరి యాంధ్రనాయకరాజులనుగూర్చి హెచ్చువిషయముల నెఱుఁగరు. నాగ్రంథమే క్రొత్తవిషయములు గలది. తర్వాత 1916-వ సంవత్సరమున నేను, శ్రీ మా. రామకృష్ణకవిగారును, మఱికొందఱును దంజావూరి లైబ్రరి పరిశోధనార్థమై దొరతనమువారిచేఁ బంపఁబడితిమి. అప్పుడు మఱి పెక్కు క్రొత్తగ్రంథములను, క్రొత్తవిషయములను, దాదాపు ఒకసంవత్సరకాల మక్కడనుంటిమి గాన, కనుఁగొంటిమి. అందు ముఖ్యములఁ గొన్నింటి నప్పుడు కృష్ణాపత్రికలోఁ గూడఁ బ్రకటించితిని. వరదాంబికాపరిణయాదులనుగూర్చియు, శివాజిమహారాజుకాలమున నేకల విద్వాంసులు రచించిన

శివాజీచరిత్రములఁగూర్చియు నాఁటి వ్యాసములను కృష్ణాపత్రికలోఁ జూడవచ్చును. అప్పుడు మాకీచోళగ-నేపాళశబ్దముల వాస్తవార్థములును, చరిత్రములును, పోర్చుగీసు వ్రాఁతలును సవిస్తరముగాఁ దెలియవచ్చెను. అప్పుడు నే నాయావిషయముల నెల్ల జాగ్రత్త పఱుచుకొనియు, తంజావూరిరాజులచరిత్రపుస్తకములు ఇంకను మిగిలియుండుటచే నవియెల్ల నమ్ముడుపోయిన పిదప మరలఁ బ్రకటించునప్పుడు గ్రంథమును పెంపొందించి విపుల పరిశీలనము చేర్పఁదలఁచుకొనియుంటిని. మేము తంజావూరినుండి కొనివచ్చిన క్రొత్తవిషయము లెల్ల మద్రాసులోనున్న మామిత్రుఁడు రంగస్వామిసరస్వతిగారును జూచిరి. తర్వాత వారును వారు రచించుచుండిన 'స్టోర్స్ ఆఫ్ విజయనగర్ ఎంపైర్' అను గ్రంథమున కుపకరించు వానిని, తంజావూరి యాంధ్రరాజులచరిత్రలో నేను ప్రకటింపఁగా మిగిలినవానిని, మేము (లైబ్రరికిఁ గొనివచ్చినట్టి నోట్సునుబట్టి) తంజావూరికిఁ బోయి వ్రాయించి తెచ్చుకొనిరి. వారు నే నంతకుఁబూర్వము ప్రకటించిన తంజావూరిరాజులచరిత్రములోని యుపేక్షిత విషయములను నాపేరఁబొట్లతోఁగూడ నట్లట్లే తమ గ్రంథమునఁ జేర్చుకొనిరి; నావాక్యరచనలఁగూడ.—అది యట్లుండె. చోళగ నేపాళ విషయములను సరస్వతిగారు తమగ్రంథమున వివరించి వ్రాసిరి. ఇది 1919 సం. న జరిగినది. ఈగ్రంథమును జూచినవారెల్లరకు నిప్పుడు ధర్మారావుగారు వ్రాసిన విషయములు రెండును బట్టబయలుగాఁ దెలిసినవే. ఇందు ధర్మారావుగారు క్రొత్తగా సూచించిన దేదియు లేదు. కాని, వీరు "చేమకూర వెంకటకవి విజ్ఞానపాత్రుండు గాకుండునా యను నూహతో సత్యాన్వేషణమునకు గడంగితిని. నాయదృష్టవశంబున నాకాలమందలికావ్యముల భాగములు గొన్ని లభించెను. అందుఁ బ్రధానములు" అని నేనును, సరస్వతిగారును బ్రకటించిన "సాహిత్యరత్నాకరా"దిగ్రంథములభాగములను బ్రకటించిరి. ధర్మారావుగారు సరస్వతిగారి గ్రంథము నేరి చూచినట్లు చెప్పవలదా? (కానఁడుము నాకు దర్శన మొసఁగి ధర్మారావుగారు నాతంజావూరిరాజులచరిత్రను దాము చూడ లేదనియు, సరస్వతిగారిగ్రంథమును జూచితిననియుఁ జెప్పిరి. తాము స్వయముగా నాయాగ్రంథములఁ బరిశోధించి యెఱుఁగమనియు, సరస్వతిగారిగ్రంథమున నుండియే యాయాగ్రంథభాగములఁ గైకొంటిమనియు నొప్పుకొనిరి.) వాస్తవము వారు వ్రాయవలదా? వారివ్రాఁతను బట్టి మాగ్రంథముల నెఱుఁగనిపాఠకులు, 'అబ్బో! ధర్మారావుగారు సత్యాన్వేషణకై యెంతపాటుపడిరో, ఎంత కష్టపడి సంపాదించిరో ఆయాగ్రంథభాగములను!' అనుకొందురుగాదా! అచ్చుపడి ప్రఖ్యాతమైయున్న సరస్వతిగారి గ్రంథమునుండి విషయమును పేరుచెప్పకుండ కాపీకొట్టుటకు 'సత్యాన్వేషణ', 'అదృష్టవశము' ఉండవలెనే కాఁబోలును! దీనికిఁగూడ నా కంతచింత లేదు. 1919 సం. నఁ క్రొత్తగా వెల్వడినదియుఁ, గొమ్ములు దిరిగిన చరిత్రకారులుగూడ నంతకుముందు సూచించి యెఱుఁగనిదియు నగువిషయమును 1911సంవత్సరములో రచింపఁబడిన శాస్త్రిలుగారి వ్యాఖ్యానమున చేరలే దని వెక్కిరించినదానికి మిక్కిలి నగుచున్నాఁడను. ఏయేచరిత్రవిషయము లెప్పు డెప్పుడు సూచింపఁబడినవో, వానియానుపూర్వి యెట్టిదో యెఱిఁగిగదా వా రధిక్షేపింపవలసినది. చరిత్రము దెలియదని శాస్త్రిలవారి నాక్షేపించుటకు ధర్మారావుగా రాచరిత్రముచరిత్రమును దెలిసికొనియుండవలదా? విజయవిలాసపీఠికలోఁ గవి సూత్రముగా వర్ణించిన విషయము లనేకములు గలవనియు, నాతంజావూరురాజులచరిత్రను జదివినతర్వాతనే వానిని సూచింపవచ్చుననియు నేను నాగ్రంథముపీఠికలో వ్రాసితిని. అప్పటికిఁ బూర్వము ప్రకటితమయిన శ్రీ శాస్త్రిలవారి వ్యాఖ్యానమును నేనప్పుడు ప్రకటించుచున్న విషయములు లేమికై యాక్షేపించుట యుక్తమా! శాస్త్రిలవారి వ్యాఖ్యారచనాకాలమునకు సుప్రఖ్యాతములుగాని విషయములను వారెట్లు వివరింపఁగల్గుదురు?

ధర్మారావుగా రిప్పు డీచరిత్రవిషయములు శాస్త్రిలవారివ్యాఖ్యలో సరిగా లేవని మరల విజయవిలాసమునకుఁ దాము వ్యాఖ్యవ్రాసితి మని నాతోఁ జెప్పిరి! మంచిదే; కాని యీ క్రొత్తవ్యాఖ్యలో ధర్మారావుగా రెంతసరిగాఁ జరిత్రవిషయములను సాధించిరో వారు దానిఁ బ్రకటించినప్పుడు చూడఁగలము!

వెంకటరాయశాస్త్రిులుగారు నేఁటి యాంధ్ర విద్వాంసులలో నప్రతిమప్రతిభాభాసురులు. అనేక భాషాకోవిదులు. నిన్నటిదాఁక యాఙ్ఞాదైన్యమునకుఁ బాల్పడక (ముప్పదియేండ్లు క్రిస్టియన్ కాలేజిలో మహోపాధ్యాయపదమునందుండియు, చిన్న జీతములోనుండియు నెన్నఁడును పైదొరలను తమవేతనము హెచ్చింప నేనికోరి యెఱుఁగరట) విద్వద్గౌరవము వెలయఁగా జీవయాత్ర గడపినయాభిజాత్యాభిమానధనులు. అసాధారణ చాతుర్యముతో ప్రతాపరుద్రీయాదినాటకములను, శృంగారనైషధపాలంకషాదివ్యాఖ్యలను, నింక ననేకమహాగ్రంథములను రచించి, సంస్కరించి, ప్రకటించి, క్రిస్టియన్ కాలేజిలో బహుమహాగ్రంథములను రసము చిప్పిలఁగా విద్యార్థులకుఁ బాఠము చెప్పి, సంస్కృతాంధ్రసారస్వతముద్రలను విప్పిచూపినవిద్యారసికులు. ఏనుబదియేండ్లవృద్ధులు. దైవదుర్విపాకముచేఁ దమయార్జించిన ధనమెల్ల నష్టమైపోఁగా, ఏకపుత్త్రుఁడు చనిపోఁగా, నిప్పుడు కడువార్థకమున నన్నవస్త్రములకుఁ గూడఁ గష్టపడవలసిన దారిద్ర్యములోఁ బసికూనలగు పౌత్రులు, పౌత్రియును, పార్వతీదేవివంటి పత్నియుఁ, గోడలును గలకుటుంబమును బోషించుకొనఁజాలక, కన్నులు గానరాక, యాదరించువాఁడు లేక చీకాకుపడుచుండఁగా, వారిని శుశ్రూషించి విద్యాబుద్ధులను బడసి పదికాలములపాటు ప్రఖ్యాతి గాంచవలసిన వారును, వారినిబట్టి చూడ విద్యావయస్సులచే బాలురు నగు ధర్మారావుగారివంటివారు వారిపైఁ జేయరాని యధిక్షేపములఁ జేయఁబూనుట శ్రేయముగాదు. ఇట్టిచేఁతలు తమకే కాదు ఆంధ్రభాషకే యశ్రేయస్కరములు. శాస్త్రిులవారిజీవిత మిట్టి యిక్కట్టులనుండి యిఁకనైనఁ దప్పి తెప్పిఱిల్లునుగాక యని యీశ్వరుని వేఁడుచున్నాను. వారిచే విద్యాబుద్ధులను బడసినవారు వారిశిష్యులు, వారివైదుష్యగరిమ నెఱిఁగినవారు నందలకొలఁదిగా మద్రాసు ప్రెసిడెన్సీలో నున్నతపదములందు గలరు. వారిలోఁ గొందఱైన పూనిన శాస్త్రులవారి భావిజీవితమును బాగుపఱుపఁగల్గుదురు. అనేకులు వారి యీనాఁటి యాతురతను, దారిద్ర్యమును ఎఱుఁగ రనుకొందును. వారిక్లేశముల నెఱిఁగి చేతఁగాక దుఃఖించుచున్న నేను జేయు నీవిజ్ఞప్తిని జిత్తగించి వారిశిష్యులు వారికిఁ దగినవిధమునఁ దోడ్పడుదురుగాకని వేఁడుచున్నాను.

ఈ పైవిషయముల వ్రాసినది ధర్మారావుగారి యధిక్షేపములు శాస్త్రిులుగారికీర్తికి కళంకమును దెచ్చునను వెఱపునఁగాదు; వారిపై నేయఁబాల్పడినదని నాయఁడుగారిని వేఁడికొనుటకునుగాదు. వారి వ్రాఁతలు న్యాయ్యములుగా నుండవలెనని హెచ్చరించుటకే. శాస్త్రిులుగారిని, ఆంధ్రభాషను అభిమానించు సంపన్నులు వారి యిప్పటి యిక్కట్టులను దెలిసికొని వారి నాదరింపఁబూనుదు రను కుతూహలమునఁగూడ వ్రాసితిని.

వేటూరి ప్రభాకరశాస్త్రి

ప్రణయాశ్రువులు

కొత్త జగ్గయ్యచౌదరి గారు

ప్రణయ విపంచితంత్రులు బరాబరిగా శ్రుతిలోన లీనమై
తనరఁ బ్రమోదగాన పరతంత్రభరమ్మునఁ దన్మయత్వ జీ
వన కమలాకరంబున నవారణలీలఁ జరించు నీజతక్
గని కనుగుట్టి దైవము వికల్పమొనర్చెను సంధిసూత్రమున్.

లలితమృణాల పల్లవములన్ బురుడించు త్వదీయ బాహుడో
లల నిదురించి దీర్ఘనిశలన్ హృదయప్రియమైన స్వప్నపుం
గలశపయోనిధిన్ బ్రణయ గానకళాప్లవ సంస్థితుండ నై
మెలఁగు నదృష్టసత్ఫల సమీక్షణ మేగతి యింకఁ బ్రేయసీ!!

జలధి చలత్తరంగ కణసంచయలీన విభాకరప్రభా
కలితకలా కలాప మటుగా భ్రమియించెడి మన్మనంబు శాం
తిలు నను నాస దీరె సుదతీజనరత్నమ! నీదు చెల్మిక
ల్మలలతికాసమూహకసమూలవినాశన కారణంబునన్.

తోలకరి మించుఁదీవియలతో నెకసక్కెము లాడు నీతనూ
జ్వల రుచిరాంశుమండలి దిశాముఖసీమలఁ బ్రాకి నాట్యమున్
సలుపఁ దొడంగి మద్హృదయశాంతిపటంబు దహింపుచుండ నో
యలికులవేణి! యేగతి నిరర్థక జీవనయాత్ర సల్పెదన్.


పండిన శాల్మలీఫలము బ్రద్దలువాఱఁగ దానిగర్భమం
దుండెడి దూది తీవ్రపవనోద్ధతిచే గగనోర్విఁ బాఱున
ట్లండజయాన! నాదు హృదయాబ్జదళంబులు విచ్చి వ్రాలి యీ
రెండల వాడి వత్తలయి యేటికిఁ గోటికిఁ బర్వులెత్తెడున్.

తేటమొయిళ్ల సందడు లుదీర్ణమృదంగదణంధణం ధణా
ర్భాట లయక్రమమ్మున శ్రవమ్మలరింప, మయూరరాజముల్
పాటలఁ బాడుచున్ బురులఁ బై కెగఁబట్టి విలాసనృత్య భో
గాటనఁ దేలు లీలఁ గన నశ్రుకణంబులు జారుఁ గన్గవన్.

కాలము వోక యిర్వుర మఖండముదబ్ధిని మున్గి యాడుచున్
గాలిని మేల్మిసౌధములఁ గట్టి చరించెడి వేళ నీదు కెం
గేల మదీయహస్తము లగించుచు సౌఖ్యపరంపరారతిన్
దేలిన వృత్తముల్ ప్రియసతీ! తలపోయఁగ గుండె నీరగున్.

నీలసరోవరంబున వినిర్మల భావతరంగ మాలికా
డోలలఁ దేలియాడుచుఁ గడున్ దమిఁ బ్రేయసు బాహువల్లరిన్
సోలఁగ నుల్లసిల్లి తనసోయగమున్ బ్రకటింపఁ బద్మినీ
బాల తురంగలించెడి ప్రభాతముఖంబుల నిన్నుఁ బాడెదన్.

—



జీ వ న మే మి ?

['వేదిక్ మేగజీను' నందు సాధు వాస్వానీగారి వ్యాసమునుండి]

గొప్పగొప్ప ప్రశ్నలు చాలావాటికి మనకు భగవద్గీతలో సమాధానం దొరుకుతుంది. ఆ ప్రశ్నలలో 'జీవనము ఏమిటి?' అనేది ఒకటి. నేను భిన్నభిన్న వ్యక్తులు దీనికి భిన్నభిన్న సమాధానాలు చెప్పుతున్నారు. జీవనము మాయ అని ఒకసమాధానం. నా అభిప్రాయానుసారం ఈ సమాధానం తప్పు. కాని, దౌర్భాగ్యవశంచేత, నేను సర్వసాధారణంగా ఈ ఆశయం వ్యాప్తమై ఉంది.

భారతదేశంలో అనేకులు మాకు చెప్పే దేమిటంటే—"ఈమనుష్యజీవనమా, ఈఐహిక జీవనమా? ఏదైనా, ఇది వట్టిమాయ" అని. అనేకమంది నాతో ఇదే చెప్పేరు. "మాయ" అనేది వారి 'పేటెంటు' మాట. కాని నావినీతమైన అభిప్రాయంలో ఈ మాయకు భ్రమ అని కాని, మోసమనికాని అర్థముకాదు. ఐనా, అనేక హిందూమిత్రులు 'జీవనము మాయ' అని ఆ అర్థంలో అంటున్నారు. చాలాయేళ్లక్రిందట, నేను పంజాబులో ఉన్నప్పుడు, ఒక నాడురాత్రి ఫిరోజుపురంలో ప్రేమగల మిత్రులు కొందరు నన్ను భోజనానికి ఆహ్వానించేరు. అక్కడ, మా భోజనా లయిపోయిన తర్వాత, ఒక పంజాబీ యువకుడు పాడడానికి లేచేడు. చిత్రంలాగున ఆ పంజాబీ యువకునిమూర్తి నా కిప్పటికీ జ్ఞాపకం ఉంది. వెన్నెలరాత్రి; పంజాబీయువకుడు తెల్లనితలగుడ్డ చుట్టుకొని ఉన్నాడు; అతనికంఠం చాలా మధురంగా ఉంది. అతని హృదయంలో ఒకవేదన ఉందికాబోలు, ఆ వేదనలోనే అత డాగీతం పాడేడు. ఆగీతం నాకు జ్ఞాపకం లేదు; కాని, ఆసలానికి కృతజ్ఞతాభరితమైన స్మృతి స్వరూపంగా, అందులో రెండుచిన్నపదాలు నా చెవులలో ఇప్పటికీ గీపెట్టుతున్నాయి: 'చంద్ రోజ్' 'చంద్ రోజ్' అనేవి. 'కొద్దిదినాలే', 'ప్రతివస్తువూ కొద్దిదినాలుమాత్రమే ఉంటుంది' అని అర్థం.

ఈ ఆశయంలో సత్యం ఉంది అన్నమాట వాస్తవమే; కాని, నాసోదరులలో చాలామంది దీనిని దుర్వినియోగం చేస్తున్నారనేదికూడా అంత వాస్తవమే. 'కొద్దిరోజులే; అతి స్వల్పకాలమే!—అందుచేతనే, మేము ఏమైనా చెయ్యడం ఎందుకు? స్థాణువులలాగ నోరుమూసుకొని, చేతులు కట్టుకొని కూర్చుంటే చాలు' అంటారు వారు. కాని, జీవనానికి ఈ తత్త్వజ్ఞానం తప్పు. శ్రీకృష్ణుడు 'జీవనం మాయకా'దని చెప్పుతున్నాడు. మన మిక్కడ ఉండేది కొద్దిరోజులనేమాట నిజమే; కాని ఆకొద్దిరోజులు చాలాపవిత్రమైనవి; అవి గొప్ప మహత్త్వం కలవి. మనం మనకర్మ చెయ్యనే చెయ్యాలి. భారతదేశంలో 'జీవనము మాయ' అనే ఆశయమే బాగా ప్రబలిఉంది. దీనికి విరుద్ధంగా పశ్చిమాన్ని వేరొక ఆశయం ప్రబలిఉంది. ఐరోపీయులూ, అమెరికనులూ 'జీవనం భోగం' అంటారు. ఇక్కడ మనం జీవనం మాయ అంటాము! ఆత్మ సుఖమే జీవనం అంటారువారక్కడ. 'ఆత్మసుఖాని కర్థమేమి'టని అడిగితే 'సుఖం అనుభవించండి' అని చెపుతారు. దీనినే నేను భోగం అంటున్నాను. ఐరోపా అమెరికాల జనులు బోధ దేమిటంటే—"డబ్బుసంపాదించండి, సుఖం అనుభ

వించండి; సుఖానుభవానికి మంచియిళ్లు నిర్మించుకోండి; మోటారులు కొనండి—సుఖించండి—"ఇంతే. ఒకవైపున 'జీవనము మాయ' అనేది అతి; 'జీవనము భోగ' మనేది రెండవ అతి.

ఈవిషయంలో శ్రీకృష్ణునిసందేశం అమూల్యం. ఆయన చెప్పేదు 'జీవనము ధర్మము' అని. కాబట్టి, జీవనం మాయకాదు; భోగమూ జీవనంకాదు; జీవన మేమో ధర్మమే. 'జీవనమేమి' అనేదానికి ప్రత్యుత్తరం భగవద్గీత మొట్టమొదటిపదంలోనే మీకు దొరుకుతూంది. 'ధర్మక్షేత్రే కురుక్షేత్రే' అనే గీతాప్రారంభం మీకు తెలుసునా! మొట్టమొదట ఆ'ధర్మ'మనే శబ్దమే యీ గొప్ప ధర్మగ్రంథానికంతకీ శ్రుతి. శ్రీకృష్ణుని మహాత్సం దేశాని కంతకీ 'ధర్మ'మే శ్రుతి. జీవనం ధర్మక్షేత్రం; జీవనాని కర్థం ధర్మంయొక్క యుద్ధక్షేత్రంఅని; పాశ్చాత్య అర్థశాస్త్రజ్ఞులు వైరుధ్యమని పిలిచే స్వార్థ పరత యొక్క యుద్ధక్షేత్రం కాదు. కాదు—అది కాదుజీవనం. యుద్ధక్షేత్ర మనేది యథార్థమే కాని స్వార్థపూర్ణహి తాల యుద్ధక్షేత్రంకాదు. జీవనంధర్మయుద్ధక్షేత్రం. ధర్మ గ్రంథాలలో వ్రాసింది మీకు జ్ఞాపకం ఉంటుంది. భగవద్గీతలో భగవంతుడు తన రథాన్ని రెండుసేనలకి నడుమ నిల్పి గీత అనే మహాసందేశాన్ని ప్రసాదించాడు. ఈసందేశం భగవంతుడు రెండుసేనలకిమధ్య నిలిచిఉన్న రథంలోనుంచి యియ్యడమే దాని మహత్వం. నాఅభి ప్రాయంవల్ల దీని భావమేమంటే, మీరు మీజీవనంలో ధర్మం ఆచరించాలెనంటే మీరు మీజీవనరథాన్ని కష్టా ఘాతికీ, ప్రలోభనాలకీ నడుమగా నడిపించాలె.మీరు మీధర్మం ఆచరిస్తూ ఉన్నారంటే ఎట్టి దుర్ఘటనకీ భయపడరాదు—అని.

భగవాను డీఉపదేశం ఎవరికి ఇచ్చేడో యెఱుగుదురా? అర్జునుడికి. అర్జునుడు భారతదేశానికి ప్రతినిధి స్వరూపం అని నాకు తరుచుగా తోచింది. భారతదే శంమాత్రం ఎటువంటిదది? ఉచ్చదశలో ఉండిన భారత దేశంకాదు—ఇప్పటిలాగే అధఃపతన దుఃస్థితిలో ఉన్న భారతదేశం. మహర్షులకాలంనాటి భారతదేశంకాదు— తరువాతి పతనోన్ముఖమైన భారతదేశం అర్జునరూపం లో ప్రకటితమయింది. అర్జునుడు నేటి భారతంవంటి భారతానికి వాస్తవ స్వరూపం — ప్రతినిధిస్వరూ పం. అర్జునుని చరిత్ర విడగొట్టి చూస్తే మీకేమి గోచరి స్తుంది? అర్జునుడు రసజ్ఞుడు; సరే, సాధారణంగా ప్రతి భారతీయుడు మంచి రసజ్ఞుడని ప్రతీతమే. అర్జునుడు రసజ్ఞుడు, కాని కార్యం ఉపస్థితం అయేసరికి "నేను పోరాడను" అంటాడు. ఈదౌర్బల్యమే నేడు ప్రతిభా రతీయునిలోనూ ఉంది. రసజ్ఞుడే చాలా; అయితే కర్మ క్షేత్రంలో మిక్కిలి పేదవాడు. మనదేశంలో అరియే ఉత్సవాలలో కావలసినంత ఉత్సాహం ఉంటుంది. మన జండాలు, సభలు, పాటలు, ఉపన్యాసాలు వాదప్రతి వాదాలు వెళ్లుచుంటాయి. జనులు గుంపులుగుంపులుగా కూడుతారు. అందరూ అది మన ఉత్సవం అంటారుకాని ఉత్సవంఅవడంతనువు,సంపూర్ణవిరామం. ఉత్సవంఅయేక మనముపనిచెయ్యము!ఉత్సవాలూ,ఊరేగింపులూ కార్యా నికివిఘ్నేశ్వరపూజ కావాలె;కాని,విరుద్ధం,మనవారికిఅవే అసలుకార్యం అయిపోతున్నాయి. ఆవేశోద్రేకాలతో ఉత్సవాలు జరిపి మనం ఏదో పెద్దపని చేసివేసేమని భా వించుతూ ఉన్నాము మనము; కాని ఉత్సవాలు అసలు పని కావు. ఏడాది పొడుగునా పనిచెయ్యాలె గనుక ఉత్సవంవల్ల ఉత్తేజన కలగాలె. శ్రీకృష్ణుడు అర్జునుడి భావావేశాన్ని నిందించేడు. శ్రీకృష్ణుడు అర్జునుడితో చెప్తున్నాడు—"ఇది నీదౌర్బల్యం" అని. రసజ్ఞత ఉంది మంచిదే, కాని రసజ్ఞతను మనం భావావేశంతో బంధించివెయ్యకూడదు. మనము కర్మ ఆచరించడం అవ సరం. దానికి శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి ప్రసాదిం చిన సందేశం మన కిప్పుడు కావాలె. ఆయన అర్జునుడి తో చెప్తున్నాడు: "'ఉత్తిష్ఠ'—లే; నట్టి రసజ్ఞుడవు కావడాని కిది సమయం కాదు; లే. అర్జునా! లే"అని. నేను నాదేశవాసులకి చెప్పేదికూడా ఇదే—

"కర్మ ఆచరించండి, కర్మ ఆచరించండి, కర్మ ఆచరించండి."

ప్రాచీన పద్ధతుల ననుసరించి హైందవ …మండల స్వాతంత్ర్యము.

'వేదాంత కేసరి'అనుపత్రికయందు స్వామి యీశ్వరానందగారు హైందవసంఘసంస్కరణమును గూర్చి చర్చించుచు భారతదేశమున స్త్రీపురుషు లొండొరులు స్వేచ్ఛమెయి గలసి మెలసియుండుట, స్త్రీల స్వాతంత్ర్యము అను విషయములగూర్చి యిట్లువివరించినారు.

ప్రాచీనాచారపరాయణు లామాటను తలంపునకు తెచ్చుకొనుటకు నైనను జంకుచుండ సంఘసంస్కర్త లెట్టులైనను గావలయునని పట్టుపట్టి యున్నారు. ఇందు ప్రాచీనాచారపరాయణులకు వచ్చిన భయమేమి? వారికి తమ సంతానము పావనత్వమును, పాతివ్రత్యమును కోలుపోవునన్న భయము. వారి కీభయము పుట్టుకతో పుట్టినది. హైందవ యువకులు తమ జీవిత పరమావధియగు సతీత్వమును, పవిత్రత్వమును కోలుపోవకయే స్వాతంత్ర్యప్రాప్తికై పాశ్చాత్య స్త్రీలతో నేల చేరరాదు? మహాసతిసీత పేండ్లకొలది రాక్షససమూహముల నడుమ తన జీవితమును గడపలేదా! సావిత్రి తనపతికొఱకయి ఎన్నిచోట్ల దిరుగలేదు! బ్రహ్మవాదినులగు స్త్రీలాకాలమున నుద్దండపండితులతో వాదప్రతివాదములు సలుప పెక్కు మహారాజ సభలయందు క్రమ్మరలేదా? హైందవసంఘమున స్త్రీస్వాతంత్ర్యము క్రొత్తది కాదనుట నిట్లు కాంచగలము. కాని, సంస్కర్తలా స్త్రీస్వాతంత్ర్యముతోపాటు మహత్తరమైన సంకల్పశక్తియుండుటను, ప్రాచీన బ్రహ్మచర్య విధానమున అగ్నివంటి పావనత, జితేంద్రియత పోషితమయి యుండుటను మఱచుచున్నారు. ఇట్టి నియమములు పాటింపకున్నచో స్త్రీపురుషులు స్వేచ్ఛగా కలసి మెలసి యుండుటెంతయు హానికరము. ఈవిషయమును పాశ్చాత్యులును క్రమముగ గుర్తింపగల్గిరి. ఇట్లు నియమబద్ధమై యున్నచో శిష్టాచారపరాయణులు స్త్రీస్వాతంత్ర్యమును నిరోధింపజాలరు. జాతియొక్క ఆదర్శములు చెక్కుచెదరకుండునేని ఇతర స్థితులయందు సాధ్యమగునంతవరకు నార్యులకు అవకాశమును గలిగింపవచ్చును. కావున సంఘసంస్కర్తలు స్త్రీలకు, ప్రాచీనకాలమందువలెను, జాతియొక్క ఆదర్శములను బాగుగ బోధించి పదపడి తమకు సంబంధించిన విషయములను పరిష్కరించుకొను బాధ్యతను వారికి వదలివేయవలెను.

గ్రామపునర్నిర్మాణము-పశువైద్యశాస్త్రము

భారతపశువైద్య పత్రికయం దిట్లున్నది.

ఈరోజులలో మనము 'గ్రామపునర్నిర్మాణము' నుగూర్చి చాల వినుచున్నాము. ప్రతివారు నదియే చెప్పుచుందురు. అది వట్టి నోటిమాటయే యగుచున్నది. పెక్కితర విషయములవలె నదియు కార్యరూపమును దాల్చకున్నది. వైస్రాయిగారు దానినిగూర్చి ప్రసంగింతురు; గవర్నరుగారు దానిని ప్రతిధ్వనింప జేతురు. రాజకీయవేత్తలుదానిని ప్రకటింతురు. పత్రికలు దానిని నిరాపీధు లవెంట బేరము సాగించును. కొనయూపిరితోనున్న రైతు యీ ప్రఖ్యాత కీర్తిమయమైనమునందు వాగ్దత్త రామరాజ్యముకొర కెదురుచూచుచుండును. అతడొకనూతనస్వర్గరాజ్యముగూర్చి కలగనుచుండును. అందొక సింహాసనమున దా నధిష్ఠింతు ననుకొనును. కాని త్వరలోనే యతనికి సత్యము వెల్లడియగును. స్వర్గమందు తనకొక సింహాసన మిప్పింతుమనినవారు భూమిపై నొక ముక్కాలిపీటనైన నీయజాలకున్నారని యతడు గ్రహించును. ఈసుకల్పితత్వముల, నీనిర్మితకార్య విధానముల నతడసహ్యించుకొన మొదలిడును. మరియొక యుద్యోగములేని వారికిది ప్రియకార్యమను తలంపుతో నతడు భావగర్భితమగు చిరునవ్వు నవ్వుకొనును. అతనితలంపు తప్పో, ఒప్పోకాని 'గ్రామపునర్నిర్మాణ'మనునది బజారులలో మారుమ్రోగుచున్న వాడుకపదమయ్యెనేకాని కార్యరూపము దాల్చకుండుటమాత్రము సత్యము. కావలసినది నమ్మకమైన గట్టిపనికాని ధూమ్యాకాశములకు విసుగు గలిగించు నిర్వచనములు, నట్టిమాటలుగావు.

'లిన్‌లిత్‌గో కమిషను' నెదుట 'గ్రామపునర్నిర్మాణమును' గూర్చి యొసగబడిన సాక్ష్యములను మేము శ్రద్ధతో గమనించితిమి. పునర్నిర్మాణమును విశాలవిధానమున పెద్దయెత్తుబడివిధాన, ప్రారంభింపవలసిన యావశ్యకతను గూర్చి చాలమంది ప్రసంగించిరి. "జీవితమున నన్ని విధముల నేకకాలమున రయితునకు సేవచేయుట" యేకవిషయమువారిలో నొకరితరువాత నొకరుగ విన్నవించిరి. "విద్య, ఆరోగ్యము, ఋణవిముక్తి, పంచాయతి, మితపానము (త్రాగుడు మానుట), అన్ని విధముల వ్యవసాయాభివృద్ధి, ఫలసాయముల వర్తకము, సహాయ పరిశ్రమలు" మొదలగువ వన్నియు సూచింపబడినవి. కాని యీ నూతన విధానమున, రైతుయొక్క పశుసంపదను కాపాడుటను ముఖ్యాంశమైన పశువైద్య శాఖాభివృద్ధియొక్క యావశ్యకతను గూర్చి యెవ్వరును మాట్లాడలేదు. నివారింపదగిన జాడ్యములచే నేటేట రైతు తనపశువులను గోల్పోవు చుండినయెడల 'ఋణవిముక్తి' యనుమాట కర్థమేమి? పశుపీడవలన దేశమున అనేకపశువులు నశించినచో 'అన్నివిధముల వ్యవసాయాభివృద్ధి' కెక్కడ యర్థముండునా? "పశువైద్యశాఖవలన నిప్పటికి చేకూర్చిన అల్పఫలముల" గూర్చి కొందరు ప్రసంగించిరి. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి 700 చదరపు మైళ్ల మేరకు, సుమారు $1\frac{1}{2}$ లక్ష పశువుల రోగనివారణమునకు ఒక్క పశువైద్యుడుండినప్పుడు, యింక నెక్కువలాభము ఎట్లు చేకూరగలదు!

ఎప్పుడైన, నేడైన గ్రామపునర్నిర్మాణవిధానము కార్యరూపము దాల్చిన, నావిధానమున పశువైద్యము ముఖ్యస్థానమును గాంచవలెను. అన్ని రాష్ట్రములలోను పశుభీమాసంఘములు, ప్రతితాలూకాకు నొక పశువైద్యాలయము, ప్రతిరాష్ట్రమునకు పశువులకొఱకు టీకాలు మందుచేయు కార్యాలయ మొకటే, ఇంకను ఎక్కువగ పశురోగ నివారణపద్ధతు లవలంబించుమార్గములు, పరిశోధక కార్యాలయములు నుండవలయును. ఇవియన్నియు పశువైద్య శాఖయొక్కయు, శాస్త్రముయొక్కయు నభివృద్ధ్యాది మార్గములు; పరమావశ్యకములు. అది జరుగునంతవరకు మన దేశపు పశుసంపద నాశనమగుటయు, రైతునకు గొప్ప యార్థిక దారిద్ర్యదుఃఖము కలుగుటయు నిశ్చయము. పట్టినమాటల 'పునర్నిర్మాణము'నం దతనిసాఖ్యము కల్ల. నిజము కానేరదు. మా మెుర యరణ్యరోదన మాత్రము కాకుండునని మా యాశ.

ప్రాచీనమహారాణుల చిత్రములు

క్లియోపాత్రా-మృతభర్తృసందర్శనము

(క్రీ. పూ. 68-30)

ఈమె యసామాన్య సౌందర్యవతి. యను ఈజిప్టుదేశపుమహారాణి. ఈమె సౌందర్యాతిశయమువలన నాకర్షితుడైన రోమక సామ్రాజ్యాధీశుడగు సీజరు మరణించిన పిమ్మట మార్కు-ఆంటొనీకి ప్రియురాలై, యతడు ఆక్టావియస్‌చేత నోడింపబడి, రాజ్యమును గోల్పోయినపిమ్మట తానొక యల్లాంద్రియా దేవాలయాంతర్భాగమున దాగుకొని, తన యబద్ధమరణవార్తను వెల్లడిచేసెను. ఈవార్తను వినిన యామె ప్రియుడు ఆంటొనీ, తానేల జీవించియుండవలెనని కత్తితో పొడుచుకొనెను. ఇంకను అతడసువుల బాయకమున్నె, క్లియోపాత్రా మరణింపలేదనియు, నొక దేవాలయమున దాగియున్నదనియు దూతవార్త యతని చెవిని సోకెను. ఆసౌందర్యమూర్తిని తనకనులార కడసారి యొకమారు చూచి చనవలెనని యతడు పల్లకియందామెయుండు స్థలమును జేరెను మృత్యువొకవైపు తనని లాగుచుండ నీమె లావణ్య మింకొకవైపు తనని నాకర్షించుచుండెను. "నేను మృతినొందుచున్నాను. ఈజిప్టు మృతినొందుచున్నది" యను తుదిపలుకులతో నతడు ప్రాణముల వీడెను. తన దాసీలందరతని వియోగమునకు దుఃఖాశ్రువుల కురియుచుండ నామె యతనివంక జూచుచున్నది. పిమ్మట కొన్ని దివములలోనే యామె విషసర్పదష్టయై తన హృదయనాథుని జేరెను.

హిందీ ప్రచారము-నాటకములు

'హిందీప్రచారక' పత్రికయందు శ్రీదివవహి సత్యనారాయణగారు హిందీ భాషాప్రచారమునకు ధర్మాగ్రం

త్రము ప్రకటనసాధనములును, నాటకప్రదర్శనములును ముఖ్య సాధనములని చెప్పుచు, శ్రీవెంకటరావుగారను నొకరు ఆంధ్రదేశమున సంచారముచేసి తులసీరామాయణము చదివి చెప్పుచున్నారనియు, అది జనులు గుంపులుగ జేరి భక్తితో వినుచున్నారనియు, కొందఱు తమకు హిందీ తెలియకపోయినను రామాయణములు కొనుచున్నారనియు, ధర్మగ్రంథములకు భారతీయులపై నపూర్వప్రభావము గలదనియు నుదాహరించి, నాటకముల గూర్చి యిట్లు నుడువుచున్నారు:

"నాటకములన్నిటికంటె గొప్పప్రచారసాధనములని నామతము. వాని కెల్లరిపైని ప్రభావము గలదు. ఆంధ్రనాటకరంగమున హిందీ ప్రాధాన్యము నేటిది కాదు. సుప్రసిద్ధులు, సుమేరుసింగుపాత్రధారులు కీర్తిశేషులగు లక్ష్మణరావుగారి నీప్రాంతమువా రెవ్వరును మఱవజాలరు. వారు హిందీలో భాషించి తమ పాత్రాభినయ సౌందర్యమును పెంపొందించిరి. జనులు వారియెడలను, వారి హిందీభాషణము నెడలను ముగ్ధులగుచుండిరి. వారి కెన్నియో పతకములు లభించెను. మాన్యులు శ్రీవెనుకరు మూర్తి శేషగిరిరావుగారు ఈప్రాంతపు సుప్రసిద్ధనటకులలో నొకరు. వీరును హైదరుజంగు, సుమేరుసింగు మున్నగు పాత్రల ధరించి తమ హిందీభాషణములనను, అభినయ కౌశలము వలనను ప్రేక్షకుల పరవశుల జేయుచున్నారు.

ఇప్పుడును తెలుగు నాటకములయందు హిందీ వర్తిల్లుచున్నది... ప్రేక్షకుల కది యర్థమైనను గాకున్నను తుదివఱకు శాంతముగ వినుచున్నారు. దీనివలన దెలియవచ్చెడి దేమి? జనుల మానసిక ప్రవృత్తి హిందీ కనుకూలముగ నున్నది. దానిని తగుమార్గమునకు ద్రిప్పికొనవచ్చుట ప్రచారకులపని.

నాటకప్రచారమునకు రెండుమార్గములు మంచివిగ నాకు దోచుచున్నవి: (౧) హిందీప్రచారకేంద్రస్థానమున నాటకమండలి యొకటి స్థాపింపవలెను; దక్షిణభారతదేశమునం దంతట నది నాటకములు ప్రదర్శించుచుండవలెను. సాధ్యమగునంతవఱకు నాటకము లైతిహాసికములై చిన్నవిగ నుండవలెను. (౨) ప్రాంతీయనాటకసమాజముల వారిని ప్రోత్సహించి యప్పుడప్పుడు హిందీ నాటకము లాడునట్లు చేయవలెను. దీనివలన హిందీప్రచారము సుకరమగును, రాష్ట్రభాషాదేవి ప్రతి భారతీయ హృదయ రంగమునను ప్రతిష్ఠితమగును, వివిధభాషలు మాటాడు భారతవాసు లెల్లరు నేక హృదయు లగుదురు. హిందీ యొక విద్యుత్తంత్రి. హిమాలయమున నాఘాతము తగిలినచో కన్యాకుమారి పర్యంతము భారతదేశ మెల్ల నొక్కసారి కంపించి పోవును. ఈతంత్రిని దేశమంతటను వ్యాపింపజేయుట యావశ్యకము. అపుడు స్వరాజ్యము బడయుట యేమంత పెద్దవిషయము!"

హైందవకుటుంబమున మాతృదేవత

శ్రీ వివేకానందస్వామి కాలిఫోర్నియాలో కావించిన ప్రసంగము నిదివఱకు నముద్రితముగ నున్నదాని నిపుడు ప్రబుద్ధభారతి ప్రకటించినది. దానిసారము:

అల్లదిదే ఆమె. తనకూతురు పెండ్లాడి తనయింటినుండి పోవునట్లు కొడుకుపెండ్లాము తనకూతురుగ తన ఇంటికి జేరును. కాబట్టి కొడుకుపెండ్లాడి తల్లికొక కూతురిని దెచ్చినాడు. రాణులకు రాణియగు నాతల్లి ప్రభుత్వముక్రింద నామె క్రమముగ జేరుచున్నది.

ఇప్పటి కవివాహితుడను, ఆశ్రమస్వీకారమును గావించిన కారణమున ముందును వివాహము కాబోవని వాడను అగు నేనుకూడ పెండ్లాడుదునేని నాభార్య నాతల్లి కప్రియముచేయ సాహసించుటకు సహింపజాలను. ఏల? నేను నామాతృదేవతను పూజించుచుంటిని గాదా! ఆమెను కోడ లేల యారాధింపరాదు? నాతల నెక్కి స్వారిచేయుచు నాతల్లిపై నధికారము చెల్లించుట కామె ఎవ్వతె? తాను స్త్రీధర్మము నధిగమించువరకు నామె వేచియుండవలెను. స్త్రీయందు స్త్రీత్వమును నిండార జేయునది మాతృత్వ మొక్కటియే. కావున నామె తల్లియగునంతవఱకు వేచియుండవలెను. అపు డామెకు నాతల్లి యధికారమువంటి యధికారము కలుగును. హైందవాభిప్రాయానుసార మయ్యదియే—

ఆమాతృత్వమే — ఉత్కృష్టమైన స్త్రీధర్మము. ఆహా! ఎంత మహదంతరము! ఎంతమహాంతరము! నాతల్లిదండ్రులు నన్ను బడయుటకై ఏండ్లకొలఁదిగ నుపవాసములు, దైవప్రార్థనలు కావించిరి. శిశువు జననము నొందుటకు పూర్వము తలిదండ్రులు ఆశిశువుకొఱకు దైవమును ప్రార్థింతురు. భారతీయ ధర్మశాస్త్ర ప్రణేత యగు మనువు ప్రార్థనాపురస్సరముగ బుట్టినవాఁడే ఆర్యుడని ఆర్యుని నిర్వచించినాఁడు. ఆతని మతము ననుసరించి ప్రార్థింపక పుట్టిన శిశువు లధములగుచున్నారు. శిశువుకొఱకు ప్రార్థన సలుపవలెను. ప్రార్థింపక పుట్టినవారు, నిరోధింపరాని పరాకువేళలందు ప్రపంచమున బడినవారునగు మానవుల వలన నేమి కాఁగలదు?

అమెరికా దేశపు తల్లులారా! ఇందుక యోజింపుడు. మీ అంతరంగముల నుదయ యంతరంగములయందు యోజింపనిండు. మీరు నిక్కముగ స్త్రీలు కారో తెవరా? ఒకజాతి, ఒకదేశము మాట కాదు; జాతీయాహంభావమును గాదు; నశ్వరమైన జీవితమును, నిరంతరము దుఃఖభాజనమయిన జీవితమును దెలిసి విజ్ఞానీగువా రెవ్వరు? పరమేశ్వరుని అనంతశక్తిముందు మన మెంతవారము? ఇదిగో ఈరాత్రి నేనిట్లు మిమ్ము ప్రశ్నించుచున్నాను. నీారందఱు సంతానముకొఱకు దైవమును ప్రార్థించెదరా? తల్లులు కాఁగోరి మీారందఱు సర్వేశ్వరునికి వందనముల నర్పింపరా! మాతృత్వముచే మిమ్ము పవిత్రలనుగ పరిగణించుకొందురా? పరిగణించుకొనరా? మీా అంతరంగముల నడుగుడు. మీారు కాదందురేని మీావివాహ మబద్ధము; మీా స్త్రీత్వము కల్ల; మీా నైదుష్యము బూటకము. ప్రార్థింపక యుదయించిన మీాసంతానము ప్రపంచమునకు మాన్య మగును.

మన యెదుట దోఁచుచున్న భిన్నాదర్శముల నరయుడు.

మాతృత్వముతో గొప్ప భారము పుట్టుచున్నది. అది మూలస్థానము; అటనుండి బయలు దేరుడు. మంచిది; తల్లి నేల యంతగా బూజింపవలెను? ఏలయన: మంచి చెడుగులయెడ శిశువులకు ప్రవృత్తి గలిగించునది జనన పూర్వము గలుగు నొక ప్రోత్సాహమని మా గ్రంథము లుద్ఘోషించుచున్నవి.

హిందీ — ఒక జర్మనుపండితుని అభిప్రాయము

బర్లిను విశ్వవిద్యాలయమున సంస్కృతాధ్యాపకులగు లూ్యడరు దొరగారు కలకత్తా విశ్వవిద్యాలయమున నుపన్యసించుటకు వచ్చి, హిందీ విషయమున నిట్లు చెప్పియున్నారు:— 'భారతవర్షమునకు రాష్ట్రభాష (జాతి సామాన్యభాష) కాఁదగినది హిందీభాష యొక్కటియే. ఇంచుమించుగ భారతీయు లెల్లరును హిందీ తెలిసికొనగలరు. భారతీయాశయములకు విరుద్ధములైన సిద్ధాంతములు హిందీభాషయం దుండవు.'

['హిందీప్రచారక' నుండి]

భారతదేశసంస్థానాధీశులు

'ది ఇండస్' అను పత్రికలో శ్రీ. సి. కె. పటేలుగా రిట్లు వ్రాసిరి:

సంస్థానాధీశులు ధనవ్యయము చేయుటకు పెక్కు త్రోవలు గలవు. సాధారణముగనే సంస్థానాధీశులకు సొంతకర్చులకుగాను పంచమజార్జిచక్రవర్తికంటె యెక్కువ సొమ్ము కావలసి యుండును. బ్రిటీషు రాజ్యాంగమునకు ౧౯౨౨ వ సంవత్సరమునకు అంచనా వేయబడిన రాబడి ౧, ౨౧౬, ౬౪౦,౦౦౦ పౌనులలో (ఈమొత్తమును సరాసరి సంవత్సరాదాయముగ పరిగణింప దగును.) ౧౧౦,౦౦౦ పౌనులు చక్రవర్తి దంపతుల సొంతకర్చులకు మినహాయింపు చేయబడినది. ఈమొత్తము రాబడిలో తొమ్మిదింట ౯,౦౧౨౦౦ వ వంతు అగుచున్నది. ఇది యిట్లుండఁగా భారతదేశ సంస్థానాధీశులు సంస్థానము యొక్క రాబడిలో చాలవఱకు చెరుసగము సొంతకర్చులక్రింద దిగమింగివేయుచున్నారు. వివేక సంపన్నుడయిన బరోడా గైక్వారువంటి మహారాజునకుసూడ సంవత్సరమునకు ఇరువదిలక్షల రూపాయలు జేబు ఖర్చులకు కావలసి యున్నది. ఇదిగాక యువరాజునకు, రాజకుటుంబమునకు చెందిన ఇతరులకు మఱికొంత సొమ్ము

కావలసియున్నది. గైక్వారు వ్యయించు ౨౦ లక్షల రూపాయలు అతని సంవత్సరాదాయమున నూటిలో పదివంతు లగుచున్నది. యువరాజాదుల కిచ్చు సొమ్ము నూటిలో రెండువంతు లగుచున్నది. ఇంతతక్కువవ్యయము కావించు టీరివిషయము అపురూపమయినది. సాధారణముగా రాజపుటానా క్షత్రియవారులలోని చిన్న చిన్న సంస్థానాధీశులు తమరాబడిలో సగమువఱకు జీబు ఖెలవుక్రింద కాజేసెదరు. ఈసొమ్మంతయు ఎట్లు వ్యయమగుచున్నది? నీతిసారములైన దుర్వ్యాపారముల క్రిందను, నిరంతర పాశ్చాత్యదేశయాత్రలక్రిందను సొమ్మంతయు చెల్లిపోవుచున్నది. ఇది ఘంటాపథముగా నందఱకు దెలిసినవిషయమేకాన నివర్తనము లావశ్యకములేదు. కాని 'మంతాజు బేగము' విషయము ఇంగ్లాండులో జరిగిన అవమానకరమైన "మే, ఏ" గారి వృత్తాంతమును విశేషనివర్తనములుగా మాపవచ్చును. పెక్కురు సంస్థానాధీశులు తమ రాజ్యాంగ విషయములను విచారించి చక్కజేసికొనక ఏటేట యూరపుఖండయాత్రలక్రింద కాలమును గడపుచున్నారు.

తమసంస్థానములయందలి ప్రజలు దారిద్ర్యపీడితులై శోకపరాయణులై యుండ వారి వలన నిర్బంధముగ లాగికొనిన ధనమును వ్యయించి తాము భోగపరాయణులై గర్వముతో విఱ్ఱవీగుచుండుటకంటె ఘోరమైన విషయము వేఱొకటి కాన్పింపదు. భారతమాతృదాస్యవిమోచనమునకు నడుముకట్టి పోరాడవలసిన సంస్థానాధీశుల యిట్టి యవివేక ప్రవర్తనము లెంతయు విషాదమును గలిగింపమానవు.

ప్రాచీనభారతీయచిత్రకళ-మొగలుచిత్రములు

చిత్రము ౧. గుల్బర్గా కోటకొనకొమ్మన నీచిత్రమైన ప్రాతఫిరంగి యున్నది. దీనిపొడవు ఇరువదియారడుగులు. దీనికిగల యిరువదిజతల యినుప ఉంగరములు దీనిని త్రేలదీసియుంచుటకు, ఒకచోటనుండి మఱియొకచోటికి కొనిపోవుటకు ఉపయోగించును.

గుల్బర్గా దక్కను బహామనీరాజ్యమునకు మొదటి రాజధానిగ కొన్ని ఏండ్లుండినది. ఇపుడది హైదరాబాదు సంస్థానమున నున్నది.

చిత్రము ౨. బీజపూరునం దొక బురుజుపైన నీగొప్ప ఫిరంగి యున్నది. దీనికి మాలిక్ ఇ మైదాన్ (మైదానమునకు ప్రభువు) అను పేరు గలదు; దీనినోటికిరుప్రక్కల నొక పెనుభూతము ఏనుగును మ్రింగుచున్నట్లు చెక్కబడి యున్నది. అహమ్మదునగరమున దీనిని పోతపోసిరి. దీని పొడవు ౧౩ అడుగులు దీనిచుట్టుకొలత ౧౩౪ అడుగులు. దీని బరువు ౪౩ టన్నులట. దీనిపై మూడు లేఖనములు గలవు. వానిలో నొకటి చెవి దగ్గరనున్నది. 'మహమ్మదుబిన్ హుస్సేన్‌రూమి' అను నాతడు దీనిని చేసినట్లా లేఖనము తెలుపుచున్నది. రెండవది నోటిదగ్గరనున్నది. అందు దైవప్రవక్త కుటుంబసేవకుడు అబుల్ ఘాజినిజాంషా 956 A. H.(౧౫౪౧)అని యున్నది. మూడవదియు నోటివద్దనే యున్నది. అందు అలంగీరు చక్రవర్తి- ఔరంగజేబు-సాగర్త గలదు.

ఈఫిరంగికి ౮౧౧ పౌనుల బరువుగల గుండు, ౫౦౦పౌనులు మందు కావలెనట. దీనిని చేయుటకు అపరిమితముగ సొమ్ము వ్యయ మయ్యెనట. ఇంతవ్యయము చేసి దీని నేల చేయించితివని కుపితుడై రాజు కోశాధిపతిని దీనిని చేసిన కొలిమిలోనే త్రోయించెనట.

చిత్రము 3. క్రీ. పూ. 333 వ సంవత్సరమున అలెగ్జాండరు చక్రవర్తి డేరియసుతో పోరాడి జయించుట నీచిత్రము సూచించుచున్నది. ఇది రంగురంగుల రాళ్లు, గుల్లలు మొదలయినవి పొదిగి చేయబడిన చిత్రపటు. ౧౮౩౧ వ సంవత్సరమున నిది 'పాంపేయి' వద్ద దొరకినది. ఇది క్రీ. పూ. రెండవ శతాబ్దమునందలిదిగా నూహింపబడుచున్నది. ఇట్టి చిత్రములలో నిది యుత్కృష్టమయినదిగ పరిగణింపబడుచున్నది. జయపురపు మ్యూజియమున నొక గోడపై గచ్చు ఆరకమునుపు నీటిరంగుల

తో మఱియొక పెద్ద చిత్రపు ప్రతిని జూచి యీచిత్రము చిత్రింపబడినది.

చిత్రము ౪. గజినీమహమ్మదు సుల్తాను. ఇతడు సుప్రసిద్ధమగు సోమనాథ దేవాలయమును విధ్వస్తము చేసినవాడు.

చిత్రము ౫. తైమూర్. ౧౩౯౮ వ సంవత్సరమున ముల్తాను మార్గమున ఇండియాను ప్రవేశించి భయంకరముగ దోచుకొన్నవా డితడు. ఉదయపురపు మహారాణాకడ నుండిన చిత్రమునుండి యిది గైకొనబడినది.

చిత్రము ౬. అలెగ్జాండరు చక్రవర్తి. ఇతడు సుప్రసిద్ధుడు. ఈచిత్రము 'పాంపేయి' (ఇటలీ రాజ్యమునకు రాజధానిగా నుండి, క్రీ. శ. ౭౯ వ సంవత్సరమున నశించి, క్రీ. శ. ౧౮ వ శతాబ్దమున మరల కనుగొనబడినది.) వద్ద దొరకిన చిత్రమునుండి గైకొనినది.

చిత్రము ౭. అక్బరుచక్రవర్తి. ఇతడు సుప్రసిద్ధుడు.

[ఇండియన్ ఆర్ట్స అండ్ ఇండస్ట్రీ జర్నలునుండి]

స్త్రీవిద్యామహాసభ-తీర్మానములు

నాగపురములో జనవరి నెల మూడవవారమున జరిగిన అఖిలభారత స్త్రీవిద్యామహాసభయం దీదిగువ తీర్మానము లామోదింపబడినవి:—

(౧) అన్ని బడులలోను, కళాశాలలలోను నైతిక, ఆధ్యాత్మిక శిక్షణ మవశ్య మొసంగబడవలెను.

(౨) అన్ని మాధ్యమిక బాలికాపాఠశాలలలోను, కళాశాలలలోను గృహనిర్వహణోచిత విద్యలయందు శిక్షణ మవశ్య మొసంగబడవలెను. సంగీతమునందు, నితర లలిత కళలయందును శిక్షణము ప్రోత్సహింపబడవలయును.

(౩) సరియైన వైద్యపరీక్ష యు నావశ్యకము.

(౪) వీలగునంతవరకు బహిరంగస్థలములయందు శరీరవ్యాయామ శిక్షణము నియతముగ నుండవలెను.

(౫) బాలికలకు వివాహార్హ వయస్సు 16 ఏండ్లకు హెచ్చించి శాసింపబడవలెను.

(౬) వీలగునంతవఱకు స్త్రీయుపాధ్యాయులతోడ ప్రాథమిక విద్యాలయము లన్నింటిలోను మొక్కలను పెంచుటకూడ చేర్పింపబడవలయును.

(౭) అన్ని జాతుల బాలికలకును ప్రాథమికవిద్య యుచితముగా విధింపబడవలయును.

(౮) బాలురును, బాలికలును కలసి చదువు ప్రాథమిక విద్యాలయము లన్నింటిలోను అధికసంఖ్యాకులగు నుపాధ్యాయులు స్త్రీలేయై యుండవలెను.

(౯) అన్ని బాలికా పాఠశాలలలోను జాతీయపద్ధతులపైని బాలభటోద్యమమును ప్రోత్సహింపవలెను.

(౧౦) విద్యాబోధనయందు శిక్షితులై సమర్థత పొందిన స్త్రీలే యుపాధ్యాయినులుగ నియమింపబడవలయును.

(౧౧) ప్రతిఘోషా స్త్రీకిని విద్య నేర్పుటకు ఆమె యింటియందుగాని, ప్రైవేటు పాఠశాలలయందుగాని స్త్రీయుపాధ్యాయులు నియమింపబడవలెను.

(౧౨) అన్ని మాధ్యమిక పాఠశాలలయందును, కళాశాలలయందును స్త్రీల కుచితమైన యారోగ్యశాస్త్రము చేర్పింపబడవలయును.

(౧౩) అన్ని మాధ్యమికపాఠశాలలందును, కళాశాలలందును శిశుసంరక్షణవిధులు చేర్పింపబడవలయును.

(౧౪) సంఘసేవయందును, విద్యావిషయక కార్యములందును స్వయం ప్రయత్నములు ప్రోత్సహింపబడవలయును.

(౧౫) మధ్యపరగణాల దక్షిణమును, మధ్యపరగణాల యుత్తరమును, బీరారును ఏకాంగరాష్ట్రముగా కలుపబడవలయును.

(౧౬) బాలికావిద్యాభివృద్ధికొర్కై యొకస్థాయి కేంద్రసంఘము నియమింపబడవలయును.

స్త్రీల విషయము

స్త్రీధర్మపత్రికనుండి యీదిగువభాగములు ధృతములు:—

భారతాఖిలత

భారతీయమహిళామండలి యైక్యత మొన్న మద్రాసులో జరిగిన స్త్రీలసభయందు సభాధ్యక్షురాలి వలనను, ఉపన్యాసకులవలనను చక్కగా ప్రదర్శింపబడినది. పాట్నా వాస్తవ్యులను శ్రీ. కే. సేన్‌గారిసతి సభాప్రారంభమును గావించెను. పూనానగర నివాసినియగు జానకీబాయి భట్ మహారాష్ట్రిభాషయం దుపన్యసించుచు, ఉదయపుసభ కధ్యక్షత వహించెను. మధ్యాహ్నసభను ప్రారంభించుచు ఇందూరు నివాసిని యగు కైబతి హిందీభాషయం దుపన్యసించెను. సాయంకాలమున కాంగ్రెసు మహామంటపమున జరిగినసభకు స్త్రీపురుషు లెల్లరును వచ్చిరి. అందు చెన్నపురిశాసన సభోపాధ్యక్షురాలగు శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిఅమ్మాళ్‌గా రధ్యక్షత వహించిరి. ఆమె యాంగ్లమందును, అరవమందు నుపన్యసించిరి. ఆంధ్ర, తమిళ, కన్నడ భాషల యందును కొంద రుపన్యసించిరి. ఒక మహమ్మదీయవనిత యుర్దూభాషయం దుపన్యాస మిచ్చెను. హిందూపద్ధతిని, క్రైస్తవపద్ధతిని, మహమ్మదీయపద్ధతిని, తుద కంద రును కలసి 'కోటికంఠములుకూర్చి' చేసిన సభాప్రారంభప్రార్థన లీ యైక్యమును మరింత దృఢపరచినవి.

నార్వేయందు విశంతువుల సమానహక్కు

నార్వే దేశమందు క్రొత్తగా గావింపబడిన యొక న్యాయశాసనము ననుసరించి భార్యపోయిన పురుషున కామెయాస్తియం దెంతహక్కులుండెనో, యంతహక్కులను గోల్పోయిన స్త్రీకిని యాతనియాస్తియందు ఇవ్వబడినది. గృహము నాక్రమించుకొను హక్కుకూడ నిం దిమిడియున్నది. ఈశాసనము 1928 జనవరి మొదటి తేదీనుండి యమలునందు పెట్టబడినది.

నిరుక్తము

['మాధురి'లో మహావీరప్రసాద ద్వివేదిగారు వ్రాసిన వ్యాసమునుండి]

"నిశ్శ్చయేన ఉక్తమ్ నిరుక్తమ్." నిశ్చయముతో చెప్పబడినది నిరుక్తమని యందురు. భావమేమనగా, వేదములం దేయే పురాతన శబ్దాదు లేయే యర్థములందు ప్రయుక్తములైనవో అది నిశ్చయపూర్వకముగ నిరుక్తమున నుల్లిఖిత మైనది. నిరుక్తజ్ఞానము లేక వేదములకు సరియగు నర్థము గ్రహించుట అసాధ్యము కాకున్న, కష్టసాధ్యముమాత్ర మగును. కనుకనే యది మహాత్వము గలది; కనుకనే యది యొక వేదాంగముగ పరిగణిత మైనది.

'శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం జ్యోతిషం తథా,
ఛందశ్చేతి షడంగానివేదానాం వైదికా విదుః.'

* * * * *

నిరుక్తమును Philological Explanation of Difficult Vedic Words (కఠినములగు వేదశబ్దములకు భాషాశాస్త్రీయమగు నిర్వచనము) అని చెప్పవలెను. ఆయాశబ్దముల కాయా అర్థములందు ప్రవృత్తికల్గుటకు నిమిత్తకారణము లందు వివేచితములైనవి. అచ్చటచ్చట అవసరమైనపట్ల మంత్రముల యొక్కయు, మంత్రభాగములయొక్కయు తాత్పర్యము వివృత మైనది. వేదములందు ద్యావాదిత్యవరుణాది దేవతలకుకల్గిన పేళ్ళను గూర్చి యొక్కొకచో విస్తృతముగను, నొక్కొకచో సంక్షిప్తముగను మీమాంస యున్నది. అతి పురాతనకాలమున వైదికశబ్దముల కొక కోశము రచితమయి యుండెను. దానిపేరు 'నిఘంటు.' ఈనిరుక్తశాస్త్ర మానిఘంటుపై వ్యాఖ్య.

నిరుక్త మైదు విధములు:

'వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ,
ద్వౌ చాపరౌ వర్ణవికారనాశౌ;
ధాతో స్తదర్థాతిశయేన యోగ,
స్తదుచ్యతే పంచవిధం నిరుక్తమ్.'

అనగా క్రొత్తవర్ణములు వచ్చి చేరుట, ఉన్నవర్ణములు తారుమారగుట, వర్ణములు వికార మొందుట, వర్ణములు సమూలము నాశమైపోవుట, ప్రసంగోపాత్తమైన యోగము ననుసరించి ధాత్వర్థములను నిర్దేశించుట— ఇట్టియైదు విధములు నిరుక్తము. ఈవిషయములే యందు వర్ణితము లౌను. కాని యిది యొక్క మూలవిభాగము. ఇదిగాక వేదార్థబోధకములగు నితరవిషయములు గూడ ఈశాస్త్రమునందు వివేచితము లైనవి.

శబ్దములు ప్రాయికముగా మూడు విధములుగ పరిగణింపబడుచున్నవి— యౌగికములు, యోగరూఢములు, రూఢములు నని. ఒకానొక యోగమున నేర్పడి ఆయోగముయొక్క ద్యోతకార్థముల నిచ్చు—అబల, సరోజము, నీరదము మున్నగు—శబ్దముల విషయమున శాస్త్రార్థమున కెక్కువతావు లేదు. మేఘమునకు నీరదమని యేందులకు పేరు వచ్చినది? అది నీరము నిచ్చును గనుక. దానియర్థము స్పష్టమే. కాని పిక మను పేరు కోకిల కేల వచ్చినది? యోగాధార మేమియు దానికి లేదాయె. కావుననే కోకిల యనునర్థమున నది రూఢమైనది. జనులు దాని కాయర్థ మున్నదని పాటించినారు. ఇట్టి శబ్దములవిషయమున నిరుక్తకారుడు కావించిన వ్యాఖ్య చాల ప్రయోజనకరము. దాని సాయముననే వేదముల యథార్థజ్ఞానము సిద్ధించును. అది లేక సిద్ధింపజాలదు. పైని జెప్పినట్లు నిరుక్త మొకవిధముగు భాష్యము. నిఘంటులో వచ్చు వైదికశబ్దముల వ్యాఖ్యయే యందున్నది. కాని నిఘంటువందు ౫ అధ్యాయములు మాత్రమే యుండ, నిరుక్తమున ౧౪ గలవు. కావుననే, కడపటి రెండధ్యాయములు పరిశిష్టరూపమున తరువాత ను జేర్చిన వని విద్వాంసుల యనుమానము.

నిరుక్తము మూడుకాండల నున్నది— అవి నైఘంటుక వైదిక దైవతములు. మొదటికాండయందు ఏకార్థవాచకములను పర్యాయపదముల వ్యాఖ్య గలదు. రెండవదానియందు అప్రసిద్ధ వైదికశబ్దముల వివేచనము గలదు. మూడవదానియందు అగ్ని, యమ, విశ్వేదేవాది దేవతముల వర్ణనము గలదు.

సారస్వతవిశేషములు

శ్రీయుతులు మానవల్లి రామకృష్ణకవి(యం. ఏ.)గారు తమ చిరకాలపరిశోధనఫలితము లైన కొన్ని సారస్వత విశేషములను ఆంధ్రహిస్టారికల్ రీసర్చిసొసైటిపత్రికలో ప్రకటించినారు. వాఙ్మయప్రపంచమున నిప్పటికిని సంశయగ్రస్తములు, వివాదగ్రస్తములు నగు విషయములను నిర్ధారించుట కవి యుపకరింపగలవు. వానినుండికొన్ని యిప్పు డీక్రింద నుద్ధృతములైనవి.

౧. రుయ్యకుఁడు

అలంకారగ్రంథములయందు పేర్కొనబడుచున్న రుచకుడు రుయ్యకుడు కాడనియు, 'అలంకార సర్వస్వ' కర్త రుయ్యకుడే కానిరుచకుడు కాడనియుకొందఱుపండితుల యభిప్రాయము. రుచకశబ్దము ప్రాకృతమున'రుఅక' అగును. దానినుండి క్రమముగ 'రుయక' 'రుయ్యక'కా వచ్చును. ఇట్లే 'మమ్మట' 'లొల్లట' ఇత్యాదులయందలి 'ట' భట్టశబ్దోచ్చారణమునందలి యవశిష్టరూపమనియు, ఆశబ్ద మొకప్పుడు మమ్మభట్ట, లొల్లభట్ట ఇత్యాదిగా నుచ్చరింపబడి యుండెననియు మనము విశ్వసించుచున్నాము. సంస్కృతమునందలి 'భ' ప్రాకృతభాషల 'హ' గా మాఱును, పసపడి క్రమముగ నందలి హకారోచ్చారణమును లోపించును. అట్లే యా శబ్దములు ఇట్లు పరిణమించును-మమ్మభట్ట-మమ్మహట్ట-మమ్మట్ట-మమ్మట. భట్టశబ్దము ద్విరుక్తమగుచుండుట వలన మమ్మటభట్ట, లొల్లటభట్ట అను రూపములు సాధువులు కావచ్చును. కాని భట్టశబ్దము రూపాంతరమును జెంది తనయర్థమును గోలుపోయినప్పుడు భారతీయభాషలయందు తదర్థద్యోతకమగు మఱియొక పదము జేర్చువాడుక గలదు. తెలుఁగున మారమాంబ, వెంకయార్య అను పదములను మనము గాంచుచున్నాము. వానిలోని 'అమ' 'అయ'లు 'అంబా' 'ఆర్య' శబ్దభవములే. అట్లే లొల్లటభట్ట, మమ్మటభట్ట ఇత్యాదులును సాధువులే కావచ్చును.